ఓ

ఓం శ్రీ సాయిరామ్

# శ్రీ సాయి సుధా మాధురి

పదిహేనవ భాగము

(558 గేయములు)

రచన

**ఎ.వి.యస్. రాజు**

ఛైర్మన్

నాగార్జున కన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్

నాగార్జున హిల్స్, హైదరాబాద్

**భక్తిపూర్వక సౌజన్యము**

నాగార్జున కన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్

నాగార్జున హిల్స్, హైదరాబాద్.

# SRI SAI SUDHA MADHURI

**15th PART ( 558 poems )**

An anthology of devotional poems in Telugu

by

A.V.S.Raju, Chairman,

**N**agarjuna **C**onstruction **C**ompany **L**imited,

**N**agarjuna **H**ills, **H**yderabad - 500 082

**Andhra Pradesh, India.**

(o) 91 - 040 - 23351753 (R) 23548055

Dedicated at the lotus feet of

**BHAGAWAN SRI SRI SRI SATHYA SAI BABA VARU**

on the occasion of his 79th Birthday Celebration November 23rd, 2004

© Author

**First Edition: 23rd November, 2004.**

కాపీలు : **2000**

కాపీలు లభించు స్థలము :

**శ్రీ సత్యసాయి బుక్స్ అండ్ పబ్లికేషన్స్ ట్రస్ట్**

ప్రశాంతినిలయం - **515 134**

**ఎ.వి.యస్. రాజు, ఛైర్మన్**

నాగార్జున కన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్,

నాగార్జున హిల్స్, హైదరాబాద్ - 500 082

ఆంధ్రప్రదేశ్

(0): 91 - 040 23350340 (R) 23548055




**భక్తిపూర్వక సమర్పణ**

నాగార్జున కన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్

నాగార్జున హిల్స్, హైదరాబాద్.

# భగవాన్ శ్రీశ్రీశ్రీ సత్యసాయి బాబావారి
# సువర్ణాక్షర అక్షతలు



భగవాన్
శ్రీశ్రీశ్రీ సత్యసాయి బాబావారి
దివ్య చరణారవిందాలకు
భక్తితో అర్పితము

ప్రతులకొరకు:
® సర్వహక్కులు రచయితవి
శ్రీ సత్యసాయి బుక్స్ & పబ్లికేషన్స్ట్రస్ట్, ప్రశాంతినిలయం - 515134.
ఎ.వి.యస్. రాజు, ఛైర్మన్, నాగార్జున కన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్, నాగార్జునహిల్స్
పంజగుట్ట, హైదరాబాద్ - 500 082 . ఫోన్ : 23350340





## అంకితం...

శ్రీ సాయి సుధా మాధురిలోని ప్రతి అక్షరం
ప్రత్యక్ష అక్షరమై ప్రత్యక్షంగా స్వామి సాక్షాత్కారంతో
అక్షర అక్షరాన అక్షయంగా అక్షోహిణీల అక్షరాలతో
అక్షింతలు చల్లించుకొంటున్న అక్షరాల మాల
సాయి శుభప్రద నాకు ప్రాణప్రద పాదములకు ప్రణవ ప్రణామం ఆచరిస్తూ
అదే ఆకారం సాకార రూపంగా చిత్రవిచిత్రంగా ప్రతి క్షణం
సూక్ష్మరూపంగా నా కనులకు గోచరిస్తున్న
తత్ ముముక్షు అక్షరాల అద్భుత బుద్బుదం కాని భావమాలిక
సాయి వక్షస్థలంలో గళహారంగా వ్రేలాడదీయనున్న
సాక్షాత్ పదమాల ఈ సుధామధుర మాధురీ హేల
ఇది ప్రహసనాలెరుగని విశిష్ట, వశిష్ఠ గోత్రుని, వినీల, విపుల, విమల
వింజామరల విభ్రమ విప్ర ప్రవాహ ప్రవచనాల ప్రహ్లాదంగా ఆవాహనం ఔతున్నప్రహేల!
భగవాన్ శ్రీశ్రీశ్రీ సత్యసాయి బాబావారి దివ్యచరణారవిందాలకు
ఈ శ్రీ సాయి సుధామాధురిని ఆప్యాయంగా భక్తితో అంకితం చేస్తున్న

భక్తపరమాణువు
అల్లూరి వెంకట సత్యనారాయణ రాజు
స్వర్గీయ అల్లూరి నారాయణ రాజు గారి
కుమారుడు, వశిష్ఠ గోత్రం
అంతర్వేదిపాలెం, తూర్పుగోదావరి జిల్లా,
వశిష్ఠానదీ తీరం (గోదావరి పాయ).

కార్యాలయం:
**ఎ.వి.యస్. రాజు** ఛైర్మన్
నాగార్జున కన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్
నాగార్జున హిల్స్,
పంజగుట్ట, హైదరాబాద్ - 500 082
Ph: Direct: 040-23350340, Office: 23351753

ప్రస్తుత నివాసం:
**168 - A, రోడ్డు నెం. 10**
**జూబ్లీహిల్స్**
**హైదరాబాద్ -** 500 034
Ph: Direct: 040-23548463, 23548055

# శ్రీ సాయి సుధా మాధురి

## పదిహేనవ భాగము

## రచయిత నుంచి నాలుగు మాటలు

నేను అంతగా సాహిత్య పరిచయం ఉన్నవాణ్ణి కాను, పాండిత్యం అసలే తెలియని వాణ్ణి. స్వామికి నాపై అపారమైన ప్రేమతో నాచే వ్రాయించిన అర్ధవేయినూట పదహార్లు **(558)** కవితలతో ఒక కవితా సంపుటిని " శ్రీ సాయిసుధా మాధురి'' పేర ప్రథమ భాగాన్ని భగవాన్ శ్రీశ్రీశ్రీ సత్యసాయిబాబా వారి **72**వ జన్మదినోత్సవ సందర్భంలో స్వామి పాదాలచెంత భక్తి పూజాపుష్పంగా సమర్పించుకొన్నాను. తరువాత స్వామి వారి **75**వ జన్మదినాన స్వామి స్వహస్తాలతో ద్వితీయ, తృతీయ, చతుర్ధ మరియు పంచమ భాగాలను ఆవిష్కరించి నన్ను దీవించి ధన్యుణ్ణి చేశారు. స్వామి **76**వ పుట్టినరోజు పండుగనాడు నాచే వ్రాయించుకొన్న "శ్రీ సాయిసుధా మాధురి'' ఆరవభాగాన్ని కూడా తమ పసిడి హస్తములతో ఆవిష్కరించి మరోసారి నన్ను ఆశీర్వదించారు. సుమారు అయిదు సంవత్సరాల కాలంలో వ్రాయబడిన ఈ గేయాల్లో ఆరు సంపుటాలను స్వామి చేతులమీదుగ విడుదల చేయబడ్డాయి. మరో ఆరు సంపుటాలు అనగా ఏడవ, ఎనిమిదవ, తొమ్మిదవ, పదవ, పదకొండవ, పన్నెండవ భాగాలను భగవాన్ శ్రీ స్వామి **77**వ జన్మదినోత్సవమైన నవంబరు **23, 2002** నాడు కరుణతో ఆవిష్కరించి నా జన్మకు ధన్యతను కలిగించారు. ఒక్కొక్క సంపుటిలో **558** కవితలు చొప్పున **6696** గేయాలు మస్తకం నుండి పుస్తకంలోకి మారిపోయాయి. స్వామి దివ్యానుగ్రహంతో అలా కవితాస్రవంతి నిరంతరం, నిర్విరామంగా సాగి నాచే సంకల్పింపచేసిన **18** భాగాలు పూర్తియై **19,20,21,22**వ భాగాలు (అనగా **12276** గేయాలు) కూడ పూర్తిగావించటం, **23**వ భాగం ప్రారంభంచేయటం కూడ జరిగింది. సాయి **78**వ జన్మదిన పండుగ రోజైన నవంబరు **23, 2003** న పదమూడవ, పదునాల్గవ భాగములను కూడ ఆవిష్కరింపచేసి స్వామి **79**వ జన్మదినమైన నవంబరు **23, 2004** న ఈ పదిహేను, పదహారు, పదిహేడు మరియు పద్దెనిమిదవ భాగములను కూడ

ఎ.వి.యస్. రాజు



విడుదలచేయుటకు అనుమతినిచ్చి నన్నానందింపచేశారు. సాయి సహస్ర చంద్రోదయ ఉత్సవంనాటికి (అనగా సుమారు స్వామి **81** సంవత్సరాల వయస్సు నాటికి) మిగిలిన **19** నుండి **24** భాగాలు కూడ పుస్తక ముద్రణకు ముస్తాబు కాగలవని నా ఆశ! నాచే వ్రాయించిన ఈ గేయాలలో చాలా వరకు ఆది, మధ్య, మరియు అంత్యప్రాసల ప్రాముఖ్యాన్ని గమనించవలసినదిగా భక్తులకు విజ్ఞప్తి. నక్షత్రపు గుర్తున్న గేయాలన్నీ ప్రాస ప్రాముఖ్యాన్ని సంతరించుకున్నాయి. అలాగే నేను వ్రాసిన **1800** పైచిలుకు సూక్తులలో సూమారు **1400** సూక్తులు రెండవ భాగమునుండి తొమ్మిదవ భాగం వరకు ప్రతి పుట అడుగుభాగమున ముద్రించటం జరిగినది. ఈ సూక్తుల ప్రాముఖ్యమేమంటే, రెండు లేక మూడు పంక్తులు కలిగి, ప్రతి పంక్తిలోను సమాన అక్షరాలు వ్రాయబడి, తొలి అక్షరాలు చివరి అక్షరాలు ఒకేలా ఉండటం గమనార్హం.

ఈ రచన సంకల్పించినప్పటి నుండి అనుక్షణం నా హృదయపరివేష్టితులై నా చేత ధారావాహికంగా వ్రాయించుకొంటున్నారు భగవాన్ శ్రీశ్రీశ్రీ సత్యసాయి బాబావారు. నేను రచయితను, కవిని, పండితుణ్ణి కాను కాని ఒక పారిశ్రామికవేత్తను. బాధ్యతల నిర్వహణలో నిమగ్నమై ఉన్నప్పటికీ శ్రీ స్వామి నన్నుపకరణంగా ఎంచుకోవటం నా పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నాను. ఒకే విషయం మీద సుమారు ఎనిమిది సంవత్సరాల్లో సుమారు **13000** గేయాలు లిఖించటం అనగా సంవత్సరానికి **1600** పైగా వ్రాయటం తలచుకుంటే ఆశ్చర్యంవేయగా అందున సాయిలీల గోచరించింది. మరొక్క విషయం ఏమిటంటే ఒక్క సంవత్సరంలో ఆరు భాగాలకు సరిపడ అనగా **3400** పైచిలుకు గేయాలు వ్రాయడం జరిగినది. ఈ కవితలన్నింటిని భగవాన్ శ్రీశ్రీశ్రీ సత్యసాయి పాదపద్మాలకు సమర్పిస్తూ అన్యధా శరణం నాస్తి అని భగవాన్ శ్రీశ్రీశ్రీ సత్యసాయి బాబావారి దివ్యపాద పద్మాలకు శరణు వేడుకొంటూ ఈ పుస్తకపుష్పాలు పరిపూర్ణంగా వికసింప చేయటంలో నాకు అనుక్షణం తన

ఎ.వి.యస్. రాజు

ఆప్యాయత అనురాగాలను అందించి సహకరించిన నా సహధర్మచారిణి చిరంజీవి లక్ష్మీసౌభాగ్యవతి వేంకట సత్యనారాయణమ్మకు, చిరంజీవులు నా పది మంది సంతానానికి మరియు హితులు, స్నేహితులు, పురోహితులకు అభినందనలు తెలుపుకుంటున్నాను.

**23.11.2004** ఎ.వి.యస్. రాజు.

( నాగార్జున కన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్ సౌజన్యంతో )

NCC





# కావ్య శిల్పి వంశక్రమం

1

నా రాశి వృషభరాశి, నక్షత్రం మృగశిర, పేరు వేంకటసత్యనారాయణ రాజు, మమ
నామమే మహాఇల్లాలు మత్ ధర్మపత్ని నామధేయంకూడ
కాకతాళీయం కావచ్చు కనకపుతాళీయం, కవనపుతాళీయం, కుంతలతాళీయం ఏదేని
కావచ్చు అది బలీయం
సాయి నామమున్నూ సత్యనారాయణరాజు, వంశం రత్నాకరం, అది కాకపోవచ్చు
అంశం అయినా ఆయన ఆధ్యాత్మిక అంకుశం
నాది సూర్యవంశం, కులం క్షత్రియం, కలం సాయిశ్రోత్రియం, హలం, పొలం, నారికేళం
అదే నా బలం
నా గోత్రం వశిష్ఠగోత్రం, నా గృహనామం అల్లూరి, నా తల్లిదండ్రులు వెంకమ్మ,
నారాయణరాజులు
శ్రీ సుబ్బరాజు, అక్కిరాజులు నా తాతముత్తాతలు, నా గ్రామం అంతర్వేదిపాలెంలోని
ఉపపాలెం పెదపాలెం
మాది జంబూద్వీపం భరతఖండం ఉభయ కృష్ణాగోదావరీ మధ్యప్రాంతం మూడు
దిశలు గోదావరి, నాలుగవ దెస జలనిధి అంబోధి ఇదో ద్వీపంలాంటిది
గోదావరి సప్త ఉపనదుల్లో సుషుప్తంగా, గుప్తంగా సప్తఋషుల పేర పారుచున్నవాటిలో
విశిష్టమైన
వశిష్ఠుని పేర పారేపాయ సముద్రంలో కలసే పవిత్ర స్థలం అంతర్వేది పుణ్యస్థలం,
తూర్పుగోదావరి జిల్లా, ఆంధ్రదేశం
సఖినేటిపల్లి మండలం, అంతర్వేది లక్ష్మీనరసింహస్వామి దేవాలయమునకు సుమారు
రెండు ఆమడల దూరం
కోనసీమగా ప్రసిద్ధిపొందిన పసిడి పవిత్ర భూభాగం భౌగోళికంగా ఇదీ నా జన్మస్థల
విహార విరిహార వివరం

ఈ వసుదైక కుటుంబంలో మాది వ్యావసాయిక కుటుంబం; తండ్రిగారు మాత్రం
గృహ, రహదారులు, నీటికాలువలు ఆదిగాగల
నిర్మాణంలో ఉత్తమ గుత్తవ్యాపారం కూడా చేసేవారు వ్యవసాయంతో పాటు నేనున్నూ
అదే సాగించి చేస్తున్నా
నా సంతానం కూడా అదే సాగిస్తున్నది, వారి సంతానం కూడా అదే బాటకావచ్చు;
నాకు పదిమంది పిల్లలు ఏడుగురు కుమారులు, ముఫ్వురు కుమార్తెలు.
ప్రస్థుతం ఆంధ్రుల రాజధాని నగరం హైదరాబాదు అని పిలువబడే భాగ్యనగరం
నివాసం, అది నా ఆవాసం, ఇదీ ఈ జన్మవృత్తాంతం
మరి గతజన్మసంబంధం అనగా ఏ జన్మసంబంధమో తెలీదు భగవాన్ సత్యసాయితో
అనుబంధం
ఆ భవబంధం బధిరబంధం కాదు తెగనిబంధం, తగినబంధం మా సంబంధం అది
తరుగని బంధం
తరులతల బంధం ఈ బంధమే నాచే శ్రీసత్యసాయి ఇప్పటికి పన్నెండువేల పైచిలుకు
గేయాలు లిఖింపచేశారు ( నేటికి సుమారు ఎనిమిది సంవత్సరాల్లో )
ఇరువదిరెండు భాగములు పూర్తియై ఒక్కొక్క భాగములో ఐదువందల ఏబదిఎనిమిది
గేయములతో అలరారుతూ
పరిపూర్తి ఆర్తితో ఇరువదిమూడవ భాగాన అడుగిడుగ అదియు అడ్డులేక సాగుతోంది.
ఇరువదినాలుగు భాగాలు భగవాన్ శ్రీ సత్యసాయి సహస్రచంద్రోదయ ఉత్సవంనాటికి
పూర్తిచేయ సంకల్పంతో ఉన్నాను.
మరిన్ని భాగములు వ్రాయగలనో లేదో నాకే తేలని తెలీని తెలివైన విలువైన నిలువైన
ప్రశ్న ఇది, కాదిది చిక్కుప్రశ్న
అయినా అందుకు సమాధానం అక్కరలేదు అది సందర్భానుసారం సాగే శ్రీ సాయి
సుధామాధురి మధురిమతో



శ్రీ సాయి సుధా మాధురి

పాటలకు మాటలకు పల్లవులు అనుపల్లవులు సాయియే సమకూర్చుతారు,
సరిదిద్దుతారు ముద్దు ముద్దుగా ముద్దమందారంగా
తక్కిన ఒక్క భాగము అనగా వెరశి ఇరువదినాలుగు భాగములు మొత్తం గేయముల
సంఖ్య సుమారు పదునాల్గు వేలు
నే కూర్చి, పేర్చి పేలవంకాని పేశల, ఆశల అవధూతకావ్యం గోప్యంగా గాక దేదీప్యంగా
లిఖించి
సత్యసాయి పాదాలచెంత నుంచి నా శక్తివంచన లేకుండా కృషిచేస్తానని కృషితో నాస్తి
దుర్భిక్షం సాక్షిగా శపథం చేస్తున్నా........

2

సప్త ఋషుల్లాంటి సప్తపుత్రులు నాకు, సప్తాశ్వారూఢునిలా వెలుగులు విరజిమ్ముతూ
వెలలేనివారిగా ఉంటున్నారు
సప్తవర్ణముల ఇంద్రధనుస్సులా మెరిసిపోతూ మంచిని పెంచి పోషిస్తున్నారు; దాన్నే
ఎంచి ఎంతో ఎదుగుతున్నారు
సప్తసముద్రముల ఆవలికి సైతం వెళ్ళి వ్యాపారం అపారంగా చేయగల ధీమంతులు,
నీతిమంతులు, నీతి కోవిదులు
సప్తకొండల దైవం వేంకటేశుని దయకు, అఖండమైన సత్యసాయి దయకు
పాత్రులైనవారు నా పుత్రులు, పౌత్రులు, దౌహిత్రులు.

3

మరినాకు ఉన్నారు ముచ్చటగా ముఫ్వురు పుత్రికలు, రామాయణ భారత భాగవత
పత్రికల్లా శ్రీదేవి, కౌసల్య, వాణి
శ్రీదేవి సిరులదేవీ నామధేయం నా అభిమాన రామునికి భార్య భావంగా, కౌశల్య
కౌశలంగా, కుశలంగా ఉన్నయామె రాముని తల్లియై రవికి కిరణం ఆయనకు
ఆశాకిరణంగా

ఇక వాణి నేను నమ్మిన సరస్వతి, శారద వీణాపాణి వాణి అలివేణి, గీర్వాణికి పారాణిగా
కనకపు రంగనికి రాణి అక్షరవాణి, అక్షయవాణి, అంతర్వాణి, ఆధ్యాత్మికశ్రేణి
మరి నాకు అష్టాదశ *మనువులు అలరారుతున్నారు అద్వితీయంగా అభ్యుదయంగా
ఆ సభ్య చిన్నారులు శుభప్రదంగా
ఇక వెరశి మా కుటుంబం నాలుగుపదుల సంఖ్యాబలంతో పుంజుకొంటోంది దినదినం
ధనధనంతో దగదగద్ధాయమానంగా
ఇక పున్నామనరకం నుండి తరింపజేసే పుత్రుల పేర్లు, వారు నాకు మిత్రులు,
సౌమిత్రులై సాహసపుత్రులుగా
అందు జ్యేష్ఠునిది జ్యేష్ఠానక్షత్రంతో ఇంద్ర, ఇందిర ఆవాహంగా ప్రతిష్ఠ గల అనంతమైన
ఆరాధనాభావంతో
శ్రీ వేంకటేశుని, రంగనాధుని మేళవింపులతో అనంత వేంకటరంగరాజు నామధేయం
అదే ధ్యేయంగా దివ్యంగా
ద్వితీయపుత్రుడే గాని అద్వితీయపుత్రునిగా, అమృతయశస్సుగా శ్రీమాన్
శ్రీమన్నారాయణరాజు రాజుగా రారాజుగా
తృతీయపుత్రుడు గోపాలకృష్ణుడు గొప్ప కృష్ణుడుకాని, గోపబాల కృష్ణుడు కాదు,
గోవులా సాధు, గోమేధికం సాటి
చతుర్థపుత్రుడు వేంకటనరసింహరాజు, సంకటములు సహించని రాజు సంచలనాల
సముంచితంగా సంతసింపజేసే రాజు
పంచమపుత్రుడు నారాయణరాజు తాతగారి నామధేయం నమోనారాయణః గా అదే
పారాయణగా సాగుతున్నవాడు
షష్ఠమ పుత్రుడు శ్రీరామనవమి పవిత్రదినాన జన్మించిన శ్రీనివాసరామరాజు సిరుల
శ్రీ విరుల రాజుగా, సరాజుగా, మారాజుగా, మా మంచి మహారాజుగా
కనిష్ఠపుత్రుడు కోదండ హరినాధ శ్రీరామరాజు కోటివిధాల ఉత్కృష్టునిగా,
లబ్ధప్రతిష్టునిగా, శిష్టునిగా, శ్రేష్ఠునిగా





శ్రీరాముడు జన్మించిన పునర్వసు నక్షత్రములో తత్‌నామమే తనదిగా జేసుకొని
జన్మించినవాడు తన జన్మకు చరితార్థంగా
ఇక కోడళ్లు, అల్లుళ్లు, మనుమల పేర్లువ్రాసి విసిగించదలచనూలేదు, ఇది
పొడిగించదలచనూ లేదు పొడిపొడిగా, వడివడిగా నడయాడే కావ్యంగా.........

*మనువులు అనగా మనుమలు మరియు మనుమరాండ్రు అని అర్థం.

**4**

నాకు ఐదుగురు సోదరీమణులు అందరూ అక్కలే, అన్న అగ్రజులు ఒక్కరు,
మరొక్కరు పసితనంలోనే గతించారు నేను మా తలిదండ్రులకు అష్టమ మరియు
కనిష్ఠ సంతానం
నా బాల్యమున పసిబాలునిగ నుండగ పాము పడగనీడ నాపైపడి సాయికి జరిగిన
చందముగా అందుకు సాపత్యంగా జరిగెనని వినికిడి
మరి మేనల్లుళ్లు, మేనకోడళ్లు వారి వారి సంతానం మరియు అన్నగారి సంతు అందరం
కలిస్తే శతాధికంగా ఉన్నాం
పెత్తండ్రులు, పినతండ్రులు, మేనత్తలు, మేనమామలు, వారి వారి పుత్రులు, పౌత్రులు,
ధౌహిత్రులు కలిస్తే చతుశ్శతాధికంగా ఉంటాం.

శుభం

# శ్రీ సత్యసాయి గేయ మాలికా మూలిక

1. ఆ సత్యసాయిని దర్శించిన క్షణం నాలో భక్తిభావాలు వెల్లివిరిశాయి
2. ఆయన అశేష విశేష శేష శయన శాయి
3. ఆయన ఆర్ద్రపు కనులతో కనుగొనే శివసాయి
4. ఆయన హృదయం కాదు ఎన్నటికి కఠినపు రాయి
5. ఆయన భక్తులకు కాదు ఏనాటికి ముమ్మాటికి పరాయి
6. ఆయనను నమ్మకుంటే ఎవరైనా ఔతారు కిరాయి
7. ఆయనను చూడని నేత్రాలకు మిగిలేదిక రేయి
8. ఆయన మనసు మనిషి ఆరోగ్యాన్ని పెంచే గోక్షీరపు నేయి
9. ఆయన హృదయం నవనీతంటాంటి మృదు మధుర మిఠాయి
10. ఆయనను విశ్వసించనివారు ఔతారు నిజంగా ఆకతాయి
11. ఆయన నమ్మకానికి పాత్రుడవు కాకుంటే నీకు తీరదెన్నటి కా బకాయి
12. ఆయనను నీవు మనఃపూర్తిగా నమ్మితే కాగలవు నీవు కలికితురాయి
13. ఆయన విశ్వాసం పొందకుంటే ఉండదు నీ కెన్నటికీ ఏ విధమైన హాయి
14. ఆయన దర్శనభాగ్యం వేయివేలకోట్ల రూప్యములకు సమానమోయి
15. ఆయన వాత్సల్యం అనుభవిస్తే భక్తితో చమరిస్తుంది నీ కనుదోయి
16. ఆయన అనుగ్రహం లేకుంటే ఔతావు నీవు నీచపు మొక్క గంజాయి
17. ఆయన  అనుగ్రహం పొందితే లభిస్తుంది నీకుత్తమ స్థాయి
18. ఆయన ఏదేమైనా తన భక్తులను కాపాడుకొనగలిగే దైవ దళవాయి
19. ఆయన పవనంలో సృష్టించేవాటి కుంటుంది చిరస్థాయి
20. ఆయన వితరణలో విరగబూసిన విరిజాజికాయిలాటి కర్ణుడోయి
21. ఆయన గడసరులకైనా కాదు గడుగ్గాయి





22. ఆయన అందరి ఆంతర్యాల నెరిగిన గోసాయి
23. ఆయన సాంగత్యం మన మలినాలన్నీ వదల్చగల షీకాయి
24. ఆయన సర్వం త్యజించిన సర్వసంగ పరిత్యాగ కాషాయి
25. ఆయన అందరికి అన్నీ అందించి తనకొరకు మాత్రం ముట్టడు ఒక్క రూపాయి
26. ఆయన అన్యుల ఎడ అన్నెం పున్నెం ఎరుగని చిరుపాపాయి
27. ఆయన అకృత్యాలను ధర్మవిరుద్ధాలను చెండాడే సిపాయి
28. ఆయన సర్వ విభూతి సృష్టికర్తల స్రష్ట  శ్రీసత్యసాయి
29. ఆయనది ఎనలేని ఎవరికీ లేని మంచితనం అదే ఆయన ఆనవాయి
30. ఆయన కిరాతకులకూ కితాబు నీయగల కిరణ్మయి
31. ఆయన ఆర్తులకు పవిత్రమూర్తులకు కూడ అనురాగమయి
32. ఆయన పామరులకు అమరులకు సోమరులకు కూడా ప్రేమమయి
33. ఆయనవి విశ్వామిత్ర సృష్టి కాదు అవి విశ్వానికి మిత్రపు సృష్టి అనిపిస్తాయి
34. ఆయన అవతరించిన పూర్వావతారం షిర్డిసాయి
35. ఆయన ఉత్తరావతారం ఉత్తమ దేవదూత ప్రేమసాయి
36. ఆయన సన్నిధిలో ముముక్షువుల మనసులు తన్మయత్వంతో తరిస్తాయి
37. ఆయన మాంత్రికుడు తాంత్రికుడు అనే రోజులు మారాయి
38. ఆయన ఈ అవనిలో దశవర్ష ప్రాయం వరకూ సర్వసామాన్య అబ్బాయి
39. ఆయన అనంతపురవాసుల కిపుడు దాహార్తి తీర్చిన బాబాయి
40. ఆయన పుట్టిన పుట్టపర్తికే నిలిచాడు పెద్దదిక్కయి
41. ఆయన అన్ని ఆకాంక్షలు పుట్టపర్తికే కాక అనంత విశ్వానికే అంకితమయ్యాయి
42. ఆయనతో పెనవేసుకొని హైందవ భావాలకు ఆలవాలమై ఆ ప్రాంతాలు నిలిచాయి
43. ఆయనను ఆ ప్రాంతవాసుల ఆత్మలు ఆరాధనతో కొలుస్తాయి
44. ఆయనను ఎందరో ఎంతగానో కీర్తించే కీర్తిచంద్రికలు దేశ ఎల్లలు దాటాయి

45. ఆయనను తిలకించిన ఆ క్షణం భక్తితో నా హృదయతంత్రులు మీటాయి
46. ఆయన ఆ ఆరామం నుండి బయల్వెడలే ఆ సన్నివేశం చూశాం అందరం ఆశీనులయి
47. ఆయన రాకకు ఎదురుచూసే మనందరం తారకలుకాగా ఆయన చంద్రుడోయి
48. ఆయన ఆ క్షణంలో అరుదెంచి చూపే ఆ దరహాసాలు మనలను తరిపంజేస్తాయి
49. ఆయన కార్యాలను సాధించే కర్మవీరుడు కాని కార్తికేయి
50. ఆయన ఆర్తులకు అన్నమిడే అన్నదాతగా పేరొందిన అజేయి
51. ఆయన స్థానం ప్రస్థానం అది అందరి ఎదలలో నిలచిన ఆయన నివాసమోయి
52. ఆయన నవరసభరిత గాత్రం అందరికది వీనుల విందోయి
53. ఆయన సప్తపదుల పదును జీవితం ఆయన జీవితంలో అదో మైలురాయి
54. ఆయనను కనులవిందుగ వీక్షించటం అది నయనానందకరమోయి
55. ఆయనను ఉపేక్షించిన వారికందరికి నరకప్రాయమోయి
56. ఆయన అమర ప్రేమకు పాత్రుడవు కావోయి
57. ఆయన పలుకులలోని యతిప్రాసల ప్రాపకోపమానాలు అద్వితీయాలోయి
58. ఆయన సందర్శనం క్షణమే అయినా అది పరమపూజ్యమోయి
59. ఆయన నిరంతర సత్యాన్వేషణలో మునిగి తేలునోయి
60. ఆయన మౌనం మనకు మాన్యం ధన్యం అది పరమ పూజ్యమోయి
61. ఆయన ఆర్తులకు అర్థమిడుటలో ఆర్థికస్తోమత గల అపర కుబేరుడోయి
62. ఆయనను కీర్తించని కీర్తనలకు కీర్తి లేదోయి రాదోయి
63. ఆయనలోని దానగుణం వితరణ పదానికే వింజామర కదటోయి
64. ఆయన సౌశీల్యం సమానత్వాల గుణగణాలకు ఆలవాలమోయి
65. ఆయన జీవితం సంగ్రహాల సాంఘికాల సారూప్య దేదీప్యమోయి
66. ఆయన నా రాముడంతటివాడు, ఆయన తల్లి కౌసల్యయే కాని కాదు కైకేయి





67. ఆయన యెడ జానకి రామయ్య బాధ్యతలు భ్రాత భరతునికి సమానమోయి
68. ఆయన నుండి అంగుళీయాన్నందుకొన్న క్షణం అయ్యింది నా హృది తుళ్ళింతల తువ్వాయి
69. ఆయనను ఆశ్రయించిన వారికి ఆయన కారుణ్యమయి
70. ఆయన ఆదరపు ఆంతర్య సౌందర్యం అనిపించింది పక్వానికి వచ్చిన బొప్పాయి
71. ఆయన అన్యాయాలను అరికట్టి ఆనందజ్యోతిని వెలిగించి అంటించే చెకుముకి రాయి
72. ఆయన అన్యాయాలనైనా న్యాయబద్ధంగా సాగించగల నిర్మల కొక్కిరాయి
73. ఆయన అనుమతి లేనిదే పుట్టపర్తిలోని వ్యక్తులెవరూ గడపకూడ దాటలేరోయి
74. ఆయన పుట్టపర్తి విడిచిన దినం ఆ ప్రజకు పుట్టె మునుగునోయి
75. ఆయన ఆధ్యాత్మికం అందరికీ అది అమృతసౌరభ విభవమోయి
76. ఆయన దివ్యదృష్టి సృష్టికి సమిష్టి పరాకాష్ఠ ప్రక్రియేనోయి
77. ఆయన ఊహలు ఊహాతీత మతాతీత మౌక్తికాలోయి
78. ఆయన అందరి తప్పుల తుప్పును వదిల్చే ఆకురాయి
79. ఆయన అందరికి ఆప్తమిత్రునిగ మెలగునోయి
80. ఆయన విద్య వివేకం వేదాంతం అది సర్వమానవ సమానత్వంగా నిలిచాయి
81. ఆయన కార్యక్రమాలు అక్రమాలెరుగని విక్రమాలై వెలిశాయి
82. ఆయన అనిత్య అవిశ్రాంతి విక్రాంతి అనుపమమోయి
83. ఆయన ఆ చేష్టల చేష్టితాలు నమ్మని వారికి కడకు ముష్టిఘాతాలే సంభవమోయి
84. ఆయన ఆపాదమస్తక కాషాయ వస్త్రధారణ ఆప్యాయతకు అది సంకేతమోయి
85. ఆయనలో మౌని, మునిత్వాలు మునిగియుండి పెనుగులాటలు ఆడుతుంటాయి
86. ఆయన మంది మార్బలం అక్కరలేని ఏకఛత్రాధిపతి ఆయనే నోయి
87. ఆయన మహిమలు తాయత్తులు అక్కరలేని మహత్తులు చూపగలుగుతాయి
88. ఆయనలో లేనిది కోపం, తాపం, పాపం ఇక ఉన్నది ప్రేమతత్వమేనోయి

89. ఆయన ఆరంభశూరత్వమున్న ఆంధ్రుడు కాదు, పాంధుడు కాదు కార్యదీక్షగల పరమ యోగీశ్వరుడోయి

90. ఆయనలో ధ్యాన నిష్ఠా గరిష్ఠ పరిపుష్టతలు పురివిప్పాయి

91. ఆయన ఆపాదమస్తకం సూక్తుల పుస్తకంగా మారినవాడోయి

92. ఆయన నమ్మినవారి అవసరాలకి ఆదుకొనే ఆప్తమిత్రుడోయి

93. ఆయన జీవితమే మాన్యమైన నిత్య నూతనత్వాన్ని చాటునోయి

94. ఆయనను చేరిన వారికి చేటు లేక చోటు చూపగల చేతనుడోయి

95. ఆయన సాంఘిక దురాచారాలెదిరించిన సాధువోయి

96. ఆయన హైందవ తత్వం పూర్తిగా జీర్ణించుకొన్న వైతాళికుడోయి

97. ఆయన శిష్యప్రశిష్యులు లేని పారమార్థిక ప్రయోక్తోయి

98. ఆయనను ఒక్కసారి దర్శించితేనే పాపాలు పటాపంచలై పోతాయి

99. ఆయన భారతానికి భాష్యం చెప్పగల భాష్యకారుడోయి

100. ఆయన గూర్చి నే లిఖించిన పంక్తులు ఇంతటితో నూరవుతాయి

101. ఆయనకు మరి ముప్పదేండ్లకు నూరేళ్ళు నిండుతాయి

102. ఆయన భావాలు భవిష్యత్తులో భారతావని భావాలై స్పందిస్తాయి

103. ఆయన మమతానురాగాలవి ఈ ఇల తిరిగే తారలై తిరుగుతాయి

104. ఆయన భక్తి భాష్యాలు స్వేచ్ఛానువాదాలై మనల నలరిస్తాయి

105. ఆయన దర్శనంతో అనర్థపు ఆలోచనలు మన నుండి దౌడుతీస్తాయి

106. ఆయనకు వందనం అభివందనం చేయని చేతలతో, చేతులతో పరుండకోయి

107. ఆయన కీర్తిచంద్రికలు చందనపు బొమ్మలై అలరారుతున్నాయి

108. ఆయన ఆ అవతారం సుతారమై ధ్రువతారగా అవతరించిందోయి

109. ఆయన నెలకొల్పిన ఆరోగ్యకేంద్రం సర్వమానవాళికి అది కరుణతో ఒసగిన వరమోయి





110. ఆయన ఆధ్యాత్మిక అధ్యాపకునిగా అవతరించెనోయి

111. ఆయన అవధులులేని ఆత్మీయత అది అనుపమ అపురూపమోయి

112. ఆయన సత్యంగూర్చి బోధించిన సంగతులు దివంగతుల సైతం తరింపజేస్తాయి

113. ఆయన బోధనలు ముమ్మాటికి ముముక్షువులకు మోక్షాన్నిస్తాయి

114. ఆయన తలపులు మన చెడు తలపుల తలుపులు మూస్తాయి

115. ఆయన అన్ని పనులు పాటలు, మాటలు, మధుర భక్తిభావాన్ని బోధిస్తాయి

116. ఆయన మనలను భక్తిజ్ఞాన పల్లకిలో అధిరోహింపజేసి ఆ బరువుకి బాబోయి అనక మోస్తున్న బోయి.

పుట్టపర్తిలో **1996** అక్టోబరులో మా పర్యవేక్షణలో నిర్మించిన "శాంతి భవనం" ప్రారంభోత్సవం ప్రశాంతినియంలో జరిగింది. ఆనాడు బాబావారి దివ్యసన్నిధానం మరొకసారి లభించింది. అప్పటిలో నేను ఆశువుగా రచించిన **116** పంక్తుల కవితపై "శ్రీసత్యసాయి గేయమాలికా మూలిక"ను స్వామికి సవినయంగా సమర్పించుకొన్నాను. ఆ మూలికలో ప్రతి పంక్తి అనే పదంతో మొదలై సాయిలోని అనే అక్షరం అంత్యమున ఉంది కాబట్టి ప్రతి చరణానికి **"యి"** అనే వర్ణం అంత్యవర్ణంగా నిలుస్తుంది. ఇది సహజసిద్ధంగా సమకూరిన చరణవిన్యాసము. అంతా స్వామివారి దయ. ఈ కవిత "శ్రీ సాయిసుధా మాధురి" ప్రథమ భాగమునందు ప్రచురించబడినది.

# మహాశివరాత్రి పవిత్ర జాగరణం

1. సత్యసాయి హైందవ ఆధ్యాత్మికానికి అద్వితీయ అమర సమర క్షేమకరమైన ఆశాకిరణం
2. ఎవరికెరుక మమతలే కాని మతములక్కరలేని ఆ అభిమాన అవతార కారణం
3. ప్రేమాభిమానాలు ప్రేమతో అందరికి అందించుటే ఆయన సాగించే వితరణం
4. అదే ఆయన అమలు జేస్తున్న సత్యం, శివం, సుందరంల అభ్యాస అవతరణం
5. తత్క్రియే సత్క్రియగా భారతీయులకు ఆయన ఒసగుతున్న దివ్యలోక సంభరణం
6. పవిత్ర పుట్టపర్తిలో ప్రతి అడుగు కొట్టవచ్చినట్టు కాన్పిస్తుంది వివిధ జాతుల పర్యావరణం
7. ద్యోతకమౌతూంటుంది అట అదో అనూహ్య అర్థ, అంగ బలములక్కరలేని వాతావరణం
8. కింకర్తవ్యం తెలియని వారికి ఆయన కర్తవ్యాన్ని చూపుతున్న పుత్తడి ఆభరణం
9. మార్తాండునికైనా మచ్చకలదేమోగాని చేస్తున్నారాయన మచ్చలు లేని వైదిక వేదికా రణం
10. పంచుతున్నారు పుట్టపర్తిలో ఆధ్యాత్మిక ఆర్తులకు ప్రతినిత్యం పౌరోహితునిగా పసిడి చూరణం
11. ఆయన అవనిని అటూ ఇటూ, ఇటూ అటూ ఎటూ ఆధ్యాత్మిక కొలతలు కొలుస్తున్న కరణం
12. వేదాంతాన్ని మయూర వారసత్వంలా నృత్యం చేయిస్తున్నారు అది ఆగితే ఆపితే ఆధ్యాత్మికానికి తథ్యం మరణం
13. ఎందరో భక్తులకు చిరు మహిమలు జూపి కలిగిస్తున్నారు సత్యసాయి వారికి ఆధ్యాత్మిక ప్రేరణం





14. అయ్యిందది ప్రపంచానికి పల్లె కాని, పల్లె రేపల్లెగా పుట్టపర్తిని తీర్చిదిద్ది అది ఆయన ఒసగుతున్న వరం ఆ ఆవరణం
15. తను ప్రతి ఉపన్యాసానికి ప్రథమంగా ఆలపించే పాటే గీటురాయిగా సాగే పల్లవి, కానక్కరలేదదే రాగం శంకరాభరణం
16. తెలిసీతెలియక కొందరు ఆయన భక్తిని, శక్తిని, యుక్తిని, రక్తిని, అనురక్తిని చేసుకొంటారు అవహేళనలతో మారణం
17. స్వామి ఎంతటి క్లిష్ట, కష్ట కార్యాన్నైనా సాధించి, శోధించి జేస్తారు సర్వవేళలా సర్వేశ్వరునిలా సర్వసమీకరణం
18. ఔతాయి కోకొల్లలుగా స్వామికార్యాలు నిత్యం సత్యంగా జేసే ఓ సూత్ర, గాత్ర పవిత్ర ప్రకరణం
19. స్వామి చేసే ప్రతి మహిమ మహిలో కాదెన్నటికి ఈ ఆర్యావర్తాన అది అకారణం
20. ఆయన పుట్టపర్తిని పట్టుమని ఆ చిన్నిపల్లెను చేస్తున్నారు నిత్యకల్యాణం పచ్చతోరణం
21. స్వామి ఏది చెప్పినా ఏది చేసినా మనకా నిముషం తెలియకున్నా ఔతుందది సత్య సకారణం
22. సత్యసాయి ఎంతటి ఆధ్యాత్మిక వేదాంత సమస్యనైనా అప్పటికప్పుడు ఆశువుగా చెప్పి చేస్తారు పూరణం
23. ఎంతటి జటిల సమస్యకైనా వేదాంత రహస్యానికైనా సాయి తృటిలో ఇస్తారు వివరణం
24. వేస్తారు వేషాలెందరో సాయిలా గుండురాయిలాటివారు కాని కాలేరలా, అయితిమనుకున్న అది అగు ధ్వన్యనుకరణం
25. అందరికి ఆత్మీయునిగా ఆత్మావలోకనంతో ఆప్తబంధువుగా అందిస్తాడు తన అంతఃకరణం
26. నచ్చిన మెచ్చిన భక్తుల మదిలో సదా సదుద్దేశంతో మ్రోగిస్తాడా మ్రోత మన మ్రోల ఈ రణం

27. సత్యసాయి సహజకవి, సహజపండితుడు, సహజ సకలవిద్యల సంజాతుడు
లేదు ఆయనకు తెలియని వ్యాకరణం

28. లేరాయనకెన్నటికి ఎందునా, ఎక్కడా సాటి రాగలవారు ఆయననంటి లేదు ఏ
అనుకరణం ఉన్నదభివ్యక్తీకరణం

29. అధికారాలు అక్కరలేని సర్వాధికారి ఆయన, ఆయనే ఒక నిత్యనూతన అపురూప
అధికరణం

30. చేస్తున్నారు సత్యసాయి సర్వమత సమ్మిళిత, సంఘర్షణ రహిత, రసరమ్య
సంస్కరణం

31. సాయిని ఆయన స్థాయిని, కీర్తిని ఆ మూర్తిని ఎవరూ, ఎన్నడు, ఎక్కడ
చేయలేరు అపహరణం

32. ప్రతి పని తనకు కరతలామలకం అయినా ఎవరైనా తప్పుజేసినా వారికీయడు
మరెన్నడు ఎట్టి వాద ప్రహరణం

33. స్వామి శిష్యులకు వినిపించే రాగాలన్నీ దివ్య, భవ్య పుష్యరాగాలే అదే మనకు
ఆయన అందించే అరణం

34. నాస్తికత్వాన్ని నామ్‌కేవాస్తేగ కాకుండా సలుపుతున్నారా సంఘర్షణల, సంప్రోక్షణల
సంహరణం

35. దాతృత్వం ఆయన సహజ వృత్తి దానికుండదు నివృత్తి అదే ఆయన ప్రవృత్తి
ఈ ధరణికి అదే సాయి చేసే భక్తిధారణం

36. చేస్తున్నారు స్వామి నాస్తికత్వముపై ఆస్తికత్వపు తత్వ అపార కృపాపారావార
విజృంభణంతో అందిస్తున్నారు అమృతలబ్ధీకరణం

37. ఏ క్రియ అయినా మనసా, వాచా, కర్మణా స్వామి చేస్తారు ఆయన ఎక్కడ
ఏమిజేసినా అది త్రికరణం

38. సర్వజగతికి జాగృతి కల్పించి ఆకృతినీయగలవాడు ఒక్క సత్యసాయి ఆయనే
మానవాళికంతటికి శరణం





39. అఖిల అవనిని ఆంధ్రదేశాన్ని అనంతపురాన్ని, పుట్టపర్తిని స్వామి చేశారు
చేస్తున్నారు ఆధ్యాత్మికాపారిశ్రామికీకరణం

40. చేయరెన్నటికి శ్రీ సత్యసాయి తన స్ధాయి మరచి మతాల మతలబుల మానవత
లేని వర్గీకరణం

41. నైనం ఛిన్దన్తి శస్త్రాణిగా మరేక్రియ సలుపని క్రియాశీల కార్యకర్తగా చేస్తారు
పరిసరాల నైసర్గీకరణం

42. గతాలు స్వగతాలు అక్కరలేని అక్కరకురాని ఆ వివరణాల జోలికిపోయి
చేయరు చర్వితచరణం

43. మమతలు, ఆదరణలు, వితరణలు అవే అట జరుగుతున్న మహోన్నత
మంత్రోశ్చారణం

44. వాయునందన హనుమకు రాముని కార్యంలా, స్వామికి నేనేదేని ఓ కార్యంజేస్తే
అదే నాకు గర్వకారణం

45. సర్వులకు ఆయన దర్శనం, వీక్షణం, కారుణ్యం అవే అందరికీ ఒనగూడే సర్వరోగ
నివారణం

46. కనబోము, వినబోము ఏ స్వాముల్లోను ఆయనిది అంతటి అపూర్వ నిజ నైజ
ఆదరణం

47. పునరపి జననం, పునరపి మరణం అన్నదే స్వామి చేసే పురాకృత, సుకృత,
ఆకృతిగా కృతకంగాని పునః పునః ఉపదేశ పునశ్చరణం

48. చేస్తున్నారు సాయి వర్తమాన ప్రవక్తగా ఓ మహత్తర ఆధ్యాత్మిక ధనుర్విద్యా
ధారణా ప్రచురణం

49. స్వామి జీవితమే మనకు సోదాహరణ, ఉజ్జ్వల, ఉపమాన ఉపమేయాల
ఉదాసీనత కాని, అది లేని ఉదాహరణం

50. నిమ్నపు వారైనా, ఉత్తమ సంజాతులైనా నిను నమ్మకంగా నమ్మిన వారికి నీవే
భవహరణం

51. కావలె సత్యసాయి సర్వకార్యక్రమాలే మనకు నిత్య, కృత్య, సత్య, ఆవశ్య, ఆధిపత్య ఆచరణం

52. సాయి పంచాక్షరీ, విష్ణు సహస్రనామ, గాయత్రీమంత్ర ఆదిగాగల అధ్యాపక, అధిదేవ, ప్రభావ పరికరణం

53. సత్యసాయి అయ్యారు ఉన్నత భావాల ఉజ్జ్వల భవిష్యత్ భారతావనికి కలిగించగల మానవరూప ఉపకరణం

54. వైదికం, భారతం అంటే యువతరానికి కరతలామలకం చేసి చేస్తున్నారు దానికి ఓ చక్కని నామకరణం

55. రాముడు, సత్యసాయిరాముడు చేసేది త్రికరణ శుద్ధి, బుద్ధి గల సత్య, నిత్య, ధీరోదాత్త ధర్మాచరణం

56. సాయి హైందవాన్ని సైతం సైంధవునిలా అడ్డుకొనే వారిని క్రోడీకరించి చేస్తున్నారు నిజ సూత్రీకరణం

57. ఏలాటి గ్రహపాటు వారినైనా ఆగ్రహపాటు చూపక వారికి చేస్తారు కారుణ్యానందకరణం

58. ఎన్నో దేశాలవారు, మతాలవారు  అవసరమైన వేళ వారందరితో చేయించగలరు స్వామి సత్కార్యాచరణం

59. సాయి మత, మహా మహా మౌఢ్యాలకు మతాతీతంగా వివరణ ఇచ్చి చేస్తున్నారు సవరణం

60. సత్యసాయి చేస్తున్నారు ఆధ్యాత్మిక కార్యక్రమాలు, పెద్దలైనా యువకునిలా క్రమబద్ధీకరణం

61. ఎందరో ఎరిగీ ఎరుగని వారిని కూడా తన సైద్ధాంతిక, రాద్ధాంతరహిత మహిమల, ప్రేమ ప్రేరణలతో చేస్తున్నారు వశీకరణం






62. స్వామియెడ రోషమున్నవారికైనా రోహిణీకార్తెకైనా ఆయన చల్లని చూపు సోకగానే అవుతుందది శీతలీకరణం

63. ఝుమ్మనే తుమ్మెదలా సాయి నెమ్మదిగా నాస్తికులపై వ్రాలి చేస్తారు వారిలో ఆస్తిక ఫలధీకరణం

64. భగవాన్ సత్యసాయి ప్రతి మహాశివరాత్రికి చేయిస్తున్నారు మనతో సంచలనం కలిగించే పవిత్ర జాగరణం

ˇ :- **64** పంక్తులున్న పై గేయమందు ప్రతి పంక్తిలోను చివరి పదాలు వేరైనా చివరి రెండక్షరాలు ఒకే అక్షరాలు కావడం ప్రత్యేకం. ఈ అరువదినాలుగు పంక్తుల అక్షరాల మాలలో నా ప్రాసల ప్రాపకాల, ప్రాప్తకాల ప్రమేయాన్ని నిసిత నిశ్చల దృష్టితో పరిశీలించగలరని ప్రార్థన. పై గేయాన్ని శ్రీ సాయి సుధామాధురి ద్వితీయ భాగమునందు ప్రచురింపబడినది, మరియు ఇదే గేయాన్ని **21-02-2001** మహాశివరాత్రి పవిత్రదినాన ప్రశాంతినిలయంలో స్వామి తన సమక్షంలో వేలాది భక్తుల ఎదుట చదువమని ఆజ్ఞాపించగ చదివి వినిపించడం జరిగినది. ఈ గేయాన్ని ప్రియ పాఠకుల సూచనమేరకు సప్తమ, అష్టమ, నవమ, దశమ, ఏకాదశ మరియు ద్వాదశ భాగములందు కూడ ముద్రించడమైనది.



క్రమ సంఖ్య : 1 ధారావాహిక సంఖ్య : 7813

క్షణాలు, నిముషాలు, ఘడియలు, జాములు, రోజులు వారాలు, పక్షాలు మాసాలు,
సంవత్సరాలు, పుష్కరాలు, వందలవత్సరాలు, యుగాలుగా నడుస్తున్న కాలంగా
అక్షరాలు, పదాలు, పంక్తులు, పద్యాలు, శ్లోకాలు, వచనములు, గేయాలు
నీటి బిందువులు కలిస్తే చిరువాగు, ఆపై నది, ఆ నదులు కలిసే సంగమం సముద్రం
అలానే నా సాయిసహిత్యంలోని సాయిసుధా మాధురి ప్రథమంలో పద్దెనిమిది
పాటలుగా ఆరంభమై ఆపై శతకమై
ఆపై అర్ధవేయిన్నూట పదహారులై అట్టివి నేటికి పదునైదు భాగాలుగా మారి
ఇక మరి మూడు భాగాలతో పద్దెనిమిది భాగాలై ప్రారంభ సంఖ్యకు
ప్రతీక యనవా, ప్రతి పద్యానికి ఒక అష్టాదశ భాగంగా మారెననవా, సాయి రాముడు
దయతలస్తే అది ఇంతింతై అన్నట్టు
అయోధ్యారాముని కథను వాల్మీకి ఇరువదినాలుగువేల శ్లోకాలను లిఖించినట్టు వినికిడి
అదే రీతిగా భాగాలు ఇరువది నాలుగు కనీసం అందు సగం సంఖ్యగా
పన్నెండువేలు వ్రాయ యత్నించాలని ఆశ, నా ఆశ అడియాశ చేయరు సాయియని
ఇంతవరకు నా కోరిక ఒక్క పర్యాయంకూడ సాయి వమ్ము చేయలేదు
ఏ ఆరళ్లు లేక ఈ ఆరేళ్లు పరవళ్లు త్రొక్కుతూ
ఈ దశగల దసరాతో నిండెను అర్థపుష్కరం పుష్కలంగా
పద్దియములు విద్దియలేని నేను పూర్తికావించటం అది పరిపూర్తిగా
సత్యసాయి అనుపమ అనుగ్రహంతో జరిగిన, జరుగుతున్న ఈ కావ్యం కలకాలం
మనగలగాలని సాయిని ప్రార్థిస్తున్నా!

క్రమ సంఖ్య : 2 ధారావాహిక సంఖ్య : 7814

* నందనంద గోపాలుడు ఆనందగోపాలునిగా ఆ నందగోపాలుడున్నాడు
నందగోపాలునిగా, రామునిగా, శ్రీరామునిగా, సాయిరామునిగా సాగుతున్న సాయి
నందనందనుడేకాడు కౌశల్యానందనగా ఈశ్వరాంబనందనునిగాను
నందనం వందనం చందనం దశరథనందనంగాను సాయి అవతారాలు అనంతంగా
అనంతంలో వెలసినసాయికి చందనం.





క్రమ సంఖ్య : 3 ధారావాహిక సంఖ్య : 7815

భగవాన్ సత్యసాయి నన్నులోనికి పిలిచి నాచే సాయిగూర్చి రచించిన వచించిన
రచనలు, వచనములు చదివించుకొని పోతన, పెద్దనలాటి అలనాటి కవుల సాహిత్యం
విశ్వనాధ సత్యనారాయణగారు వ్రాసిన కొన్ని విషయాలపై వివరంగా చర్చించి
అపై నన్ను సహజ కవియని శ్రీమాన్ నరసింహమూర్తిగారు విద్యార్థుల సమక్షంలో
తెలిపి వాక్రుచ్చటం వాక్దేవి ఆనతిగా భావిస్తా!
నన్ను భుజం ముమ్మారులు తట్టి స్వల్పంగానే చదువుకొన్న రాజు అనల్పంగావ్రాయటం
అది సరస్వతీ కటాక్షం అని, సహజకవియని సాయి నన్ను సంభోదించుట స్వామి
కటాక్షంగా భావించా
ఇక నాకేం బిరుదులు కావాలి? బిరుదులు బింకముకన్నా సాయి సమక్షమే నాకు
క్షేమం, ఇష్టం
అది ప్రతిష్ఠమా! కాదా! యన్నది కాదిక్కడ ప్రశ్న అది నాకు ప్రతిదినం ఇష్టం అభిమాన
అభీష్టం సాయి అద్భుతచేష్టలకు నా సాహిత్యం చేయాలి నిలువెత్తు
సాక్ష్యం అదే నా ధ్యేయం.

క్రమ సంఖ్య : 4 ధారావాహిక సంఖ్య : 7816

సాయి సత్యసాయి స్మరణం సంతోషం ఆయని స్మరణే ఆచరణీయం
సాయి తలంపే నీ తలవంపులన్ని తుడిచేస్తుంది అది కంటితడితో తడిపి శుద్ధిచేస్తుంది
సాయి దర్శనం నా సర్వదురితాలను దుర్గుణాలను దునిమి కడతేరుస్తుంది
సాయితో భాషణం, సుమధురభాషణం, సుభాషితం ఇక శభాష్ సాయిస్నేహం.

క్రమ సంఖ్య : 5 ధారావాహిక సంఖ్య : 7817

భగవాన్ సత్యసాయి బ్రహ్మ భగవతి సరస్వతుల సత్యమైన, నిత్యమైన
సమ్మేళన సహకారాలతో సాహిత్య సేవనం రసరమ్య రామరసామృతం సాయిసుధా
మాధురీ మధురిమలు
సరిగమల సంగీతంగా ఆ గీతాలు గీత గోవిందంగా కాకున్నా రీతి, నీతి గోవిందంగా
భజింపబడుతూ
సృజింపబడుతూ ఆ సృజనాత్మకత నా కందిస్తున్న సరస్వతీ సత్యసాయిలకు సాష్టాంగం.

క్రమ సంఖ్య : 6 ధారావాహిక సంఖ్య :7818

నీతి సూత్రాలు అవినీతి శాస్త్రాలు అవి అస్త్రాలుగా ప్రయోగిస్తే
అవినీతి శాస్త్రాలే అందలం ఎక్కుతాయి అందరికి మక్కువౌతాయి
నీతిసూత్రాలుఎన్నటికి చెక్కుచెదరవు బెదరవు
అనినీతి శాస్త్రాల విజయం తాత్కాలికమే! కాని నీతి విజయం పొందాలంటే
ఒకింత ఓపికపట్టాలి అది ఓ పట్టాన వెంటనే పట్టాలపైనడిచే బండికాదు
అని మొండికాదు మొండిగా నీవు వాదించకు వెండిగా కాదు పసిడిగా అది సాగే
తీరుతుంది
సత్యసాయి సత్యంగా, నిత్యంగా, నీతిగా రీతిగా ప్రతీతిగా సాగించుట లేదా! నీతి

అందుకే అవినీతిచేత అస్త్రసన్యాసంజేసైనా సాయి నీతిని నీతిగా సాగిస్తున్నారు.

క్రమ సంఖ్య : 7 ధారావాహిక సంఖ్య : 7819

*చక్కని చెక్కిలిగలవాడు చుక్కల్లోని చంద్రుడు సాయి
చక్కలిగింత లెరుగనివాడు ఏ గిలిగింతలకు చిక్కనివాడు
చక్కదనాల్లో ఇంతుడు ఆధ్యాత్మికాల్లో అధ్యాపకుడు
చతురంగబల సంపన్నుడైనా ఆ బలాలతో చదరంగం ఆడనివాడు.

క్రమ సంఖ్య : 8 ధారావాహిక సంఖ్య : 7820

*వాస్తవాలు అవాస్తవాలు అన్నదమ్ములే
వాస్తవం విభీషణుడైతే, అవాస్తవం రావణుడు
వాస్తవంగా సాయి వాస్తవాలనే ఉద్ఘాటిస్తారెన్నడు
వాస్తవం కొందరు మలుపుత్రిప్పి అవాస్తవంజేసి ఆనందిస్తుంటారు
వాస్తవంగా వాస్తవాధీనరేఖ వెంబడే సాయి సాగుతుంటారు.
వాస్తవాలు సాయిగూర్చి తెలియనివారు మాత్రం వాగుతూ సాగుతుంటారు
బురదపారేవాగులా.

క్రమ సంఖ్య : 9 ధారావాహిక సంఖ్య : 7821

*పున్నమి వెన్నెల పులిమినట్టు కలిమి కలిగినట్టుంటుంది సాయి ముఖారవిందం
పురుషుల్లో పుణ్యపురుషునిగా పురుషోత్తమునిగా
పుడమిలో పేరొందిన వీరునిగ ఆధ్యాత్మిక అధిపతిగా ఎదిగి
పుస్తకాల్లోకన్నా మస్తకాల్లోనే మమతలున్న మహనీయుడు సత్యసాయి.





క్రమ సంఖ్య : 10 ధారావాహిక సంఖ్య : 7822

సాయి విజ్ఞులు కాని విజ్ఞాని కాదు సాయి సమయజ్ఞులు సర్వజ్ఞులు
సాయి సామాన్యులుకారు అసమాన్యులు అసావేరిరాగంలా ఏరాగం
పలికినా వేసారరు ఏ సారికి ప్రతిసారికి
సాయి సాహిత్యసంగీతాల్లో నిష్ణాతులు విష్ణువులు, వైష్ణవులు
సాయి మమతలు మహిమల మహాసాగరం మహికి మణిహారం.

క్రమ సంఖ్య : 11 ధారావాహిక సంఖ్య : 7823

ప్రమాదాలు ప్రమాదాల అంచులకుచేరినా అవి అచంచలంగా
పర్తినాథులు ఎదతో ఎదుర్కొని మనసుతో మార్కొని ఏవిధంగాను
అవి ఎవరితోను పేర్కొనక
ప్రమాదాలు ప్రమోదాలుగానే స్వీకరించి అట్టివాటిని అనుకరించక
పరమావధిగా కనికరించి కనికట్టుగా కలిసికట్టుగా దీనికి తీసికట్టుగా గాక
పడికట్టుగానుగాక పరమకట్టుగా పరమేశ్వరుడైన సాయి
పరీక్షలనెన్నిటికో ఎదురొడ్డి కడకు దొడ్డవానిగానే నిరంతరం సాగుతున్నారు సాయి.

క్రమ సంఖ్య : 12 ధారావాహిక సంఖ్య : 7824

నెల తప్పిన నెలతి పురుడుపోసుకొన్న పొలతి పుణ్యవతులే మాటతప్పని మగవాడు
సత్యపుమాట ప్రోగుజేసిన మొనగాడు ఆధ్యాత్మికానికి ఇద్దరూ ఆధ్యులు ఆరాధ్యులే
ప్రతి పడతి ప్రతిపురుషుడు సాయిని ఆ విషయంలో అనుకరిస్తే అనుసరిస్తే
అత్యుత్తములౌతారు
సాయి చేయు సాయములు సాధారణం కాదు అవి అసాధారణం అద్వితీయం.

క్రమ సంఖ్య : 13 ధారావాహిక సంఖ్య : 7825

* ఉపనిందలకే ఉలిక్కిపడే సాయి అపనిందలనెలా భరిస్తున్నారు బాబా?
ఉపవాసాలే నీవుజేసేది స్వల్ప ఆహారం పేరుకే నీవు తీసుకొనేది
ఉపన్యాసం నీవు ఉపమానాలతో చెప్పేవిధంగా మరెవరూ చెప్పలేరు
ఉపనేతలు, ముఖ్యనేతలు, నేతలు ఎన్నినేసినా కోతలు ఎన్నికోసినా సాయి చలించరు.

క్రమ సంఖ్య : 14 ధారావాహిక సంఖ్య : 7826

వజ్రాన్ని వజ్రమే కోయగలదు అన్నది నిజంకదా!
సత్యసాయికి మించిన బాబాలెవరూ లేరు సత్యసాయికి మించినవారు సత్యసాయియే
సింహం ఎండుగడ్డి మేయదు అన్నది అందరికి తెలిసిన శతకకారుని మాట
సాయిది ఇచ్చెడి చేయికాని తీసుకొనే చేయి కాదు
సాయి వజ్రం ఆ వజ్రాన్ని మరేరత్నం కోయలేదు
అందుకే సత్యసాయికి మించిన సాయిలేరు ఈ అవనిలోను ఏ అవనిలోను
ఏ యుగంలోను.

క్రమ సంఖ్య : 15 ధారావాహిక సంఖ్య : 7827

*భగవాన్ సత్యసాయి పుట్టినది పుణ్యస్థలమైన పుట్టపర్తిగ్రామం
భగవాన్ సత్యసాయి చేస్తున్నది పుట్టినప్పటి నుండి ఆధ్యాత్మిక సంగ్రామం
భగవాన్ సత్యసాయి పుట్టిననాటినుండి సలిపేది సంచలనాల సంయమనపు
సాలిగ్రామం
భగవాన్ సత్యసాయికి అబ్బినవి మహిమలు, మమతలు, ప్రేమలు వాటికి
పేరు పేరుకున్నది సాయిగ్రామం.

క్రమ సంఖ్య : 16 ధారావాహిక సంఖ్య : 7828

సాయి మోము ముముక్షం అది ముదిరిన ముసిరిన ముప్పిరిగొన్న సమక్షం
సాయి మనసు నవనీతం మనిషి పారిజాతం మమత అది అభిజాతం
సాయి మహిమలు హిమసుమాలు కుశలం కుంకుమ కుసుమాలు
సాయి సాహిత్యసంగీతాలు సంగతులకు సరిసంకేతాలు పవిత్రతకు ప్రతీకలు.

క్రమ సంఖ్య : 17 ధారావాహిక సంఖ్య : 7829

*సాయి సార్వభౌముడు ఆర్య ఆధ్యాత్మిక సార్వభౌముడు
సాయిసామ్రాట్ సాహిత్యసంగీతాల సామ్రాట్ వాటికి నవసామ్రాట్
సాయికి సాయములు సామంతులేకాని కాదు బలవంతులు బహుమతులు
సాయికి సాదృశ్య దృశ్యంలేదు సాయి సామ్రాజ్యంకు లేవు ఎల్లలు.





క్రమ సంఖ్య : 18 ధారావాహిక సంఖ్య : 7830

యమునలో మునక గంగలో మునకకు మచ్చుతునక
ఆనక కృష్ణా గోదావరి కావేరీలు కావా అందుకు అర్హములు
అందుకే అది నాకు తెలీదుకాని చిత్రావతి మునక ముముక్ష మునక
ఎందుకొరకు సాయి అందుకు కారణభూతుడు యమునాతీరం
ఆ సమీరం చిత్రావతికి అంటగట్టినా కాదది విడ్డూరం
నాటి భగవాన్ కృష్ణుడే నేటి భగవాన్ సాయియే స్వచ్ఛ సరయూతీరం
నిత్య చిత్రావతికి ప్రాణసమసమీరం సాయిరాముని జననం.

క్రమ సంఖ్య : 19 ధారావాహిక సంఖ్య : 7831

*భిన్నం బాబా విభిన్నం ఆ జన్మం ఆ జననం
భిన్నము చేతురు, చేతురు సాయి నాస్తికాన్ని, ఆస్తికాన్నికి జన్నము చేతురు
భిన్న సంస్కృతులవారిని ఆకర్షించి వర్షిస్తున్నారు వారిపై ప్రేమను
భిన్న భిన్న మతములు సంప్రదాయాలవారిని ఆదుకొని ఆధ్యాత్మికం అందిస్తున్నారు.

క్రమ సంఖ్య : 20 ధారావాహిక సంఖ్య : 7832

*ప్రొద్దు పొడుపునుండి ప్రొదుగుంకేవరకు
ముద్దులతో ముముక్షపు ముద్దులతో ప్రొద్దుపుచ్చటం
సుద్దులతో సద్దులు చేయటం ఆ పద్దులతో
హద్దులుదాటి ప్రశాంతినిలయంలో చోటీయటం పరిపాటి సాయికి.

క్రమ సంఖ్య : 21 ధారావాహిక సంఖ్య : 7833

ధీరసమీరే యమునాతీరే వనమాలే గీతంలా ఆ సంగీతంగా
సంగతులు గతులుతప్పకుండా మతులు మమతలు మహిమలు చెడకుండా
సాయి సాగించే ధీరసమీరే ధీరత్వంతో ధారుణి ధారణతో
సాయి సాహిత్యం సాయిసుధామాధురి మధురిమలు తోడుకాగా ధీరసమీరే
ధీరత్వం, అలసత్వం అల్పత్వం కోల్పోయి
సాయిరామకోటి కోట కట్టినచోట చోటుకోసం తపన తపస్సుజేసైనా
ఆ చోటు దక్కించుకోవాలని అందరు ఆరాటపడి పోరాటం సాగించటం
సాటివారు సాగించే సత్క్రియే.

క్రమ సంఖ్య : 22 ధారావాహిక సంఖ్య : 7834

నా మనసుకు కనులున్నవి, కాయమున్నది, కాళ్లున్నవి, కరములున్నవి
సాయి వరములున్నవి సాయిని చూడగోరినవేళ మేను ఇటనున్నా మనసు
మేనితో పర్తి పయనమైవెళ్ళి పర్తినాధునితో ప్రసంగించి వారి ప్రవచనాలు విని
అపై వచ్చి మెచ్చిన విధంగా పై చెప్పినవిధంగా వ్యవహరించి అపై నా కవితా వ్యవహారం
పూలహారంగామారి పూజింపబడుతుంది.

క్రమ సంఖ్య : 23 ధారావాహిక సంఖ్య : 7835

విషన్నవదనం, విషసర్పం కాటేసిన వదనం, విషజ్వరం తగిలిన వదనం
విపరీత జ్వరవదనం, వైపరీత్యాలుకల వదనంగాను గాక
వనరులు వర్షించే వదనం, వనరైన వదనం, వరుస సత్కార్యములు కురిపించే వదనం
వనరుహలోచనుని లోచనములు, సులోచనములు సాలోచనములతో సాగే సాయి
వదనంకి సర్వాంగ సాష్టాంగం.

క్రమ సంఖ్య : 24 ధారావాహిక సంఖ్య : 7836

మౌనం అర్ధాంగీకారం అంటారు అది అర్థ అనంగీకారం కూడ అనుకోవచ్చను
కొంటున్నా కొందరిలో
ముఖ్యంగా సాయి మౌనం అది అర్థ అంగీకారంగాను అర్థ అనంగీకారంగాను కూడ
భావించవచ్చు
ఎందుకనగ సాయి ఏదైనా వద్దనుకొన్నా, వాయిదా వేయాలనుకొన్నా
ఉత్తమంగా భావించేది మౌనం ఎందుకుంటే సాయి ఎన్నడు అదికాదు, లేదుఅనటం
ఆనవాయితి ఆయనకు లేదు.

క్రమ సంఖ్య : 25 ధారావాహిక సంఖ్య : 7837

శ్రీ కృష్ణాష్టమికి భగవాన్ సత్యసాయికి శుభాకాంక్షలు
నా శుభ ఆ కాంక్షలు ఆంక్షలు లేని ఆ శుభాకాంక్షలు
అది నా ఆత్మీయతకు ప్రాతిపదికలుగా ప్రాతినిధ్యం వహిస్తాయి
పరమపవిత్ర కృష్ణాష్టమి పండగకు సాయి సమక్షంలో కొన్ని చదివినా
ఆశ్చర్యపోనక్కర లేదు.





క్రమ సంఖ్య : 26 ధారావాహిక సంఖ్య : 7838

బ్రహ్మచారులు, పాదచారులు, పదములు పండించే పదచారులు
ఒకే విధంగా కష్టపడతారు బ్రహ్మచారులకు సహచరులుండరు కాబట్టి
తమ అన్ని పనులు వారేచేసుకొంటుంటారు పాదచారుల పాదముల నొప్పిని సైతం
లెక్కించక నడుస్తుంటారు.
ఇక పదములు ముఖ్యంగా సాయిసుధామాధురి పదములు అందునా దశసహస్ర
పద్దియములు పండించటం
తలపండినవారికి సైతం ఎంతోకష్టం, ఇష్టం ఉన్నా లేకపోయినా అది నష్టంగా భావించక
బాబాను గూర్చి
బాబా బాబాయి ఆశీర్వాదాలతోనే సాధించ సాహసయత్న భాగంలో ఎనుబది శాతం
పూర్తియై పూర్తిశాతానికి పరుగులు తీస్తున్నా!

క్రమ సంఖ్య : 27 ధారావాహిక సంఖ్య : 7839

రైతులకు రాయితీలులా నిజాయితీయుల నైజంకు రాయితీలు ఈయాలని
లేనిఎడ నిజాయితీపరులు నీరసించిపోవటం ఖాయం ఆ కారణం చేతనే అకారణంగా
దీన్ని ఎంచకుండ
లంచాలు తీసుకొనేవారిని, తీసుకోనివారిని ఒకేరకంగా చూడకూడదు
సత్యసాయి తన నిజభక్తులకు నిజాయితీ కార్యకర్తలకు ప్రత్యేక ప్రతిపత్తి నిస్తుంటారు.

క్రమ సంఖ్య : 28 ధారావాహిక సంఖ్య : 7840

* మగువలు గర్భముదాల్చుదురు, మగవారలు నర్మగర్భముగ మాటలాడుదురు
మహనీయుడు మహర్షియైన భగవాన్ సత్యసాయి హిరణ్యాగర్భము వాడు
మండూకము సైతం శిలగర్భంలో ఉండును కొందరు ఆగర్భశ్రీమంతులుగా నుందురు
మనుజుల గర్భంలోనుండు మాయ అది తెలియ ఎవరి తరముకాదు ఏ తరములోను.

క్రమ సంఖ్య : 29 ధారావాహిక సంఖ్య : 7841

మద్దెలకు ముద్దులు గుద్దులే, ముద్దులు మూతితో కాదు చేతితో ఇరుపార్శ్వాలు
వాయించుటే
మద్దెలమోత ముద్దుకాదు ముద్దుగుమ్మలకు, ముగ్ధలకు ముద్దుముద్దు మోమే
సాయికి మహిమలకన్నా, మమతలకన్నా ప్రేమలకన్నాకూడ సాయములే ముద్దు
సాయికి సాయములుచేయువారికి సాయపడుటే ముద్దు ఆముముక్షానికి లేదు హద్దు.

క్రమ సంఖ్య : 30 ధారావాహిక సంఖ్య : 7842

నాదం నాది, సింహనాదం సాయిది ఆధ్యాత్మిక సింహనాదంతో సాయి అయ్యారు
సింహం
ప్రమాదం నేనుకాకున్న ప్రమోదం మాత్రం సాయి, ప్రమాదం అంచునైనా నే కాలేను
కాని ప్రమోద ప్రపంచం సాయి
నా అభివాదం సాయికి, సాయి ఆశీర్వాదం ఆప్యాయతల ఆశీర్వాదతీరం నాది
దారం నేను మందారం సాయి ఆ మందారాలన్ని అమందానందంగా మాలగాగట్టిగట్టిగ
ఆమాల సాయిమ్రోల వ్రాలి మెడలోవేసి నా అభిమానాన్నిచాటి సాయికిచేరువకావాలని
కలలు కలకాలం కంటున్న నాకు నాలో రేగిన ఆ కలకలం కలంరూపంగా మారి
నా కల నెరవేర్చింది.

క్రమ సంఖ్య : 31 ధారావాహిక సంఖ్య : 7843

*బాబాగూర్చి నా భావం అది బాహ్యాభావమూకాదు, కాదు భాషాభావం
అది అంతర్గత ఆత్మీయతాభావం అది ఆప్యాయతల అద్భుతభావం
నాకు ఇన్ని వేలగేయాలు లిఖించానని లేదు నాకేవిధాన అహంభావం
నా ఈ అభిప్రాయం అది అచంచలమేకాని కాబోదిది నాకెన్నటికి  ముభావం
పై భావాలన్ని నా నిశ్చలభావాలు ఉజ్వలభావం, ఉత్తమభావం
ఇవన్ని నా స్వానుభవ భావాలు స్వచ్ఛభావాలు ఇదే నా అసలు స్వభావం.

క్రమ సంఖ్య : 32 ధారావాహిక సంఖ్య : 7844

సత్యసాయి వ్యవహారం పూలహారం కావాలి గాని పులిహారం కారాదు
పులికి ఆహారంగాను కారాదు ఇది సాయి స్వయంశక్తితో నడిపిస్తున్న వ్యవహారం
సత్యమేవ జయతే సత్యం సత్యసాయి  సమక్షంలో ఉండగ నిండుగ సత్యం
నిండుకుండగ నిండు గర్భిణీగా కళకళలాడుతూ ప్రశాంతినిలయం ప్రశాంతంగా
సాగుతూనే ఉంది.

క్రమ సంఖ్య : 33 ధారావాహిక సంఖ్య : 7845

*పుట్టపర్తి ప్రగతికి ప్రతీక పవిత్రతకు ప్రతిగీతిక
పుట్టపర్తి అది నీతికి నీతిచంద్రిక రీతికి వనరైనా ఇంద్రిక
పుట్టపర్తిలో నీతి నాతి నియమాలతో నర్తించే నర్తనానికి దీపిక
పుట్టపుర్తి పర్తినాధునికి ప్రతిపత్తిగా ప్రపత్తిగావెలిగే ఆ నిష్పత్తికి వేదిక ఈ నివేదిక.





క్రమ సంఖ్య : 34 ధారావాహిక సంఖ్య : 7846

అనురాగాలు, అభిమానాలు, ఆప్యాయతలు, ఆదరములు అవి చదరములేకాని కావు
ముక్కోణాలు
ముక్కోణాలు మక్కువకావు ఎక్కువే ఆయన ఆదరాభిమానాలు
అవి అన్నికోణాలనుండి ఆయన అందిస్తారు స్పందిస్తారు చెంతజేరి
ఆ మహనీయుని మహిమలకన్న మమతలే సమతలాలు నిబిడీకృత ఆకృతి నీలాలు.

క్రమ సంఖ్య : 35 ధారావాహిక సంఖ్య : 7847

*భగవాన్ సత్యసాయి వారిది వారధి పాత్ర
భక్తికి భక్తులకు మద్య పోషించే వారధిపాత్ర
భక్తిని భుక్తంచేసి అందుతో మమత, మహిమ, ప్రేమ జొప్పించే వారధిపాత్ర వారది
గ్రహించి
భక్తితో స్వామిని కొలిచే స్వచ్ఛమైన స్వచ్ఛ వారధి భగవాన్ సాయి.

క్రమ సంఖ్య : 36 ధారావాహిక సంఖ్య : 7848

*మనసు లాలిత్యం మనిషి కఠినత్వం అయినా ఇబ్బందిలేదు
మనసు కఠినత్వం, మనిషి లాలిత్యం అయితేనే ఇబ్బంది
మనసు, మనిషి రెండు లాలిత్యం అయితే సాయిలా సంతోషం
మనసుకు మనిషికి మమతే ప్రేమే ప్రేరణకావాలి సత్యసాయిలా.

క్రమ సంఖ్య : 37 ధారావాహిక సంఖ్య : 7849

క్షారజలముల దరిద్రము లేదు సముద్రమునకు అవి ఆముద్రితములు
సముద్రములకు సముద్దరణలు అవి నిర్నిద్రములు సాయి సాయముల
సాంద్రతకు సాయంత్రములేదు మంత్రములేదు అవి అనితర సాధ్యములు
అవి నిరంతర కార్యకలాపాల ఆలవాలంగా ఆగక సాగే సత్క్రియల సమూహం
సముద్రమునకు పోయి క్షీరజలాలు కావలెనన్న క్షామమేమో కాని క్షారజలాల
లోపముండదుకదా!
సాయి వద్దకు పోయినవారికి మమతలు, మహిమలు, ప్రేమలు సాయములు
కరువౌనా! ఔరా! కావు కానేరవు.

క్రమ సంఖ్య : 38 ధారావాహిక సంఖ్య : 7850

* మనసుకు మౌనంలేదు, గుండెకు విశ్రాంతిలేదు
మనిషి మౌనం మనకు తెలుస్తుందిగాని మనసు మౌనం తెలీదు
మనిషి గుండె ఆగితే మరణం, మనసు ఆగితే శరణం మాధవునికి ఎరుక పరుచుటే
మరి మనసాయి సాయములు ఆగితే పర్తికే మరణం సాయిని వేడాల్సివస్తుందపుడు శరణం.

క్రమ సంఖ్య : 39 ధారావాహిక సంఖ్య : 7851

రామాయణ ఆవిర్భావానికి వాల్మీకి విషాదం నిషాదంగామారి రామాయణానికి ఉషోదయం అయినది.
సాయిరామాయణానికి నా విషాదం నిషాదం కాకపోయినా భాషోదయంగామారి
సాయిరామాయణంగా రూపాంతరంపొంది సాయిసుధా మాధురిగా అవతరించిందీ అవనిలో
విషాదాల్లోనుండే వివిధ విధ కావ్యాలు పరిణితిపొంది ప్రచురణకు ప్రతీకలుగా నిలుస్తున్నాయి.

క్రమ సంఖ్య : 40 ధారావాహిక సంఖ్య : 7852

* వర్షపాతం హిమపాతం సుమపాతం తెలుసు మనకు
మమత పాతం మహిమల పాతం మహిలోఉన్నది ఒక్క సాయి వద్దనే
వద్దన్నా ఆగక వర్షిస్తాయాపాతాలు జలపాతాలుగా ఆ జలపాతాలను
జల దిగ్భంధం చేసే జగన్నాధులెవ్వరు ఉండరు ఈజగాన.

క్రమ సంఖ్య : 41 ధారావాహిక సంఖ్య : 7853

* పుణ్యం పలువిధాలుగా ఉండదు పుణ్యం నాణ్యం అని పలుచనని, చిక్కటిదని ఉండదు
పుణ్యం పుణ్యమే దానికి ప్రావీణ్యపుణ్యమని, పాపపుపుణ్యమని లేవు
పుణ్యం పుణ్యానికిపోతే పాపమెదురైనది అన్నదికాదు నిజం
పుణ్యం ఎన్నటికి పుణ్యమే సాయి తలిదండ్రుల పుణ్యఫలం.





క్రమ సంఖ్య : 42 ధారావాహిక సంఖ్య : 7854

* ప్రశాంతినిలయ విహారంకాదు ప్రశాంతికి పరిహారం
ప్రశాంతినిలయనాధుని నాదమే వేదముగా వేదవేదాంగాల సారంగా
ప్రశాంతినిలయమునకు సాగుము వెనువెంటనే అటకేగుము ఆపై నీవు
ప్రశాంతినిలయపు ప్రశాంతతను నీవు ఆస్వాదిస్తావు తదుపరి సాయి ఆశీర్వాదం పొందుతావు.

క్రమ సంఖ్య : 43 ధారావాహిక సంఖ్య : 7855

ఏ వేడుకైనా వాడుకకారాదు వేడుక వేడి వాడికూడ కారాదు అని వాడిపోరాదు
ఏ వేడుకైనా వేడుకేకావాలి తోడివారికి తొడిమ కావాలికాని తొందరపడరాదు
ఏవేడుకైనావేదాంతమిళితం సమ్మతంఅదే సాయిఅభిమతం సాయికి అభిమానంకూడ
ఏ వేడుకకైనా ఎడం అవుసరం ఎడబాటు నగుబాటుకాకుండా సర్దుబాటుగా బాబా
బాబాయి బాటగా పూదోటగా ఎంచుకొన్నారు.

క్రమ సంఖ్య : 44 ధారావాహిక సంఖ్య : 7856

వినాయకునికి వినయం లేదనటం కృష్ణుడు నికృష్టుడనటంకన్న
సాయినాయకుడు సాయములు చేయుటలేదనటం మరింత నికృష్టం
అదికాదు ప్రకృతికి సైతం ఇష్టం
కృష్ణాష్టమి అనగ కృష్ణుని జననం అవి కృష్ణునికి కష్టాలు కలుగజేసినా
జగములకు జయం, జనులకు భయరహితం భక్తులకు ముక్తి ఒసగిన
ముముక్షువు ముద్దుకృష్ణుడు
సాయిరాముని జననం జనులకు, మునులకు ఇనునకుసైతం సైదోడుగా
జనించినవాడు సాయిరాముడు
సాయిరాముని జననం జ్ఞానానికి జననం అజ్ఞానానికి ఖననం విజ్ఞానానికి
వినయం, ఆధ్యాత్మికానికి అభ్యుదయం అబ్బినదినం.

క్రమ సంఖ్య : 45 ధారావాహిక సంఖ్య : 7857

* పరులకు దీప్తి పరువాలకు దీప్తి ప్రణవాలకు దీప్తి
పరుల ఆశయాలకు దీప్తి ఆధ్యాత్మికాలకు దీప్తి, ఆప్యాయతలకు దీప్తి
పరుల పరోపకారాలకు దీప్తి ప్రాపకాలకు దీప్తి ప్రాపంచిక అవుసరాలకు దీప్తి
పరుల ప్రాప్తములకు దీప్తి ప్రశంసార్హములకు దీప్తి ప్రాణావసరములకు దీప్తి
సాయి సాయముల ప్రక్షాళనములకు ప్రదీప్తి.

క్రమ సంఖ్య : 46 ధారావాహిక సంఖ్య : 7858

* పర్తిలోని పుట్టపర్తిలోని ప్రశాంతినిలయం వృద్ధులకు జ్ఞానవృద్ధులకు ఆశ్రమం
అది బాల బాలికలకు ఆశ్రమం ఆ ఆ ఆశయం ఆశయాలకే ఆశ్రమం
అది వృద్ధులకు సాయి సుద్దులకు ఆధ్యాత్మిక పద్దులకు పరమాశయం పరమపద ఆశ్రమం
జ్ఞానవృద్ధులకు సమృద్ధిగా జ్ఞానం, విజ్ఞానం, వినయం, భక్తి, ప్రేమ ప్రేరణలు నేర్పే పేశల ఆశల ఆశయ ఆశ్రమం.

క్రమ సంఖ్య : 47 ధారావాహిక సంఖ్య : 7859

* విదురనీతి విదురరీతి వదరబోతులకు రుచించదు
విదురనీతి రీతి వచించినా ప్రవచించినా పరిహాసమే వారికి
విదురనీతి రీతిలా సాయినీతి రీతి రీతితప్పక తప్పకసాగించినా
విదురనీతి మాటెట్టున్నా నేడు సాయినీతి అది సాయముల రీతికి నీతిగా నిలద్రొక్కుకొన్నదీ పృథ్విపై.

క్రమ సంఖ్య : 48 ధారావాహిక సంఖ్య : 7860

పూవు పుట్టినచోటనే పరిమళిస్తుంది పుట్టిన కొమ్మకేశోభనిస్తుంది
సాయిన్నీ పుట్టిన పుట్టపర్తిలోనే పరవసిస్తారు అటనే ఉండాలని ఆశిస్తారు.
వేదాలు పుట్టిన ఈ వేదభూమి వేదాలతోనే శోభిస్తుంది
కృష్ణుడు పుట్టిన రేపల్లెగా పర్తిపల్లెలో పుట్టిన సాయి
మహిమలతో, మమతలతో నింపి పుణ్యం కట్టుకొన్నారు
సాయి ఇటపుట్టి పుట్టిమునిగినా ముముక్షువు పట్టు వదలరు భగవాన్ సత్యసాయి.

క్రమ సంఖ్య : 49 ధారావాహిక సంఖ్య : 7861

* సాయి న్యాయవాది కారు కాని న్యాయాన్ని చెప్పగలరు సత్యసాయి
సాయి పండితులు కారు కాని ఎనలేని పాండిత్యం వారి సొమ్ము
సాయి విజ్ఞానశాస్త్రం చదవలేదు అయినా ఆయన విజ్ఞాన ఖని
సాయి సర్వశాస్త్రాలు అభ్యసించలేదు కాని సాయి సర్వశాస్త్ర పారంగతులు.





క్రమ సంఖ్య : 50 ధారావాహిక సంఖ్య : 7862

భగవాన్ సత్యసాయి బాబాయన్న ఎందరెందరికొ ఎంతొ ఎంతెంతొ ఎడతెగని భక్తి
ఆ భక్తిని బరువుతో తూయలేము పరువే దానికి ముఖ్యం వేయిమణుగులు బరువు తూగిన దానికన్నా భక్తి బరువుమిన్న
అంబరాలు సంబరాలు నిండే ఆడంబరాలు భక్తిని బరువుతో తూచలేవు ఏ త్రాచులైనా
ఏ పడికట్టురాళ్ల పనికట్టుకొని తెచ్చినా పసిడితోను దాన్ని తూయలేము
రుక్మిణితులసీదళంకు సరిపడు ఆభరణాలు సత్యభామ ఎన్నివేసినా అవి అయినవి కదా తీసికట్టు
అందుకే బాబాను సైతం ఎందరు ఎన్నివిధాల పొగిడినా భక్తితో తెగడినా మా బాగే అనే భావం బాబాది.

క్రమ సంఖ్య : 51 ధారావాహిక సంఖ్య : 7863

కేశవా! కుశలమా? మాధవా! మహిమలు నీమహత్తర మహిమలకు కుశలము, కేశలము విశాలం చేసి
విశ్వమంతా విజృంబింపజేసి కుటిలముల కుత్తుకలు కోసి కోసి వసుధను వర్ధిల్ల చేయవయా
నేడు నీ జన్మదినం అది శ్రీకృష్ణాష్టమి ఈ దినం నుండి అవతారపు సంఖ్య ద్వితీయం జేసి అనగ మరోసారి నీవవతారం ఎత్తి
అద్వితీయంగా అది సాగించి సాధించవయా! నీ వెనుకటి లీలలు లీలామాత్రంగా గాక ఎన్నో రెట్లు అధికం జేసిజేసి విశ్వాన్ని రక్షించు సాయిలా!

క్రమ సంఖ్య : 52 ధారావాహిక సంఖ్య : 7864

* కేశవునకు కేశాలంకరణ మయూరశిఖి ఆ శిఖిపించమౌళికి మౌళిక అందం
కేశములే మనసాయికి అలంకరణలు అక్కరలేని అందం అంతఃకరణే అసలు అందం
కేశవా! నారాయణా! సత్యనారాయణా! సాయినారాయణా! అదే నా పారాయణగా పాడుకొంటున్నా సాయినారాయణా!
కేశవుడైన కృష్ణునకు ,శ్రీరామునకు, సాయిరామునకు ఆకారాల భేదమే కాని అవతారాల భేదంలేదు మరిరాదు.

క్రమ సంఖ్య : 53 ధారావాహిక సంఖ్య : 7865

సాయి సాధించిన దానికన్న సాధించబోయేదే అధికం
సాయి సాధించినదింతవరకు అల్పం స్వల్పంగాకున్న అనల్పంగా అద్వితీయంగా
అనంతంగా సాగాలని
సాయికి అందుకు తగ్గ పథకరచన అంతర్గతంగా రూపుదిద్దుకొంటుందని నా ఆశ
ఆకాంక్ష
సాయి అంతర్గతం అంతర్మథనం అంతులేని ఆ ఆ ఆరాధనా క్రియల క్రియత్వం
అనతికాలంలోనే అది చూడగలమని ఆశిద్దాం.

క్రమ సంఖ్య : 54 ధారావాహిక సంఖ్య : 7866

* ప్రతి ప్రాతఃకాలం సూర్యనారాయణుని ఆగమనం పుడమికి జరిగిన రీతి నీతి
ప్రతి ఉదయం సాయినారాయణుని ఆగమనం అది ఆగమేఘాలపైగాక
ప్రతి ఉషోదయం ప్రతిఅడుగు సద్దులేక అడుగులో అడుగేసుకొంటూ రవి లేత
కిరణాల వర్ణ వస్త్రధారణతో
ప్రతిపొద్దు పొద్దుపొడుపు భానునిగా బాబా సాయిబాబా ఏగుదెంచటం అబ్బురమైన
సంగతి అవనికి.

క్రమ సంఖ్య : 55 ధారావాహిక సంఖ్య : 7867

* బాబా బాగైన సమక్షంలో భజనపరులకు బాబా భగవంతునిగూర్చి భజనలకన్న
బాబా భావోద్రేక ఉపన్యాసము ఉపమానాల వెల్లువకన్న ఉప ఉప్పు సంగతులేమిన్న
బాబా భాషాపాండిత్యం పామరులనైనా రంజింపజేసే ఆ భాషా సౌకుమార్యం సుఖీభవ
బాబా భావాలు ముభావాలుకావు ముముక్ష భావాలు ముముక్ష సంభవాలు సంభవామి
యుగేయుగేలా.

క్రమ సంఖ్య : 56 ధారావాహిక సంఖ్య : 7868

*విద్యుక్తధర్మం మర్మం లేకుండా చర్మం ఒలిచి పిలచి నెరవేర్చే వారెందరు?
విద్యుత్ శరీరమంతా ప్రవహించేలా పర్తిసాయి ప్రవచనపు పలుకులు
విద్వత్ ప్రపంచాన్ని ఆశ్చర్యపరచి అబ్బురపరచే ప్రసంగంజేస్తారు సాయి
విద్యుల్లతగా సుమలతగా సమపాళ్లలో సాయి నిర్వర్తిస్తున్నారు తన విద్యుక్త ధర్మం.





క్రమ సంఖ్య : 57 ధారావాహిక సంఖ్య : 7869

మడుగునుండి మకరిబారి నుండి విడివడి కరి నేడు కృష్ణాష్టమి దినాన
సాయికృష్ణుని సాయముతో ప్రశాంతినిలయ ప్రాంగణంలో పాదముమోపి పునీతమైనది
నవనీతంలాటి సాయి మనసునుదోచి వారిడినఫలములు భుజించి భక్తుల
భజన లందుకొని
సాయి ఆశీర్వాదం పొంది సాయితో పాటు భక్తులందరిని ఆ ఏగుదెంచిన ఏనుగుసైతం
ఆశీర్వదించగా
భక్తులు అపరిమితానందం పొందినా ఆ కరిరాజుకు సాయిరాజు శలవిచ్చినా
తను వెడలక సత్యసాయి భగవానుని మరొక్కపరి తన వద్దకు పిలచుకొని
మరిన్ని మరిన్ని ఫలములు వారీయగ తృప్తిగా భుజించి భజనలను సైతం ఆస్వాదించి
మరొక్కమారు అనగ ముచ్చటగ ముమ్మార్లు ముముక్షాన్ని ముద్దు ముద్దుగ
ఈ పొద్దుంతా పొందాలని కాబోలు
కదలక కనుకట్టు కట్టినట్టు కరి కాలుకదపక సాయి దర్శనానికి వేచిచూడంగ
చూపరుల భక్తుల ఆశ్చర్యచకితుల జేసింది.

క్రమ సంఖ్య : 58 ధారావాహిక సంఖ్య : 7870

కృష్ణాష్టమి దినాన పర్తిలోని ప్రశాంతి నిలయంలో కరితొపాటు కపిల స్వేత వర్ణపు
గోవులు అష్టమిగాన అష్టసంఖ్యతో అలంకరింపచేసి అరుదెంచగ
స్వామిచే పూజలందుకొని పూజింపబడ్డాయి గోవులకు గోపాలునకు అవినాభావ
సంబంధం కదా!
అందుకే గోవులు రావటం ఉచితంగాఉంది సందర్భానుసారంగాను ఉంది విదర్భతనయ
రుక్మిణికి నమోనమః
సాయికి రామకృష్ణుల అవతారాల అవశేషాల అపురూపవరాలు కోకొల్లలు, ఎల్లలు లేవు
వాటికి రావు కూడ.

క్రమ సంఖ్య : 59 ధారావాహిక సంఖ్య : 7871

కృష్ణాష్టమి కృష్ణునికి కష్టాల అష్టమి కావచ్చు
కృష్ణ తులాబారం కష్టజీవుల తులాభారం
నష్ట జాతకులకు తలా తలాభారం
కాని సత్యసాయి సాయముల భారంకు సరితూగే తులాభారం లేదు.

క్రమ సంఖ్య : 60 ధారావాహిక సంఖ్య : 7872

ఆగ్రహం తెలీదు భూగ్రహానికి ఆ గ్రహానికి ఆగ్రహం విషయంలో ఓనమాలు తెలీదు
భూగ్రహం ఓర్పుల గ్రహంఎందరెన్నివిధాల హింసించినా అనగా త్రవ్వినా
చీల్చిచండాడినా మారుపలుకదు
ఆలానే సాయిన్ని ఓర్పులో భూదేవిలాటివారు మార్పులేదు అందున ఎందునా ఎన్నడు
ఎక్కడా
మరోరకంగాజూస్తే భూగ్రహం కన్న సాయి సాయముల గ్రహం ఆగ్రహంలో అధమం
అనుగ్రహంలో ప్రథమం
అపుడపుడు ఎపుడైనా భూమి కంపిస్తుందేమోకాని సత్యసాయి కంపించరు కవ్వించరు
కొండకచో నవ్వించుటే ఆయనజేసేది దయ, ప్రేమ, మమత, మహిమ ధాతృత్వం
ధరణిలో మరెవరికి లేదు రాదు సత్యసాయిలా!

క్రమ సంఖ్య : 61 ధారావాహిక సంఖ్య : 7873

కొందరివి కోతి చేష్టలు, వికృతి చేష్టలు, చేష్టలుడిగిన చేష్టలు మరికొందరివి
సత్యసాయివి నీతిచేష్టలు, ప్రకృతిచేష్టలు చేష్టల శ్రేష్ఠితాలు సాయివి వివిధ విధ చేష్టలు
ఇంకొదరివి నమ్మకద్రోహ చేష్టలు, మంచి చేష్టలు, వమ్ముచేయు చేష్టలు కావవి
వారికి ప్రతిష్ఠలు
కాని సాయిచేయు సాయముల చేష్టలుసైతం విమర్శించేవారి చేష్టలు అవి వారికే
అప్రతిష్ఠలు అపప్రదాలు, ఉపప్రదాలుగా ఉంటాయి.

క్రమ సంఖ్య : 62 ధారావాహిక సంఖ్య : 7874

సాయి ఉపన్యాసం అనర్గళం ఆ గళం నర్తిస్తుంది అది అగణిత అద్వితీయం అపురూప
స్వస్వరూపం
స్వచ్ఛత నిచ్చలత నిబిడీకృత ఆకృతం అందు ద్యోతకం ఔతుంటుంది
ఆ ఉపన్యాస విన్యాసంలో సంగీతసాహిత్యాల పాలున్ను ఎక్కువే అందరికి అదిన్ని
మక్కువ
అందలి లోతుపాతులు అందవు అందరికి అవి కొందరికే సొంతం ఆ ఆసొంతం అది
సాయి సొంతబాణి వోణి ఆయనకే చెల్లు ఆ బోణి.





క్రమ సంఖ్య : 63 ధారావాహిక సంఖ్య : 7875

సాయికి కలదెంతో ధార్మికశక్తి ఆధ్యాత్మిక కార్మికశక్తి వాటిపై అనురక్తి అధికం
కాని సాయికి లేనిది రేడియోధార్మికశక్తి, రాడారుల యుక్తి ఉన్నది అచంచల భగవత్
భక్తులభక్తి
బాలురు బాలికలన్న బాబాగారికి ఎనలేని శ్రద్ధాశక్తులు వారి ఉక్తులే వారికి
ఊరడింపులు
ఇక భక్తులబాగోగులకు స్వామి బాబాచూపే ఆపేక్ష అ ఉపేక్షచేయని
ఉపమానాలంకారం.

క్రమ సంఖ్య : 64 ధారావాహిక సంఖ్య : 7876

* స్త్రీ, పురుషులెవరికైనా విలువలకు వలువలు ప్రాతిపదికకాదు విలువలే విలువైన
విలక్షణ ప్రాతిపదిక కావలె
స్త్రీ, పురుషులెవరికైనా విలువలు సంపదలుకావు సందర్భాలుకారాదు సంగతుల
గతులు నీతులు రీతులు లెక్కించవలె
స్త్రీ, పురుషుల కెవరికైనా విలువలు రూప, వయో, కుల, మత, దేశములతో కారాదు
వారి వారి సందేశములతో కావలె
స్త్రీ, పురుషులకెవరికైనా విలువలు వితరణతో ఆ వితరణల అవతరణతో లభించవలె
గాని అన్యము కారాదు.

క్రమ సంఖ్య : 65 ధారావాహిక సంఖ్య : 7877

* మనసుకు దర్పణం ముఖం పరీక్షిస్తే అదే ఔతుంది ప్రముఖం
మమతకు దర్పణం సాయి ముఖం అదే సాయి సముఖం
మహిమకు దర్పణం సాయి, మనసంతా మమత, మనిషంతా మహిమ అది సాయి
సేవాముఖం
మహిలో దర్పణల దర్పంకు ప్రతిరూపమైన ముఖం అది కావచ్చు నెవరిదైనా ముఖం.

క్రమ సంఖ్య : 66 ధారావాహిక సంఖ్య : 7878

* బాబా బాలుడా? యువకుడా? వృద్ధుడా?
బాబా బాలుడే అలనాడు మాయామర్మములు తెలియని బాలుడు నేడు కూడ
బాబా భావములు శక్తి యుక్తి గల యువకుడే యువక అవనికకు ప్రతీక బాబా
బాబా భాగ్యంలో భాషలో వృద్ధియైన వృద్ధుడే అన్నిట కడు సమర్ధుడు కూడా!

క్రమ సంఖ్య : 67 ధారావాహిక సంఖ్య : 7879

ద్రోణాచార్యుడు అస్త్రవిద్యాపరీక్షలో అర్జునుని వృక్షాగ్ర భాగాన ఉన్న కాయను చూపి
తక్కిన దుర్యోధనాదులందరికిన్ని చూపి అటనేమున్నదని ప్రశ్నించగ
అట కాన్పించే ఆకులు, కొమ్మలు వగైరాయని చెప్పగ ఆపై కిరీటిని పిలిచి
తనను సైతం అట ఏమి ద్యోతకమౌతున్నదని ద్రోణుడు ప్రశ్నించగ
పార్థుడు వెనువెంటనే ద్రోణుడు చూపిన కాయమాత్రం కన్పిస్తున్నదని తక్కినవేవి
తనకు కానరావటంలేదని సమాధానం ఇచ్చెను
అ చిరు సంఘటనను ఇపుడు నేనెందుకు తెలుపగోరుచున్నానో తెలిపెద వినుడు
బాబా భక్తులారా!
భగవాన్ సత్యసాయిబాబా భక్తులందరి దృష్టి ప్రశాంతినిలయ ప్రాంగణంలో అందరి
ఏకైక దృష్టి వాక్, మనసు సాయిపై తప్ప తక్కినవేవి వారికి కానరావు, వినరావు
అందుకే పై ఉపమానం జెప్పటం జరిగింది.

క్రమ సంఖ్య : 68 ధారావాహిక సంఖ్య : 7880

విజృంభించటం అది వివరించటం ఆపై విరించటం నా నైజం
అది తప్పైనా! ఒప్పైనా! అది నా సహజగుణం ఎక్కువ పరులు గౌరవాన్నే ఇస్తుంటాయి
కాని ఒకటి, అర అగౌరవాన్నిసైతం అంటగట్టినవి ఉన్నవి అవి గిట్టని వారు
కాని సాయిచేయు ఏకార్యములు సాయములు అంటుగట్టినట్టు అతుక్కుపోతున్నాయి
ఆపై గిట్టనివారి అభాండాలు గతుక్కుమంటున్నాయి.

క్రమ సంఖ్య : 69 ధారావాహిక సంఖ్య : 7881

దారిద్ర్యం రకరకాలు, సంపద రకరకాలు
కొందరికి మాటదారిద్ర్యం, మూట దారిద్ర్యం
మరికొందరికి మనసు దారిద్ర్యం, మమత దారిద్ర్యం
ఇంకొందరికి తలపులు దారిద్ర్యం, మంచి బుద్ధి దారిద్ర్యం
ఎందరికో ధర్మం, సత్యం, ప్రేమ ఒకటేమిటి అన్నీ దారిద్రమే
మరి సంపద, సంతు ఉండవచ్చు కాని ఆధ్యాత్మిక సంపదకొరత
ఆలోచనల సంపద, ఆత్మీయసంపద, అన్నీ సగం సగమే
కాని సత్యసాయికి అన్ని సంపదలు అరచేతిలోనే అమరియున్నవి.





క్రమ సంఖ్య : 70 ధారావాహిక సంఖ్య : 7882

నేటి సత్యసాయి కృష్ణాష్టమి ఉపన్యాసం
గత కృష్ణాష్టమి ఉపన్యాసములకు భిన్నంగా సాగింది
ఎన్నో ఎన్నడూ చెప్పనివి ఒక రష్యన్ బాలకుని గూర్చి
ఆ బాలుడు పద్దెనిమిది వందల తొంబది తొమ్మిదిలో రష్యాలో జన్మించినట్టు
అతనికి విశిష్టగుణములు కలవని తను సాయిని భగవానుడని ఛాయాచిత్ర సాక్ష్యంగా
జూపినట్టు
ఈశ్వరమ్మ, కరణం సుబ్బమ్మలగూర్చి కొన్ని వింతసంగతులు త్వమేవం చరణం
నాస్తి వ్రాసిన ఆమె గూర్చి
గోపికలు, రాధ, బ్రహ్మ గోవులను గోపాలురను అపహరించటంగూర్చి
తనను ఒక గృహస్తు భోజనానికి పిలిచి అందు విషం పెట్టటం
దాన్ని తాను తన తల్లి ఈశ్వరమ్మకు ఓ నిముషం శక్తిని ఒసగి
ఆమెచే విబూది సృష్టించి తను తీసుకొని ఆ విషం నుండి విముక్తికావటం
ఆదిగా గల ఎన్నడు ఎవరికి తెలియని విషయాలు
వివరంగా సవివరంగా సవినయంగా వివరించటం విశేషం, కాని ఇది సశేషమే.

క్రమ సంఖ్య : 71 ధారావాహిక సంఖ్య : 7883

పర్తిలో ఎవరిని పలకరించినా సాయిరామ్‌తో ప్రారంభమౌతుంది పలకరింపు
ఆ ఇంపులు పలకరింపులు సాయితోనే ప్రారంభమౌతాయి సాయి ఈదినం
నావైపు చూచి చిరునవ్వు నవ్విరనో, నాకు దగ్గరకంటే వచ్చినారనో
లేకున్న విబూది సృష్టించి ఇచ్చినారనో, పలకరించినారనో
మరికొందరితో సంభాషణ సంభావన సంభవంగా సాగించారనో
ఇంకొందరికి పసిడి ఆభరణాలు ప్రసాదించారనో అనే సంభాషణలు వినిపిస్తాయి,
వారంత ఎంతో అదృష్టవంతులు.

క్రమ సంఖ్య : 72 ధారావాహిక సంఖ్య : 7884

కలికికి కిస్తులు చెల్లించవలెనా? పస్తులుంచవలెనా? అవి వల్లించవలెనా? వాయిదాలు వేయవలెనా?
వల్లెయనవలెనా? పల్లెల్లో పల్లవపాణికి పాణిగ్రహణం సలుపవలెనా? ఆ తలపులే పిలుపులు కావలెనా?
సగటు సహధర్మచారిణికి ధర్మం సంతు కనుటే అందున వంతులు లేవు రావు
కాని కలికికి కిటుకువద్దు కిటికీలువద్దు కవనము కనకము సాయి వర్షిస్తుండగ
మగువలే భక్తిలో ముందుంటారని నేడు సాయి ఖండితంగా ఉద్ఘాటించె.

క్రమ సంఖ్య : 73 ధారావాహిక సంఖ్య : 7885

బాబా భగవానులా కాదాయన్న భగభగలు భుగభుగలు ఆ గుబులువద్దు
మంచి పనులుజేసే వారందరు భగవానులే ఎవరైనా ఆపదలో ఆదుకొంటే
భగవంతునిలా వచ్చి ఆదుకొన్నారనో, రక్షించారనో అనటం ఖద్దు అది ఆనవాయితీ
అందుకే బాబా భగవంతుడా కాడాయన్న కాలయాపనజేయక కాలాన్ని సద్వినియోగం చేసుకోమంటున్నా!

క్రమ సంఖ్య : 74 ధారావాహిక సంఖ్య : 7886

విద్యల అభ్యాసం విద్యార్థులది, వైద్యం అభ్యాసం వైద్యులది
వైవిద్య అభ్యాసాలు ఎందరివో, అభ్యాసం కూసువిద్య కదా!
మరి సత్యసాయి అభ్యాసం ఆధ్యాత్మిక అభ్యుదయం
ఆత్మీయతా, ఆప్యాయతల సభ్య అభ్యుదయ అభ్యాసం
మనకు సాయి అభ్యాగతికి అక్షరాభ్యాసం.

క్రమ సంఖ్య : 75 ధారావాహిక సంఖ్య : 7887

పాముకు పంటిలో, తేలుకు తోకలో, మనుజునికి నిలువెల్లా విషమని
శతకకారుడు శతవిధాల వక్కాణించిన విషయమేయైనా కాని
నేడు మరొక్క విషయం జోడించి సత్యసాయి ఎడ సామాన్యులకుగాక
తక్కిన కొన్ని స్వాములకు ఆచార్య పీఠాలకు పీఠికలు లిఖించేంత అసూయ ఉన్నదన్నది మరో ఉవాచ.





క్రమ సంఖ్య : 76 ధారావాహిక సంఖ్య : 7888

నా కావ్య కన్యను చేపట్టిన సాయి ఆమెను ఉద్వాహముజేసుకొని
సంసారం సాగించుచున్న వేళ ఆమె గర్భవతియైనదని విని సంతసమైనది తండ్రియైన నాకు
ఈ డెబ్బది ఏడవ సాయి జన్మదినానికి సీమంతంచేయ సంకల్పించాను
మత్ పుత్రికకు ఏడుమాసములు నిండినవి మరిమరి మూడేండ్లలో
నవమాసములు నిండి పదవమాసం పదివేలగేయాలు పూర్తికాగానే
ప్రసవం జరిగినవేళ సాయి ఎనుబదిఒకటవ ఏట నామకరణ
త్రికరణశుద్ధిగా త్రికాలజ్ఞులైన భగవాన్ సాయి చేతురని ఆత్మావలోకనంతో
ఎదతో ఎదురు తెన్నులు జూస్తూ జూస్తూ కాలం గడపగోరుతున్నా!

క్రమ సంఖ్య : 77 ధారావాహిక సంఖ్య : 7889

ధ్యానానికి మించిన ధనధాన్యాలులేవు ఆధ్యాత్మిక సంపదకు మించిన సంపద
సమీపానికైనా రాలేవు బాహ్య సంపదలెన్నున్నా
మున్ను మునులు ముముక్షార్థులైజేసే తపస్సుతో సిద్ధించే శక్తులముందు
సామ్రాజ్యాలుగల రాజులుసైతం వెలవెల పోలేదా! అందుకే సాయికి మించిన సంపద ఎవరికి కలదంటున్నా!

క్రమ సంఖ్య : 78 ధారావాహిక సంఖ్య : 7890

ఆది మధ్యాంతములు లేని ఆపద్బాంధవుడు సత్యసాయి
ఆదర్శాలకు ఆద్యుడు ఆరాధ్యుడు ఆర్యుడైన మన సత్యసాయి
ఆగ్రహానికి ఈ గ్రహంలో తావులేదని నిరూపించిన చంద్రుడు సాయిచంద్రుడు సత్యసాయి
ఆలోచనలు కార్యరూపంలో పెట్టగలదిట్ట భజనల భగవాన్ నిత్యసాయి సత్యసాయి.

క్రమ సంఖ్య : 79 ధారావాహిక సంఖ్య : 7891

విన్నవించుకొంటున్నా సాయి నా విన్నపాన్ని విన్నపళాన ఉన్న పళాన గాకున్నా
విన్నవించిన విన్నపాన్ని సావధానంగా సాలోచనతో ఆలోచనజేసినా విన్న ఏ వివరం తెలుసు నీకు?
విన్నపం విన్నాణపు నాణెంగా నాణ్యంగా ఆ నాణెపు ద్విపార్శ్వములు జూచి యోచించి
విన్నపం సవ్యమైనదైతే సాగించు సాగిలపడతా నీమ్రోల మోకరిల్లి మ్రొక్కుతున్నా సాయి.

క్రమ సంఖ్య : 80 ధారావాహిక సంఖ్య : 7892

అవుసరమైనవేళ సాయికి నా రక్తం చిందిస్తానన్నది రిక్తంకాదు ఆ బాస బాబా
అవుసరానికి ఉపయోగపడని ఆ ఉపయుక్తం యుక్తంకాదు బాబా
అవుసరాలు అందరికి ఉంటాయికాని కొందరిగూర్చి ప్రాణాలీయటం
అవుసరాలు అవుసరానికీయకున్న ఆ ప్రాణాలకు విలువేమిటి? బాబా
అందుకే ఆ మహనీయునకి నా ప్రాణమీయుటన్నది నాకది తృణప్రాయం బాబా
అది ప్రాణమీయటంకాదు అది ప్రాణం పోయటంగా భావిస్తా బాబా!

క్రమ సంఖ్య : 81 ధారావాహిక సంఖ్య : 7893

* వత్సలుడు మత్సరాలు ఎరుగనివాడు భగవాన్ సత్యసాయి
వత్సరానికి మూడొంతుల కాలం పుట్టపర్తిలోనే గడుపుతారు సాయి
వన్నె తరుగనీయకుండాతక్కినవాళ్లవవంతుకాలాన్నిసత్కాలక్షేపంగా
మత్కార్యకలాపాలు
వంతులవారీగా బృందావనం ఆదిగా గల ప్రదేశాలనుండి పర్యవేక్షిస్తారు,
వీక్షిస్తారు తన అంతఃచక్షువులతో.

క్రమ సంఖ్య : 82 ధారావాహిక సంఖ్య : 7894

బ్రహ్మ, విష్ణు,మహేశ్వరుల మేళవింపుల మహిమలతో జనించిన జన నాయకా సాయీ!
బ్రహ్మసతి సరస్వతి నాకు సర్వ సంగీత సాహిత్యాల నొసగి సహకరించింది
విష్ణుపత్ని లక్ష్మి అనంతమైన సంపదలనొసగి పొసగింపచేసింది నాకు
పాహి పాహి ఫాలాక్షుడు, విశాలాక్ష విభుడైన మహేశ్వరుడు మమతలు, మహిమలిడగ
నీవు వాటన్నిటిని సద్వినియోగం చేసుకొని సద్బుద్ధితో భక్తుల బ్రోవ వారికి త్రోవచూప
పుట్టపర్తికి వేంచేసి అందరికి సత్ప్రవర్తన, నీతి, నియమాలు, దానధర్మాలు
చేయుతలంపుతో తరింపచేస్తున్నావ్.





క్రమ సంఖ్య : 83 ధారావాహిక సంఖ్య : 7895

ఆధ్యాత్మికంగా ఆధునికంగా సాంకేతికంగా ఎందునజూచిన సాయి అత్యంత నిష్ణాతులు
పుట్టపర్తి ఉష్ణదేశమైనా చలించక అటనుండే సర్వక్రియలు సాగించటం ఆయనకు
ఆనవాయితి
ఎందరికో ఎన్నో విధాల ఆదరణ సమాదరణజేసి తృప్తిపరుస్తారు సాయి
అందుకే ఆయన అయ్యారు భగవాన్ సత్యసాయి బాబా!

క్రమ సంఖ్య : 84 ధారావాహిక సంఖ్య : 7896

* సత్యసాయియే నాకు సర్వదా సర్వే సర్వత్రా శ్రీరామరక్ష
సత్యసాయియే నా తప్పొప్పులను సరిజేసే శివరామరక్ష
సత్యసాయియే నాకు ఒసగుతున్నారు ఆధ్యాత్మిక భిక్ష
సత్యసాయియే నాచే సాగిస్తున్నారు సాహిత్య ధర్మదీక్ష.

క్రమ సంఖ్య : 85 ధారావాహిక సంఖ్య : 7897

ధ్వంసం ధ్వంసమే కాని దానికి ద్వంద్వంలేదు
దహనం దహనమే ఆ ప్రవాసన ప్రవాహం పరీవాహకమేకాని
కాలిన తదుపరి కనిపించేది బూడిదే
విధ్వంసం, విద్రోహం అదేకోవకు చెందే చెడు పాలకోవాలే
విధ్వంసంకు విద్వాంశుడే అక్కరలేదు విద్యలేనివాడుసైతం సలుపవచ్చు
సత్యసాయి ఒక్కమంచి పనిని చేయలేకున్నా విమర్శించే మహనీయులున్నారు
పేదలకు విద్య, వైద్యం, జలం, గృహం, వస్త్రం ఇచ్చే నాథులేరి?
ఆ అనాథలను అదుకొనే ఆపద్బాంధవునిజూచి ఓర్వలేక విమర్శలకు దిగటంతగునా!

క్రమ సంఖ్య : 86 ధారావాహిక సంఖ్య : 7898

* సాయి చరణములకు శరణంవేడు తరుణం ఆసన్నమైనది
సాయి ప్రసన్నమునకై వేచిచూడు అది అనతికాలంలోనే లభ్యమగు నీకు
సాయి ఆదరణం, వితరణం ఆ అవతరణం అదే మనకు శుభతరుణం
సాయిని నమ్మి చెడినవారు లేరు నమ్మకయే నష్టపోయిన వారు ఎందరో!

క్రమ సంఖ్య : 87 ధారావాహిక సంఖ్య : 7899

ఆధ్యాత్మికం, ఆప్యాయత, ఆర్ధికం ఈ పదాల ప్రథమాక్షరాలు
"త్రి" మతాల్లా, త్రివేణి సంగమంగా, త్రిమూర్తుల్లా ఈ "త్రి" పదాలు త్రయంబకంగా
సాయికి "త్రి"నామాల్లా మతత్రయంగా మితంగానేయైనా
అమితంగా మమత, మహిమ, ప్రేమల ముప్పేట ఆటగా పాటగా బాటగా మాటగా
బాబా సాగించటం సాధించటం సాయములు అందించటం
అది అవనిలో అద్భుతానికి నిదర్శనం కాని ప్రదర్శనం కానేకాదు.

క్రమ సంఖ్య : 88 ధారావాహిక సంఖ్య : 7900

* సాయి ప్రవచన ప్రసంగం అది తేనెవానలా, వానతేనెలా వర్షిస్తుంది అందరిని హర్షింప జేస్తుంది
సాయి ప్రసంగం పడతికి ప్రసవానంతర సౌఖ్యంగా సఖ్యంగా సాగుతుంది
సాయి ప్రసంగం ప్రారంభం పటిష్టమగు, ప్రతిష్ఠమగు, సాయికి ఇష్టమగు పద్యంలో ఆపై గద్యంతో సాగుతూ ఉంటుంది
సాయికి సందర్భానుసారం చేసే ఉపన్యాసంలో ఉన్న పట్టు ఉట్టిపడుతూ గట్టిపడుతూ గుట్టుగా సాగుతుంది.

క్రమ సంఖ్య : 89 ధారావాహిక సంఖ్య : 7901

మండూకాన్ని అర్థభాగం మ్రింగిన పాము, అదే పామును నమలకుండానే తుదముట్టించాలనే నెమలి, ముక్కలు చేసి తీరాలని ముంగిస ముందుకు పొంచి యున్నాయి
ఆ మండూకం దగ్గరకొచ్చిన ఈగను అరనిముషంలో పాముకు ఆహారం కాబోతున్నా
అదే విషయం కప్పకు తెలిసికూడ ఆ ఈగను అందుకొని భుజించాలని నాలుకచాచి
అందుకో బూనటం అది సృష్టిరహస్యమా? ఆకలి ఆకర్షణా? ఏమిా ప్రకర్షణ?
అలానే సాయినిజూచి ఆకర్షితులైనా ఆయన ఆప్యాయం, ఆధ్యాత్మికం, ఆర్ధికం, ప్రేమలు, మహిమలు ఇలా ఒకదాన్ని మించి మరొకటి మింగివేస్తాయి
ఇది బాబా భక్తికి ప్రకృతి ప్రతీకకు రూపులేని రూపం అది అపురూప నిదర్శనం.





క్రమ సంఖ్య : 90 ధారావాహిక సంఖ్య : 7902

* సాయి ఎడ ఎవరికి అభద్రతా భావం అక్కరలేదు అబద్దపు భావమూ అవుసరం లేదు
అది అదృశ్య భావంగా ఉన్న బాగుంటుంది ఆ భావజాలం ముభావ భావజాలంకారాదు
బాబా బాబాయి భావాలు భావోద్రేకాలుకావు, భాషోద్రేకాలు కావు భానోదయ భావాలు
భాషల కందని భావాలు బహుముఖ భావాలు భక్తిభావాలు బాబా భావాలు.

క్రమ సంఖ్య : 91 ధారావాహిక సంఖ్య : 7903

కడవల నిండా కన్నీరు కార్చినా కప్పని కనికరించునా పాము
ఒడలంతా కన్నులుజేసుకొని తిలకించినా భగవంతుడు కాన్పించునా?
చూడగోరితే ఏ శ్రమ, పరిశ్రమ అక్కరలేకుండానే భగవాన్ సాయిని
పడతులైనా, పురుషులైనా, బాలబాలికలైనా శరణాగతే గతియనుకొంటే చూడవచ్చు.

క్రమ సంఖ్య : 92 ధారావాహిక సంఖ్య : 7904

అవధులు లేని ఆత్మీయత, ఆప్యాయత, ఆధ్యాత్మికత ఆర్థిక స్తోమతల మేళవింపే
అత్యుత్తమ ఆ ఇంపు సొంపులకు కవ్వింపులుండవు అవన్నీ కవనపు కనకపు ఇంపులే
అట్టివాటిలో అగ్రతాంబూలం అవనిలో ఎవనికీయాలన్నా అది సాయికేయన్నది సరియైన నిర్ణయం
అథవా! మరెవరైనా ఉన్నారన్న అట్టివారందరికి అధమ తాంబూలమే దక్కేది, చిక్కేది.

క్రమ సంఖ్య : 93 ధారావాహిక సంఖ్య : 7905

రాజులు, రారాజులు, రాజ్యాలు, సామ్రాజ్యాలు, సామంతులు, శ్రీమంతులు ఉంటున్నారు
ఆధ్యాత్మిక రాజులు, సరాజులు, సామ్రాట్‌లు నేడు అరుదు అయినా ఆ బిరుదు దక్కినది ఒక్క సత్యసాయికే.
దాతలు, మాంధాతలు, మమతలదాతలు, మహిమల దాతలు మహిలోలేక మూగబోతున్న ఈ తరుణంలో
సాయి దాతగా, దేవదూతగా, ఆధ్యాత్మిక అవదూతగా అరుదెంచి అవనికి అధిపతిగా ఎంచబడ్డారు భగవాన్ సాయి.

క్రమ సంఖ్య : 94 ధారావాహిక సంఖ్య : 7906

*చూడాలి మళ్లీ చూడాలి మళ్లీమళ్లీ చూడాలని ఉన్నది సాయిని
వెళ్లాలని మళ్లీ వెళ్లాలని మళ్లీమళ్లీ వెళ్లాలని ఉన్నది పుట్టపర్తికి
వినాలని మళ్లీ వినాలని మళ్లీమళ్లీ వినాలని ఉన్నది సాయి ప్రసంగ ప్రవచనం
పొందాలని మళ్లీ పొందాలని మళ్లీమళ్లీ పొందాలని ఉన్నది సాయి వరాలను.

క్రమ సంఖ్య : 95 ధారావాహిక సంఖ్య : 7907

*ఆధ్యాత్మిక అవనికను అవనికి అవతరింపజేసిన అధిపతి సాయిపతి
ఆధ్యాత్మిక అద్భుతాలను అద్భుతంగా అవలీలగా, నవలీలగా సాగించే సాయికి సాష్టాంగం
ఆధ్యాత్మికపు విలువలకే విలువనిచ్చే విలువైన సంప్రదాయం సాయిది
ఆధ్యాత్మికమే ఆహారము, పూలహారమే పరిహారముగా సాగిస్తున్న సాయికి వందనం.

క్రమ సంఖ్య : 96 ధారావాహిక సంఖ్య : 7908

*ఆధ్యాత్మికజ్వాల సాయి, ఆ జ్వాలకు అవసరమైన చమురు సాయి
ఆ జ్వాల జాజ్వలంగా వెలగటానికి అవుసరమైన గాలి సాయి
ఆధ్యాత్మిక జ్వాలకు వెలుగు వెలువరించి అది ఆరకుండా నిలువరించేవాడు సాయి
ఆ ఆధ్యాత్మిక జ్వాలకు జేజేలు పలికే భక్తులకు శక్తి ఒసగేదికూడ సాయి.

క్రమ సంఖ్య : 97 ధారావాహిక సంఖ్య : 7909

ఒకానొక దశలో నా గుండె ఆడనా! ఆగనా! అనే సంధిగ్ధంలో ఉండగా
వేడగా సాయిని ఆడమని ఆదేశించారు అది ఆడి పాడినది సాయి పాటలను
అందుకు రుణం తీర్చుకొన్న చందంగా ఆ ఆందంగా అభివందనంగా
నా గుండె బండబారి గట్టిపడి తీరుబడి ఉన్నా లేకున్నా బాబాపై వేల గేయాలను గేయుచున్నది
మత్‌గుండెకు నీరసం వచ్చినపుడల్లా వెంటనే పాదరసంలా పయనించివచ్చి
నన్నాదుకోవటం సాయికి దిన చర్యకాకున్నా దివ్యచర్యగా దీవించి నను బ్రతికిస్తున్నారు బాబా.





క్రమ సంఖ్య : 98 ధారావాహిక సంఖ్య : 7910

కాంతి, వెలుగు కన్నుమూసిన తరువాత రేయైనా, పగలైనా ఒక్కటే
సాయి యైనా, సాయి తలపులైనా, ఊహలైనా బాబా భావాలైనా
అవి సాయిని పర్తివెళ్లి ప్రత్యక్షంగా తిలకించినా, ఇటనుండి ఊహల్లో ఊహించుకొన్నా
నాకు ఒక్కటే, కనులతో కనులారా వీక్షించే కన్న మనోనేత్రమే మహత్తరమైనది ఆ దృష్టే నా దృష్టిలో అధికం.

క్రమ సంఖ్య : 99 ధారావాహిక సంఖ్య : 7911

*సాయి సాధారణ పాపాయి కాడు, సిపాయికాడు, కాడు రూపాయి
సాయి కనుపాపల పాపాయి, కవనపు చూపుల పాపాయి, ఆయన అసాధారణ పాపాయి
సాయి నాస్తికాన్ని నాశనంజేసే సిపాయి ఆస్తికాన్ని కాపాడే సిపాయి
సాయి రూపు రూపాయి కాదు, సాయి చూపు రూపాయికాదు, సాయి వస్తుతః కాదు అపాయి, ఆయన పసిడి పాపాయి.

క్రమ సంఖ్య : 100 ధారావాహిక సంఖ్య : 7912

*సాయిది మసిపూసి మారేడుకాయచేసే ఆధ్యాత్మికమూకాదు అది ఆదర్శఆధ్యాత్మికం
అది అధ్వాన్న ఆధ్యాత్మికమూ కాదు అద్వైత, ద్వైత, విశిష్టాద్వైతాల విశిష్ట కలయికల ఆధ్యాత్మికం
సాయిది మసకబారిన ఆధ్యాత్మికముకాదు ముముక్ష క్షేత్ర క్షాత్ర పాత్రల ఆధ్యాత్మికం
సాయి ఆధ్యాత్మికం ఆప్యాయతల అవతరణం అది స్వాప్నవికంకాదు అది వాస్తవ రూపం కలిగిన ఆధ్యాత్మికం.

క్రమ సంఖ్య : 101 ధారావాహిక సంఖ్య : 7913

సాయిని గూర్చి నేలిఖించే పద్దియములు అవి నా ఓపికకు దీపిక, జ్ఞాపికగా నిలవాలని
సాయిని నే వేడుటలేదు అది నా బాబా గూర్చి నా బాధ్యతగా భావిస్తా
మంచి పనులు ఎన్నో ఎన్నెన్నో చేస్తున్నా వారిగూర్చి నే వ్రాయకున్న
ముంచే పనులు చేసేవారి గురించి వ్రాస్తే నేనున్నూ ముంచేవానిగా ముద్ర వేసుకోవలసి రావచ్చు.

క్రమ సంఖ్య : 102 ధారావాహిక సంఖ్య : 7914

మహామహులు మహితాత్ములు, మహిమలు, మమతలు మహిలో మంచిగా ఉన్న
ఎంచే విధంగా ఉన్నవారెవరు? ఇంకెవరు? వారే మహనీయులు మన మనసులు
దోచిన వారు
మాననీయులు, మానవాతీతులు, మాధవ అవతారులు, నవవిధ న్యాయాధికారులైన
నాకు నచ్చిన నే మెచ్చిన అందరు మెచ్చిన ఆధ్యాత్మిక అధినాయకుడు భగవాన్
శ్రీ సత్యసాయి బాబా.

క్రమ సంఖ్య : 103 ధారావాహిక సంఖ్య : 7915

సుఖదుఃఖాలు, కలిమిలేములు, కష్టసుఖాలు అన్ని కావడి కుండలే
ధర్మాధర్మాలు, సత్యాసత్యాలు, మంచిచెడులు అనుగ్రహ ఆగ్రహాలు ఇవన్ని లోకనైజాలు
ఈ నిజాల వెనుక లోకంకు తెలీని మరో నిజం దాగియున్నది
అదే భగవాన్ సత్యసాయి దైనందిన కార్యక్రమాల విస్తృత విజృంభణం
సాయి భజనల, సృజనల, సాయముల సహకారం ప్రకృతీ ప్రాపకం
మమత, మహిమ, ప్రేమ, ఆరాధన, అభిమానం అతిగా అందుకున్న సాయికి లేదు
మరో ప్రత్యామ్నాయం.

క్రమ సంఖ్య : 104 ధారావాహిక సంఖ్య : 7916

సాయి వాకిట నాకు ఆధ్యాత్మిక వాటిక, వాటికి వేటికి ఇకనాకు లోటులేదిక
సాయి సమక్షమే నాకు మోక్షగవాక్షం ముముక్ష సర్వ సమక్షం
సాక్షికంకాదు నా నమ్మకం సాయిపై అది స్వచ్ఛమైన స్వచ్ఛంద విశ్వాసం
రక్షించే రక్షకుడైన సాయికి రక్ష, సాయములే శ్రీరామ రక్ష.

క్రమ సంఖ్య : 105 ధారావాహిక సంఖ్య : 7917

*భారత భారతి నుదుటదిద్దిన కుంకుమబొట్టుకు ప్రతిరూపంగా ఉదయభానునిలా
భాసిస్తుంటారు బాబా
బాబా భారతావనికే భాసించే భావించే భానుడు బాగైన బాబాయి మన బాబా
బాబా భాష, మత,కుల, వర్ణవివక్షలు లేని ప్రపంచ పౌరసత్వంకు ప్రతినిధి బాబా
బాబాకు బాలబాలికలే ఏలికలుగా ఏకదేవుళ్లుగా గుళ్లుగా బళ్లుగా పరవశిస్తారు బాబా!





క్రమ సంఖ్య : 106 ధారావాహిక సంఖ్య : 7918

బాబా బొక్కసం నిండుకోవటం ఉండదు, అది నిండుకుండ ఆ నిండుకుండ తొణకదు
బాబా భాగ్యంలో నిండుకొండ, భారతీయంలో తొణకని బెణకని కలకండ
బాబా కనికరపు కావ్యజెండా రెపరెపలాడే ఆ జెండాపై కపిరాజుండంగ కలవరమేల?
కంపరమేల?
బాబా భావాలకందని భాషలకందని కందకం కందుకం కపిల కామధేనువు బాబా!

క్రమ సంఖ్య : 107 ధారావాహిక సంఖ్య : 7919

*దారలేని వాడు ధారణ కలవాడు ధరణిలో వజ్రంగా మెరుస్తున్నవాడు సాయి
దారము నీవు ఆధ్యాత్మిక మాలలో మూలమైన దారము నీవు సాయీ
దాసుడను దాసానుదాసుడను నీకు సాయీ
దాహము ముదావహముగా సాయిస్తోత్రము ముముక్షంగా లిఖించే దాహపుదాసుడను
సాయీ!

క్రమ సంఖ్య : 108 ధారావాహిక సంఖ్య : 7920

సాయికి పరిశోధనలులేవు నవశోధనలేకాని
ఆ శోధనలన్ని ఆత్మీయతా శోధనలే, అపురూప శోధనలే
ఆ సమారాధనలన్న ఆరాధనాభావ భక్తుల భావదారిద్ర్యం తొలగించుటే
సాయి సర్వసాధారణ శోధనలు సర్వేసర్వత్రా సాగుతాయి భక్తుల కొరకే.

క్రమ సంఖ్య : 109 ధారావాహిక సంఖ్య : 7921

సాయి తేజస్సు సుప్రభాత తేజస్సు సుమధుర తేజస్సు
సాయి మేధస్సు సునిశితం, సున్నితం, సుందరం అందరం
బాగుండాలనే భావన సంభావన
సాయి ఆదరణ ఆదరణలకే అవతరణ నవ తేజోదరణ పొందిన అవతరణ
సాయి ప్రేమల ప్రేరణ ప్రేరేపణ పేరెన్నికగన్న నవప్రేమలకు ప్రతీకలు
పుత్తడిపుత్ర, పుత్రికలు.

క్రమ సంఖ్య : 110 ధారావాహిక సంఖ్య : 7922

చేప కొంగను మ్రింగగలదా? ఎలుక ఏనుగుతో తలపడగలదా? చిలుక కొండను పిండిచేయ గలదా?
సాయిని సాధించాలనేవారు, శోధించాలనేవారు అపజయం పాలుకావటం ఖాయం
సాయిది నిజ నైజ దైవత్వ దివ్య తత్వం దాన్ని అసురశక్తులు ఏమీ చేయజాలవు వారి మార్గాన్ని మూయజాలవు
ఆ జ్వాలకు ఎదురువెడితే అది ఎదురీతే ఆ జాజ్వల్య జ్వాలకు శరభాల్లా మాడి పోవలసినదే.

క్రమ సంఖ్య : 111 ధారావాహిక సంఖ్య : 7923

సాయికి లక్షల, లక్షాధికార్ల అక్కరలేదు బిక్షాధికారులైనా
సాయి లక్షణములు సల్లక్షణములవారినే గౌరవిస్తారు, ప్రేమిస్తారు
సాయి ఆధ్యాత్మిక లక్షణములు, ఆప్యాయత లక్షణములనే ఆశిస్తారు ఆశీర్వదిస్తారు
సాయికి కోట్లు కోటీశ్వరులు కాదు కావలసినది కోమల హృదయులే సాయికి ఇష్టం
సాయికి కోట్లు కొల్లగొట్టినవారు, కొంగజపాలు చేసేవారు కాదు కావలసినది
సాయికి ఆడంబరాలకన్న అంబరనాధుని అర్చించే వారన్న అధిక ఇష్టం అంతిమంగా అదేవారి అభీష్టం.

క్రమ సంఖ్య : 112 ధారావాహిక సంఖ్య : 7924

* పోర్ట్, ఎయిర్‌పోర్టు, సీపోర్టు, సపోర్టు, పాస్‌పోర్ట్, ప్రొగ్రెస్‌రిపోర్ట్
ఏ సపోర్టులు ఎవరి సపోర్టులు అక్కరలేనివాడు సత్యసాయి
ఆయనే తన భక్తులందరికి సపోర్టు భక్తులే ఆయనకుజేస్తారు రిపోర్టు ఇస్తారు డీటైల్డ్‌చార్టు
ఆయనది హార్టు టు హర్టు ప్రత్యేక పవిత్ర సూత్ర పరిచయంగల గాడ్‌పోర్టు మరియు గుడ్‌ఫోర్ట్.

క్రమ సంఖ్య : 113 ధారావాహిక సంఖ్య : 7925

* నిజాయితీని జాతీయంజేసేసి విజాయతీయంగా నిజాయితీని నిలపాలని
నిజాయితీకే నీతిని రీతిని భీతిని కల్పించగ కోతిగా నిజాయితీ మారి
నిజాయితీని నిజ నాతిగా వర్ణించి విజాయితీని పరనీతిగా పరిగణించినా
నిజాయితీగా సేవలందించే సత్యసాయిని నిజమైనదేవునిగా పూజిస్తా నేను ఇది నిజం.





క్రమ సంఖ్య : 114 ధారావాహిక సంఖ్య : 7926

ఎంత ప్రచారం కల్పించినా కల్పించుకోక కల్పితంగా పరిచారకునిగానే నిలవాలని
అది గ్రహచారంగా, గృహచారంగా ఆ ప్రచారం త్రిప్పిగొట్టి పరిభ్రమిస్తూ
భ్రమించినవానిగ ఉండగోరటం ప్రచారలోపమా? లేక వారివారి గ్రహచారమో తెలీక
సాయిలా ప్రచారాన్ని పరివారాన్ని అంగీకరించక ఆధ్యాత్మిక అంచుకే ఇంచుకకూడ వెనుదీయక ప్రవర్తిస్తారు సాయి.

క్రమ సంఖ్య : 115 ధారావాహిక సంఖ్య : 7927

* వేదాధ్యయనం చేయలేదు నైవేద్య అధ్యయనమే కాని
వేద వేదాంగాలు నాకు అంగాలుకావు ప్రసంగాలుకావు
వేదనలు లేవు వాటిగూర్చి వాదనలే లేవు, వివాదములులేవు
వేదనాదం అంతర్గతంగా నాలో దాగియున్నకారణాన నే నీ "సాయిసుధా మాధురిని"
వేద వేద్యంగా సాయి, సరస్వతుల సహకారంతో సంధించ గలుగుతున్నాననుకొంటున్నా
వేదంగూర్చి వేదనయన్నది నివేదిక కారాదు నివేదన కారాదని నా వాదన.

క్రమ సంఖ్య : 116 ధారావాహిక సంఖ్య : 7928

* నిధులక్కరలేదు సాయిసాహితీనదులే సతతం నా కవసరం
నిధికన్న నీ సన్నిధి నాకు పెన్నిధి పర్తిప్రభూ అదే నాకు పరమనిధి అదే నా విధి.
నిధికి సాహితీనదికి వారధిగా నీవు నిలచినవేళ
నిధి నిక్షిప్తంజేసి సాహిత్యనిధికి చాస్తా నా బాహువులు బాబా!

క్రమ సంఖ్య : 117 ధారావాహిక సంఖ్య : 7929

వ్యాహ్యాళిలేదు వ్యాపారంలేదు వ్యాపకం లేదు ఆ జ్ఞాపకాలకు తొంబదిశాతం తిలోదకాలిచ్చేశా!
ఇక మిగిలింది నా సాయిసుధా మాధురి పద్దెనిమిది భాగాల భాగస్వామ్యంతోనే
అదే భాగ్యంగా భానోదయం నుండి అర్ధరాత్రి వరకూ
ఆ యావతోనే త్రోవ వెతుక్కుంటూ అతుక్కుపోతున్నా పర్తికి పర్తినాధునికి.

క్రమ సంఖ్య : 118 ధారావాహిక సంఖ్య : 7930

బాబాయన్న నాకు భవభయం అదే నాకు వైభవం
బాబా బాబాయి బాబోయి అనని బోయి భక్తులందరి బరువులు మోస్తారాయన
బాబా ఓమోస్తరుగా గాక వడ్డించిన విస్తరిగా విస్తరింపజేశారు
బాబా సామ్రాజ్యాన్ని సామాన్యులకొరకు భక్తుల బాగోగులకొరకు పెంచి పెద్దమనసుతో
పెద్దజేశారు.

క్రమ సంఖ్య : 119 ధారావాహిక సంఖ్య : 7931

* నిర్నిద్రమేకాని దరిద్రములేదు సాయికి
నిరీక్షణేకాని నీరజాక్షణైనా నీరుగారి పోవలసినదే
నిబిడీకృతం నిసియైనా, మసియైనా అది రుచిగానే కాని
నికృష్టంగా ఎంచము ఉత్కృష్టంగా ఉచితంగా ఎంచి పంచగోరుతున్నాం.

క్రమ సంఖ్య : 120 ధారావాహిక సంఖ్య : 7932

మట్టి మనిషైనా, పొట్టిమనిషైనా, గట్టిమనుష్యులుగా ఉన్నవారెందరో
అందున మట్టి మనుష్యులుగా ఉండి మట్టిలో మాణిక్యాలుగా
మణిమయ వాక్యాలుగా నమ్మశక్యంలేని సఖ్య సందేశాలుగా
మట్టిగడ్డ పుట్టగడ్డలతో నిండియున్న పుట్టపర్తిలో పుట్టిన సాయి
పొట్టివాడైనా గట్టివానిగా ఆధ్యాత్మిక గుట్టుగలవానిగ
ఆధ్యాత్మిక చెట్టుకు కాయలు కాపిస్తున్న అవి పిల్లకాయలకు తినిపిస్తున్న తిరుదేవుడు
సాయి.

క్రమ సంఖ్య : 121 ధారావాహిక సంఖ్య : 7933

పిలిస్తే పలుకుతా, పిల్లనిస్తే పిలవకుండా పలుకుతా తలవకుండానే తడవ తడవకు
తలబడతా దిగులుచేయకుండా
దిగబడతా తెగబడతా పగలు రేయి అనకుండా పగలుదీస్తా అనే ప్రబుద్దులు ఆలాటి
బుద్దులవారు ఎక్కువైనారు
ఈలాటి రోజుల్లో భక్తులకొరకు విలాస జీవితాన్ని,
వివాహ జీవితాన్ని త్యజించిన త్యాగమూర్తి మన సత్యసాయి మూర్తి.





క్రమ సంఖ్య : 122 ధారావాహిక సంఖ్య : 7934

* తిష్టవేస్తా తిట్టినా కొట్టినా ప్రతిసారి అది ప్రతిష్ఠా అప్రతిష్ఠా అన్నది ఆలోచించను
తిష్ట ప్రతిష్ఠాఅని దిష్టితగిలినా అది అతివృష్టి, అనావృష్టి ఏదైనా నే లెక్కించను.
తినుబండారం కాదు, పదివేల పైచిలుకు పద్దియములు లిఖించటం ఇది గర్వంగా
అంటున్నా అది సర్వం సాయిమయం కదా!
తిరగబడుతోంది మనసు మరచి పొమ్మంటే సాయిని మైమరచిన నేను మరచిపోవటం
సాధ్యమా అని ఎదురు ప్రశ్నిస్తోంది నా మనస్సు.

క్రమ సంఖ్య : 123 ధారావాహిక సంఖ్య : 7935

సాయిసాహిత్యంతో పెనవేసుకొన్నాను అది నాపైనవేసుకొన్నాను ఆపైనసాయి ఉన్నారు
సాయి అభీష్టం మేరకే నా నీ పెనవేసుకోవటాలు, పైన వేసుకోవటాలు
సాయీ అవోగమ్మతైన గుమ్మటాలు, సమ్మెటలుకావు నాకు సమ్మతాలే కాని
సాయి స్వాగతించినవేళ నే వేళతప్పక పయనమైపోతాను పర్తికి సాయికి అనువర్తినై.

క్రమ సంఖ్య : 124 ధారావాహిక సంఖ్య : 7936

* సాయి సుధా మాధురి సుమధురంగా ఆ ధారలు నను ముంచెత్తుతున్నా
సాయి సుధా మాధురి దారాలుగా ఏకమై నను బంధిస్తున్నా
సాయి సుధా మాధురి దారాసుతుల అనుబంధం సైతం నను బంధించ లేక
సాయి సుధా మాధురి ధారాళ సంభాషణే, సాయి ధారాళ ఆప్యాయతే నను
బంధించి వేసింది.

కమ సంఖ్య : 125 ధారావాహిక సంఖ్య : 7937

సాయినిగూర్చి నా కలలు కలవరింతలు కనగానే కేరింతలు కొడతాయి
సాయినికన్న పులకరింతలో నా కలం కలకలం రేపి నాలో
సాయికవనానికి ఆ పవనానికి పయనమై వెడలిపోతుంది
సాయికవితలు వసతులు వెతుక్కుంటూ అక్షరాల మాలలు అల్లుతూ సాయితో
అల్లుకుపోతాయి, ఆయనతో అతుక్కుపోతాయి.

క్రమ సంఖ్య : 126 ధారావాహిక సంఖ్య : 7938

*సాయికి, నాకు ఏడడుగులబంధంలేదు, ఏడేడుజన్మలబంధం
సాయిది నాది కాదు మూడుముళ్ల బంధం, మూన్నాళ్లబంధం అది విడదీయరాని ముప్పేట బంధం
సాయిది నాది ముముక్ష బంధం, ఆపేక్షలబంధం, సాపేక్షల సాహిత్యబంధం
సాయికి నాకు సాధ్యా సాధ్యాలులేని అవి రాని అనుబంధ బంధం, అద్వితీయ బంధం.

క్రమ సంఖ్య : 127 ధారావాహిక సంఖ్య : 7939

సాయిసుధా మాధురిలో ప్రాసలే ముఖ్యం, ప్రాసలే ప్రాశస్త్యం
ప్రాసలే ప్రాణం ప్రాసలే పాయసం ప్రాసలు యాసలేక
యావగా, త్రోవగా, నావగా నడచి తేలిపోతున్న ప్రాసలకు ప్రణామం
ఆ పరిణామం ప్రణవ నామంనాకు, పరిణయ భావంనాకు, పదిలభావం అదేనాకు.

క్రమ సంఖ్య : 128 ధారావాహిక సంఖ్య : 7940

*సత్యసాయికి ప్రణామ స్వాగతం సాయికి ప్రణవ పరిణామ స్వాగతం
సత్యసాయికి ప్రత్యక్ష స్వాగతం సాయికి పరోక్ష స్వాగతం
సత్యసాయికి పాదనమస్కార స్వాగతం పదాభివందన స్వాగతం
సత్యసాయికి ప్రేమస్వాగతం ఆధ్యాత్మిక మమతల స్వాగతం.

క్రమ సంఖ్య : 129 ధారావాహిక సంఖ్య : 7941

బాబా భజనే నేను భజించేది, భుజించేది, సృజించేది
బాబాలుకాని మరో రాజకీయనాయకుల భజనలుకాని నాకవసరంలేదు
బాబాలకు బాజాలు మ్రోగించను, తాజాలుకారు వారెవ్వరూ
బాబాలు తారాజువ్వల్లా పైకెగసి నింగినంటినా ఆపై కూలటం జరిగే కార్యమే
బాబా సత్యసాయి బాబా అలాగాక, అలలానుగాక విరిగిపడరు, కలలా కరిగిపోరు
బాబా బాహ్యానికి అంతరానికి ఒకే రకం చెప్పేదే చేస్తారు చెపుతారు రాజకీయుల్లాగాక.





క్రమ సంఖ్య : 130 ధారావాహిక సంఖ్య : 7942

సాయికి ఆధ్యాత్మిక అధ్యాపకం మిధ్యావ్యాపకంకాదు అది జ్ఞాపకంలేని దీపికకాదు
సాయికి అంతరాత్మనుండి ఆవిర్భవించే అంతర్గత ఆధ్యాత్మికం అది
సాయి సాగించే అన్ని క్రియలకు అది ఇంధనం ఇదే స్పందనల ఇంధన కాసారం
సాయిని కోరగానే ఒసగే ముముక్షమూ కాదు అది ఆ బిక్షకాదు అది సర్వుల సుభిక్షమే ఆయన ఆశించేది.

క్రమ సంఖ్య : 131 ధారావాహిక సంఖ్య : 7943

మర్కటం కర్కశంకాదు కుటిలమూకాదు
మర్కటానికి మర్కట చేష్టలే మక్కువ, అవే ఎక్కువ తక్కినవి తక్కువే
మాయలమారి జంబూకం దాని నక్కజిత్తులు ఎత్తులు, కత్తులబోనునుండియైనా
కుత్తకను తప్పించుకోగల నేర్పు ఓర్పు ఆ తీర్పు దాని సొత్తు
సింహానికి సంహరించటమే తెలుసు తక్కినవి సహించదు సహకరించదు మరెందునా
సాయికి లేవు మర్కటచేష్టలు, నక్కవినయాలు సింహ సంహరింపులు సహకరింపులేకాని
సహాయపు ఇంపులే ఆయనకింపులు సొంపులు కెంపులు
సాయి సాధింపులులేని, సాదృశ్యంలేని దృశ్యములే అవన్నీ అదృశ్య అవతారాలే.

క్రమ సంఖ్య : 132 ధారావాహిక సంఖ్య : 7944

ఎంత గొప్ప ఖగమైనా అది విష్ణువుకు వాహనమే కావచ్చు
అది ఆయనకు వాహనమే అగుగాక ఆ ఖగము నగమును ఢీకొట్టలేదు
కాదని కొట్టిన మూతిముక్కలగును, ఖగము ఖగమే నగము నగమే
సాయిని, సాయము పట్టేయాలని సహస్రబాహువులవాడైనా బాబా నేమీచేయలేడు
నగములాటి సాయికొండను కొండొకచో గద్దలెన్ని చేరి గుద్దులెన్ని గుద్దినా
కిమ్మన్నాస్తిగ బదులు పలుకక, వద్దనక మారుమాటాడక మిన్నకుంటారు సాయి
ఆపై అట్టివారికే జ్ఞానోదయమై సాయి పాదాలమ్రోల వ్రాలిన వారెందరో
అందరిని సాయి సమంగా సాకుటే ఆయన అలవాటు అది వారికి పరిపాటి.

క్రమ సంఖ్య : 133 ధారావాహిక సంఖ్య : 7945

* ఎవరికైనా సాయిలా సాయములు చేయటం అనితర సాధ్యం
పరులెవరైనా పాటించవలెనన్న సాయిలా అది వారికి అసాధ్యం
అంతటి అనితరసాధ్య కార్యక్రమాలు చేయుట ఒక్కసాయికే చెల్లు అదివారికే సాధ్యం
ఎన్నెన్ని విద్యా, వైద్య, జల, గృహ, విద్యాలయాలు వినయాలుగా వన్నెకెక్కింపజేసె
వాటిని సుసాధ్యం.

క్రమ సంఖ్య : 134 ధారావాహిక సంఖ్య : 7946

పుట్టపర్తిలో గుట్టలమధ్య గుట్టుగా బెట్టులేక ఒట్టు ఏ తిట్టులేక తట్టుకొంటూ
నెట్టుకొస్తున్న నేర్పరి, కూర్పరి, తీర్పరియైన సత్యసాయి నిజమైన దేవునిగా,
దేవదూతగా, అవదూతగా, ఆదిత్యునిగా వెలుగులు విరజిమ్ముతున్న సాయి
ఆయన ధీ శక్తి అద్వితీయ భక్తి ముక్తి రవ్వంత రస పిపాసలరక్తి ఎవరికి కలవు?

క్రమ సంఖ్య : 135 ధారావాహిక సంఖ్య : 7947

"త్వమేవం గుణ సంపన్నం రామం సత్యపరాక్రమం" అన్నది
వాల్మీకి రామాయణంలోని బాలకాండ శ్లోకంలోని ప్రథమ పాదం నేనంటున్న
సత్యపరాక్రమంకు బదులుగా సత్యసాయి పరాక్రమం అన్న నేడు సరిపోతుంది
ఆ రామాయణాన్ని బాలకాండ అనేకన్నా " బాబాకాండ " గా మార్చిన బాగుండునని
అనుకొంటున్నా.

క్రమ సంఖ్య : 136 ధారావాహిక సంఖ్య : 7948

ఐ.ఎ.యస్ అధికారి అయినా, ఐ.పి,యస్ అయినా అధ్యాపకుడైనా
విద్యాధికుడైనా
పెరెన్నికగన్న శాస్త్రవేత్తయైనా, రాజకీయనాయకుడైనా, ఆర్థిక, ఆధ్యాత్మిక
బలసంపన్నులైనా
సాయి నడచి వెళ్లే భూమిని ఆ భూ ధూళిని తాకితాకి కనులకద్దుకోవటం
కనులారా! నేనెన్నో మారులు తిలకించాను అదిచూచి పులకించాను వారి
భక్తి శ్రద్ధలను భక్తితో పరికించాను.





క్రమ సంఖ్య : 137 ధారావాహిక సంఖ్య : 7949

వార్ధక్యం వార్షికం కానక్కరలేదు వామనము కానక్కర లేదు
వయస్సు మీరుతోందని మనస్సు చెపుతున్నా పైకి వయస్సు కాన్పించకుండా
రంగులు, హంగులు వేస్తారు, చేస్తారు కాని సాయి ఇదేమి చేయని
నిఖార్సయిన నిశ్చల నిబిడీకృత ఆకృతితో అగుపిస్తారు సాయి.

క్రమ సంఖ్య : 138 ధారావాహిక సంఖ్య : 7950

* సాయి సమక్షంకు మించిన స్వాగత సత్కారాలు అవి తాత్కాలికమే
సాయి సమక్షమే నాకు ఎనలేని సత్కారం ఆపై సీత్కారాలెన్నైనా నే భరించగలను
సాయి స్వాగతానికి ఆ అవగతానికి హద్దులుండవు
సాయి స్వాగతం నా స్వగతం అది స్వయంభవ భవభయ రహితం సాయి
సమక్షసహితం సంహితం.

క్రమ సంఖ్య : 139 ధారావాహిక సంఖ్య : 7951

శుద్ధమైన వారితో శ్రద్ధగా ఏది చేసినా మంచిదే
అది కయ్యమైనా, నెయ్యమైనా మాబాగే వారు ఎందున తప్పు చేయరు
మనది తప్పైనా మిన్నకుంటారు, ఒప్పైనా ఒప్పననరు
అశుద్ధమైనవారితో శ్రద్ధైనా, అశ్రద్ధైనా అరిష్టమే
అశుద్ధంపై రాయి విసిరితే మీదకు చిందుతుంది
అశుద్ధులు వారి బుద్ధులు పరమ అయిష్టం అప్రతిష్ఠం
సాయిలాటి సజ్జనులతో సాంగత్యం సాంగ్యోపనిషత్ పఠించినంత లాభం
సాయిని నీవు ఏమిజేసి ఏమిఅన్నా పట్టించుకోరు, నిన్ను వారుజేస్తే మంచివారుగా
చేస్తారు.

క్రమ సంఖ్య : 140 ధారావాహిక సంఖ్య : 7952

* లాభనష్టాలు లెక్కించరు ధీరులు వారు సుధీరులు
లాభమే కాని ప్రలోభముతో నష్టాన్ని అంగీకరించరు
లాభాపేక్ష ఎరుగక సాయి సాగించే సర్వచేష్టలు శ్రేష్ఠితాలే
లాభమే అనుకొంటారు లోభులు కాని వారికే ఖర్చుఎక్కు
సాయి ఎన్నడు లోభికాడు లాభియే కాని.

క్రమ సంఖ్య : 141 ధారావాహిక సంఖ్య : 7953

పర్తిలో ప్రతిదినం పవిత్రభక్తులు ప్రథమకార్యం ప్రాతఃకాల నగరసంకీర్తన
ఆ కీర్తనలు స్త్రీలు ఒకవంక ఒక వర్గంగా, పురుషులు ప్రత్యేకంగా మరోవర్గంగా
ప్రతిదినం పర్తినాధుడైన సాయిరాముని, అయోధ్యారాముని, రేపల్లె కృష్ణుని గాధలు
గానంచేస్తూ తన్మయత్వం పొందటంజూస్తే నిజంగా వారు బొందితో స్వర్గం పోగేరే
వారిలా దర్శినమిస్తారు.

క్రమ సంఖ్య : 142 ధారావాహిక సంఖ్య : 7954

* 1. నా కావ్యకథా నాయకుని నామకరణం సాయి
2. నా కావ్యానికి నిత్యకారణం సాయి
3. నా కావ్యానికి అనునిత్య కిరణం సాయి
4. నా కావ్యానికి భరణం సాయి
5. నా కావ్యానికి తరుణం సాయి
6. నా కావ్యానికి ప్రేరణం సాయి
7. నా కావ్యానికి శరణం సాయి
8. నా కావ్యానికి శిరస్త్రాణం సాయి
9. నా కావ్యానికి ప్రాణం సాయి
10. నా కావ్యానికి అరణం సాయి
11. నా కావ్యానికి పర్యావరణం సాయి
12. నా కావ్యానికి ప్రేమ అర్పణం సాయి
13. నా కావ్యానికి ఋణం సాయి
14. నా కావ్యధారలకు వరుణం సాయి
15. నా కావ్య పునశ్చరణం సాయి
16. నా కావ్యానికి పద తర్పణం సాయి
17. నా కావ్యానికి శ్రీచూరణం సాయి
18. నా కావ్యానికి తోరణం సాయి





19. నా కావ్యానికి చరణం సాయి
20. నా కావ్యానికి లేదెన్నటికి సంహరణం అందుక్కారణం సాయి
21. నా కావ్యానికి పదాల ప్రాంగణం సాయి
22. నా కావ్యానికి పారాయణం సాయి
23. నా కావ్యానికి వ్యాకరణం సాయి
24. నా కావ్యానికి ఆధార అంతఃకరణం సాయి
25. నా కావ్యానికి స్మరణం సాయి
26. నా కావ్యానికి సంస్మరణం సాయి
27. నా కావ్యానికి గణాధిపతి గణం సాయి
28. నా కావ్యానికి సర్వసర్వేశ్వర గుణం సాయి
29. నా కావ్యానికున్న సుగుణం సాయి
30. నా కావ్యానికి వివిధ విధ వివరణం సాయి
31. నా కావ్యానికి సత్సవరణం సాయి
32. నా కావ్యానికి పూర్తి పూరణం సాయి.

క్రమ సంఖ్య : 143 ధారావాహిక సంఖ్య : 7955

*వినాయకుడనగ నాయకుడు లేనివాడని అర్థం
వినాయకుని ముఖ్యగుణం బుద్ధిని, తెలివితేటలను అందించటం
వినాయకుడెవరిని పూజించడు అందరూ వారినే పూజిస్తారు కడకాతని జనకుడు
శివుడైనా

వినాయకునిగూర్చి సాయి వివరించిన విధం నభూతో నభవిష్యతి
వినాయకునికే బహుశాతం తెలియనన్ని విషయాలు వివరంగా వివరించారు సాయి
వినాయకునికిడే నైవేద్యంగూర్చి ఎన్నెన్నో విషయ వివరణలిచ్చి మనకున్న అపోహలన్ని
తొలగించారు సాయి.

క్రమ సంఖ్య : 144 ధారావాహిక సంఖ్య : 7956

ఆచార్య అనగ ఆచరించి అది అందిచేవాడు ఆచార్యుడని
ఉపాధ్యాయుడు వట్టినే పాఠం జేప్పేవాడేకాని ఆచరించేవాడు కాడన్నది నేటి ఉపన్యాసంలో సాయి సారాంశం
అలనాడు ఆచార్యులు ఇద్దరేఇద్దరు ఒకరు ద్రోణాచార్యుడు రెండవవారు భీష్మాచార్యుడు
వారివారి ఆచార్యత్వాలను, తత్త్వాలను చక్కగా విశదీకరించారీ గణపతి చతుర్దశి దినాన సందర్భానుసారం ఆ సారం సాయి వివరించారు.

క్రమ సంఖ్య : 145 ధారావాహిక సంఖ్య : 7957

వేకువ వరకు ఉండేది వేగుచుక్క ఆకాశవీధికి అది వేగు ఏగుదురది తిలకించి సముద్రయానంలో నావికులు
పగటిపూట మరి ఏ చుక్కజూతురు చక్కగ గమ్యంచేరుటకు అట్టివేళ సూర్యుని
అపై చంద్రుని పసిగట్టి ఆ పసివారలు దారి తెన్నులు వెతుక్కుంటారు సంద్రంలో
కాని రేయింబవళ్లు గాలి, తుఫానులవేళ వారికి రక్ష ఏది? ఏది దిక్కు వారికి?
ఆ ఆపత్సమయాల్లో ఆపద్భాంధవుడైన సాయి సాయబడి మిమ్ము ఒడ్డుకు జేర్చే దొడ్డ దొరబాబు
మన సాయి బాబా ఆయన ఎందరికో అపాయాల్లో భూ, జల,వాయుమార్గాల్లో ఆదుకొన్నారు
ఇది ఎందరెందరో తమతమ అనుభవాలను గొప్పగ చెప్పగ నేను స్వయంగా వినియుంటిని
వారందరు గొప్పగొప్ప మేధావులు. రాజకీయ నాయకులు వ్యాపారవేత్తలు శాస్త్రవేత్తలు సాహితీవేత్తలు మరి నమ్మవద్దంటారా? నమ్మికావలసినదేనా వారి మాటలు అనుభవాలు?

క్రమ సంఖ్య : 146 ధారావాహిక సంఖ్య : 7958

అలనాడు కృష్ణుని అన్నారు మహిమలుకావు మాయలని మాయలోళ్లు మాయదారోళ్లు
నేడు సాయిరాముని అంటున్నారు మంచోళ్లు మహిమలని, ముంచేటోళ్లు మసిపూసి మారేడుకాయ కార్యాలనేటోళ్లు ఉన్నారు
ఎవరికైనా ఎవరిని నమ్మాలో తెలీనోళ్లు నోళ్లు వెళ్లబెట్టుకొని ఉండిపోతున్నారు
తెలివైనోళ్లు నోళ్లుమూసుకొని నిజం గ్రహించి లాభపడుతున్నారు సాయీ ఆశీస్సులు పొందుతున్నారు.





క్రమ సంఖ్య : 147 ధారావాహిక సంఖ్య : 7959

* కనులు మూసినా తెరచినా సాయి, కలలలో సాయి, కలవరింతలలో సాయి
కలతలు కలిగినపుడు సాయియే పరిష్కరిస్తుంటారు పాపపరిష్కారంనాకు చేస్తుంటారు
కలహంసలా పాలు, నీరములు విడదీసే విచక్షణగల సాయి
కపిలగోవులా పాలను పాలుమారినవేళ సాయి సరఫరాజేసి నను దీవిస్తుంటారు.

క్రమ సంఖ్య : 148 ధారావాహిక సంఖ్య : 7960

బాబా ప్రశాంతి నిలయంలోని సాయి కుల్వంతమందిరంలో మంది ఆశీనులు అవటం దగ్గరనుండి ఎవరెక్కడ అన్నది
ఆ వివరణ ఆ స్థల వితరణ అన్ని సాయి అనుమతితోనే జరుగుతాయి
ఇక నిశ్శబ్దం విషయానికొస్తే బహుశా ప్రపంచంలో అందరు ఆశీనులైన సదస్సుల్లో
మరెక్కడాకాని కానరాని, వినరాని విశృంఖల నిశ్శబ్దం తాండవిస్తుంది
ఏ పనులు, ఉపన్యాసాలు ఆగవు ఇక అవి సాయి సైగలతో చకచకా సాగుతుంటాయి
ఆ సైగలకున్న శక్తి ఏ మాటలకు, అరుపులకుండదు అది అంతటి శక్తిగల సైగ
అదో విద్యార్థుల వినయానికి, భక్తికి పరిపూర్తి ప్రతీక అది ప్రత్యేక ప్రతిపత్తి, దానికి నిష్పత్తులు లేవు
అవి అద్వితీయ ప్రపత్తులేకాని ఉత్తమ ఉపనిషత్తుల సారం ఈ సాయి సంసారం.

క్రమ సంఖ్య : 149 ధారావాహిక సంఖ్య : 7961

గోచీపెట్టని బాలురు సైతం వాచీలు పెట్టుకొంటున్న ఈరోజుల్లో
సాయి ధరించరు ఏ చేతి గడియారం, వ్రేలికి ఉంగరాలు, మెడలో నవరత్నహారాలు
కరములకు కనకపు కంకణములు, కాలిజోడు, కంటిజోడు, తనకు సైతం లేకురెజోడు
భక్తులే సైదోడుగా బాలురే ఆభరణములుగా అభయములే వారికిస్తూ
కాలాన్ని సద్వినియోగంజేస్తూ త్యాగ, జ్ఞాన, ధర్మ, సత్య అనురాగాలకు ప్రతీకయైన
కాషాయ వస్త్రములు మాత్రం ధరించి ధరణికి, ధరణీ జనులకు ఆదర్శంగా నిలుస్తున్నారు సాయి.

క్రమ సంఖ్య : 150 ధారావాహిక సంఖ్య : 7962

అంతవరకు ఏ ఆసనరూపంలో ఆశీనులైనా సాయిని చూడంగానే
సాయి తమ దెస అరుదెంచుచున్నారనంగానే ముకుళితహస్తములు ముముక్షార్థంగా కాంక్షిస్తూ
తన్మయంతో చూపులయాగం జేస్తుంటారు భక్తులు బాబా సమక్షంలో
ఆపై సాయి చూపు తమవైపు ప్రసరించిన చాలని తమకు ముక్తి మోక్షప్రాప్తి లభించెనని అమితానంద పడుతుంటారు.

క్రమ సంఖ్య : 151 ధారావాహిక సంఖ్య : 7963

సాయి రెండు మూడు సందర్భాల్లో పుట్టపర్తిలోను, గత రెండు మూడేండ్లలో
ఒకటి, రెండు మారులు బృందావనంలోను మాటలాడమని ఆనతిచ్చారు
అయినా నాకు ధారాళంగా మాటలాడ్డంరాదు, నా ఊట కలంద్వారా మాటలు
వ్రాయటమే వచ్చు అదేనాకు వాయనం అదే నా పద పయనం
నా ఆత్మలో సాయిపరమాత్మను బంధించగలిగా కాని ఆ బంధం బహిర్గతం చేయలేను
మస్తకంనుండి పుస్తకంలో పేర్చి పేర్చి మార్చి మార్చి మాటలను మూటగట్టగలను
అందుకు మన్నించు స్వామి! అయినా స్వామినిగూర్చి లిఖించిన గేయాలు చదివి
ఆ లోపం కొంతవరకు పూరించగలిగా అంతవరకే తృప్తిచెందు సాయీ!

క్రమ సంఖ్య : 152 ధారావాహిక సంఖ్య : 7964

సంవత్సరం, పందొమ్మిదివందల నలుబదిలో రత్నాకరం సత్యనారాయణరాజనే బాలుడు
తాను రాజునుకాను ఆధ్యాత్మిక రారాజును కాగోరుతున్నా ఈరోజు నుండి యని
తనను తాను సత్యసాయి బాబాగా పేరుపెట్టుకొని ఆనాటినుండి నేటివరకు
అదే పేరుతో సాయిసామ్రాట్‌గా వెలుగొందుతూ వెలలేని విలువైన ఎన్నో కార్యాల రూపశిల్పిగా రూపొందారు సాయి.





క్రమ సంఖ్య : 153 ధారావాహిక సంఖ్య : 7965

సాయి సహచర్యంలో నేను బ్రహ్మచర్యం పాటించుటకు వెనుదీయను
అది బ్రహ్మోపదేశంగా భావిస్తా బాబా సహచర్యం దినచర్యగా కావలెనని కోరుతొంది మనసు
మనసుపడ్డ మనసుకోరిక కొరకరాని కొయ్య కోరికకాదు అది కోమలమైనదే
దివ్యమైనదే, దేదీప్యమైనదే దివారాత్రములు ఆత్రముగా ఎద ఎదురుజూస్తోంది.

క్రమ సంఖ్య : 154 ధారావాహిక సంఖ్య : 7966

సాయి సాంగత్యం సాంగ్యోపనిషత్ సాంగత్యం కన్న మిన్న
నాకు సాయిసాంగత్యం వినా గత్యంతరం లేదు అదే నా మనసూ కోరుతున్నది
సర్వసంపదలకన్న ఆపదలలోను ఆదుకొనే ఆరాధ్యుడు సాయియే నాకు
సాయి సర్వేశ్వరుని సర్వవ్యాపకాల్లోను పాలుపంచుకోవాలని అభిలషిస్తొంది మనసు మనిషినైనా నేనున్నా.

క్రమ సంఖ్య : 155 ధారావాహిక సంఖ్య : 7967

సాయి ప్రశాంతినిలయ ప్రాంగణంలో వేయి, పదివేలమంది, పాతికవేల భక్తులు
అరలక్ష, లక్ష ఆలా ఆలా ఎందరైనా ఆ మండపం పుష్పక విమానంలా మరి కొందరికి
ఏ విధచేటూ లేక చోటు ఒనగూడుస్తూ పుష్పకం పుష్పించిన విధంగా పరిమళ భరితంగా
ఆ జాగా ఎన్నడు ఏ జాగుచేయక బాగుగా భక్తులకు వసతి సమకూరుస్తూ కూరిమిని, ఓరిమిని ఇస్తుంటుంది.

క్రమ సంఖ్య : 156 ధారావాహిక సంఖ్య : 7968

ఏకకోశం నుండి గాక ఏ కోశంనుండి గాక
ఏకోదరులం గాకున్న నే వృకోదరుడు గాకున్న
ఆకాశం నుండి అక్షరకోశం నుండి అరుదెంచిన ఆకతాయిని కాను
ఆకట్టుకొంటిని అయినా అది కనికట్టు కాదు, పడికట్టు కాదు
పడిన కట్టు కాదు అది పర్తినాథుని పసిడికట్టు.

క్రమ సంఖ్య : 157 ధారావాహిక సంఖ్య : 7969

వాస్తవాలు వెలుగులోకి రావు అవాస్తవాలు వెలుగులు విరజిమ్ముతూ విరబూస్తాయి
వాస్తవంగా ఎన్నో సాయములు చేయు సాయి సాయములు సాయంసంధ్యలు కావు
అవి వింధ్యపర్వతాల్లా దృఢమైనవి ధృవతారల్లా శాశ్వతమైనవి
సాయి సాయములు ఉదయ చంద్రికలు హృదయ ఆవిర్భావాలు అవి సద్భావాలు
ఆ ఉద్భవాలు.

క్రమ సంఖ్య : 158 ధారావాహిక సంఖ్య : 7970

ఆయోధ్యా రామునిగూర్చి మహనీయుడైన వాల్మీకి మహర్షి
ఆయన నా దృష్టిలో రాజర్షి, బ్రహ్మర్షి దేవర్షిలకన్న దేదీప్యమైనవారు గోప్యమైన
వారు సారూప్యము లేనివారు
వాల్మీకి మహర్షి వార్షిక కవీశ్వరులు కారు. వానప్రస్థ కవులు కారు హర్ష ప్రకర్ష శీర్షికలు
గల వర్షధారలు గల కావ్యమైన
రామాయణాన్ని శ్రీమద్రామాయణంగా తీర్చిదిద్దిన వాల్మీకి కవివరేణ్యులు పద
వదాన్యులు
ఇరువది నాలుగువేల శ్లోకాలను రచించిన వాగ్గేయవాల్మీకికి వారసుణ్ణి అననుగాని
కనీసం అందులో సగం సగమంటే సగమైనా సాయిరాముని రామాయణాన్ని అనగ
పన్నెండువేల గేయాలను లిఖించాలని
మనసున ఓ మెరుపు మెరిసిందీక్షణాన ఆ మెరుపే తురుపుగాజేసుకొని
ఇంతవరకు ఎనిమిదివేలు వ్రాసిన నేను మరిమూడు నాలుగేళ్లలో పన్నెండు వేలు
పూర్తిచేయాలంటే చేయూత సాయి అందించి ఆశీర్వదిస్తే అందుకు నే
ప్రయత్నం చేస్తాను అంటున్నా సాయీ!

క్రమ సంఖ్య : 159 ధారావాహిక సంఖ్య : 7971

* బింబం ముఖబింబం ముఖ్య ముఖబింబం
సాహిత్యసఖ్య ముఖబింబం సాయి ముఖబింబం
అది విరగని, చెరగని చెలిమి, కలిమి, బలిమి గల స్తంభం
హిరణ్యకశ్యపులైనా కసిదీరా మసిచేయాలన్నా చేయలేని స్తంభంలాటిది సాయి బింబం.





క్రమ సంఖ్య : 160 ధారావాహిక సంఖ్య : 7972

వర్షధారలకు కరువుకలదేమో కాని పద ధారలకు కరువులేదు
హర్షము నా పదములు, పద్దియములు విని తెలిపేవారికి కలదు కరవు
శీర్ష ఆసనమంత శ్రమించి ఈ వ్యాయామంజేస్తున్నా ఆనందించేవారు అరుదు అని
బిరుదులేవీ నే కోరుటలేదు
ఘర్షణలు పడను సంఘర్షణలులేవు కనీసం ఆనందించి అవి చదివినవేళ కరతాళ
ధ్వనులుజేసినా నే ఆనందిస్తా!
కర్షకుణ్ణి, ప్రకర్షకుణ్ణి, కావ్యకర్షకుణ్ణి, భావ్య భవ్య నవ్య సవ్య అక్షర అక్షయ కర్షకుణ్ణి
వర్ష ఆధారం అక్కరలేని కర్షకుణ్ణి హర్ష ఆధారంతో అక్షరాల అల్లికను ఆశించే అర్భకుణ్ణి
అయినా నిర్భయంగా సాగించగలను సాయీ నీ రామాయణాన్ని.

క్రమ సంఖ్య : 161 ధారావాహిక సంఖ్య : 7973

భూమి, నీరు, ఆకాశము, అగ్ని, వాయువు ఈ పంచభూతములు మనిషికి ఎంత
అవసరమో
అంత అవసరము ఆరవభూతము అద్వితీయభూతము అఖిలభూతము
అది సత్యసాయి అనే సత్యము, ప్రేమ, మమత, మహిమ, ధర్మం
ఇవన్నికల భగవాన్ సత్యసాయిబాబా షట్చక్రవర్తి అవనికి అనువర్తి పర్తికి పూర్తి
కార్తిగా వెలసిన వెలుగు బాబా!
పంచ భూతముల సరసన ఆరవభూతము ఆరని మణిదీపముగ బాబాను
సాయిబాబాను భావిస్తే అది కాదు పొరబాటు పొరపొచ్చము, పారదర్శకలోపము
ప్రపంచాన ఏడువింతలే ఇంతవరకున్నవి, ఎనిమిదవవింత ఆవిర్భవించలేదు ఇంతవరకు
ఆ వింత ఏలకారాదు ఈ వింత అది సుంతకూడ కాదు కవ్వింత ప్రకృతికది
భగవాన్ సత్యసాయి ప్రసాదం కావలె.

క్రమ సంఖ్య : 162 ధారావాహిక సంఖ్య : 7974

దృఢమైన దృశ్యమాలికలు మూలికలై
ఆ దృశ్యమాలికలు అదృశ్య మూలికలై
అవి అనవరతం నవతరంగా నా మదిలో ప్రత్యక్షమై
ప్రత్యక్షంగా సాయిసాహిత్యానికి అంశములై అంకుశములై అలరారుతుంటాయి.

క్రమ సంఖ్య : 163 ధారావాహిక సంఖ్య : 7975

* ఎగురుతున్నది విమానంలో ఆకాశానకాదు, ఎగరవలసినది ఎదగవలసినది ఎదతో
ఎదలో సాయి మదిలో ముదముగా, ముచ్చటగా, ముముక్షంగా ఎదగాలి,
ఎగరాలి పక్షిలా ఎందరికో ఆధ్యాత్మిక విందులు పసందులుగా ఏ పరసందులులేక
జేసే సాయి
ఎదలో ఎదుగుటకు ఎందుకు చేస్తావు తస్సారం నిస్సారంగా నిలబడకు ఆ ఆ
ఆధ్యాత్మిక సారాన్ని ఆస్వాదించు.

క్రమ సంఖ్య : 164 ధారావాహిక సంఖ్య : 7976

* సాయి కొండపల్లి బొమ్మకాదు, కుందనపు బొమ్మకాదు
సాయి కొండలాటి అండ పేదసాదలకు సాధువులకు సైతం
సాయి కొండకచో ఆధ్యాత్మిక కందుకం మరొకచోట కందకంగా మారి
సాయి కండలు లేనివాడైనా బుద్ధిబలం, భగవత్ బలములు తోడురాగా అనుకొన్నది
సాధిస్తుంటారు.

క్రమ సంఖ్య : 165 ధారావాహిక సంఖ్య : 7977

ఎవరైనా గొప్పవారిని చూచినా పలకరించినా గోచి ఊడిపోతుందన్న నానుడి తెనుగున
కలదు
నిన్న నిజంగా అదే జరిగింది సాయి నన్ను లోనికి పిలిచి యోగక్షేమాలు విద్యార్థులకు
మా సంస్థ
నాగార్జున కన్‌స్ట్రక్షన్ కంపెనీచే నిర్మింపబడుతున్న పాఠశాల భవనాలగూర్చి తగిన
సూచనలిచ్చి
ఆపై లోనికివెళ్లి రెండు పసందైన యాపిల్ పండ్లు తీసుకొనివచ్చి నాచేతిలో బెట్టి
నా భుజం తట్టి తలుపుతీసి సాగనంపగ అంతటి భగవానులు
స్వయంగా నాకింతటి గౌరవాన్ని జూపినందుకు ఉబ్బి తబ్బిబ్బు అయిన నాకు
నా పంచకట్టు నుండి గోచీ ఊడిపోయినది అది సాయి చూచి నా వస్త్రాన్ని సర్దుకోమని
గోచీపెట్టుకోమని పేచీ పెట్టలేదు కాని
ఆ మహానుభావుడు నన్నాదరించిన తీరు అది నేనెన్నటికి మరువలేని సన్నివేశం
ఆ సన్నిధానం.





క్రమ సంఖ్య : 166 ధారావాహిక సంఖ్య : 7978

* మత్ సాహిత్య సంప్రదాయాలన్ని సత్ సంప్రదాయాలుగా రూపుదిద్దుకొనుటకు
దోహదపడుతున్నారు సాయి
మత్ మహత్తులు హత్తుకుపోయేలా సాయి సాగిస్తున్నారు మహత్తరంగా
మత్ మాన్యులు సాయి సామాన్యులుకారు కదా! అసమాన్యులు అసావేరిరాగంగా
కావేరి జలంగా సాగే సాయి
మత్ క్రొత్తగా అనిపించినా క్రొంగొత్త రీతిలో సాయి సాధించే అభ్యుదయం అద్భుతం.

క్రమ సంఖ్య : 167 ధారావాహిక సంఖ్య : 7979

* నోరారా రారా రారా రామా అని పిలువంగానే వచ్చుటకు రాముడు నేడు లేడుకదా! కాని
నోరారా అక్కరలేదు ఊరూరా రారా రామా సాయిరామా యని పిలువంగానే
నూరు మారులు పిలువక్కరలేదు ఒక్కసారి పిలిచినా, అసలు పిలవకపోయినా
నారుపోసినవాడు నీరుపోయడా అన్న గ్రామీణుల నమ్మకాన్ని నమ్మినవానికి ప్రత్యక్షసాక్షి
సాయియే.

క్రమ సంఖ్య : 168 ధారావాహిక సంఖ్య : 7980

సాయికి అభిమాన, అనురాగ, ఆత్మీయతలే అత్తరువులు అవే ఆయనకు ఆత్మపర
ఉత్తరువులు
సాయికి ప్రేమలు ప్రేమ ప్రేరణలు పేశల పలుకులు పేరాశలు లేకుండుటే పన్నీరు
సాయికి మమతలు, మహిమలే మహామంత్రాలు, మహామహాయంత్రాలు
సాయికి సాయములే సాయుజ్యాలు, సామ్రాజ్యాలు, సాపేక్షలు అపేక్షలు అన్ని
సాధారణులకు సాయములే.

క్రమ సంఖ్య : 169 ధారావాహిక సంఖ్య : 7981

* సిరిసిరి సిరిమువ్వగా సవ్వడిచేయని గువ్వగా, మువ్వన్నెల సిరిగా
ముచ్చటగా నా సిరి సరిసరిగా ముముక్షపు గురిగా గిరిగీసి
సిరి సాహిత్యసిరి సాయి సాహిత్యసిరి సాయి సుధామాధురి సిరి
సిరికి నా సాహిత్యసిరికి నలుగురి గురిలో గురి తప్పదు
సిరి నాసిరి పదుగురిలో పలుచన నను చేయదు సాయి చేయనీయరు
చేయి అందిస్తున్నారన్నివేళలా!

క్రమ సంఖ్య : 170 ధారావాహిక సంఖ్య : 7982

*శుభలేఖ శభాషుగా ఉన్నది, శుభప్రదముగాను ఉన్నది
శుభలేఖ సభ్యంగా సర్వోత్కృష్టంగా ఉన్నది సర్వేసర్వత్రా
శుభలేఖ రాక రాక వచ్చిన శుభలేఖ శశిరేఖకు శశికాంతి కావలె
శుభలేఖకు సాయి ఆశీర్వాదములే ప్రసాదములు ప్రభావములు చూపును.

క్రమ సంఖ్య : 171 ధారావాహిక సంఖ్య : 7983

*విద్య మిధ్యకాదు అది సయోధ్యకాదు, అయోధ్య కాదు
విద్య వినయం నేర్పేదిగా ఉండాలి విద్య మూడో నయనంగా సాగాలి ఆ గాలి
విద్య సుడిగాలి కారాదు ఆగాలి ఆ గాలిగా అవతరించాలిగాని
విద్య లేనివాడు వింతపశువు అన్నారు అది సుంత నిజం కావచ్చు
విద్య ఉండి వింతపశువులుగాను ఉన్నవారు ఉన్నారు ఇది సుంత నిజమా! సంతనిజమా!
విద్య సాయిలాటివారికి అక్కరలేదు విద్యకేవారు విద్యనేర్పే నేర్పరులు.

క్రమ సంఖ్య : 172 ధారావాహిక సంఖ్య : 7984

నాకు మాట మరుపు కలదేమోకాని పల్లవించే నా మాటకు పుల్లవిరుపులేదు
సాయి మాటకు మరుపులేదు వెరపులేదు పుల్లవిరుపు లేదు
ఏబదేడులనాటి, అరువదేడులనాటి మాటయైనా సాయికి బ్రహ్మాండంగా గుర్తుంటుంది
మాటమాత్రం అలనాటి మాట మొదలందిస్తే, తుది చెప్పగల అద్భుత జ్ఞాపకశక్తి
సత్యసాయిది.

క్రమ సంఖ్య : 173 ధారావాహిక సంఖ్య : 7985

*సాయివన్నీ సల్లక్షణాలే, లేనేలేవు ఒక్క దుర్లక్షణం
సాయివన్నీ సద్గుణాలే, లేనేలేవు దుర్గుణాలు దురభ్యాసాలు
సాయివన్ని సత్ సంప్రదాయాలే, లేనేలేవు ఎవరికిలేని సాదృశ్య
సంప్రదాయాలు అవి అదృశ్యాలే
సాయివన్ని ఎన్నదగిన ఎన్నో ఎన్నికైన, మన్నికైన మాణిక్యభావాలే.





క్రమ సంఖ్య : 174 ధారావాహిక సంఖ్య : 7986

కాదంబరి కదంబం సంభవంగా సంభవిస్తే సాయికది చుంబన సంబర అంబరంగా
సాగునా!
కాకోదరమును కాకులు పొడుచుకొని తింటున్నా వాటికి విషం అంటదు
విద్యుత్తు తీగల్లో విద్యుత్ లేనివేళ అంటినా, ముట్టినా, ముద్దెట్టినా ఏమీకాదు కదా
కాని సాయిని, సాయి పాదాలను అంటినా అంటకున్న
వారి ఆశీర్వాదం భక్తులకు దక్కుతుంటాయి చిక్కుతుంటాయి ఏ చిక్కు లేకుండా
అందుకే సాయి కరి, మకరిల పోరులో కరిని రక్షించిన ఆనాటి విష్ణువు మన నేటి
సాయియే.

క్రమ సంఖ్య : 175 ధారావాహిక సంఖ్య : 7987

*ప్రేమ ప్రేమ ప్రేమ అదే ప్రేమ ప్రేరణ సాయిది, ప్రేతపు ప్రేరణ సాయిని విమర్శించే
వారిది
ప్రేరేపించి, పిలిపించి, వలపించి, చిలిపి చిలిపి, చిలికి చిలికి గాలివాన పట్టినట్టు
ప్రేయసి ప్రేక్షకురాలిగా మారి తక్షణ కర్తవ్యం తెలియనివేళ
ప్రేమస్వరూపుడు సాయి సాయముజేసి శారీరక ప్రేయసీ ప్రేమ నుండి ప్రణవ
ప్రేమకు మళ్లించిన సాయి ధన్యులు.

క్రమ సంఖ్య : 176 ధారావాహిక సంఖ్య : 7988

నా వృత్తి ప్రవృత్తి కవితలల్లుట కాదు కదా! కాని అదే నే జేస్తున్నది
ఎందుకు జేస్తున్నాను? అర్థపుష్కరంనుండి పుష్కలంగా ఈ గోదావరి పుష్కరం వరకు
పునీతమైన ఈ పుస్తకాన్ని మత్ మస్తకాన్ని మన్నించి సాయి ప్రశస్త్యాన్ని ప్రశంసిస్తా
ఆపై మస్తకం మస్తిశతవ్యత్యాస శతకమైపోవాలని ఈ పుస్తకం లిఖించుటలేదు సాయి
నాలో ఆవాహనమై
అందించే అత్యద్భుత తన గాథలు, సుధలు, సుమధురంగా సుందరంగా అందరికి
అందించు
అన్ని క్రియలకు క్రీనీడలు తొలగించి క్రీగంట నునుకంటూ నాచే చేయిస్తున్నారీ
పుస్తక మస్తక విన్యాసం దీనికి కలదా సన్యాసం?

క్రమ సంఖ్య : 177 ధారావాహిక సంఖ్య : 7989

నా సాహిత్యానికి గురువు పరువు సాయియే ఆయన సాయమే నాకు తరువు
ఆయన ఆత్మీయతకు అరువు లేదు ఆ బరువు తూయగల త్రాసులేదు
అది విరాజమానం వింజామర వీచికలంత పవిత్రం ఆ పవనం
అది జాజ్వల్యమై ప్రజ్వలమై ప్రతిధ్వనిస్తూ ఉంటుంది నాలో నిత్యం నిత్య నైమిత్తికంగా.

క్రమ సంఖ్య : 178 ధారావాహిక సంఖ్య : 7990

*గంగాతరంగం నా సాయిసాహిత్య తరంగం అది ఆవిర్భవిస్తోంది నా అంతరంగం
గంగాప్రవాహంగా నా పద్య ప్రవాహం స్వచ్ఛము నిశ్చలమై సాగుటకు
గంగాతనయుడు భీష్ముని భీష్మస్థితిలా, భీష్మప్రతిజ్ఞలా భాషణంగా సాగాలి సాయి సుధామాధురి
గంగపుట్టిన నాటినుండి, చోటునుండి ప్రారంభమై కాశీ చేరువేళయైనా విశాలంగా ప్రశాంతంగా ప్రశాంతినిలయం చేరింది.

క్రమ సంఖ్య : 179 ధారావాహిక సంఖ్య : 7991

దృష్టాంతరంలేదు కాదు సాయికి మరెవ్వరికి
దృష్టాంతరం అదృష్టాంతరం అది మృష్టాన్నంతరం కాదు
ఆ అదృష్టం అయిష్టమైనా, ఇష్టమైనా వచ్చి చేరి తీరుతుంది
దురదృష్టమైనా వద్దన్నా వచ్చి ముద్దెట్టుకుంటుంది
ఆలానే సాయిన్ని తను నచ్చిన భక్తుల ఆదరించుటలో,
అనాదరించుటలో చూపరు వ్యత్యాసం ఇది సత్యం, సత్యసాయి సత్యం.

క్రమ సంఖ్య : 180 ధారావాహిక సంఖ్య : 7992

*కాలం కలకాలం నుండి సాగుతున్న కాలంలో
కాలంను సకాలంలో సుకాలం జేసినవాడు సాయి
కాలం అకాలం కాకుండా అనతికాలంలోనే సాయి సాగించిన సాయములు
కాలంలో ఏ కాలంలోను ఎవరూచేయని, ఎన్నడూచేయని కాలం ఇది సాయికాలం.





క్రమ సంఖ్య : 181 ధారావాహిక సంఖ్య : 7993

సాయి నీవు రాజువు, నేనున్నూ రాజును నీవు సత్యనారాయణుడవు
నేనున్నూ నీ నామధేయ సత్యనారాయణుడనే
నీవు సత్యనారాయణ రాజువు, నేనున్నూ సత్యనారాయణ రాజును
ఇక ఉన్న వ్యత్యాసమల్లా నీది రత్నాకరవంశం, భరధ్వాజగోత్రం
నాది అల్లూరి వంశం, వశిష్ఠ గోత్రం వేంకటనామం కూడ కలిసినది
వెరశి నీవు రత్నాకర సత్యనారాయణరాజువు నేను అల్లూరి వేంకటసత్యనారాయణ రాజును
మరో ముఖ్యవిశేషం నీవు విశేషవ్యక్తిత్వంగలవాడవు, వ్యక్తివి కావు దైవానివి
నేను సామాన్య వ్యక్తిని, మామూలు మనిషిని మా మధ్య బంధం అది ఏ బంధం? ఎందుకీ బంధం?

క్రమ సంఖ్య : 182 ధారావాహిక సంఖ్య : 7994

సాయి సామి నా ఆసామి ఆ సామి ఆసామి ఆస్వాదించేది అభిలషించేది వచించేది
తన మాతృమూర్తియైన ఈశ్వరమ్మను బాల్యమున మాయ యని గృహఅమ్మ అని అనటం
ఆ అనటంలోని అంతరార్ధం పరమార్ధం అది అమ్మ పదార్ధమా? ఆధ్మాత్మికపు అమ్మ పదార్ధమా?
అది అమ్ముకోలేని ఆత్మపదార్ధమా? ఆప్యాయతల అపద్బాంధవులా మీరు సాయీ?

క్రమ సంఖ్య : 183 ధారావాహిక సంఖ్య : 7995

* సాయి నాకు తులసీపత్రము, నా గాన గేయాలకు గాత్రము ఆ తులసీదళము
సాయి నాకు వాతావరణాలనుండి రక్షించే ఛత్రము మరియు మిత్రము
సాయి నాకు ఆధ్యాత్మిక ఆత్రము సూత్రము సాయియే నాకు సర్వేసర్వత్రము
సాయి నాకు క్షేమకర క్షేత్రము సాయియే నాకు పారమార్ధిక పరమ పాత్రము.

క్రమ సంఖ్య : 184 ధారావాహిక సంఖ్య : 7996

కోనల్లో కొండల్లో ఎండల్లో ఎక్కడున్నా
సాయిగూర్చిన తలపుల సాహిత్యమే నా గుండె కొనల్లో కోనల్లో వానల్లో
కొసరి కొసరి విసరివేసిన వేళల్లో సైతం అవే అక్షరాలు
పదాలుగా మారి సాయిపాటలనే పాడుతుంది నాహృదయం.

క్రమ సంఖ్య : 185 ధారావాహిక సంఖ్య : 7997

*ఎన్నడూ వెన్నెల వేడెక్కదు, వర్షం వేడెక్కదు సాయి వేడెక్కరు
ఎన్నడూ ప్రొద్దుపొడవటము మానదు, ప్రొద్దుగ్రుంకటమూ మానదు
ఎన్నడూ సాయి దర్శనం ఈయటం మానరు విబూది సృష్టించి ఈయటమూ మానరు
ఎన్నడూ సాయి సాయములు చేయుట, ప్రేమలు పంచుట, మమతలు, మహిమలు
చూపుట మానరు.

క్రమ సంఖ్య : 186 ధారావాహిక సంఖ్య : 7998

*నాకు రాముడు దేవుడు, సాయిరాముడూ దేవుడు
నాకు కృష్ణుడు దేవుడు, సాయికృష్ణుడు దేవుడు
నాకు ఏ దేవుని కన్నా మించిన దేవుడు సాయిదేవుడు
నాకు దేవుళ్లకు దేవుడైన సాయి దేముడే అసలు దేముడు.

క్రమ సంఖ్య : 187 ధారావాహిక సంఖ్య : 7999

*నాకు కలలో కాన్పించిన కాంత ఉత్తమ ఉవిద తిలోత్తమ
నాకు కలలో కాన్పించిన కాంతుడు ఉత్తముడు పురుషోత్తముడు సాయోత్తముడు
నాకు కలలో కాన్పించిన సాయములు అవి సాయిజేసిన సాయములు
నాకు కలలో ఇలలో ఒకే రూపంతో కాన్పించిన రూపం అది సాయిరూపం.

క్రమ సంఖ్య : 188 ధారావాహిక సంఖ్య : 8000

*విచ్చుకత్తుల మధ్య పిచ్చుక కుత్తుక హత్తుకు పోయి ఉన్న తరుణంలో
పిచ్చుక పిచ్చిదై ఆహాకారాలు చేయువేళ నచ్చినా నచ్చకున్నా
విచ్చుకున్న కత్తుల విహారం పూలహారంగా మారిపోయింది
చచ్చువేళ ఏమీ ఆశ్చర్యం అని విస్తుపోగా ఎదురుగా ఉన్న
అచ్చు సాయి పటములోని సాయి మెచ్చు దృష్టి అదృష్టవశాన ఆ పిచ్చుకపైబడి అది
పిచ్చుక గాని, మనిషి గాని సాయి దృష్టిలో సమానమే
హెచ్చుతగ్గులు లేని కరుణలు కురియవచ్చువేళ నిశ్చయంగా ఆ సంఘటన
రూపుదిద్దుకొన్నది.





క్రమ సంఖ్య : 189 ధారావాహిక సంఖ్య : 8001

ప్రజలు నేడు ఎక్కువగా తిలకించేది చలన చిత్రాలు
సంచలన చిత్రం పర్తిప్రభు చిత్రం అది విచిత్రం
ఆ వైచిత్రి చిత్రితం చరిత్రలో ఆత్రం లేని ఆధ్యాత్మికం అందున చోటు చేసుకొన్నది
చేటు లెన్ని ఉన్నా వాటివాటి వాటములు సాయి చిత్రంలో అగుపించవు ఆ చిత్రంలో
అవి అడుగంటి పోయాయి.

క్రమ సంఖ్య : 190 ధారావాహిక సంఖ్య : 8002

చిత్రసీమ విచిత్రసీమగా తెరసీమగా తారలసీమగా
సితారల సీమగా సినీతారల సీమగా చీమలదండుగా
మెండుగా మంది మన్నించేది మనసిచ్చేది చిత్రసీమ
చిత్రమేమిటంటే సత్రపు భోజనం, మఠం నిద్రల వారికి నిర్నిద్రమే అది
కాని సత్యసాయి సీమను సందర్శించేవారి సందోహం
వారి సందేశం విని ఆనందించేవారు అభిమానించేవారు అరుదు అదే చిత్రం.

క్రమ సంఖ్య : 191 ధారావాహిక సంఖ్య : 8003

అన్నివేళలా అరుణ పతాకాలే కాని కరుణ పతాకాలు కరువౌతున్న ఈ తరుణంలో
సాయి కరుణను కరగించి కరగించి కమనీయంగా ఆ కరుణను ఆవిష్కరిస్తున్నా
అపర కరుణ దేవతా కిరణంగా ఆ కరుణకు కిరీటంగా కీర్తిబడసిన సాయి
నేడు ఆధ్యాత్మికమే అందుకు అవసరమైన భక్తి, భజనలు సృజనలు జేస్తున్న సాయి
ధన్యులు కదా!
అవని అంతా అధికంగా ఆటంకవాదుల అకృత్యాలతో అరుణ పతాకాల రెపరెపలే
తారసపడుతున్న ఈ తరుణంలో
శాంతిస్థాపన ధ్యేయంగా సాగుతున్న సత్యసాయికి సాహస కృత్యంగానే కాని
సాయి భక్తులందరిచేత ఉదయ సాయం సంధ్యల్లో భజనానంతరం ఏకకంఠంతో
లోకాస్సమస్తా సుఖినోభవంతు ముచ్చటగా ముమ్మారులు శాంతి, శాంతి, శాంతిః
అని ముచ్చటింపచేయటం ఎంతో అభినందనీయం.

క్రమ సంఖ్య : 192 ధారావాహిక సంఖ్య : 8004

* రమణుడు సాయి, వేంకటరమణుడు సాయి, సాయి శేషసాయి
రమ్యమైనవాడు సాయి, రసరమ్య పదాలు పద్యాలు అల్లగలవాడు సాయి
రచనలు వ్యాసంగం కాకపోయిన సంధర్భానుసారం ప్రసంగంలో ఆధ్యాత్మిక ప్రసంగాలు అద్భుతంగా చేస్తారు సాయి
రగడలకు, ఆగడాలకు అల్లంత దూరాన ఉంటారు సత్యసాయి, సాయి నిత్యసాయి.

క్రమ సంఖ్య : 193 ధారావాహిక సంఖ్య : 8005

సాయి ఒక ఋషి ఆధ్యాత్మిక కృషిచేస్తున్న మహాఋషి
సాయి అందున రిషిక మూషికమై అందలి అరిష్టాలను కొరికివేస్తున్న కొరకరానికొయ్య
ఆయన ఆధ్యాత్మిక నుయ్యి అందలి జలం తోడేకొలది తరగని పవిత్రజలం
రుచులు అభిరుచులు సాయికి అదే అదే ఆయనకు ప్రచారంలేని ఆచారం.

క్రమ సంఖ్య : 194 ధారావాహిక సంఖ్య : 8006

* అయినది ఆరేళ్లనాడు ప్రారంభం మమ సాయిసాహిత్య సంరంభం
ఆ ప్రారంభం సంభవంగా సాగుతూ సాయి అభయం అందుకొంటూ అయినది ప్రారంభం
అది ఆలా ఆలా సతతం సాగుతుండటం ఈజీవనపయనంకు ఏగుతుండటం అది శుభం
అది అవధులు లేని ఆత్మీయతతో ఆత్మపరంగా ఆ పరమాత్మగూర్చి అయినది ఆరంభం
అందున ఎందున లేదేవిధ వివిధ విధ వివరణల్లో సంక్షోభం
లేదు ఇందున నాకే విధమైన కలసివచ్చే ప్రలోభం
ఇది నాకు అన్నివిధాల అక్కరకువచ్చిన ఆధ్యాత్మిక లాభం
స్వయంగా సంబవంగా నాకు సంభవించిన సంభవం అది నాకు శాశ్వతంగా లభించిన ఆధ్యాత్మిక సౌరభం.





క్రమ సంఖ్య : 195 ధారావాహిక సంఖ్య : 8007

* విశ్వవిశ్వాసి సాయి, విశ్వవిజేత సాయి
వివిధ విధ ఆధ్యాత్మిక నిశ్వాసి సాయి
విశ్వ విశ్వాస విపంచి సాయి విశ్వ సాయములకు ఆధారం సాయి
విశ్వమనుగడకు విమల విరాట్ స్వరూపుడు సాయి
విశ్వేశ్వరుడవు కాశీక్షేత్రానికేనా లేక
విశ్వానికే విశ్వేశ్వరుడవా! విశ్వప్రసిద్ధుడవా సాయీ.

క్రమ సంఖ్య : 196 ధారావాహిక సంఖ్య : 8008

* విద్వాంసులు విద్యను విధ్వంసం చేయరు
విద్యాబుద్ధులు బుద్ధిగా శుద్ధిగా విద్యార్థులకు గరుపుదురు
వివేకవంతులు వంతులవారిగా వివేకం ప్రదర్శించరు నిత్యం దాన్నిజేస్తుంటారు
విశ్వశ్రేయస్సుకోరి భగవాన్ సత్యసాయి కూడ అప్పుడప్పుడు గాక సతతం మంచినే చేస్తుంటారు.

క్రమ సంఖ్య : 197 ధారావాహిక సంఖ్య : 8009

* బాబా భక్తుల బాధలను చేస్తున్నారు భస్మం
బాబా భక్తుల బాధలకు బదులుపలికే ఏకైక దైవం
బాబా భక్తులకు భజనలద్వారా అందిస్తున్నారు మోక్ష సూక్ష్మం
బాబా భక్తులగూర్చిపడే ఆవేదన అది ఆయన అంతర్మధనం.

క్రమ సంఖ్య : 198 ధారావాహిక సంఖ్య : 8010

* దైవత్వం మూర్తీభవించితే అది ఎలా ఉంటుంది?
దైవమైన సాయిలా ఉంటుంది దైవగుణాలకు ప్రతిరూపం సాయి
దైవమే మానుషరూపేణ ఉన్నట్టు అనుటకు సాయి ప్రతీక
దైవప్రేరణకు దివ్యరూపం భగవాన్ సత్యసాయి.

క్రమ సంఖ్య : 199 ధారావాహిక సంఖ్య : 8011

* ప్రేమే ప్రపంచంలో అందరికి నచ్చేది, మెచ్చేది
ప్రేమ పండినఫలంగా ప్రతిఫలం ఆశించక అందించే సాయికి
ప్రేమే ప్రణవం, ప్రేమే పారమార్థికం
ప్రేమే తారకమంత్రం అందున లేదే తంత్రం, కుతంత్రం
ప్రేమను దత్తతతీసుకొన్న దత్తుడు సాయి అదే ప్రేమకు దత్తుడు సాయి
ప్రేమను మించిన పదార్థం లేదని నమ్మినవాడు సాయి ఇది యదార్థం.

క్రమ సంఖ్య : 200 ధారావాహిక సంఖ్య : 8012

బాబా భవ్యంగా, నవ్యంగా, సవ్యంగా, కావ్యంగా
శ్రావ్యంగా సరిసాహిత్య సేవ్యంగా, భావ్యంగా, భానోదయంగా,
సిరివెన్నెలగా ఆధ్యాత్మిక వన్నెలతో వన్నెకెక్కిన సాయి
విన్నపం ఏమంటే అందరూ అదేవిధంగా మనుగడ సాగించాలన్నదే సాయి ధ్యేయం.

క్రమ సంఖ్య : 201 ధారావాహిక సంఖ్య : 8013

సాయిలాటి వారు కోటికొక్కరైనా పది కోటిలకు, వందకోటిలకు ఒక్కరైనా లేరు
కాని కాటికి వెళ్లేవారి సంఖ్యకు ధీటైన వారు ఎందరో ఉన్నారీ సమాజంలో
శూన్య సూటి పోటి మాటలతో మనసు నొప్పించే వారే కాని
వాటివాటి వాటమైన పనులుజేసేటి సాయికి సాటి లేరెవరూ!

క్రమ సంఖ్య : 202 ధారావాహిక సంఖ్య : 8014

దివినుండి భువికి అరుదెంచిన అరుదైన అరవిందం సాయి
ఆ అరవిందం ముక్తిమకరందంగా అవనికి అందిస్తున్న అధిపతి సాయి
అది శ్రీగంధంగా సిరుల విద్యా, వైద్య, జల, గృహబంధంగా ఉచితంగా
అందిస్తున్నవాడు సాయి
ఆ అన్నిటిలో ఆధ్యాత్మికం, ప్రేమలు పంచుతున్నవాడు సాయి మన సత్యసాయి.





క్రమ సంఖ్య : 203 ధారావాహిక సంఖ్య : 8015

* స్వరమధురిమలు సర్వమధురిమలుగా సాగించగలరు సాయి సాహిత్యాన్ని
సర్వఅంశాలను అంకుశాలుగా అవనిలో అమలు జరుపుతున్నవారు సాయి
సర్వేశ్వరులైన సాయి సర్వ ఈశ్వరులుగా ఈశ్వరమ్మ తనయునిగా
స్వరూపం మార్చుకొని మార్పులేని, చేర్పులేని ఓర్పుగల వానిగా సాగుతున్నారు సాయి.

క్రమ సంఖ్య : 204 ధారావాహిక సంఖ్య : 8016

* పరిసరాలుచుట్టూ నేరాలు, ఘోరాలు జరుగుతున్న ఈరోజుల్లో
పరిస్థితులకు ఎదురొడ్డి ప్రఖ్యాతవేళ సాయంసంధ్యల్లో
పరిరక్షించాలని భక్తులను వారిచే భజనలు బాగుగా చేయించి బాగుచేస్తున్నారు బాబా
పరిమితులకు మించి శ్రమిస్తూ పరిశ్రమిస్తున్న పర్తిప్రభువులకు ప్రణామం.

క్రమ సంఖ్య : 205 ధారావాహిక సంఖ్య : 8017

హాలాహలం మ్రింగిన పరిస్థితుల్లో ఉన్నా కోమలంగా కోలాహలంగా కాలం గడుపుటే
ఎరిగిన భగవానుడు సాయి ఎవరిని ఆ పరిస్థితుల్లో వాడుకోని, వాడనివాడు సాయి
అంతటి ప్రపుల్ల ముఖం సాయిది అంతటి స్థితప్రజ్ఞుడు సాయి, విజ్ఞుడు సాయి
పరిస్థితులు ఆయన ధ్యేయాన్ని నీరుకార్చలేదు నిర్విరామంగా సాగుతున్నవాడు సాయి.

క్రమ సంఖ్య : 206 ధారావాహిక సంఖ్య : 8018

అయోధ్యారామా! అలనాడు శివధనుర్భంగం కావించావు
ఈనాడు సాయిరాముడు కనీసం హాస్యానికైనా వాగ్దానభంగం చేయలేదు
దినం ఇచ్చే దర్శనభంగమైనా చేయవు, ఏ ఒక్క పూట విశ్రాంతి లేదు నీకు
కనీసం నాస్తికులకైనా చేయవయా శృంగభంగం సాయిరామా! సత్యసాయి రామా!

క్రమ సంఖ్య : 207 ధారావాహిక సంఖ్య : 8019

సాంధ్యశ్రీ అరుణారుణకాంతుల్లో సూర్యుడు
దినదిన ప్రవర్ధమానంగా గాక దిగబడు దిగదుడుపు వర్ధమానంగా
భాస్కరుడు బావిలోకిపోయి మునుగుతున్నరీతిగా గాక
బాబా ఉదయం సదయంగా సాయంకాలం సాయముల కాలంగా సాగటమే బాబా
దినచర్య.

క్రమ సంఖ్య : 208 ధారావాహిక సంఖ్య : 8020

మోక్షము మోదమే కాని ఆ గవాక్షం తెరచుకొనేదెన్నడు?
తరచు తెరచుకోని గవాక్షమది మది ముదముగా జేసుకొని
మనకా ప్రకాశం కల్పించమని సంకల్పించుమని సాయిని అర్థిస్తే
సత్యసాయి సవ్యమైన ఆలోచన మనదనుకొంటే ఆయన అందుకు సాయముచేతురు.

క్రమ సంఖ్య : 209 ధారావాహిక సంఖ్య : 8021

కొందరి జీవితాలు పాతకాలుగా ఉంటాయి
మరికొందరి జీవితాలు పాతకాలపు జ్ఞాపకాలుగా దీప్తిపొందుతాయి
ఇంకొందరి జీవితాలు కాగితాలకే పరిమితం
కాని సాయి జీవితం పరులకే పావనం ఔతున్న ప్రజ్ఞాశాలి ప్రణవశాలి సాయి.

క్రమ సంఖ్య : 210 ధారావాహిక సంఖ్య : 8022

గుహాంతర్భాగం, గ్రహాంతర్భాగం, గృహాంతర్భాగం
గుహలు హిమాలయాల్లో వ్యాసగుహ, వశిష్ట ఆదిగాగల గుహలెన్నో
గ్రహాలు, భూ, చంద్ర, శుక్ర లాటి గ్రహాలు కలవు వెలలేనివి ఎన్నెన్నో
గృహాలు ఇక లెక్కలేనన్ని గుహలు, గ్రహాలు, ఆ గ్రహాలు లెక్కలేనన్ని
భూగ్రహంలో పర్తికి మించిన గృహం లేదు అది ఆధ్యాత్మికం అందించే గుహ
అది కుహనా గుహ కాదు, కుతూహలం రేకెత్తించే గమ్మత్తుల ధర్మ, ప్రేమ, మమత,
మహిమల మహాగుహ అది.

క్రమ సంఖ్య : 211 ధారావాహిక సంఖ్య : 8023

* సాకేతరాముని సంకేతంగా సాయిరాముని జననం జరిగింది
సాక్ష్యాలు అక్కరలేదే నిజానికి ఇది జరిగిన నిజం జరుగని, కరుగని నిజం
సాకేతరాముని జననం సాంకేతికంగా యదార్థం కాకుంటే అది సాయిరామ ఎట్లగు?
సామాన్య మానవులుకారు సాకేతరామ, సాయిరామలువారు తిరుగులేని భగవానులు.





క్రమ సంఖ్య : 212 ధారావాహిక సంఖ్య : 8024

* విశ్వంలో విశ్వాసానిదే విజేత అదే నిజనేత
విశ్వంలో విశ్వాసమే విశ్వవిపంచికి తీగ
విశ్వంలో విశ్వాసమే విశాల వినీల వివేక మమేకం
విశ్వంలో విశ్వాసంతోనే సాయిని ఆయన స్థాయిని గెలవవచ్చు అందుకోవచ్చు.

క్రమ సంఖ్య : 213 ధారావాహిక సంఖ్య : 8025

బల్లెం బెల్లంలా పెళ్లాంలా మధురంగా ఉండదు
బల్లెపుపోటు కదనరంగములో కదలాడును
పెళ్లాము మదనరంగములో వీరంగము చేయును
బాబా ఆధ్యాత్మికరంగములో, శ్రీరంగములో రంగనాధుడు
తిరుమలనాధుడే పర్తిలో పుట్టపర్తిలో వైకుంఠపతే భక్తులకు మన సత్యసాయి బాబా
బల్లెమునకు కదనరంగమున, పెళ్లామునకు మదనరంగమున
కళ్లెము వేయవచ్చునేమోకాని సత్యసాయి సాయములకు లేదు కళ్లెం
సతతం సాగే సత్క్రియలే అవి అనవరతం సాగుతుంటాయి.

క్రమ సంఖ్య : 214 ధారావాహిక సంఖ్య : 8026

ఇంద్ర, దేవేంద్ర, మహేంద్ర, సాయి, సత్యసాయి, సత్యసాయిరామ
ఇంద్ర, దేవేంద్ర, మహేంద్ర ఒకటే నామము ఒక్కరిదే ఈ నామం
ఎక్కడిదీ నామం, ఎవరిదీ నామం, ఎన్నటిదీ నామం
నామాలెన్నైనా మనిషి ఒక్కడే పనులెన్నైనా చేసే వాడొక్కడు
సాయికిన్ని కలవెన్నో నామాలు కాని సాయముజేసేది సాయి ఒక్కడే
ఆ సాయముల ధ్యేయం ఒక్కటే అవి అనాదలైన బాలబాలికలను ఉత్తములుగా
తీర్చిదిద్దుటే.

క్రమ సంఖ్య : 215 ధారావాహిక సంఖ్య : 8027

* మామూలుగా గాక మాటుగా, చాటుగాజేసే కార్యాలు చేటుకు చోటు కల్పిస్తాయి
మాన్యమైన పనులు మాన్యులుజేస్తే దానికి చాటు, మాటు అవసరం
మాన్యులైన సాయి చేయు సర్వకార్యాలకు చాటు చాటువేగాని చేటు కాదు
మాన్యశ్రీ శ్రీశ్రీశ్రీ భగవాన్ సత్యసాయి బాబావారి సర్వక్రియలకు సర్వవేళలా మాటు
మాట తప్పటం కాదు.

క్రమ సంఖ్య : 216 ధారావాహిక సంఖ్య : 8028

నేటికి సాయినిగూర్చి నే లిఖించటం ప్రారంభించి
శతకోటి క్షణాలయ్యాయి అనగ సుమారు ఆరేండ్లు
అరువదేడ్లనాటి నుండి అంటే నాకారేండ్ల వయస్సున్న నాటినుండి నేను మాటల్లో ప్రాసలువాడే వాడినట
మా దూరపుబంధువు ఒకామె నా వయస్సు ఆరేడేండ్ల నాడు అరటిపండ్ల అత్తము
మా అమ్మగారికిస్తూ పదిసార్లు చెప్పినదే చెపుతూ
అరటికాయల అత్తముగూర్చి అన్నిసారులు ఎందుకు చెపుతావని ఆగ్రహం వ్యక్తం చేస్తుంటే
నేనన్నానట అపుడు అమ్మతో ఆ అత్త అత్తము ఆమె చిత్తముగూర్చి అది చాదస్తమని
ఆ అత్త ఈమధ్య నేను వ్రాసిన పదివేల పైచిలుకు పాటలుగూర్చి
మాటల సందర్భంలో ప్రక్కనున్నామె ఇన్ని వ్రాసినందుకు అభినందిస్తుంటే
ఆ అత్తముల అత్త నాగూర్చి చెప్పినది గతంలో ఆరేళ్లనాటి అలనాటి సంఘటన చెప్పి
నేను అనగ తను అప్పుడే అనుకున్నాను ఈ పిల్లవాడు గొప్ప కవి కాగలడని
అందుకే నాకు, సాయి ఆనాటినుండి అందిస్తున్న సాహిత్య సాయములకు సాష్టాంగం.

క్రమ సంఖ్య : 217 ధారావాహిక సంఖ్య : 8029

భారతభూమి వేదభూమి ఈ వేదభూమిలో వేదనలు లేవు
అన్నీ ఆధ్యాత్మిక ఆవేదనలే వాదనలులేవు అభివాదనలే కాని
దుముకు దుందుడుకుగా కాదు దుమికేది దుమికినట్టు పరులకు ఎరుకలేకుండా దుముకు
దుముకుతున్నావని టముకు వేయక్కరలేదు, భారతానికి బాబాలా ఒకింత జేసిచూపు
నలుపు పోయి ఆపై అది తెలుపుగా తెలుపు అపుడది సలుపదు సలుపుటనే అది తెలియును
బాబా బాధలన్ని తనలోనే మ్రింగి చేస్తాననన్నది చేసిచూపుతారు నీ నీ నీతి రీతి అదే కావలె.





క్రమ సంఖ్య : 218 ధారావాహిక సంఖ్య : 8030

* నా మనుగడకు సాయపడేది వ్యవసాయము
నా ఆధ్యాత్మిక మనుగడను తీర్చిదిద్ది సాయపడేది సత్యసాయి
నా ఆర్థిక సాయమునకు సాయపడేది నా వ్యాపారము
నా జీవిత భాగస్వామ్యానికి సాయపడినది నా అర్ధాంగి
నా వ్యాపార వ్యవసాయములకు సాయపడేది నా సంతానము
నా మరుజన్మకు మార్గం సుగమంజేసి ఉత్తమ జన్మకు బాటలు వేస్తున్న భగవాన్ సత్యసాయి

క్రమ సంఖ్య : 219 ధారావాహిక సంఖ్య : 8031

* బాబా భాష బంగారం బాబా భావాలు బంగారం
బాబా భాష్యాలు బంగారం బాబా భావోద్రేకాలు బంగారం
బాబా భానూదయం ప్రతి ఉదయం అది బంగారం
బాబా భామలను భావిస్తారు తల్లిగా ఆ భావం బంగారం
బాబాకు బాబాయే ప్రతిరూపం ఆ రూపం బంగారం
బాబా బాలలను, బాలికలను, భక్తులను పిలిచేది బంగారు
అని అసలు బాబాయే బంగారం.

క్రమ సంఖ్య : 220 ధారావాహిక సంఖ్య : 8032

* బావురుమంటున్నారు, బావులు ఎండిపోయిన రైతులు
బాబా బాబాయి బావుల రైతులకు రాయితీలుగా
భగీరథుడై బావుల అవుసరం లేకుండా జలధారలు జలతారు దారులుగాజేసి
బాబా మన కాళ్ల దగ్గరకు బంపి కళ్లు తెరిపించారు ప్రభుత్వాలను వారి కుళ్లుతుడిచి కడిగివేశారు.

క్రమ సంఖ్య : 221 ధారావాహిక సంఖ్య : 8033

నేతలు నీతులు నేతి బీరకాయలోని నేతిలా ఆ రీతిగా
భీతి లేకున్న శూన్యం ఈశాన్యంలేని దిక్కుల పట్టికలా
నేతల నీతి, నాతికి సంతు కనడం లేదన్న రీతిగా స్త్రీజాతినే అవమానించే ప్రసంగంగా
ఆ ఖ్యాతి ప్రఖ్యాతిగల పర్తినాథులు సాయములుచేయుట లేదన్న రీతిగా నేతల నీతి ఉంటున్నది, కంటున్నదదే.

క్రమ సంఖ్య : 222 ధారావాహిక సంఖ్య : 8034

*ఆలాపన అభ్యంతరం లేదు అది ప్రీతిమమే నాకు
ప్రేలాపన మాత్రం ప్రేతమై అప్రియమై అవస్థలపాల్జేస్తుంది నను
విలాపము విలాసములేనిదై విద్యలేనిదై మిధ్యగా మారిపోతుంది నాకు
సల్లాపము సాయి సల్లాపము సతతం ఆలాపనగా ఆలపించి ఆలకించాలని
నా అభిలాష.

క్రమ సంఖ్య : 223 ధారావాహిక సంఖ్య : 8035

*నే అభిలషించేది అభిషేకించేది సాయిని, సాయిసాహిత్యం
నే అభిమానించేది ఆప్యాయత కురిపించేది సాయి ఔన్నత్యం
నే ఆరాధించేది అనునిత్యం కలలు కనేది సాయి సాంగత్యం
నే అవతరించేది నే తరించేది, వరించేది సాయికున్న లాలిత్యం
నే అవధరించేది ఆలోచించేది సాయి తాత్వికమహత్యం.
నాకున్న ఆధిపత్యాలు అన్నిటిలోను సాయికున్నదే అత్యుత్తమ ఆధిపత్యం.

క్రమ సంఖ్య : 224 ధారావాహిక సంఖ్య : 8036

ఎక్కడైనా ఏ గుడిలోనైనా ఎందరైనా దేవుళ్లుండవచ్చు
కాని నా గుండె గుడిలో నా బండబారని ఒడిలో
తడి ఆరని నా హృదయపులోతుల అగాధపు ఆరాధనల ఆదిత్యుడు
ఎవరువారు? ఎక్కడివారు? నిత్యం నాలో కొలువుండే దేవుడు
భగవాన్ సత్యసాయి ఒక్కరే.

క్రమ సంఖ్య : 225 ధారావాహిక సంఖ్య : 8037

వెలలేని వేలి యని వెన్నెలలు విరజిమ్మే నెలరేడు సుధాకరుడు
విదియనాడు వెలసి పౌర్ణమికి పూర్ణచంద్రుని రూపం
సంతరించుకొన్న సంతసంగా సంగీతరూపకంగా నాలో రూపుదిద్దుకొన్న విధంగా
సాయిని కొలదికొలదిగా కొలిచికొలిచి పిలిచి నా వశం జేసుకొంటిని పూర్ణంగా
పౌర్ణమినాటి చంద్రునిలా సాయిచంద్రుని.





క్రమ సంఖ్య : 226 ధారావాహిక సంఖ్య: 8038

వందల వందనాలు అభిమానపు అభివందనాలు, అభివందన చందనాలు
పర్తినాధునికి పాదాభివందనాలు పరవశంతో ఆచరిస్తా
ఆ సుందర సుతిమెత్తని హృదయానికి హత్తుకొన్న ఆ పాదాలకు
సాయిసాహిత్య పదాలకు మొక్కవోని విధంగా మ్రొక్కుతా.

క్రమ సంఖ్య : 227 ధారావాహిక సంఖ్య : 8039

అన్ని సంస్థలకు వ్యవస్థాపక దినాలుంటాయి కాదంటే మనస్థాపక దినాలౌతాయవి
కాని సాయికి వ్యవస్థాపక దినాలు లేవు మనస్థాపకదినాలు లేవు
సాయి జన్మదినమే జనులందరికి స్థాపకదినం, ప్రస్థానదినం
అదే ప్రశస్తదినం, దినదినం సాయికి జన్మదినం అందరికి దివ్యదినం ఆధ్యాత్మికదినం
అదే ఆ దిశకు అడుగులు నడిపించే ఇంధనం.

క్రమ సంఖ్య : 228 ధారావాహిక సంఖ్య : 8040

కుర్రకారు కారుకూతలను కాదని అదే కుర్రవాళ్లచేత కూజితాలను
కూయించి పూజితాలను పూయించారు సాయి సరైన సమయంలో
అదే కుర్రకారు కర్ర చేతబట్టుకొని ఒట్టుపెట్టుకొని
సాయిని సాకుటకు సాకులు మాని తామే కార్యకర్తలై కార్యక్రమాలు సాగిస్తున్నారు.

క్రమ సంఖ్య : 229 ధారావాహిక సంఖ్య : 8041

సాయియే నాకు దిక్కు ఉదయించే తూరుపుదిక్కుగా నాకు దక్కు
అది అస్తమించే పడమటి దిక్కుగా దక్కలేదు నాకు
నిత్యం ఉషస్సులందించే ఆ దిక్కు నను అక్కున జేర్చుకొన్న దిక్కుగా దక్కెను
ఇక నాకేమి చిక్కు నా చిక్కుముడి విడిపోయెను, వీడిపోయెను.

క్రమ సంఖ్య : 230 ధారావాహిక సంఖ్య : 8042

కప్ప కనులనిండా కన్నీరు కార్చిన, పన్నీరు చల్లినా కనికరించదు పాము
మండ్రకప్ప మండుటెండలోనైనా మంచు వేళనైనా కుడితే ఒకటే బాధ ఆ బాధలో వ్యత్యాసం ఉండదు
తాళంకప్ప తీయటానికి సరైన తాళమైతే సహకరిస్తుంది దొంగతాళంకైతే మొరాయిస్తుంది అదే తాళంకప్ప
కాని ఏ కప్ప అక్కరలేకుండానే ఆధ్యాత్మిక తాళంవేసే, తీసే శక్తిగలవాడు సత్యసాయి.

క్రమ సంఖ్య : 231 ధారావాహిక సంఖ్య : 8043

* పర్తిలో అక్కరలేదు ఏవిధ ప్రచారము
అదికాదు అక్కడ దండుకున్నట్టి ఆచారము
ఇది ఇక్కడ కాదు గ్రహాంతర గ్రహచారము, అది ప్రశాంతినిలయ గృహాచారము
పుట్టపర్తిలో ఉన్నది ఉత్తమ ఉచిత పరిచారము
అది అన్నివేళల సహకరింపజేసే సమాచారము
అక్కడ ఎన్నడు జరుగదు ఏ అత్యాచారము
అందున ఉండదెన్నడు ఏ విచారము
గోవులకు, గోవులాటివారికి కలదట గోచారము
గోముఖవ్యాఘ్రాలు ఉన్న అటమనలేవు వాటికి మిగిలేది కన్నీటి కాసారపు శేషాచారము
ప్రశాంతినిలయపు సాయిని నమ్మినవారికి దక్కు పరమ ప్రణవాచారము.

క్రమ సంఖ్య : 232 ధారావాహిక సంఖ్య : 8044

నేరములు, ఘోరములు చేయువారలను సైతం మన్నించే మనస్తత్వం సాయిది
నేరకకాదు, ఊరకకాదు ఉరికే ఉత్సాహంతో తస్కారంచేయక
సాయి సాగిస్తారు వారిని ఆశీర్వదిస్తారు తమ తప్పులు తెలిసి పశ్చాత్తాప పడినవేళ
అందుకే సాయి సాగించే అన్ని క్రియలను అందరు అభినందిస్తారు.





క్రమ సంఖ్య : 233 ధారావాహిక సంఖ్య : 8045

* వీణకు మెరుగులు నా వాణికి మురుగులు దిద్దనా? వద్దనవద్దు వాణి
వీణను వాడకుంటే వాడిపోయి దుమ్ము కొట్టుకుపోతుంది
వాణిని వేడకుంటే పదాలు కదలవు పదాలు పగిలి నలిగి పోతాయి
వాణి, వీణాపాణి, అలివేణి, విధాతరాణి రానంటే నా సాయిసాహిత్యం సాగేదెట్టా!

క్రమ సంఖ్య : 234 ధారావాహిక సంఖ్య : 8046

* పట్టుపరుపులు కాదు పట్టుగల పదాలు కావలసినవినాకు
పట్టుకోల్పోతాను పర్తినాధుని సాహిత్యం లేనిఎడ
పట్టుమని పది కాలాలే ఇక మిగిలాయి పూర్తిధ్యేయానికి
పట్టు ఆ పట్టే పెట్టుబడిగా కనిపెట్టుకొని కార్యం పూర్తికావించాలని కాంక్షిస్తున్నా!

క్రమ సంఖ్య : 235 ధారావాహిక సంఖ్య : 8047

* క్షణాలు కొన్నైయైనా లక్షణాలు మంచివైతే క్షణాలు ఎన్ని అన్నది ప్రశ్న ఉదయించదు
క్షణక్షణం క్షీణించిపోయే జీవితానికి లక్షణమైన క్షణాలు ఎన్నటికికావు వృధా
క్షణాలు అగ్నికణాలుగా మారి లగ్నరూపాన సాయిరూపకంగా మారి
క్షణమొక యుగంగాగాక క్షణమొక అరక్షణం పావుక్షణంగా రూపాంతరంచెంది లక్ష్యం ఛేదిస్తాయి.

క్రమ సంఖ్య : 236 ధారావాహిక సంఖ్య : 8048

కరి మ్రింగిన వెలగపండులో పదార్ధం కరువౌతుందది యదార్ధం
గిరిగీసిన పదాలు గురిచేరలేవు పదుగురిని మెప్పించలేవు ఒప్పించలేవు
వరి పండినవరి వాలితే మొక్కవచ్చి ముక్కిపోతుంది, చిక్కిపోతుంది
సరిసమయానికి మదిలో మెరిసిన సాయిపదాలు కలంతీసి కాగితంపై పెట్టకపోతే ఎగిరిపోతాయి ఇగిరిపోతాయి
మరి నీకు వెరపెందుకు? నీ పని నీవు ముగించక ముచ్చటలెందుకు ఎచ్చటకు పోయినా!
దిరిసెములేదు పర్తినాధుని పదాలకు మురిపెమేకాని ముగింపు లేదు నా జీవితం ముగింపువరకూ!

క్రమ సంఖ్య : 237 ధారావాహిక సంఖ్య : 8049

సాయి నాకు మిత్రము, పుత్రము, క్షేత్రము, ఛత్రము, పాత్రము, సత్రము, పత్రము, సత్యసాయి
సాయి నా విభుడు, సఖుడు, నేస్తము, గురువు సర్వముతానై ప్రమాణైనవాడు సత్యసాయి
సాయి ముప్పిరిగొన్న ముముక్షమై రక్షయై శిక్షలు లేకుండా జేసేవాడు సత్యసాయి
సాయి పదాల పందేరం సుమధుర సందేశం అందనివి అందించే ద్రాక్ష రుద్రాక్ష నాకు సత్యసాయి.

క్రమ సంఖ్య : 238 ధారావాహిక సంఖ్య : 8050

సత్యసాయి భగవాన్ శ్రీశ్రీశ్రీ సత్యసాయి బాబా సాయిరాముడు
అందిస్తున్నది అమృతం పంచుతున్నది ప్రేమామృతం పెంచుతున్నది స్నేహామృతం
నాకు మాత్రం ప్రేమామృతంతోపాటు పదామృతం మృధుమధుర గాత్రామృతం పంచుతున్నారు సాయి
అది అందుకొన్న నేను అందిస్తున్నా పునః పునః పునరేకీకరణ సూత్రం.

క్రమ సంఖ్య : 239 ధారావాహిక సంఖ్య : 8051

*సాయి చేయరెన్నడు వట్టినే ఏ పనిచేయక కాలక్షేపం
ప్రతిక్షణాన్ని ఉపయోగించుకొంటూ దాన్ని చేస్తారు నిక్షేపం
అది అవధులు దాటకుండాచేసి, కాకుండా జేస్తారు దాన్ని ఆక్షేపం
మృతమైనా అమృతంచేసి వెలిగిస్తారు అందరి ఎదల్లో ప్రక్షాళనా ప్రక్షేపం.

క్రమ సంఖ్య : 240 ధారావాహిక సంఖ్య : 8052

*రాయలసీమ రాయంచ సత్యసాయి
రాయలసీమలో కరువుదీర ఒక్కవర్షం కురిస్తే
రాయలసీమ కరువు కరగిపోతుంది కనుమరుగైపోతుంది
రాయలసీమ ప్రజ కరువుదీర సాయిని ప్రార్థించి కన్నీరు కురిపిస్తే
రాయలసీమ కరువేకాదు రాళ్లసీమలో రాళ్లు సైతం కరగకపోవు
రాయలసీమ రాయంచ సాయియే రాయలసీమకు దిక్కు ఆ ప్రజకదే దక్కు ఆపై సాగేది దుక్కు.





క్రమ సంఖ్య : 241 ధారావాహిక సంఖ్య : 8053

*భక్తుల మొరలాలించే, పాలించే పావనుడు సాయి
భక్తికి తలవంచే తరింపజేసే తప్తహృదయుడు సాయి
భక్తితో భజించేవారికి భుజించుటకు లోటుచేయని లోకోత్తరుడు సాయి
భక్తికి మించిన ఆయుధంలేదు సాయిని లొంగదీసుకొనుటలో అందున ప్రథముడు సాయి.

కమ సంఖ్య : 242 ధారావాహిక సంఖ్య : 8054

నిత్య నూతనంగా నాబుద్ధి, మేధస్సు, శిరస్సు, తేజస్సు ప్రకాశిస్తుంది
పర్తినాధుని పద్దియముల విషయంలో పదపొంకముల కూర్పు ఆ తీర్పు విషయాల్లో
విషమంగా ఉండే సందర్భాల్లో సైతం కొంగ్రొత్త పోకడలతో రాకడలతో రాటుదేలి
వాటమైన వాటివాటి విజ్ఞత ప్రజ్ఞతల్లో ప్రథమశ్రేణిగా రాణిస్తోంది.

క్రమ సంఖ్య : 243 ధారావాహిక సంఖ్య : 8055

నయనం, శయనం, పయనం, వయనం, వాయనం, నాయనం
అన్నిట ఎన్నటికి అందించే చిందించే సాయములే
సాయిచేయు సాయములకు అర్థం పరమార్థం
నయనం, శయనం, పయనం, వాయనం, వయనం, నాయనం అన్ని
ఆపి వారుచేయు సాయములే నేడు సాయికి ముఖ్యం.

క్రమ సంఖ్య : 244 ధారావాహిక సంఖ్య : 8056

*దుశ్శకునాలు లేవు, దృశ్య శకునాలే, ద్రవ్యశకునాలే శుభశకునాలే
దుశ్శాసన పర్వాలులేవు దుష్ట ఆలోచనలులేవు అవిరావు
దురదృష్టంలేదు అదృష్టమేగాని అభీష్ట సిద్ధిరస్తు సాగుతొంది
దుశ్శాలువలతో కప్పి సత్కరింపబడుతున్న సన్నివేశాలు కోకొల్లలు
దుమికి దుమికి సాయిసాహిత్యంలో దుమికి అందున ఈదులాటేగాని వాదులాటలేదు
దుమ్ము కొట్టుకుపోయిన మేధస్సును సాయిసాహిత్య ధనుస్సు ఛేదించి శోధించి ఫలితం ఫలింపజేస్తోంది.

క్రమ సంఖ్య : 245 ధారావాహిక సంఖ్య : 8057

నా ముని రామునికి మించి ఏముని గొప్పకాడు కాని రాముని కాలం నడచిపోయింది
నేడు సాయిరాముని కాలం నడచివచ్చింది విడచిపుచ్చలేంకదా దాన్ని
అలనాడు రామునికి మించినవాడు లేడు రాక్షసుల దునుమాడ
నేడు ఆధునిక నాస్తికుల సరిచేయ సాయిరామునికి మించిన మంచివాడు లేడు.

క్రమ సంఖ్య : 246 ధారావాహిక సంఖ్య : 8058

స్వర్గపు విలాసమెక్కడ? ఆ విలాసానికి చేరువ ఎక్కడ?
అది ఇక్కడ ఉన్న పర్తి ప్రక్కన ఉన్నది స్వర్గం, పర్తి ప్రక్కప్రక్క ఉన్నవి
స్వర్గంలో ఉన్నది ఆ స్వర్గాధిపతి దేవేంద్రుడు
పర్తిలో ఉన్నది ఆ పర్తి అధిపతి సత్యసాయి నిత్యసాయి.

క్రమ సంఖ్య : 247 ధారావాహిక సంఖ్య : 8059

మెళుకువలలోను కువకువలున్నాయి కుంభకర్ణములు ఉన్నాయి
సాయికి కాంచన ఆభరణాల దాతృత్వం అది లాంచనంకాదు
చేలాంచనము కాదు చేతి మహిమకు చేతనైన చేతన ప్రతీక
చేసుకొన్నవారికి చేసుకొన్నంతదేవకు ప్రతిరూపం ఆ పంపకం.

క్రమ సంఖ్య : 248 ధారావాహిక సంఖ్య : 8060

ఎవరు మంచిగా ఉంటే అది వారికే మంచి అన్నది నా భావన
కాని చాలామంది మంచిగా ఉంటే అనగ ఆర్థిక వితరణలు వగైరా చేస్తే
తమకు నష్టమని, కష్టమని భావిస్తారు కాని బాబా భావనలు వేరు
ఎంత వితరణలు చేస్తే మరింత ఎక్కువ వస్తుందని నదినుండి పాతనీరు పోతే
కొత్తనీరు వస్తుందన్న విధంగా!





క్రమ సంఖ్య : 249 ధారావాహిక సంఖ్య : 8061

నారాయణ ఏకోనారాయణ నారాయణ ఒక్కరే దేవుడన్నది అర్థం అనుకొంటా
నరనారాయణులు అనగ కృష్ణార్జునులు ఇద్దరూ వారిద్దరే
త్రిమూర్తులు బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులవారు ముగ్గురే ముగ్గురు ముద్దుగా
ముముక్షంగా
రామ, లక్ష్మణ, భరత, శత్రుఘ్నులు నల్వురు అన్నదమ్ములు వారికి కలవెంతో దమ్ములు
అమ్ములు
పంచపాండవులు ధర్మభీమార్జున నకుల సహదేవులు ఐదుగురు
షట్చక్రవర్తులు వారివారి దివ్యకార్యముల ప్రేరణే వారికా బిరుదువచ్చినది
సప్తఋషులు వారికి మించిన వారు లేరు, సప్తవర్ణములు ఇంద్రధనుస్సు సప్త సుషిప్తంగా
వెలిగే సంఖ్య
అష్టమ పుత్రుడు కృష్ణుడు అష్ట పట్టమహిషులు వారికి, అష్టలక్ష్మిలు ప్రసిద్ధి
నవగ్రహాలు నవనవోన్మేషంగా ఆ గ్రహాలు ఆగ్రహాలు లేకుండా ఉండుగాక
దశదిశలు ఆ అన్ని దిశలు దివ్యంగా, నవ్యంగా రథం నడపగలవాడు దశరథుడు
ఏకాదశరుద్రులని వారు నిర్నిద్రులని నిర్నిమిత్తంగా నిమిత్తమాత్రులుకారు వారు
ఇక ఎన్నో రూపములతో అగుపించిన విశ్వరూపంకన్నా సాయి సాయములరూపమిన్న.

క్రమ సంఖ్య : 250 ధారావాహిక సంఖ్య : 8062

*బలే బాబాలు, బాల బాబాలు, గోల బాబాలు
బడాయి బాబాలు, లడాయి బాబాలు వెలసి
బడాబాబాలు అసలు బాబాల పరువు, బరువు తీస్తున్నారు
బధిరులుగా మారి వెలుగు ఆధ్యాత్మిక వెలుగులను ఆర్పుతున్నారు.

క్రమ సంఖ్య : 251 ధారావాహిక సంఖ్య : 8063

*నా కావ్యం కాంచన కావ్యమా! నా కావ్యావిర్భావ కారణమేమి? ఏమీ కావ్య కారణము?
నా కావ్యం పరిమాణంలో, ప్రణామంలో, పరిణయంలో, ప్రణవంలో ఎందులో ఎందుకు
ఆధిపత్యం కలిగియున్నది!
నా కావ్యనాయకుడెవరు? సాక్షాత్ భగవాన్ శ్రీశ్రీశ్రీ సత్యసాయిబాబా
నా కావ్యం సాయిసుధామాధురి అందుకే అంతటి ప్రాచుర్యం పొందినది మరింత
పొందబోతుంది ఇందు నా గొప్పదనం ఏమీలేదు.

క్రమ సంఖ్య : 252 ధారావాహిక సంఖ్య : 8064

ఒక జ్యోతి ఎన్నో జ్యోతులకు జన్మనీయగలదు
కాని అనేక జ్యోతులు కలసినా వెలుగు ఇచ్చేది ఒక్కజ్యోతికే
సాయి ఒక్కరే ఎన్నో జాతి, నీతి, రీతి, ఖ్యాతి ఒక్కరే కలుగచేస్తున్న జ్యోతి విధంగా
అందుకే జ్యోతి సాయి ఒక్కవిధంగా ఎందరికో వెలుగులు ఆధ్యాత్మిక ఆర్థిక జిలుగులు
కలుగచేస్తున్నారు.

క్రమ సంఖ్య : 253 ధారావాహిక సంఖ్య : 8065

ఏ మనిషికైనా ఆహారం అవసరమే కాని వెంటవెంటనే వెనువెంటనే తినలేడుకదా!
కాని ప్రతిమనిషి కనగలడు సాయిని వెంటవెంటనే వెనువెంటనే వేయితూరులైనా
తంటాలేదు విసుపురాదు
అది సాయికి ఉన్న ఘనత ఆయనలో ఉన్న ఆకర్షణ అంతటితో ఆగక సాగుతుంది
నిత్యం ముప్పొద్దుల ముప్పిరిగొనే ముముక్షంతో సాయిని దర్శించాలనే కోరిక చావదు
తనివితీర ఎన్నిసార్లు చూచినా పలుకరించినా పలకమారదు మనసు కొసరికొసరి
కోరుతూనే ఉంటుంది
కొరత అనుభవిస్తూనే ఉంటుంది కోమలంకాదు కొయ్యబారిన కొయ్యగా కొరకరాని
కొయ్యగా నీరులేని ఎంత వర్షించినా నిండని నుయ్యిగా మారిపోతుంది.

క్రమ సంఖ్య : 254 ధారావాహిక సంఖ్య : 8066

*చిత్రకారిణి చిత్రమైన ఆకర్షణాకారిణి కాని అనాకారి చిత్రకారిణికాదు శారద
చిత్రములే శారద చిత్రములు అవి మిత్రములు అక్షరచిత్రములు
చిత్ర విచిత్ర అక్షర సముదాయం అవి కలిస్తే పదం, ఆ పదాలు కలిస్తే పంక్తి,
ఆ పంక్తులు కలిస్తే సాయిపాట
చిత్రము కాదా! ఇది అక్షరబొమ్మలు లక్షలుప్రోగుపడితే అయ్యేది కావ్యం కాదన్న
కాదు భావ్యం.





క్రమ సంఖ్య : 255 ధారావాహిక సంఖ్య : 8067

*సత్యసాయి మహిమలు నాకు తెలిసినది సాక్షికం
కొందరికది ఎంతగానో తెలుసు అది వారికి ద్విసాక్షికం
మరి కొందరికి తెలిసీ తెలియనిదది కుక్షికం
కాని కాదిదేది కావలసినది అది అసలు రక్షితం.

క్రమ సంఖ్య : 256 ధారావాహిక సంఖ్య : 8068

మూర్ఖులు ముచ్చటగా ఎచ్చటనూ మూడురకాలు
తెలియని మూర్ఖులు, తెలిసిన మూర్ఖులు, తెలిసీ తెలియని మూర్ఖులు
మూర్ఖులకు కొర్కెలెక్కువే ఆ మార్కులు వారి కెక్కువే
అందున వారిని మార్కొనగలవారు కలరని ఎవరైనా పేర్కొనగలరా?
కలరు వారే భగవాన్ సత్యసాయి; సాయినిగూర్చి ఏవేవో అన్న మూర్ఖులు
వారినిచేరి శుశ్రూష చేయుటలో ప్రథమ శిష్యులుగా మనుటలో ఉన్నవారెందరో!

క్రమ సంఖ్య : 257 ధారావాహిక సంఖ్య : 8069

సాయి నవ్వులు నవ్వించగల నవరతనాల రాజు అవి రువ్వించగల రారాజు
సాయి పాదాల పువ్వులు పవళింపచేయగల అభిమానం నాది
సాయి నవ్వుల పువ్వుల పరిమళం కాదది పరిమితం అది అపరిమితం
సాయి పాదాల ప్రణమిల్లటమే నాకు ప్రణవం పరిణయం ప్రభాతం ప్రశ్నలులేని
జవాబులివి.

క్రమ సంఖ్య : 258 ధారావాహిక సంఖ్య : 8070

*సాయిని తాకగానే వినగానే పులకించేది స్వరం
సాయినుండి నే కోరేది ఆశించేది ఆయన వరం
సాయి సమరంతో అందించేది స్వయంవరం
సాయికి ఆయన స్థాయికి భక్తులు పొందేది స్వచ్ఛంద వరం.

క్రమ సంఖ్య : 259 ధారావాహిక సంఖ్య : 8071

*వ్యాఘ్రానికి శీఘ్రమెక్కువ, క్రౌర్యమెక్కువ, తాబేలుకు తాపీ ఎక్కువ, త్రాచుకు బుస్సులెక్కువ
సాయికి సాయములెక్కువ, సాయికి మమతలెక్కువ, మహిమలెక్కువ అవే మక్కువ అక్కున అవే ఎక్కువ
నాకు సాయిలాగాక ఆవేశం ఎక్కువ, అక్షరాలఅల్లిక ఎక్కువ, తక్షణ కార్యాలవెల్లువ ఎక్కువ
సాయికి నిలువెల్ల సాహిత్యం ఎక్కువ, సంగీతం ఎక్కువ
సాయికి ఉపమానాల విధి విధానాలెక్కువ, విలువలెక్కువ
సాయికి పిల్లలపై మమకారమెక్కువ, భక్తులపై భక్తి ఎక్కువ
సాయికి ఆదుకొనుటలో ఆరాటమెక్కువ, అందున పోరాటం ఎక్కువ
సాయికి దూరదృష్టి ఎక్కువ, సాయికి దానధర్మాలు ఎక్కువ
సాయికి సనాతన అధునాతనల మేళవింపు ఎక్కువ, సత్యసాధనాల సమ్మేళనం ఎక్కువ
సాయికి భజనలెక్కువ, భక్తులెక్కువ, భక్తులన్న భక్తి ఎక్కువ
సాయికి విబూది, స్వర్ణాభరణాల సృష్టి ఎక్కువ, అవి భక్తులకు పంచటమూ ఎక్కువ.
సాయికి హిందూత్వం ఎక్కువ, సర్వమత సహనమెక్కువ, సర్వమత ద్వేషదహన మెక్కువ.

క్రమ సంఖ్య : 260 ధారావాహిక సంఖ్య : 8072

అందరూ ఆధ్యాత్మికానికి ఆమడదూరం, ఆడదానికి అభిలషించరు ఆ దూరం ఏమీ విడ్డూరం?
ఆడది అంతటి ఆకర్షణా? అంతటి మధురమా? అది అంతటి ప్రకృతికి ప్రతిరూపమా?
సాయి సాదరంగా ఆ ఆ ఆకర్షణల్లో చిక్కుకోక చక్కగా చిక్కగా ఆధ్యాత్మికమే అలవరచుకొని అవనికి మేలు చేస్తున్నారు
అందుకే ఆయన ఆధ్యాత్మిక అధిపతిగా వినుతికెక్కారు, అందున వెలలేనివారుగ గణతికెక్కారు.





క్రమ సంఖ్య : 261 ధారావాహిక సంఖ్య : 8073

*పచ్చని పోలాల గుండా తెల్లని కొంగలు బారులుదీరి ఎగురుతున్న ఆ సోయగంగా
పచ్చని పడతుల పమిటలు ఈటెలై ఆ కొంగలు తొలగాలని కొంటె కోర్కెలు కోరుతోంది మనసు
ప్రకృతి అందాలు ఆస్వాదించటం పడతుల అందచందాలు అనుభవించాలను కోవటమూ ప్రకృతి ధర్మమే!
పర్తిప్రభువు ఆ ధర్మాలు అధర్మాలుగా ఎంచి ఆధ్యాత్మికమే తనకు అందమని అదే అనవరతం కోరుకోవటమే ఆయన అవతార రహస్యం.

క్రమ సంఖ్య : 262 ధారావాహిక సంఖ్య : 8074

*గర్భిణి అని చూడక నెలలు నిండుతున్నా గృహస్తులు గృహిణిలను తమ తమ తమకపు కోర్కెలు తీరుటకు
దుర్భిణీలు వేస్తారు కామకోర్కెలకు బలిచేస్తుంటారా అబలలను
దర్భలపై పరుండ బెట్టినకాని ఆ కోర్కెలు తీరవా?
దుర్భలమైన ఈ దురవస్త తీరాలంటే పర్తిపోయి భక్తితో స్వామిని సేవించు ఆపై
దుర్భిక్షం సమసిపోయి గర్భవతి నిర్భయంగా
నిర్భీతిగా నెలలు నిండినవేళ పసివారిని కనవచ్చు ఆపై నీవు పర్తినుండి తిరిగిరావచ్చు.

క్రమ సంఖ్య : 263 ధారావాహిక సంఖ్య : 8075

ధరహాసం ధరలో దక్కేదికాదు, చిక్కేదికాదు
పరిహాసం పరవశంతో ఫలించదు పరవసించదు
పరిశ్రమిస్తేగాని పర్తినాధుని చేరలేవు ఆయన అభిమానం చూరగొనలేవు
వరములు వరుసగా ఆ వరదునినుండి పొందవచ్చు పొందికగా.

క్రమ సంఖ్య : 264 ధారావాహిక సంఖ్య : 8076

*వృత్తివిద్యలే మంచిది ఆ విద్యలే నేటి ఉద్యోగకరువుకు నిజమైన వైద్యం
మృత్తికే ఏ వృత్తికైనా జీవనాధారం ఆ ఆధారం అంతర్ధానమే అవుతోంది నేడు
అత్తిసర మార్కులతో అవస్థలు పడేవారికి వృతివిద్య కాదా! మంచిది
కత్తిమీద సాములా జీవితం సాగించేదెన్నాళ్లు దానికి నివృత్తి కాదంటే పర్తి
ప్రతిపత్తినైనా ఎన్నుకోండి.

క్రమ సంఖ్య : 265 ధారావాహిక సంఖ్య : 8077

*కర్తవ్యం నా కర్తవ్యం పర్తిప్రభు పదముల కర్తవ్యం సవ్యంగా
కీర్తనలు కీర్తించుటలో, నర్తించుటలో, రచించుటలో
కీర్తికి కీర్తికిరీటం ఆ కర్తవ్యపాలనలో వెనుకడుగులేదు
కర్తవ్య కింకర్తవ్యం అని ఎన్నడు వేచిచూడలేదు లేచి లిఖించుటకు వెనుకాడలేదు.

క్రమ సంఖ్య : 266 ధారావాహిక సంఖ్య : 8078

ఆధ్యాత్మికాన్ని అత్యద్భుతంగా ఆవిష్కరిస్తున్న అపురూపంగా పరిష్కరిస్తున్న
అత్యంత అధునాతనంగా, సనాతనంగాను ఆ విధంగా మారుస్తున్న మాధవుడు
భగవాన్ సత్యసాయికి అభివందనం పాదాభివందనం, శుభాభివందనం
ఆ ఆ వందనాలన్నీ ఆ వందనీయుడు స్వీకరిస్తే ఆనందిస్తా ఆధ్యాత్మికంగా,
ఆప్యాయంగా.

క్రమ సంఖ్య : 267 ధారావాహిక సంఖ్య : 8079

*కలం నాది అదే కలం కలకలంరేపగ కావ్యావిర్భావం కాగా
కలం నాదైనా గళం సాయిది నా కలం ఆ గళం యుగళంగా యుగాల
సమ్మేళనంగా
కలం సంచలనాలురేప రేపు మాపు అనక, ఆనక అనక, విన్నా వినకపోయినా,
నానా అగచాట్లు పడినా
కలం కాగితాలు నింపి నింపి సిరాను ఒంపి ఒంపి నా కలం కలకాలం నిలిచే
కావ్యాన్నందిస్తూనే ఉంది.





క్రమ సంఖ్య : 268 ధారావాహిక సంఖ్య : 8080

సఖుడు, సఖి సుఖీభవగా ఉండాలని కోరుకొంటాడు సాయి సుఖీభవగా
మనుగడ ఏ గడబిడ లేకుండా సాగాలని కోరుకొంటా నేను నేనుగా నేరుగా
సువిశాల వినీలాకాశంలోని చంద్రునిలా చల్లనివెలుగులు విరజిమ్మాలని నెమ్మది
నెమ్మది నెమ్మదిగా కోరుతుంది సూత్రప్రాయంగా
ఏ ప్రాయంవరకైనా ఇన్నూరు ఏండ్లైనా సాయి సుఖీభవ బాబా బాగుండాలన్నది
నా ఆశ అదే నా ధ్యేయం.

క్రమ సంఖ్య : 269 ధారావాహిక సంఖ్య : 8081

* నా గుండె, నా గుండు గట్టిదనంలో దిట్టదనంలో నారికేళం
నా మనసు, మమత నవనీతం సమత మృధు మధురఫలం కదలే మరాళం
నా సాయినిగూర్చిన సాహిత్యం, నిత్యనూతన దేవళం
నా సాహిత్యం సాయినిగూర్చి పరిపూర్ణమైనగాని నా గుండె ఆగక ప్రవచించి
చిందిస్తుంది ఆ పరిమళం
నా నానావిధ నాడులు నానుడులు చెడుగా గాక సవ్వడిగా చెడుగుడి ఆడిపాడి
చేసినది సరళం
నాకు సాయీ దయతో ఒసగుచున్న ఆత్మీయత ఆదిపత్య ఆధ్యాత్మిక విరాళం.

క్రమ సంఖ్య : 270 ధారావాహిక సంఖ్య : 8082

వేసింది కాదు వేషం, చేసింది లేదు మోసం, చెప్పింది వేదం చిందించింది స్వేదం
అయినది అందరికి అది మోదం, కాలేదు ఎవరికి ప్రమాదం, అయినది ప్రమోదం
సాయిని అనలేరు ఎవ్వరూ మంచివాడుకాదని, ముంచేవాడని
ఆయన ఆధ్యాత్మికాన్ని పంచేవాడని, ప్రేమలు, మహిమలు, మమతలు పంచేవాడని
అంటారు అందరూ.

క్రమ సంఖ్య : 271 ధారావాహిక సంఖ్య : 8083

పర్తిప్రభు అభిజాతము అది పారిజాతము పారిపోని ఆ అభిజాతము
పర్తిపోయి చూతము రండు ఆ అభిమాన అభిజాతము అది అపురూప జాతకము
పర్తిపురాధీశుని శపథము పర్తి పల్లెను పురము గోపురము చేతునని
అది నెరవేరెను ఈసరికి, ఇక ఇది కృష్ణా, గోదావరి కావేరీలకు కానుంది దేవేరి గంగా, యమునా, సరస్వతుల, సంగమం చిత్రమిచిత్రావతీ తీరం
నది బ్రహ్మపుత్ర మాత్రం బ్రహ్మకు పుత్రుడు కాని తక్కిన నదులన్నీ పుత్రికలే చిత్రావతితో సహా
చైత్రము, వైశాఖమని మాసములకు ఆయా ఋతువులకు కొన్ని నిర్దుష్ట శీతోష్ణస్థితుల ప్రభావముంటున్నది
కాని సాయికి అన్ని నెలలు, కాలములు, ఋతువులు, క్రతువులు సమానమే సాయములు సలుపుటకు
ఆ సాయముల ధారాస్రవంతి నిత్యనూతనం ఆధార ధరణిలో సాగుతూ, సాయిని ధృవతార చేసింది
సాయికి కాలాలు, కులాలు లేవు ఋతువులు, క్రతువులు లేవు మమతలే గాని
మతములక్కరలేదు భక్తులందరు వారికి పుత్రికా పుత్రులే సాయములు చేయుటలో.

క్రమ సంఖ్య : 272 ధారావాహిక సంఖ్య : 8084

ఈ పుస్తకం కొత్తదే అయినా మస్తకం పాతదే కథ కథనం పాతవే
ప్రొద్దస్తమానం ఊసుపోక లిఖించే అక్షరాలు కావివి వివిధ విధ విరి విధానాల
సాయి కథల కనకపు ఊహల ఊసుల సుమాహారమే ఈ ప్రబంధ ప్రహారం
ఇది ప్రశస్త పుస్తకంకు ప్రామాణిక మస్తకంకు సమస్త సాయిసాహిత్యానికి సత్యమైన ధారావాహికం.

క్రమ సంఖ్య : 273 ధారావాహిక సంఖ్య : 8085

* మ్రోగించేది విజయభేరి, సాగించేది సాహిత్యసహ రహదారి
మ్రోడువోలేదు నా సాయిసాహిత్యం అది చిగురించి చిందిస్తోంది
మ్రోతమ్రోగించి ఉచ్చుబిగించి ఒకింత బిడియం సడలించి
మ్రోగింది వీణ మోదము, ముదము మనసుకు తగిలింది అందుండి పెగలింది సాయికవిత్వం.





క్రమ సంఖ్య : 274 ధారావాహిక సంఖ్య : 8086

* రాశులు రాశులుగా రాగాలు అనంతంగా అనురాగాలు అందిస్తారు సాయి
రాకా సుధాకరునిగా చల్లని వెన్నెలలు విరజిమ్ముతారు సాయి
రాతిరి పగలు లేదు రాగాలు, సరాగాలు, విరాగాలు గాకుండా విరిరాగాలుగా పంచుతారు సాయి
రామ సాయిరామ సవ్యరామగా, నవ్యరామగా, భవ్యరామగా భవితవ్యరామగా సాగుతున్నారు సాయి.

క్రమ సంఖ్య : 275 ధారావాహిక సంఖ్య : 8087

* సాయిది, నాది పవిత్రబంధం అది మిత్రబంధం, చిత్రబంధం విచిత్రబంధం
అది సూత్రబంధం, క్షేత్రబంధం, క్షాత్రబంధం, అది ప్రబంధ బంధం
మా బంధం మాయని బంధం, మూయని బంధం, మూతపడని బంధం
అది ప్రగతి బంధం, పావన బంధం, దీవెనల బంధం, దీప్తి బంధం, అది ఆత్మబంధం, పరమాత్మబంధం.

క్రమ సంఖ్య : 276 ధారావాహిక సంఖ్య : 8088

* దైవతములు, దైవజ్ఞులు, దైవోత్తములు, దైవత్వ తేజముతోను
దైనందిన క్రియలతో దైవమే తనుగా, దైవ ఆలోచనలే ఆహారముగా
దైవము ముముక్షము ముఖమున ద్యోతకమగుచుండగ దైవప్రచండంగ
దైవ ప్రమాణంగ దైవ పరిణామంగ దైవత్వమే ఉట్టిపడు ఉత్తముడు సత్యసాయి.

క్రమ సంఖ్య : 277 ధారావాహిక సంఖ్య : 8089

విశ్వానికి విశ్వమే విశ్వదర్శనం ఇది నా విశ్వాసం విశ్వం గురించి
సాయికి సాయియే సాటి ఏటికైనా, నేటికైనా, ఏనాటికైనా
సాయిలా సౌమనస్యం, సౌశీల్యం, సౌసాయములు ఎవరు చేయగలరు?
సాయిని ఆయన స్థాయిని మరోస్థాయికి చేర్చాలనుకొనే వారే ఔతారు స్థాణువు.

క్రమ సంఖ్య : 278 ధారావాహిక సంఖ్య : 8090

*రమించటం విరమించాను రచించటం ప్రారంభించాను
రచనలన్నిటిలోను సాయిరచనలే రుచిగా శుచిగా సవ్యసాచిగా సాగుతున్నాయి
రసరమ్యంగా సాగాయి సాయిరచనలు సంఖ్యలోను పదసంపదలోను అవి అధికం
రతనాల ఈ నా కావ్యం సాయికి అంకితం పునః పునః పునరంకితం.

క్రమ సంఖ్య : 279 ధారావాహిక సంఖ్య : 8091

*గుళ్లు కురిపించెను ఆపై మరపించెను గాంధీజీని మనవాళ్లు
కుళ్లు మతఛాందసం సుళ్లుతిరుగుతూ త్రొక్కుతోంది పరవళ్లు
ముళ్లు ఉన్నవని గులాబీలను చూచి ఆఘ్రాణించటం, ఆనందించటం చేయదాఒళ్లు
నీళ్లలాటి సాయి చేస్తున్న సాయములు చూడక మూసుకోకు కళ్లు
తుళ్లుతుళ్లు తువ్వాయి తల్లి గోవు వద్దకు వచ్చి తాగేది కాదు నీళ్లు
కాళ్లు చేతులు ఉన్నవారంతా కాదు మానవులు సాయిలా చేయి సాయములు
అపుడుండవు ఏ ఆరళ్లు.

క్రమ సంఖ్య : 280 ధారావాహిక సంఖ్య : 8092

*వ్యక్తి కన్న ఆ వ్యక్తి వ్యక్తిత్వం గొప్పది ఆ వ్యక్తి వ్యక్తిత్వం కన్న
వ్యక్తి చేసే ధర్మగుణము, కరుణ, ఆప్యాయత, వితరణ మరింత మిన్న
వ్యక్తిగా కీర్తి, స్ఫూర్తి, ఆర్తి, పరిపూర్తిగా ఉన్న సత్యసాయి ఎంతో గొప్ప
వ్యక్తే దేవుడైనవేళ అది ఇంకెంత గొప్పతనమో మీరే ఊహించండి.

క్రమ సంఖ్య : 281 ధారావాహిక సంఖ్య : 8093

అమాయకుణ్ణికాని, మాయకుణ్ణి కాను మూయలేదు మనసు మోయదలిచా సాయిని
సాయిసాహిత్యాన్ని సర్వవేళలా!
పర్వతాలు పాతవేకాని పాతకాలవి కావు వాటికిలేవు పాతకాలు
అవి పరమపవిత్ర చరిత్రగల పురాణ పౌరాణిక పర్వతాలు
ప్రకృతికి ఆ ప్రకృతి ఆకృతికి అవి అద్దాలు కాదన్న అబద్దాలు
ఆ అన్నవారివి ఔతాయి శుద్ధ అబద్దాలు బద్ధమైన నియమబద్ధంకాని అబద్దాలు
సాయిని దేవుడు కాదన్నవాడు, సాయిరాముని నా ఆత్మారాముని కాదన్న ఔతాడు
మూర్ఖుడు.





క్రమ సంఖ్య : 282 ధారావాహిక సంఖ్య : 8094

రంగవల్లులు వేయటానికి పూరిల్లు, పొదరిల్లు, పెనుభూతం దేవళం ఏదైనా ఒక్కటే
హరివిల్లు విరియడానికి అది తిలకించి ఆనందించటానికి పేద, సాద, ధనవంతులు
పెద్ద, చిన్న మతాలు కులాల తేడాలుండవు
విల్లుతో కొడితే ప్రాణులెవరైనా ప్రాణాలు వీడవలసినదే వ్యత్యాసాలుండవక్కడ
పొల్లుకాదు నామాట సాయిని దర్శించటానికి ఆడమగ, బాలబాలికలని, గొప్పవారని
చప్పనివారని భేదాలక్కరలేదు ఇది నిజం.

క్రమ సంఖ్య : 283 ధారావాహిక సంఖ్య : 8095

ఇరుకు రహదారులు, ఇరుకు మనసుల వారలున్న సరకుకొనను
రహదారులు వెడల్పుచేయు వ్యాపారంమాది కాని ఇరుకు మనసులవారి దారిని
వెడల్పుచేయలేకున్నా
సాయి సామాన్యులుకారు కదా! వారిసహాయంతో ఇరుకు మనసులవారిని ఇరుకున
బెట్టి
వారిని సానబెట్టి వానతో నానబెట్టి ఆ కుళ్లు కడిగి వారి కళ్లు తెరిపించ యత్నిస్తాస్వామి!

క్రమ సంఖ్య : 284 ధారావాహిక సంఖ్య : 8096

సాయి సిరివెన్నెల, సరివెన్నెల, విరివెన్నెల, వరివెన్నెల, కరివెన్నెలగానే కాని
కరువు వెన్నెలకాదు కమనీయ వెన్నెల, కాంచన వెన్నెలేకాని
కాదది లాంచన వెన్నెల అది దుకూల చేలాంచల వెన్నెల దివ్యవెన్నెల
నవ్యవెన్నెల నాణ్యమైన వెన్నెల, నారాయణ వెన్నెల, న్యాయ వెన్నెల కడకది
అయినది కావ్యవెన్నెల.

క్రమ సంఖ్య : 285 ధారావాహిక సంఖ్య : 8097

చెడ్డ సుఖాలు, మంచి దుఃఖాలు ఉర్విలో ఉండని విధంగా ఎండిన సంద్రం పండిన
ఎడారి లేనట్టే
సుఖదుఃఖాలు, దుఃఖసుఖాలు అవి ద్వంద్వపదాలేకాని వాటికి ద్వంద్వార్థాలు లేవు
దుర్దినాలు తద్దినాలు వద్దన్నా వదలవు, మంచిదినాలు కావాలన్నా రావు వద్దన్నా పోవు
అలానే సాయి సాయములు మానాలన్నా మానలేరు అది వారి రుధిరంలో మిళితమై
పోయిందిగాన.

క్రమ సంఖ్య : 286 ధారావాహిక సంఖ్య : 8098

ద్రవ్యానికి లోటులేదు, ధన్యానికి లోటులేదు, ధాన్యానికి లోటులేదు
సంతుకు లోటులేదు వారి సంతుకులోటులేదు, సంతసానికి లోటులేదు
కీర్తికి లోటులేదు, అధికారానికి లోటులేదు, లేదు ఏలోటు, లేదు ఏచేటులేదు
మరి దేనికి నీ ఆరాటం అనికదా! అదే అది సత్యసాయిని చేరుటకే నా ఆరాటం,
పోరాటం, ఆ విరాట్ స్వరూపునికి చేరువౌటయన్నదే నాకు మిగిలిన
చివరి చిరకాలకోర్కె.

క్రమ సంఖ్య : 287 ధారావాహిక సంఖ్య : 8099

*లభ్యం, సౌలభ్యం సాయి దర్శనలు, దీవెనలు నా సౌలభ్యం సతతం
మభ్యంలేదు ఇందు ఎందున అది నాకు సాధారణంకాని కొందరికది అసాధారణం
సభ్యం లభ్యం అవుతున్నవారికికాని, కానివారికది మభ్యం
అభ్యంతరం అంతగా ఉండదు అంతరాన అసలే అభ్యంతరముండదు.

క్రమ సంఖ్య : 288 ధారావాహిక సంఖ్య : 8100

*మౌనమేలనోయి మనమున మనుచున్న మహారాజా! సాయి రాజా!
మౌనం వీడి మనమున నడయాడ వేడుచుంటి కదలిరావయా!
మౌనం మాన్యశ్రీ సాయీ! సార్వభౌమా! విరమించి కుసుమించమంటున్నా నాలో
మౌనం మననం చేయక అనవరతం అన్యోన్య అనన్య అభిలాషతో నాతోకమ్ము
మమేకం.

క్రమ సంఖ్య : 289 ధారావాహిక సంఖ్య : 8101

*వైకుంఠవాసుడవా? లేక పర్తిగ్రామకంఠ నివాసుడవా?
వైకక్షకంగా నీ గళమున నను అలంకరించుకొని అలరించవయా!
వైశంపాయన పాయసంగామారి ఆ మధురిమను అందించవయా!
వైరివర్గాలనైనా ఆదరించి వక్షస్థలాన్నైనా సేదదీర్చుటకు వెనుదీయనివాడవు
వైఢూర్యం నీవు నాకు సాటి ఎవరన్నా ఉన్నారంటే అది విడ్డూరం వడ్డాణంలో
విన్నాణంగా వున్నావు నీవు
వైఖానసం పాంచరాత్రాలని విశిష్టాద్వైతంలోను ఉన్నవి శాఖలు కాని నీ శాఖలు
అవి శాఖోపశాఖలు నీకులేవు ఏ విధమతశాఖలు
వైశ్యుడవా? క్షత్రియుడవా? బ్రాహ్మణుడవా? రాజర్షివా? దేవఋషివా? దేవుడవా?
వైమనస్కమదేలా? నీ జన్మరహస్యం అది రహస్యమా? బాహ్యమా? చెప్పవయా?బాబా!





క్రమ సంఖ్య : 290 ధారావాహిక సంఖ్య : 8102

*సాయి మతము మతాతీతము అది అన్నిటికి అతీతము
ఆయన ఆ మతము ఊహాతీతము పర్తినాధునికి అదే ప్రీతము
కాని ఎందరికో అది ప్రీతముకాదు అది వారికి సమ్మతము
మతము మితమూకాదు వారికది అమితము లేకున్నా లేకపోవచ్చు మతిస్థిమితము.

క్రమ సంఖ్య : 291 ధారావాహికసంఖ్య : 8103

*స్వ సర్వం రామమయం స్వర్గం సాయిరామమయం
స్వర్గం రామ సాయిరామమయం అది ఉభయ తారకం
స్వయంవరంలో రామ స్వయంభవ మహిమల్లో సాయిరామం
స్వచ్ఛంద సమరాలు నిశ్చల స్వాగతతోరణాల తోరణం ఆ ఇర్వురకు ఆభరణం.

క్రమ సంఖ్య : 292 ధారావాహిక సంఖ్య : 8104

సాయిది గాత్ర గోత్రము, గోత్రగాత్రము అది పర్తిక్షేత్రము అందుకు అనువర్తి
ఆ క్షేత్రము
అది కాదు ఆర్తనాదము అది ఆర్తిగల వేదము అది ఆధ్యాత్మిక స్నేహనాదము
సాయి గాత్రమునకు ఏ ఈతి బాధలులేవు, నాతి బాధలలేవు ఆయనకున్నవి
నీతిబాధలేగాని
ఆ గోత్రమునకున్న ఆత్రము వటపత్ర శాయిగా సత్యసాయిని గుర్తెరుగుటే.

క్రమ సంఖ్య : 293 ధారావాహిక సంఖ్య : 8105

రాముని నా మునియని యనవా? సాయిరాముని నా మునియని యనవా?
ఇద్దరూ నాకు రెండు నయనములే ఒక నయనం నాటిది, మరోనయనం నేటిది
రెండు నయనములు నా పయనమునకు మార్గదర్శకాలే, మారని కారణాలే
నయనం శయనం పయనంగామారి పవనంగా వీచి పావనంగా మారిపోయెను.

క్రమ సంఖ్య : 294 ధారావాహిక సంఖ్య : 8106

*ఆధ్యాత్మికానికి ఆచ్ఛాదన అమర్చిన ఆర్యుడు, సూర్యుడు సాయి
ఆధ్యాత్మికానికి అవగుంఠనం వేసి శిరచ్ఛేదం చేయాలనుకొనేవారికే అయినది శిరచ్ఛేదం
ఆధ్యాత్మికం అవధులమేరకు పరిధులు దాటించారు పర్తిలో పుట్టపర్తిలోఆధ్యాత్మికానికి
అర్ణవంలా ఆవలిఅంచులేకుండా అవతరింపచేశారు భగవాన్‌సత్యసాయి.

క్రమ సంఖ్య : 295 ధారావాహిక సంఖ్య : 8107

శేషజీవితం విశేషజీవితంగా సాయి సమక్షంలో
ప్రశాంతి నిలయంలో ప్రశాంతంగా పరిసమాప్తి చెందించాలని
ప్రగాఢ కాంక్ష పరవళ్లు త్రొక్కుతుండగా ప్రక్కనేగల పర్తికి పయనం కమ్మని
నయనం ఇన్నాళ్లు మూసుకుపోయిఉన్నా కనీసం నేడైనా అది తెరచుకొన్నందుకు
సంతోషంగా భావిస్తున్నా బాబా!

క్రమ సంఖ్య : 296 ధారావాహిక సంఖ్య : 8108

* శాతంలో ఎంతెంత శాతం అన్నది ఆ శాతంలో అది ఎంతైనా శాత భాగంగానే భావిస్తాం
శాతం నూరుశాతం సాధిస్తే అది శాతంకాదు పరిపూర్ణతకు ఔతుంది చిహ్నం
శాతం శతశాతం ఆధ్యాత్మికంలో శాంతంగా సాధించారు సాయి
శాతంలో ఏ శాతమైనా సాధించయత్నించిన వారికన్నా అందున పరిపూర్ణత సాధించిన
సాయిజన్మ అయినది ధన్యం సార్థకం.

క్రమ సంఖ్య : 297 ధారావాహిక సంఖ్య : 8109

వ్యూ, ఇంటర్వ్యూలో, రివ్యూ, ప్రీవ్యూగా గాక సాయి ఇంటర్వ్యూ
అది ఆత్మీయతకు ప్రతీకగా ప్రతిఅణువు స్ఫురించే, శాసించే ప్రత్యేక
అభిమాన స్వాభిమానంగా
సాయి ఇంటర్వ్యూలో ఆయన వ్యూస్, న్యూస్ అవి పరిపక్వతకు పరాకాష్ఠగా
సాయి సృష్టించి అందించే పసిడి ఆభరణాలు పవనంలోని విబూదులు అవి
నభూతో నభవిష్యతి.

క్రమ సంఖ్య : 298 ధారావాహిక సంఖ్య : 8110

రాళ్లు అటనట వెలసిన రాళ్లు దూరాన్నుండి చూసేవారికి
రాళ్లా! తపస్సుచేయ ఉద్యుక్తులై పద్మాసనంలో ఉపవిష్ణులైన
మునులా అనే సందియం పొడచూపేలా పొడగడతారు
ప్రశాంతినిలయంలో పడతులు సాయి దర్శనాపేక్షతో ఆసీనులై ఉండటం.





క్రమ సంఖ్య : 299 ధారావాహిక సంఖ్య : 8111

దిన దినం రోజు రోజుకు రాజుకొంటూనేఉంది భక్తుల్లో భక్తి సాయిఎడ
తరగక భక్తి భక్తుల సంఖ్య అది దినదిన ప్రవర్ధమానంగా పెరుగుతూనే ఉంది
అందుక్కారణం ఆయనలో స్వార్థం లేనిచోట అది తప్పదు
సాయిప్రేమ ప్రేమకు ప్రతిరూపం ప్రేమ ప్రేరణలకు నిజరూపం.

క్రమ సంఖ్య : 300 ధారావాహిక సంఖ్య : 8112

* అది ప్రశాంతినిలయమే కాదు, ఆనందనిలయం
ఆత్మానంద నిలయం, పరమాత్మానందనిలయం
ఇది పవిత్రతతలకు పరాకాష్ఠచెందిన నిలయం
ఈశ్వరనిలయం బ్రహ్మవిష్ణువుల పార్వతి సరస్వతి లక్ష్మిలకు లక్షణమైన నిలయం
ఉర్విలో ఉన్న ప్రశాంతినిలయం ఎన్నడూ ఎక్కడ చూడని నిలయం
ఊర్ధ్వలోకాల్లోను కానని కాంచన నిలయం కమనీయ, రమణీయ నిలయం.

క్రమ సంఖ్య : 301 ధారావాహిక సంఖ్య : 8113

* ప్రశాంతతకే పర్యాయపదం ప్రశాంతినిలయం
ప్రతి పర్యాయం ప్రశాంతత పెరుగుతూ పెరుగులా చిక్కబడుతూనే ఉంది
ప్రకృతికి వికృతి కాదేమోకాని ప్రశాంతినిలయం అశాంతినిలయంగా మారదెన్నడు
ప్రజకు అప్రమత్తత కావాలన్న తప్పక ప్రశాంతినిలయంకు నిలయ విద్వాంసుడవుకమ్ము
ప్రపంచంలో ఆ నిలయం అష్టమ వింత వింతలకెల్ల వింత
ప్రశ్నలూ జవాబులు ఆ జవాబుదారీతనం అన్ని సాయియే చూచుకొనే నిలయం
ప్రశాంతినిలయం
ప్రశాంతతకు పవిత్రతకు ప్రేమలకు మమతలకు వారధి ప్రశాంతినిలయం
ప్రచ్ఛన్నంగాను, పరోక్షంగాను ప్రశాంతినిలయ సారధి సత్యసాయియే.

క్రమ సంఖ్య : 302 ధారావాహిక సంఖ్య : 8114

* గదిలో గుదిబండ భార్య, మదిలో మత్ కావ్యనాయకుడు సాయి కదలనంటున్నారు
హృదికి అనగ గుండెకు కవాటములు రెండు ఆది నుండి ఆలి
మధ్యలో సాయి వచ్చి చేరారు ముందొచ్చిన చెవులకన్న కొమ్ములువాడి రీతిగా
తుది వరకు ఆలి ఉన్నా లేకున్నా సాయి జీవితాంతం ఆ నితాంతం అందున సొంతం
సాయియే ఉండాలి.

క్రమ సంఖ్య : 303 ధారావాహిక సంఖ్య : 8115

ఎందరో పెద్దలు ఎంతెంత దవ్వులనుండియో ఎన్నో విధాల ఆశిస్తూ యాచిస్తు
కించిత్ బడలికనైనా లెక్కించక ఒకించుక రాబడిని సైతం త్యాగం చేసి
ఆ త్యాగంలో పరిత్యాగంలో పరవశించిపోతూ పర్తికి వచ్చి పరమానందంతో
ఆ పరమాత్మ సాయి ఆశీస్సులుపొంది సంతృప్తిగా వెనుతిరిగి పోతుంటారు.

క్రమ సంఖ్య : 304 ధారావాహిక సంఖ్య : 8116

పర్తిప్రభువులు పరోక్షంలో పాటకు పల్లవి పరిగ్రహిస్తే ఉల్లము ఝుల్లని మెల్లంగ
అది అందుకొని ఆ పాటకు తక్కిన చరణాలు సాయిచరణాలు ఆశ్రయించిన
నాకు కష్టంకాదు కడకది నాలుగు పంక్తుల నుండి నూరు పంక్తులు సైతం
పూరించి పూర్తికావిస్తోంది నా కలం కలకలం రేపంగ కలకాలం.

క్రమ సంఖ్య : 305 ధారావాహిక సంఖ్య : 8117

*సాయి నేత్రాలు ఆధ్యాత్మిక గవాక్షాలకు సూత్రాలు మోక్షాలకు రహదారులు
సాయి కర్ణములు వేదాంత వినికిడులకు ఒరవడులు బడిబాలురకు
సాయి నాశిక ప్రణవ శ్వాసా సూచిక వాస్తవ వాసనలు పసిగట్టే పసిడి పావన నాశికది.
సాయి జిహ్వ, పెదాలు, పన్నులు అన్ని అన్నిరంగాల్లో ఆరితేరిన ఆధ్యాత్మిక పెన్నిధులు.
సాయి కరములు వరములిడుటలో సిద్ధహస్తాలు అవి ప్రశస్తాలు పరిచయస్థులకు
సాయి ఉదరం చదరం అది ఆధ్యాత్మిక చదరంగం ఆడి ఆడించే పాడించే పావన ఉదరం
సాయి నాభి లోభికాదు ప్రలోభికాదు పరమపావన శోభిల్లే శుభప్రదం.
సాయి వక్షస్థలం లక్షమంది భక్తులకు అంకములా! పర్యంకములా! సర్వ పర్యాయాలు సమకూర్చే శయనం సాయి నవనాయనం.

క్రమ సంఖ్య : 306 ధారావాహిక సంఖ్య : 8118

*పర్తిప్రభు ఏ పత్నికి పతికాడు ప్రకృతికే పతి
పర్తినాధుడు మందస్మిత వదనుడేకాక ప్రఫుల్లవదనుడు కూడ
పర్తిపతికి పర్యాయం కాగల పతిలేడు ఒక్క ఖగపతి తప్ప
పర్తిదేవుడు ప్రాపంచిక విషయలోలుడు కాడు ఆధ్యాత్మిక వాయిద్య వైదికలోలుడు.





క్రమ సంఖ్య : 307 ధారావాహిక సంఖ్య : 8119

ప్రతిపరి పర్తి పుట్టపర్తి వెళ్లడమంటే
స్వామికార్యం, స్వకార్యం రెండూ సాధించటానికే కాని
పూర్తిగా స్వామిపై భక్తియేగాక భుక్తి అందు ఇమిడియున్నదని
మా నిర్మాణ సంస్థ స్వామి తాలూకు భవనాలు నిర్మించటంతో సహా
నాలుగైదేడులనాడు స్వామిపై భక్తి ఒకవంతు స్వభుక్తి రెండొంతులుగా ఉండేది
కాని ఇపుడది తారుమారై స్వకార్యం ఒకవంతు, స్వామికార్యం మూడొంతులుగా మారింది
రాబోవు కాలంలో శతశాతం శాంతంగా ప్రశాంతంగా ప్రశాంతినిలయానికే అంకితం కావాలని
ఆ కోర్కె ప్రశాంతినిలయప్రభువే పరిష్కరించి పరిగ్రహించాలని ఆకాంక్షిస్తున్నా!

క్రమ సంఖ్య : 308 ధారావాహిక సంఖ్య : 8120

పర్తి ప్రశాంతినిలయంలో ప్రాతఃకాలమే మేల్కొలిపే మేలిమి కారకులెవరు?
కునుకులేకుండా ఏ రుసుము ఆశించకుండా కాకములు ఆ కాకములకు ఏకమొత్తంగా నమోవాకాలు తెలుపుటయూ నా విధి
నేను ఆదమరచి నిదురపోకుండా రేయంతా సాయిసాహిత్య సాగుచేసేటి నను
కాకములే శోకములా శ్లోకములా కావు కావు అంటూ కావు అవి శోకములు "కా"భాషగా కాకి భాషలో అవి శ్లోకములే
ఆ వాయసములు వాయనంగా వాయువ్యదిశనుండి ప్రాతఃకాల మేలుకొలుపు గీతములు
గీతించి స్వాగతించనిఎడ సాయిదర్శనంను సకాలములో అందుకోలేనని అందుకే వాటికిన్నీ
సాయి సేవలో ఎందరో ఎన్నో రాష్ట్రముల నుండి అర్ధమాసము ఇటగడిపే సాయిసేవా కార్యకర్తల కన్నా
కాకములు సైతం మిన్నయని మన్ను మిన్ను మధ్యనే వాటి ఆవాసం వాటికి అక్కరలేదు ఏ విధ భోజన, గృహ వసతులు అందుకే వాటికిన్ని నమస్కరిస్తా.

క్రమ సంఖ్య : 309 ధారావాహిక సంఖ్య : 8121

అక్టోబరు తొమ్మిదినుండి భగవాన్ సత్యసాయి నారాయణసేవ చేస్తున్నారని,
చేయిస్తున్నారని విని
నేనొకింత ఆశ్చర్యపోయాను, సాయి నారాయణుడేకదా మరివారు నారాయణసేవ
చేయుట ఏల
కాదు కాదు అది దరిద్ర నారాయణుల సేవ ఆ సేవనమే సాయికి అమిత ఇష్టం
అందుకు ప్రణాళికలు, పదార్థాలు సిద్ధం చేయుటలో సాయి సిద్ధహస్తులుకదా
ఇది యదార్థం.

క్రమ సంఖ్య : 310 ధారావాహిక సంఖ్య : 8122

సాయికి దగ్గరగాయున్నా! బిగ్గరగా అరచినా! అరచి గీపెట్టినా!
వెరశి ఎన్ని చేసినాకాని సాయి పలుకరించరు, పరవశించరు
ఆ పరిధులే వేరు అది ఆత్మలో ఆ పరమాత్మని బంధించు
అపై ఆయనే నాకు బందీ ఔతారు ఆ బందిఖానాకు ఏడు
చువ్వలక్కరలేదు అవి అక్కరకురావు.

క్రమ సంఖ్య : 311 ధారావాహిక సఖ్య : 8123

శివ, సాంబ, శంభో, ఈశ్వరా, మహేశ్వరా
సతీపతి, గిరిజాపతి, హైమావతీ పతి గౌరీపతి
ఈలా ఈలా ఎన్నో నామములతో అలరారే ఆదిదేవుడు
శ్రీశ్రీశ్రీ భగవాన్ సత్యసాయి సాయీశుడు
శ్రీ సాయిరాముడు, సాయికృష్ణ, సాయి నారాయణ
ఈశ్వరమ్మ తనయ ఆదిగా గల నామములు కాని ఎవరికి
ఏ ప్రమదకు కావు పతివి
కాని ఎందరి భక్తులకో పతివి, శ్రీపతివి, హృదయపతివి
ఉదయమయ్యేసరికి స్మరించే విస్మరించలేని పతివి.





క్రమ సంఖ్య : 312 ధారావాహిక సంఖ్య : 8124

నా ముదిమి రూపం ముద్రింపబడిపోయినట్టున్నది
సాయి మదిలో ఆ మదిగదిలో హృదిలో పదిలంగా
లేకున్న అన్ని వేలమందిలో ఎంత దవ్వులనున్నా
పలకమారని పలకరింపుగా "రాజా ఎప్పడొచ్చావని"
పలకరిస్తారు దానితో నే పులకరించిపోతా.

క్రమ సంఖ్య : 313 ధారావాహిక సంఖ్య : 8125

సన్నుతిచేతు నిను సన్న సన్నగా చిన్న చిన్నగానైనా కదలిరావయా!
పర్తి వీడి ఈశా! పర్తీశా! మన్ననచేయగ మన్నింపవయా! నా ఈ విన్నపం
నా గుండె గుడిలో కొలుచుకొనుటకు కొలువుదీర నా కోరికదీర ధీరగుణ సాయీశా!
పర్తిపరమేశా! పరమఈశా! సాయిరామేశా! సర్వసర్వే ఈశా! ఆకాశవాసా!

క్రమ సంఖ్య : 314 ధారావాహిక సంఖ్య : 8126

మత్స్యమాంసములు, మధిర, మగువ మకుటములు సకుటుంబముగా విడచిపుచ్చాను
పుచ్చిపోయిన ఆ కోరికలను పచ్చికుండను విడచినట్టు విడచి పుచ్చాను విధిగా వాటికి
విడాకులిచ్చాను
కింకర్తవ్యం నాకు సాయీ అది నీవే నిర్ణయించి నన్నొక సరైన బాటకుబంపు బాబా
నిన్ను సేవించనా! సాయములు సేయు సాహస్రక్రియలకు నాచేయూతను ఇమ్మన్నా
నీవే నను ఆదేశించినా అదే శిరసావహిస్తా సత్యసాయీ!

క్రమ సంఖ్య : 315 ధారావాహిక సంఖ్య : 8127

మేఘాలు వస్తాయి, పోతాయి వర్షం కురిస్తే హర్షం, కురవకపోతే కరువుకోరల్లో చిక్కాలి
జనం
మ్రానులు పూస్తాయి, పూయకపోతాయి, కాయలు కాయవచ్చు, కాయకపోనూవచ్చు
దంపతులకు పిల్లకాయలు కలుగవచ్చు, కలుగకపోనూవచ్చు
కాని సాయి సాయములకు ఢోకాలేదు సాయిరామంగా నిర్విరామంగా నిరంతరం
తప్పక సాగుతూనే ఉంటాయి.

క్రమ సంఖ్య : 316 ధారావాహిక సంఖ్య : 8128

నా రోమ రోమం రామనామాన్నే రచిస్తాయి, వచిస్తాయి
సాయిరామం ఉచ్ఛరించగానే మనమున తలవగానే రోమాంచలమౌతుంది
శ్రీరామం శ్రీసాయిరామం శ్రీసత్యసాయిరామం కలిస్తే అనిపిలిస్తే
నా తనువంతా తడచిపోయి తరించిపోతాను.

క్రమ సంఖ్య : 317 ధారావాహిక సంఖ్య : 8129

*మల్లగుల్లాలేల మల్లయ్యా అంటే వెల్లవయ్యా గొల్లయ్యా అన్నాట్ట వెనుకటికో
వెర్రి వెంగళప్ప
చల్లకొచ్చి ముంతదాచటమేమిటి? చల్లయ్యా చెల్లయ్యా నీ బాకీ చెల్లుబాటు గిట్టుబాటు
ఉన్నా లేకున్నా!
అల్లదిగో ద్వారక ద్వాపరాన గుడి గోపురాన ఆలమందలవిగో ఆవుల ఎద్దుల గిత్తల
గుత్తబేరాలతో కాపురాలతో
వల్లమాలిన అభిమానం సాయిపై పెంచుకొని అదిగో ద్వారక బదులు, బదులుపలికే
పర్తి అదిగో, పర్తి ప్రశాంతినిలయమదిగో అంటున్నారు నేడు జనం.

క్రమ సంఖ్య : 318 ధారావాహిక సంఖ్య : 8130

దరమైనది, అందమైనది, అద్భుతమైనది మన కాశ్మీరు
నేడు కాశ్మీరు కాష్మోరాగా మారిందా అనిపిస్తోంది
అనిపించటమేమిటి ఇది అర్థయదార్థం
అందుకే అంటున్నా ప్రశాంతంగా జీవించాలంటే
పర్తి పుట్టపర్తిలోని ప్రశాంతినిలయంలో ప్రవేశించు
ఆపై సాయినాధుని దర్శించుకో ఆపై ఆ ప్రశాంతతను ప్రశాంతంగా అనుభవించు.

క్రమ సంఖ్య : 319 ధారావాహిక సంఖ్య : 8131

*ˇర్తిపాలకుడను కాను, గోపాలకుడను కాను కానీ భూపాలుడను
పర్తినాధునికి అనువర్తిపాలకుడను
పర్తికీ ఆ కీర్తికీ కార్తికేయుడను
పర్తికి పర్తిప్రభువు ఆజ్ఞావర్తనీయుడను.





క్రమ సంఖ్య : 320 ధారావాహిక సంఖ్య : 8132

*ఆ సాయిది అత్యద్భుత ఆధ్యాత్మిక అపురూప ఆలాపన
అది నచ్చనివారు అది మెచ్చనివారు చేసేది ప్రేలాపన
ఆ ఆ ఆలాపనను ఆలపించేవారు సాక్షాత్ భగవాన్ సాయి గాన
అది ఆయురారోగ్య ఐశ్వర్యాలకు అభ్యుదయ ఆత్మీయతకు ప్రతీకగాన.

క్రమ సంఖ్య : 321 ధారావాహిక సంఖ్య : 8133

సాయిది ఏ దశ? ఎందుకు అబ్బినదాదశ? ఆ దశ దిశ ఎటు?
ఆ దశకు దిశా నిర్దేశం చేసేదెవరు? ఎన్నడు అది ఈ మహాదశగా మారినది?
ఆ దశ ఏకదశా? ఏకాదశా? ద్విదశా? ద్వాదశా? త్రిదశా? త్రయోదశా? చతుర్విధ
చతుర్దశా?
పంచ భూతములు సహకరించే పంచమ దశా? షట్భుజముల షష్ఠమ దశా?
సప్తవర్ణముల ఇంద్రధనుస్సులా మెరిసే దశా?
అష్ట ఐశ్వర్యముల అష్టదశా? నవగ్రహాల నవదశా? ఏ దశ?
లేక దశావతారముల దశగల దశదశా? శతదశా? సహస్రదశా?
అన్ని దశలుమీరి దశలకే దశను ఈగల దశరథపుత్ర రామ సాయీరామా
శతసహస్రదశ నీదయా!

క్రమ సంఖ్య : 322 ధారావాహిక సంఖ్య : 8134

*అరక పట్టి, మెరకదున్నితేకాని పంట ఉరకలువేయదు,
పండదు అపై మన కడుపు నిండదు
ఆధ్యాత్మికమనే అరకతో మొద్దుబారిపోయిన మెదడనే
మెరకను దున్నుతున్నవాడు మన సాయి
ఆత్మీయతనే జలము ఆ పొలముకు పారించి సారించి
ఆపై ఆ నీరుతో నారుపెంచి, నాటువేసి వైదికమనే వరి పెంచి
ఆ విరించి వివరించి కుసుమించి కునుకుదీస్తున్న
ఆధ్యాత్మికాన్ని తట్టిలేపి మనందరి కళ్లు తెరిపిస్తున్న సాయికి సాష్టాంగం.

క్రమ సంఖ్య : 323 ధారావాహిక సంఖ్య : 8135

* అలరించేది, ఆలపించేది, ఆలకించేది ఆ సాయిసుధా మాధురిని సాయి
అలలలా అలా అలా అలరించి లలనలా లాలించి పాలించే పావనమూర్తి సాయి
అలకలేదు, అలుపు సొలుపులేదు, మలుపులేదు ఆధ్యాత్మికంగా పిలిచేదే సాయి
అలవాటు ప్రకారంగా గాక అవుసరంగా ఆధ్యాత్మికాన్ని సాగిస్తున్నారు సాయి.

క్రమ సంఖ్య : 324 ధారావాహిక సంఖ్య : 8136

*వేంకటేశా! ఈశా! పరమేశా! శ్రీనివాసా! తిరుమలేశా!
వేంకటపతిగా పరపతిగా సురపతిగా నరనారాయణపతిగా
వేంచేసియున్నావు సప్తగిరులలో దేవేరి లిర్వురితో వేసారి
వేసారినా ప్రతిసారి భక్తులకు దర్శనమీయుటలో వెనుకడుగులేని
వేంకటేశునిలా సాయిన్నీ సతతం ఇస్తున్నారు దర్శనం ప్రదర్శనంగా గాక.

క్రమ సంఖ్య : 325 ధారావాహిక సంఖ్య : 8137

* ఆహోజహో అహోరాత్రాలు ఆధ్యాత్మిక సూత్రాలు సూత్రప్రాయంగా గాక
ఆధ్యాత్మిక గాత్రాలుగా సాగించే సాయి సాహిత్యానికి నిత్య వ్రతాలుగాసాగే పాత్రలతో
ఆ ఆధ్యాత్మికం పాత్రోచితంగా ఉచితంగా ఉచితానుచిత వివేకంతో
ఆధ్యాత్మికాన్ని ఔపోసనంపడుతున్న పర్తినాధులకు ప్రణామం
ఆధ్యాత్మిక సాహిత్యసాధనలో నిత్యనూతనంగా సత్య సహితంగా
ఆధ్యాత్మిక అలలు కలలు కల్లలుగా గాక ఉవ్వెత్తున ఎగసిపడుటకు దోహదం దౌత్యం సాగిస్తూ
ఆధ్యాత్మిక అర్ణవం సరికొత్త ఒరవడులతో సృష్టిస్తూ సాగే సాయిబ్రహ్మ
ఆ అవకాశంలో లేశమంత అవకాశం సాయిసుధా మాధురి పేర ప్రేరణ
కలిగించినందుకు వారికి నా ధన్యవాదాలు.

క్రమ సంఖ్య : 326 ధారావాహిక సంఖ్య : 8138

* ఆధ్యాత్మిక అర్ణవంలో నడిచే నావకు నావికునిగా
ఆధ్యాత్మిక నాయకత్వానికి ప్రతినిధివై అందుకు నాయకుడవై
ఆధ్యాత్మికాన్ని అవనిలో ఆకాశమంత ఎత్తుకు పెంచిన ఏకైకవీరుడు సాయి
ఆధ్యాత్మికాన్ని ఆధ్యాత్మికంగానే కాని వ్యాపారాత్మకంగా గాక సాగించేవాడు సత్యసాయి.





క్రమ సంఖ్య : 327 ధారావాహిక సంఖ్య : 8139

సాయిరామ్ సత్యసాయిరామ్ కాదు సాయి నామధేయం నేడు
నేడది సాయములరామ్ సత్యసాయి సాయముల రామ్ అన్న
ఉచితం, ఉచితంగా అన్నా అనగా విద్యా, వైద్యం, జలం, గృహం
ఈనాడు నారాయణసేవ అది దరిద్రనారాయణుల సేవతో సేవింపబడుతూ
సాయములరామగా సత్యసాయములరామగా ప్రసిద్ధి పొందారు పర్తినాధులు
అందుకే అందరూ ఆ పేరుకే ఓటేస్తారని ఆశిస్తూ ఆకాంక్షిస్తున్నా!

క్రమ సంఖ్య : 328 ధారావాహిక సంఖ్య : 8140

ఉదయం కాగానే లేవగానే వాయనంమెక్కి వాహనమెక్కుతున్నాం మనం
పనులు చేసుకొని తిరిగి తిరిగి మధ్యాహ్నం, సాయంకాలం
ముమ్మారులు మెక్కుతున్నాం మక్కువగా ఎక్కువగా ఎంతో ఎంతెంతో ఎక్కువగా
కాని సాయి వాయనం గాక వాయువే భుజిస్తారు ఆహారం అతికొద్దిగా నాలుగేళ్ళ బాలుడు తినేంత
స్వల్ప అల్పాహారమే కాని భుజించరు, భజించుటే ఆయనకు ఆహారం అదే ఆయన విహారం
భక్తుల బ్రోచుటే వారిని కాచుటే ప్రపంచాన్ని ఆదరించుట అలరించుట ఆయన నిత్య కార్యక్రమం.

క్రమ సంఖ్య : 329 ధారావాహిక సంఖ్య : 8141

మేలుకో, ఏలుకో నన్నేలుకో కొలువున్నావు నీవు పర్తి కోవెలలో కాని
నా గుండె గుడిలోకివచ్చి నివాసం ఏర్పరచుకో నీ ఆవాసం అదే చేసుకో వేడుతున్నా
నీకు ఆహారంగా హారంగా పూలహారంగా పదాలను గ్రుచ్చి గ్రుచ్చి నీకు గళహారంగా
నిత్యం సత్యంగా పంక్తులు పంక్తులుగా అవి వేనవేలుగా అర్పించ నన్నేలుకో సాయీ!

క్రమ సంఖ్య : 330 ధారావాహిక సంఖ్య : 8142

శ్రీ సాయిసుధా మాధురిలోని సుధ అది రాగసుధ అనురాగ సుధగా
అవధులులేని సుధ ఆప్యాయతల సుధగా ఆత్మీయతల సుధగా
ఆధ్యాత్మిక సుధగా వసుధలో వన్నెకెక్కగల సుధగా
సుమధుర సుధగా సుందర సుధగా వ్యధలుబాపే సుధగా పేరొందగలదని ఆశిస్తున్నా!

క్రమ సంఖ్య : 331 ధారావాహిక సంఖ్య : 8143

*తామరకొలనులో కోటానుకోట్ల నీటిబిందువులు బందీలుగా ఉంటాయి
తామరాకుపై నీటిబిందువులా ఆ బిందువుకు బందువు బింబముగా బాబా ఉంటారు
తామర తంపరగా స్వాములు, బాబాలు వెలుస్తున్న ఈ రోజుల్లో
తామరాకులమద్య పద్మం, ఆ పద్మంలోని పుప్పొడి, అ పుప్పొడిపై వ్రాలే తుమ్మెద సాయి.

క్రమ సంఖ్య : 332 ధారావాహిక సంఖ్య : 8144

*తిరుగులేని దైవాలు తిరుమలేశుడు, పర్తీశుడు ఆంధ్రులకు, అవనికిన్నీ
తిరుమలేశుడు ఏడుకొండలపై వెలసియున్న వేంకటేశుడు
తిరుపతికి పతి శ్రీపతి శ్రీనివాసుడు జన హృదయ నివాసుడు
తిరుకేశముల ఈశుడు పర్తి ప్రశాంతినిలయ ప్రదేశుడు, ప్రపంచ ప్రజకు నడయాడే నేటి దేవుడు సాయి.

క్రమ సంఖ్య : 333 ధారావాహిక సంఖ్య : 8145

ధర్మం దద్దరిల్లే వర్ధిల్లే ఇల్లే సాయిఇల్లు అది లోకోత్తర లోగిలి ఆ వాకిలి
న్యాయం న్యాయంగా నడయాడే నట్టిల్లు, పుట్టిల్లు ప్రశాంతినిలయం
మమతలకు మహారాజయోగం కల్పించిన కల్పతరువు, కామధేనువు సాయి సౌధం
మహిమలకు మానవత్వానికి మకుటాయమాన దేవాలయం దేదీప్యమణిదీపం, పర్తిదేశం
ఆధ్యాత్మికానికి ఆలవాలం అనిలపు ప్రచండం పుట్టపర్తి పండిన ఫలవృక్షం
ఆప్యాయతలు ఆదరణలు అవతరణం పర్తి ఉషోదయ కిరణం.

క్రమ సంఖ్య : 334 ధారావాహిక సంఖ్య : 8146

*వాలికి వాలమే నికరమైన కరవాలము
వాల్మీకికి వసరైన కలంలాటి గంటమే కరవాలము
వాసుకికి కుబుసమే కుసుమించే కుసుమమైన కరవాలము
వాయసమునకు ముక్కు ముక్కలు చేయగల కరవాలము
వామనునిలాటి సాయి అవతారానికి సాయములే కరవాలము
వాత్సల్య మమకార ప్రేమలే సత్యసాయికి నిత్య సత్య కరవాలము.





క్రమ సంఖ్య : 335 ధారావాహిక సంఖ్య : 8147

* మహిళలకు మహిమలకన్నా మమతలే ఎక్కువ
మహిలో మహనీయుడు సాయికి మహిమలు, మమతలు రెండూ ఎక్కువే
మహిషాసుర మర్ధనిలా సాయి నాస్తికాన్ని మర్ధిస్తున్నారు అదే సమర్ధిస్తున్నారు
మహిషిలా మనిషి పని చేయలేడు కాని అంతకు మించి సాయి సేవా కార్యకర్తలు శ్రమిస్తుండటం అది విశేషం.

క్రమ సంఖ్య : 336 ధారావాహిక సంఖ్య : 8148

* ధ్వజమెత్తారు ఆధ్యాత్మికధ్వజమెత్తి దిగ్విజయంగా విజయం సాధిస్తున్నారు సాయి
ధ్వజస్తంభం దేవళంకు మూలస్తంభంలా సాయి ఆధ్యాత్మిక ఆలయానికి ధ్వజస్తంభం
ద్వంద్వార్ధాలు లేవు సాయి సాగించే ఆధ్యాత్మికానిది ఒకటే ధ్యేయం
ద్వంద్వం నీతి రీతి లేదు ఆ ఖ్యాతి సాయికి లేదు మరిరాదు సాయి మంచితనం మంచిముత్యంలాటిది.

క్రమ సంఖ్య : 337 ధారావాహిక సంఖ్య : 8149

సాయి మృత్యుంజయుడు, మృత్తికాశయనుడు
సాయి స్వచ్ఛంద మరణం ఎరిగినవాడు
సాయి స్వాగతించేది అందరు ఆధ్యాత్మికంతో అలరారాలని
సాయిది అవనియంతా సుఖశాంతులతో తులతూగాలనే అభిలాష.

క్రమ సంఖ్య : 338 ధారావాహిక సంఖ్య : 8150

సాయి రక్తం నా రక్తం సంయుక్తంకాకున్నా రిక్తం మాత్రంకాదు
అది సాహిత్య భుక్తం భక్తియుక్తం మా సంయుక్తం అది నా శక్తికిమించిన ప్రాప్తం
నయనాలు వేరైనా నానా నాయనాలు సాయియే ఆ వయనాలు వద్దు
అ వాయనాలే నాకు ముద్దు అదే నాకుసుద్దు ఆ సుద్దు సద్దుచేయని పద్దు.

క్రమ సంఖ్య : 339 ధారావాహిక సంఖ్య : 8151

నాకు మనసైన మన సాయికి హారతులు, మంగళహారతులు
సుమంగళులు సుదీర్ఘంగా, సుమధుర భక్తిశ్రద్ధలతో ఇడుటే
ఇట సంప్రదాయంగా సాగాలని మగవారలు గాక మగువలే అది జరపాలని
అనిపించింది
ఇది నాకు ఎందుకనిపించిందో నాకే తెలీదు అనిపించినవన్నీ వినిపించటమే
అవి లిఖించటమే తెలుసు నా కలానికి.

క్రమ సంఖ్య : 340 ధారావాహిక సంఖ్య : 8152

అది అల్లంత దూరానఉన్న ఆ అల్లనేరేడు నల్లగా
నల్లనివాడు కృష్ణుని మేనిఛాయను మించి ఉన్న
ఆ అల్లనేరేడును నిజంచెప్పాలంటే నల్లనేరేడనటం న్యాయం
ఆలానే సాయి కురులను కురుచ కురులుగాగాక వరములుకురుసే మేఘాలన్న
సరికాదా!

క్రమ సంఖ్య : 341 ధారావాహిక సంఖ్య : 8153

పర్తి ప్రభువులకు పతకాలక్కరలేదు
పథకములు పరిపూర్ణం పూర్తిచేయుటే వారి ధ్యేయం
పతాక శీర్షికలువద్దు, అవికాదు ముద్దు, ముముక్షమే ముద్దు
పతాకం సాయిది ప్రేమపతాకం మహిమ మమతల పతాకం.

క్రమ సంఖ్య : 342 ధారావాహిక సంఖ్య : 8154

కన్నులు కారుస్తున్నాయ్ కన్నీరు, పన్నులు ప్రవహింప చేస్తున్నాయ్ పన్నీరు
కన్నులు కన్నీరు కార్చటం వింతకాదు మరి పన్నులు పన్నీరు కార్చుటే వింత కాదా!
ఆ వింతను విప్పగోరుతున్నా పన్నులు పటుత్వంగాఉంటే
పటుత్వమైన పదాలు పర్తినాథులు ప్రవచిస్తారు ప్రవహింపచేస్తారు
ఆధ్యాత్మికపదాలు పన్నీరులా చల్లగా సువాసనగా ఉంటాయని నా భావం
కన్నులుకార్చే కన్నీరు అవి ఆనందభాష్పాలు అవి పుత్తడి పుష్పాలుగా
పర్తినాథులు నాకు ప్రసాదించేది నాతో ప్రవర్తించేది
ఆ తీరు తారుమారు కాదెన్నడూ అది పన్నీటి సెలయేరు అది పావన పర్తి ఊరు.





క్రమ సంఖ్య : 343 ధారావాహిక సంఖ్య : 8155

దృశ్యాలు కమనీయం ఆ దృశ్యాలు అదృశ్యాలుకాకుండా కాపాడటమే నా విధి
అది విధియననా? నా నిధియననా? అదే నాకు పెన్నిధి అననా?
సాయి సన్నిధి సర్వనిధుల సంగమం ఆ సర్వేశ్వర సమక్షం
అది ఆధ్యాత్మికప్రాంగణం, వైదిక వేదిక ప్రణవ ప్రదేశం పర్తి ప్రశాంతినిలయం.

క్రమ సంఖ్య : 344 ధారావాహిక సంఖ్య : 8156

* అది సాయి దివ్య ముఖారవిందం ఆధ్యాత్మిక అరవిరిసిన అరవిందం
అది భక్తులు తుమ్మెదలై తమలో తాము గ్రోలే మకరందం
అది వారివారి డెందములలో ఆనందపడే పవిత్ర సన్నివేశం
అది అద్భుత బుద్బుదంకాని మహత్తర మహోదయ మహావకాశం.

క్రమ సంఖ్య : 345 ధారావాహిక సంఖ్య : 8157

* కొందరి కార్యాలు, భావాలు అవి పోలిఉంటాయి శవం
మరి కొందరి కార్యాలు భావాలు అవి ఔతాయి శైశవం
కాని బాబాలాటి వారి భావాలు బంధుర బంధుత్వ సుందర వశం
సత్యసాయి బాబాకు బాల్యంలోనే మమతలు, మహిమలు, ప్రేమలు
అవి అయినవి ఆయన కైవశం.

క్రమ సంఖ్య : 346 ధారావాహిక సంఖ్య : 8158

* సాయిలా కొందరికి మంచి మంచి క్రియలు సలుపుట ఎంతో ఇష్టం
సాయిలా మరికొందరికి ఎందరికో దానధర్మాలు చేయుటే అది వారి అభీష్టం
సాయిలా అన్నీ అందరికి అవి విద్య, వైద్య, జల, గృహదానాలే వారికి ఉత్కృష్టం
సాయిలాగాక స్థాణువులా ఏమీ చేయనివారిది పాప భూయిష్టం.

క్రమ సంఖ్య : 347 ధారావాహిక సంఖ్య : 8159

నా హృదయం సాహిత్య సాదృశ్య క్షేత్రం ఆ క్షేత్రంకు క్షేత్రజ్ఞుడు సత్యసాయి
ఆ క్షేత్రంలో సాగు సాగుతోంది ఆ సాగుకు విత్తులు అక్షరాలు
పంట పదాలు పంక్తులు పద్యాలు శ్లోకాలు తండులు
ఆ పంట పండించే సాయికి సర్వాంగ సాష్టాంగ నమోవాకాలు.

క్రమ సంఖ్య : 348 ధారావాహిక సంఖ్య : 8160

నా మది, హృది కరములు వ్రేళ్లు కలసి ఏకమై ఏకబిగిని అక్షరాలు అల్లుతూ ఔతోందది
గంటం
కదలదు మెదలదు పైకి పైపైకి పలుకదు ఉలుకదు నా గళ కంఠం
మహిమలు, మమతలు మహితాత్మునికి నా హృదయమే నివసించే గ్రామకంఠం
పర్తినాధులు పరివర్తనం నను చేసినవేళ నేను అది వల్లించి అప్పగిస్తున్నా నీకే నీ పాఠం
పుట్టపర్తి దేవతలు నిత్యం కొలువుండే సత్యసాయి నిలవుండే మహత్తర మహిమలమఠం
వాత్సల్య మమకారాలు ఉపకారాలతో ఉపవిష్ణువై ఉన్న పర్తియే నాకు వైకుంఠం.

క్రమ సంఖ్య : 349 ధారావాహిక సంఖ్య : 8161

సాయిని నే సేవించేది ఏకవిధంకాదు. శోకవిధంకాదు, శ్లోకవిధమూకాదు అది
వేయి విధం
చేయి చేయి కలిపి సాయిచేయు సాయములకు ఉడతా భక్తిగా నా శక్తి మీర
అక్షయంగా అక్షరాలమాలలల్లి మానవత్వంగా మహనీయంగా సాయి గళమున
అలంకరింప
ఆయత్తమై సమాయత్తమై సాయిసుధా మాధురిని పద్దెనిమిది భాగాలుగా
రచించాలని నిర్ణయంచేసి ఆ విధంగా సాగుతున్నా!

క్రమ సంఖ్య : 350 ధారావాహిక సంఖ్య : 8162

ముఖ్యాంశాలు ముఖ్యంకాదు సఖ్యాంశాలు ముఖ్యం అంతకన్నాముఖ్యం సమాఖ్య
అంశాలు
మొసలి కన్నీరు ఉందేమో కాని ముసలికన్నీరు, పడుచుకన్నీరు అని ఉండదు
కన్నీరు కన్నీరే, పన్నీరు పన్నీరే, నదినీరు నదినీరే
సాయి సాయములు ఇతరులకు అనితర సాధ్యాలు అవి ముఖ్యాంశాలు సఖ్యాంశాలుగా
సమాఖ్య అంశాలు అవనిలో అవి అంతరించని అంశాలుగా అవతరించి తరించాయి.





క్రమ సంఖ్య : 351 ధారావాహిక సంఖ్య : 8163

సత్యం, ధర్మం, ప్రేమ, మమత, మహిమ
ఈ పంచగుణాలు గుణాత్మకంగా, సుగుణాత్మకంగా
సాయికి పంచప్రాణాలుగా ప్రపంచానికి తెలిసిన గుణాలు
మరి మానవత్వం ఆ తత్వం ఈ ఆరోగుణం ఆరోప్రాణంగా
అది అంతర్గతగుణం గణంగా వన్నెకెక్కినా లేకున్నా
సాయి నిశ్చయంగా నిబిడీకృతమై ఉన్న గుణం ఈ గుణం.

క్రమ సంఖ్య : 352 ధారావాహిక సంఖ్య : 8164

* వాగ్దేవికున్నది నాపై వారసత్వమా? వాత్సల్యమా?
వాస్తవంగా అది పుత్ర వాత్సల్యమా? మిత్ర వాత్సల్యమా?
వాయువ్యంతోపాటు అన్ని దిక్కులనుండి ఆమె వాత్సల్యం నాపై కురిపిస్తోంది
వానప్రస్థంలో ప్రవేశించిన నేటివరకు సాయిసుధా మాధురి రచనకు మరింత వాత్సల్యం
కనబరచి ఆదరిస్తోంది ఆ వాణి.

క్రమ సంఖ్య : 353 ధారావాహిక సంఖ్య : 8165

* సాయికి నేనిచ్చేది, ఆయన మెచ్చేది సాహిత్య సౌకుమార్యం
సాయికి అంతటి అవగాహన, నా రచనలపై ఉండటం అది ఆయన ఆంతర్యం
సాయిసాహిత్యానికి నేను కావాలనుకొంటున్నా ఆహార్యం
సాయిసాహిత్యం ద్వారా సాధించి పొందాలని ఉన్నది సాయి సహచర్యం.

క్రమ సంఖ్య : 354 ధారావాహిక సంఖ్య : 8166

సతతం సాయిని హృదయపూర్వకంగా వేడుటే వేడుక, వాడుక నాకు
సాయి యనగ తల్లి, తండ్రి, విష్ణువుయని అర్ధం చెపుతారు
పదాలు పద అర్ధాలు ఆ ప్రతిపదార్ధాలు అర్ధవంతాలుగా గోచరిస్తాయి పరికిస్తే
ఉదాహరణకు
రుక్మము అనగ బంగారం, రుక్మిణి అనగ బంగారమ్మ అని అర్ధం అనుకొంటా
అందుకే కాబోలు స్వామివారు అందరిని బంగారూ బంగారూ
అని సంభోదించటంలోని అంతరార్ధంకావచ్చు ఆ అర్ధం ఏమైనా సాయి మనసు
బంగారం, సాయి ఇచ్చేది బంగారం, సాయియే బంగారం.

క్రమ సంఖ్య : 355 ధారావాహిక సంఖ్య : 8167

నా మనసు సాయిని తిలకించంగానే పులకించి వేస్తుంది గంతులు తువ్వాయిలా
అది గెంతి గెంతి బంతియై, పూబంతియై, చామంతియై చిగురిస్తుంది
మర్కటంలా ఎగిరి ఎగిరి వృక్షాలు అందుకొని వాటి ఫలాలు అనగ పదఫలాలు
భుజిస్తుంది సాయిని భజిస్తుంది
చెంగు చెంగున రంగు రంగుల చుక్కల చుక్కల హరిణిలా సాయిచరణాలు
తాకుతుంది.

క్రమ సంఖ్య : 356 ధారావాహిక సంఖ్య : 8168

నేడు, రేపు పూర్వ రకాలుగా గాక అపూర్వ అద్వితీయంగా
సాగిస్తున్నారు సాయి ఆధ్యాత్మికాన్ని వైనంగా వైదికాన్ని వేదిక చేసుకొని
ప్రేమలు పంచుతూ మహిమలు, మమతలు పెంచుతూ వంచనను వంచుతూ
బాబాగా భారతావనికి నీవు చేస్తున్న సేవలు నిర్మమతలు ఏ నిర్వేదంలేక నిర్వివాదంగా
సాగిస్తున్నారు సత్యసాయి.

క్రమ సంఖ్య : 357 ధారావాహిక సంఖ్య : 8169

*సత్యసాయి పదాన్ని విడదీసి వడబోస్తే
సత్యం సాగిపోయి సాయి సరిగమలుగా సరిగానే సాగి విష్ణువై
సత్యం నిజమై అది నిత్యమై కృతకృత్యమైన వేళ
సత్యంకు ముసుగువేస్తే విసుగు రాదా! సాయి లేదని
సత్యం, సాయి అనే పదాలు మిధునం అవి జంటపక్షులు విడదీయరానివి కదా!
సత్యం సాయిలను సాయంపట్టాలికాని సగం సగం చేయటానికి ఆయన
అర్ధనారీశ్వరుడా!

క్రమ సంఖ్య : 358 ధారావాహిక సంఖ్య : 8170

*నాఎదనుండి గంగ పదగంగ పరువంగ ఉరకంగా
అది హిమగంగగ కురువంగ ఆ పదగంగ శ్రీఘ్రంగా
కావ్యగంగగా అవతారం ఎత్తంగ ఉత్తుంగ తరంగంగా
ఆ గంగ శ్రీ గంగగా సిరిగంగగా చిత్రగంగగా చిత్రావతి గంగగా సాగంగ
అందు మునగంగ సాయి సాక్షాత్కరిస్తారు మునిగంగగా.





క్రమ సంఖ్య : 359 ధారావాహిక సంఖ్య : 8171

*వ్యాకరణము తెలీని గేయకారుడను నేను, వాగ్గేయకారుడు సాయి
వ్యాసాలైనా కనీసం తెలియనివాడను నేను, వాగ్దేవి వారసుడు సాయి
వ్యాసభగవానునిలా సర్వజ్ఞుడు భగవాన్ సాయి
వ్యాసార్ధములో పెద్దను నేను, వ్యాసాలు అర్ధము చేసుకొనుటలో గొప్పవాడు సాయి
వ్యాకులములు కలవాడను నేను, అలనాడు గోకులమున జనించిన గోపాలుడు సాయి
వ్యాఘ్రమంతశ్రీఘ్రం సాయి సాయములు చేయుటలో అందున అందెవేసిన చేయి
సాయి.

క్రమ సంఖ్య : 360 ధారావాహిక సంఖ్య : 8172

*విఘ్నములకు విరోధి విఘ్నేశ్వరుడు
శనికి అనుకూలుడు శనీశ్వరుడు
వరములు పొందుటలో సులభుడు ఈశ్వరుడు
సాయములను సానుకూలము చేయువాడు సాయీశ్వరుడు.

క్రమ సంఖ్య : 361 ధారావాహిక సంఖ్య : 8173

*ధవళగిరి ఈశ్వరుని ఆవాసం అది కైలాసం
ధగద్ధగాయమాన ధవళకీర్తి పర్తీశ్వరుని పుట్టపర్తి నివాసం
ధనము అక్కరలేదు అభిమానధనము కాని అదే సాయీశ్వర పాయసం
ధరిత్రిలో చరిత్ర చరితార్ధము చేసుకొన్నవాడు సాయికి కలదా! ఏదేని ప్రయాసం.

క్రమ సంఖ్య : 362 ధారావాహిక సంఖ్య : 8174

*సాయి మనసు, మనిషి చల్లని హిమం
సాయి మమతలు, మహిమలు విచ్చుకొన్న సుమం
సాయి భక్తులందరిని అవలోకించేది సమం
సాయి అవనియంతా మతావేశాలు లేకుండా చేస్తారు మమతల హోమం
సాయి అనుకొంటారు ధరిత్రిలోని జనులందరూ ఉండాలని క్షేమం
సాయి సాయిగానే గాక మనందరికి ఆయనే పరంధామం.

క్రమ సంఖ్య : 363 ధారావాహిక సంఖ్య : 8175

సాయికి నాపై ఎనలేని ప్రేమ, నాకున్నది సాయిపై ప్రేమపాశం
సాయిది పేశల ప్రేమపాశం కానీ ప్రేమపాతం కాదు
సాయికి సాధ్యమైనది ప్రేమ అసాధ్యమైనది అసలు ఏదీలేదు
సాయికి లేనిది లేదు, రానిది లేదు ఉర్వీఉన్నది సాయి కొరకే.

క్రమ సంఖ్య : 364 ధారావాహిక సంఖ్య : 8176

అవనికి ఆధ్యాత్మిక రాజధాని పుట్టపర్తి
అందుకొరకు పుట్టపర్తికి పోనివారికి పుట్టగతులుండవు
పుట్టపర్తి పోకున్న పుట్టంధువు ఔతావు
పట్టుమని పదికాలాలైనా పట్టుకోల్పోకముందే పుట్టపర్తి చేరిపో.

క్రమ సంఖ్య : 365 ధారావాహిక సంఖ్య : 8177

సాయియన్న సాయి దర్శనమన్న సాయి పలుకులన్న
సాయి ఆశీర్వాదమన్న సాయి ఆత్మీయతన్న సాయి ఆప్యాయతన్న
సాయి మమతలన్న సాయి ప్రేమలన్న సాయి మహిమలన్న సాయి సాయములన్న
సాయి సాంగత్యమన్న ఎనలేని దుగ్ధ ఎన్నటికి కాదది దగ్ధం అది నాకు ముగ్ధం
సాయిపై నున్న ఆ దుగ్ధ ఆరదు, ఎంతటి ప్రచండ వాయువులు వీచినా
సాయి ఏడనున్నా అదే దుగ్ధ ఎన్నిజలములు గుమ్మరించినా ఆ గుమ్మటం కరుగదు, విరుగదు
సాయిపై దుగ్ధను ఏ అగ్ని అంటించి భస్మంచేయుటన్నది కల్ల దాని యత్నం సైతం ఔతుంది గుల్ల
సాయిపై నా కంతటి అభిమానం ఆ అభిమానం అపురూపం అది అద్వితీయం అద్భుతం.

క్రమ సంఖ్య : 366 ధారావాహిక సంఖ్య : 8178

ఆధ్యాత్మికానికి అయువునందిస్తున్నవాడు సాయి
చనిపోబోతున్న ఆధ్యాత్మికానికి ఆత్మీయతనందించి బ్రతికిస్తున్నవాడు సాయి
ఆధ్యాత్మికానికి ప్రాణవాయువు అందించే ఆయుర్వేద ఔషదం సాయి
సాయములు చేయ సాహసం చేస్తున్న ఆ వరదుడు వరదగా మంచికార్యాలతో ముంచెత్తుతున్నవాడు మన సాయి.





క్రమ సంఖ్య : 367 ధారావాహిక సంఖ్య : 8179

* నా మనసు సాయిసాహిత్యం సాగించే స్రవంతి
అది ఆధ్యాత్మికంతో మిళితమైపోయిన అవంతి
అది సుతారపు సుమధుర సుందర ఆప్యాయతల పూబంతి
అది పర్తినాధులనాదం నాదించే నిలయం ప్రశాంతి
కడకది కారాదు కష్టాల కడలిలాటి కుంతి
సాయి భగవానుని మించినవాడు కావలెనని ఆశ, భగవానుడు రంతి
నా ఆశ ఆశయం ఓ వేళ నేనోవేళ ఒకటీ అరా అనుకొన్నట్టు లిఖించకున్నా మరలా పైకెగరగల బంతి
నిజంగా నేకోరేది నా సాయిసాహిత్యం అందము సువాసనల చారిత్రక చామంతి.

క్రమ సంఖ్య : 368 ధారావాహిక సంఖ్య : 8180

నాగును నెమలి నమలువేళ దాని చర్మం కమిలి పోతుందని కుమిలిపోదు
మిగిలిన శరీరం నాగు నాశనమయ్యేవరకు తన నఖములు మరియు ముక్కుతో
నాగు తనువును తనివితీర ధ్వంసంచేయటమే దాని ధ్యేయం
నాగు నాశనమయ్యేవరకు అది జాతి శత్రుత్వం అట మిత్రత్వం మిధ్యయే
దానగుణముకలవారు తమవద్ద ధనం లేకున్నా బదులు తెచ్చియైనా దానంచేస్తారు సత్యసాయిలా
నది ఎండిపోయిన తరువాత ఊటనీరిచ్చిన చందంగా ఆ అనుబందంగా ఆ అందంగా.

క్రమ సంఖ్య : 369 ధారావాహిక సంఖ్య : 8181

* సాయి దగాపడ్డ దళితులను, ధగధగ మెరిసే ఉన్నత వర్గీయులను సమంగా సాకేద్రష్ట
సాయి సాహిత్యసంగీతాల సంగతులను సృష్టించే అసమానస్రష్ట
సాయికి కలదెంతో ఆధ్యాత్మిక, అపురూప, అద్భుత ఆప్యాయతల నిష్ట
సాయికి అవే తెచ్చిపెడుతున్నాయి ఎనలేని ఎన్నడు ఎవరికిలేని ప్రతిష్ఠ
సాయిని ఇన్నిచేస్తున్నా కాదన్నవారు ఔతారు నికృష్ట
సాయి విద్యా, వైద్య, జల, గృహ, వస్త్ర దానాలు విస్తృతంగా చేస్తున్నా విమర్శించేవారు కారా! కడకు భ్రష్ట!

క్రమ సంఖ్య : 370 ధారావాహిక సంఖ్య : 8182

సాయి దయవల్ల నాకు ఏ కరవులేదు కరవు కలదని ఏకరవు పెట్టను
సాయి చరణములు, సాయి సాన్నిహిత్యం, ఎంత లిఖించినా తనివితీరని
సాయిసాహిత్యం వినా
సాయి సర్వేశ్వరులు నా కొసగినారు సర్వసంపదలు గర్వకారణంగా
సాయి సాగించే సాయములలో ఎక్కువ పాలుపంచుకోలేకుంటున్నాననే
బాధతప్ప తక్కినవన్నీ నా వశంచేశారు పరవశంగా సాయి.

క్రమ సంఖ్య : 371 ధారావాహిక సంఖ్య : 8183

*నా మనుగడకు ఇక మునగడమనే ప్రశ్నే ఉదయించదు
నా ఆ మనుగడ గడబిడులు గడచిపోయాయి నడచిపోయాయి
నా మనుగడ మహిమలవాని మనుగడతో ముడిపడియున్నది
నా మనుగడ లోగడ ఎట్లున్నా లోకోత్తరమైపోయింది నేడు ఈనాడు

క్రమ సంఖ్య : 372 ధారావాహిక సంఖ్య : 8184

అయోధ్యారామునికి సాయిరాముడు సన్నిహితుడా! సన్నుతి చేయువాడా?
అది నాకు తెలీదుకాని నేమాత్రం ఆ ఇర్వురిని ఆరాదిస్తాను ఆశ్రయిస్తాను
అభిమానిస్తాను
అది ఆది నుండి అయోధ్యారాముని, ఈ మధ్యనుండే అనగ ఐదారేడులనుండి
ఆరంభమైనది సాయిసాహిత్య ప్రక్రియ
ఆ ప్రక్రియ ప్రతి క్రియలోను కొట్టొచ్చినట్టు నను కట్టిపడేసింది కట్టడి ముట్టడి
చేసేసింది.

క్రమ సంఖ్య : 373 ధారావాహిక సంఖ్య : 8185

*వసుధలో వల్లించేదంతా కాదు వనరైనవచనం
వరుణదేవుడు వర్షించినట్టు పదాలు పడితే ఔతుందది పద్యవచనం
నింగి, నేల కలిసినా కల మారని కలశం ఈ నిర్వచనం
సర్వజనులకు సాయిసాహిత్యం సత్యమై నిత్యమై నిలిచే ఇది నా అంతర్గత శాసన
సూచనం.





క్రమ సంఖ్య : 374 ధారావాహిక సంఖ్య : 8186

రామ రామ కలిస్తే "రామ రామగా" అదే తిరగబడితే "మరా మరా"గా మారిన
మారదు రామ శబ్దం
రామ రామయే సీతారామ, సత్యసాయిరాములు రెండూ ఒక్కటే చక్కటి నామాలే
రామ రామను పొడిగించి హరేరామ, హరేరామను జోడించి చూడు
అపై కృష్ణకృష్ణ హరేకృష్ణ కలిపిన అగునది ఓ మహోత్తర మంత్రం
"మరా మరా" వాల్మీకి మహర్షికి నారద మహర్షికి ఆదిలో అనుగ్రహించిన మంత్రం
అది తంత్రమేకావచ్చు ఔషదమహిమ తెలిసి సేవించినా, తెలియక సేవించినా
దాని పని అది ఎలా చేస్తుందో, నిప్పును తెలియని పసివాడు ముట్టినా కాలిపోతుంది
ఆ రీతిలోనే రామ రామను ఎటుత్రిప్పి ఉచ్చరించినా ఉచ్చదశకు మనలకొంపోవు
విధంగా
సాయిరాముని లీలలు ఎరిగిన వారికి ఎరుగనివారికి సాయిలీలలు ఒకే విధంగా
అబ్బురపరుస్తాయి
అలనాటి అయోధ్యారాముడు మరి మనకులేడు నేడు అందుకే
ఈనాడు అందరికి అందుబాటునున్న అద్వితీయ మహిమల ఆరాధ్యరాముడు
పర్తినిలయ పరంధాముని చేరువకు ఏల చేరవు? ఓహో పొరుగింటి పుల్లకూర రుచిగా
ఎంచకు ఏగుము వెనువెంటనే పర్తినాధుని చెంతకు.

క్రమ సంఖ్య : 375 ధారావాహిక సంఖ్య : 8187

వేగిరపడుము నాగరికమనుకోకు సాయి పాలసంద్రము ఇంకిపోకమునుపే
ఆ క్షీరములు క్షారములుగా మారకమున్ను నీవు, నీమనసు మార్గమున్నూ వేగిరపడుము
వేగిరపడనివేళ సాగరమునైనా తుఫానులువచ్చి భూకంపములువచ్చి
స్థానభ్రంశంపొంది అది ప్రస్థాన అంశముగా మారకముందు వేగిరపడుము సాయి
సమక్షంలో సాష్టాంగపడుటకు.

క్రమ సంఖ్య : 376 ధారావాహిక సంఖ్య : 8188

సుఖదుఃఖాలు పుంఖాను పుంఖంగా అనుభవించినవాణ్ణి
పంఖాల పవనంగాను అసలు ప్రకృతి గాలిగాను, వడగాలి, సుడిగాలి
ఇలా ఇలా అన్ని గాలులు చూచినవాణ్ణి, ఎన్నో ప్రచండగాలులు తట్టుకొన్నవాణ్ణి
నా అదృష్టవశాన నేడు సాయి సమక్షంలో అన్నీ మరచి హాయిగా ఉంటున్నా.

క్రమ సంఖ్య : 377 ధారావాహిక సంఖ్య : 8189

పర్తిప్రభు పరువుకు అరువులేదు, కరువు లేదు
అది కరగిపోనూలేదు కళకళలాడుతూ నా కవితల ద్వారా
క్రొత్త వెలుగులు సంతరించుకొని సంతసంతో సతతం
సాగుతూ ఏగుతోంది తూగుతోంది సరిక్రొత్త దివ్యకాంతులీనుతూ...

క్రమ సంఖ్య : 378 ధారావాహిక సంఖ్య : 8190

* ఏనాటికైనా కావలెనని కలలుకంటున్నా సాయిలో ఐక్యం
ఏ ఏటికైనా నేటికైనా ఈ నాటికైనా కాగోరుతున్నా వారితో సమైక్యం
ఇది నేను హృదయపూర్వకంగా అభిలషించేదేకాని కాదు లౌక్యం
నేను నా మనసు, వయసు అన్నీ ఆయనతో ముడిపడి ఉన్న ముముక్ష మాణిక్యం.

క్రమ సంఖ్య : 379 ధారావాహిక సంఖ్య : 8191

కోపం ఉండవచ్చు అది అంత ఎక్కువ దోషంకాదు
ప్రకోపం మాత్రం అత్యంత దోషం అది దూషణానికి సైతం అర్హం
తాపం తాంత్రికంకాదు అది యాంత్రికమూ కాదు అది శరీరధర్మం
మనస్తాపం పొంది సాయిని ఆశ్రయిస్తే కోపం, ప్రకోపం, తాపం వీడి తరిస్తావు.

క్రమ సంఖ్య : 380 ధారావాహిక సంఖ్య : 8192

* భగవాన్ సత్యసాయి నివురుగప్పిన నిప్పు
కాదన్నవారిది కాదు కానేకాదు ఒప్పు
అట్టివారికి కలుగు ముముక్షానికి ముప్పు
తప్పటడుగు వేసే ఏ పనివాడైనా అంటాడది తప్పు
సాయిని నమ్మితే , నిన్నున్నూ ఆయన నమ్మినవేళ పొందు ఆయన మెప్పు
ఆపై ఆయన ఆధ్యాత్మిక అవుసరాలు, పరిసరాలు అవుతాయి నీకు అప్పు.





క్రమ సంఖ్య : 381 ధారావాహిక సంఖ్య : 8193

సాయిని సాయిసాహిత్యాన్ని వీక్షణం విశ్వవీక్షణం చేయగలనని కలదు విశ్వాసం
అది క్షణ క్షణం తక్షణం ఆ వీక్షణం నిరీక్షణం లేకుండా
నిర్విరామంగా నా ఆరామం నుండే సాయిరామంను సాకి
సాయిసాహిత్య సామ్రాజ్యానికి అధిపతిని కావాలని కలలుకంటున్నా.

క్రమ సంఖ్య : 382 ధారావాహిక సంఖ్య : 8194

శీఘ్రానికి చిహ్నం వ్యాఘ్రం, హిమాలయాల్లోని జాహ్నవి అందుకు చిహ్నం
నాలోని సాయికవితల ఊహలు అవి అంతకన్నా శీఘ్రం శీఘ్రమే అది అక్షరరూపం
దాల్చి ఆ అక్షరాలు, పదాలుగామార్చి
వాటిని ఏమార్చకుండా వెంటనే వెనువెంటనే కలంతో కాగితంపై కూర్చోబెట్టే క్రియ
ఆ ప్రక్రియ మరింత శీఘ్రం
అది నిశిరాత్రికాని, పగలుకాని, ప్రయాణంలోకాని, ప్రయాస పడకుండా సాగే ఈ
యావత్ క్రియ ఇంకెంతో శీఘ్రం.

క్రమ సంఖ్య : 383 ధారావాహిక సంఖ్య : 8195

* నృత్యం నాది సాహిత్యనృత్యం, సాయిసాహిత్య నృత్యం
నృత్యం సత్యసాయిసాహిత్య సాపత్యం లేని నృత్యం
నృత్యం సాయిసాహిత్య నృత్యం నిత్యకృత్యంగా
నృత్యం నవ నృత్యంగా కృతకృత్యంగా కవితల కృత్యంగా
నృత్యం నృత్య నైమిత్తికంగా అది అనిత్యం గాక
నృత్యం అనునిత్యంసాగే సాయిసాహిత్యకృత్యంకు ధీటులేదని సవాలు చేస్తున్నా!

క్రమ సంఖ్య : 384 ధారావాహిక సంఖ్య : 8196

* సాయిది ఆశల ఆశయంకాదు అది ఆశయాల ఆశయం
సాయిది భక్తులకు భక్తి, భుక్తి, ముక్తి సమకూర్చే ఆశయం
సాయిది మమతలు, మహిమలు మహికి పంచు ఆశయం
సాయిది ప్రేమ ప్రేరణలు ప్రపంచానికి చాటాలనే ఆశయం.

క్రమ సంఖ్య : 385 ధారావాహిక సంఖ్య : 8197

వర్షపాతం వరుణదేవుడు కల్పిస్తే
రక్తపాతం రాక్షసులలాటి రౌడీదేవుళ్లు కల్పిస్తారు
హిమపాతం మంచు పర్వతాలు శీతాకాలాలు కురిపిస్తాయి
ప్రేమపాతం పర్తినాధులు పంచుతారు అది పెంచుతారు.

క్రమ సంఖ్య : 386 ధారావాహిక సంఖ్య : 8198

సాధిస్తున్నా, సారిస్తున్నా, సాగిస్తున్నా సాయిసాహిత్య సంద్రాన్ని ఈదుతున్నా
ఆవలి ఒడ్డులేని ఆ సంద్రాన్ని మధించి, శోధించి, పరిశోధించి సంసారసాగరాన్ని
ఈదిన నేను
పరిపరి విధాల పర్తిప్రభువులు వరమైన, శరమైన ప్రేమను
ప్రేమసాగరాన్ని, పర్తినగరాన్ని దాని చరిత్రను తిరగవ్రాస్తున్నా!

క్రమ సంఖ్య : 387 ధారావాహిక సంఖ్య : 8199

సాయిసాహిత్యం నా కలం చేతిలో వయ్యారాలు పోతుంది విన్యాసాలు చేస్తోంది
విన్నావా! కన్నావా! కన్నయ్యా, సాయిరామ అన్నయ్యా, వెన్నయ్యా నీ హృదయం
చిన్నబోతుంది నామది నీవు ఆ రసాస్వాదాన్ని అందుకోకున్న
అందుకే అందమైన ఆ అందలాన్ని అందిపుచ్చుకొని అధిరోహించవయ్యా!

క్రమ సంఖ్య : 388 ధారావాహిక సంఖ్య : 8200

నా సాహిత్యానికి ఏ మరకలు అంటవు వాటికి చురకలు ఎవరూ వేయలేరు
ఎందుకనగ అది సాయిపై సాహిత్యంగాన అవి మరకలుకావు మరకతాలు
సాయి అన్నట్టు
అవి చురకలుకావు అని ఏ అరమరికలు ఉండవు అందున ఎందున ఎన్నడు
అవి ముత్యాలమూటల మాటలు, ఎన్నో పేటల మాలలు
వాటి శక్తిని ఎవరూ త్రెంపలేరు, త్రుంపలేరు తుంటరులెందరు ఏకమైనా
ఆ మాటలు ముముక్షువు ముచ్చటలుగా ఎచ్చటను ఓడిపోని, వాడిపోని
పదాల సోపానాలు.





క్రమ సంఖ్య : 389 ధారావాహిక సంఖ్య : 8201

గుండె చప్పుడుచేస్తోంది అది బండబారలేదు
అది బాబా బాబా బాబా అంటూ చేసేచప్పుడు నామదికి ఇప్పుడు ఎప్పుడు
అది చప్పుడుగా అనిపించదు నాహృదయం చెప్పెడి సాయిబాబా తారకమంత్రం అది
అది ఊరకనే అలా ఉరకలువేయటం లేదు అది దానికి అలవాటు పడిపోయిన ఓ
నగ్ననిజం.

క్రమ సంఖ్య : 390 ధారావాహిక సంఖ్య : 8202

కుసుమించిన కుంకుమ కుసుమంగా సుకుమారంగా నవపేశల పేరాశల ప్రేమలనిధిగా
నా సాహిత్య దేవళంలోని దైవం సత్యసాయి ఆయన సన్నిధి నాకు పెన్నిధి, నాకు
సర్వనిధులూ సాయియే
నిదురలోను మెళుకువలోను సుషిప్తావస్థలోను నా అవస్థ సాయికి చేరువ కావాలన్నదే
నాకు గుట్టుగా సంద్రపు ఆవలిగట్టుగా పట్టుగా పర్తినాధులు ప్రసాదించే ప్రసాదంఅది.

క్రమ సంఖ్య : 391 ధారావాహిక సంఖ్య : 8203

సాయిని వేడటము వేడుకకూ కాదు, అది వాడుకా కాదు
సాయిసాహిత్యం సతతం సాఫీగా సాగించమని వేడటమే కాని అన్యం కాదు
అది ఆయన అనుగ్రహించి అందించటం అది నా పుణ్యమేనని భావిస్తా
సాహిత్య వేడుకలు వాడుకలు వాడిపోకుండా నడయాడాలని సాయిని వేడటమే నా
ఆంతర్యం.

క్రమ సంఖ్య : 392 ధారావాహిక సంఖ్య : 8204

నా గతానికి, మతానికి సాయి మమతలే మతాబులై, కితాబులైనవేళ
కింకర్తవ్యం అని ఆలోచించక సాయి సమక్షంలో సాయిలో సమైక్యమై సాగిస్తున్నా
సాయి సాహిత్యాన్ని
అది ఏ మేరకు ఎపుడు ధ్యేయం పూర్తిచేసి ఉత్తమ శ్రేణిలో ఉత్తీర్ణత పొందెదనో
ఆనాడు సాయిలో సాయితో మోక్షం పొంది ఆ గవాక్షంనుండి ఆధ్యాత్మిక పరమపదం
తిలకించి కృతార్థుని కాగోరుతున్నా!

క్రమ సంఖ్య : 393 ధారావాహిక సంఖ్య : 8205

అవి అనగ, సాయివి అవనతాలుకాని కనులు, కరుణలు కురిపించే కమనీయ కనులు
ఆ కన్నులు ఆపన్నుల ఆదుకొనే ఆప్యాయతలు కురిపించే కనులు
ఇలలో ఆ కనులసాటి కనులులేవు మరెన్నటికి మరొకరికిరావు
ఈ నేత్ర ద్వయం మిత్రద్వయంగా ధరిత్రి జనులకు
ఉత్తమంగా కాంచనం కరిగించే ఊహాతీత, అతీతశక్తులకు ఆలవాలపు కనులు
ఊరట ఊటగా పాటగా పారవశ్యంగా, పావనంగా మౌనంగా ఆత్మీయత, ఆధ్యాత్మికత
పంచే అవి పెంచే కనులు.

క్రమ సంఖ్య : 394 ధారావాహిక సంఖ్య : 8206

దళితులకు అణగారిన కులాలకు కొన్ని ప్రత్యేక సదుపాయాలను రాయితీలను
ప్రభుత్వం ప్రకటిస్తుంటే అగ్రవర్ణాలవారు ఆగ్రహం చెందటం
పరిపాటిగా మారు సందర్భాల్లో వారికి నా మనవి ఏమన
కుంటివానికి కర్రసాయం ఈయటం తప్పుకాదు మిాదుమిక్కిలి సరైన చర్య
ఆలానే సాయివద్ద సాయి సాయములకు అలవాటు పడిన కొందరు పెద్దలకు నచ్చిన
నచ్చుకున్నా
నేడు సాయి దరిద్రనారాయణసేవ చేయటం ఎంతో ఉత్తమంగా ఉచితంగా ఉంది.

క్రమ సంఖ్య : 395 ధారావాహిక సంఖ్య : 8207

* పర్తిక్షేత్రం, ధర్మక్షేత్రం, కురుక్షేత్రం సాయములుచేయు క్షేత్రం
కార్తి కార్తికి కీర్తిపెరుగుతూ ఆ ఆర్తిని అధికం చేస్తున్న పధికునిగా
పూర్తిస్థాయిలో పర్తిని పెంచి పెద్దచేసి పర్తిపంచకే అందరిని రప్పించే
మూర్తిగా పరిపూర్తి కీర్తి ప్రతిష్ఠలను సంపాదించిన పర్తినాధులకు ప్రణామం.

క్రమ సంఖ్య : 396 ధారావాహిక సంఖ్య : 8208

సాయి సాహిత్యసుమం ఆ కుసుమం కుసుమింప చేసేది సాయి
ఆ కుసుమానికి విచ్చుకొన్న రేకులు సాయి, ఆ సుమపువాసనలు సాయి
ఆ కుసుమపు అందం ఆ అందపు ఆనందం అన్నీ సాయి
నేమాత్రం ఆ కుసుమానికున్న కాడను ఆ సుమపునీడ ఆ నీడన వాడనివాడను.





క్రమ సంఖ్య : 397 ధారావాహిక సంఖ్య : 8209

* నియమిత వేళలులేవు ఈ విషయంలో నేను నియంతను
నిమంత్రణలేదు, నియంత్రణలేదు నిర్నిమిత్తమే
నిర్దుష్ట అంశంతో సాగుతున్న సాయిసుధా మాధురికి
నిర్నిబంధాలులేవు ఏ బంధాలులేవు అన్ని బంధాలను
అధిగమించి అధిరోహించటమే గమ్యం.

క్రమ సంఖ్య : 398 ధారావాహిక సంఖ్య : 8210

* కట్టతెగిన వాగు వేగ ప్రవాహాన్ని, నా సాహిత్యవాక్కుల వేగాన్ని
కట్టడి చేయలేరు ఎవరూ కట్టకడపటి వరకూ
ముట్టడిగా ముబ్బడి ఇబ్బడిగా మాటలు కోటను ముట్టడించే సైన్యంగా
అట్టడుగు అక్షరాలు సైతం అక్షయంగావచ్చి ప్రోగుపడి పదాలుగామారి కడకు
కావ్యామై పోతుంది.

క్రమ సంఖ్య : 399 ధారావాహిక సంఖ్య : 8211

పెనం వెడెక్కినపుడే అట్టువేయవలె, కోపం వచ్చినపుడే తిట్టు తిట్టవలె
ప్రమిదనిండా తైలం ఎంతపోసినా వత్తు లేకుండా వెలిగించలేవు
నా గుండె చలించినపుడు సాయి నను విచలితుణ్ణి చేసినపుడు
నా కవితలువద్దన్నా వచ్చి వ్రాలతాయి కాగితంపై గుండెను చీల్చుకొంటూ
అపుడు నేను ఆ అవకాశాన్ని అందిపుచ్చుకొని పదాల పందిరి వేస్తాను
కడకది మాటల పాటల మందిరంగా నిర్మిస్తాను నిర్మమతల సాయి సహకారంతో.

క్రమ సంఖ్య : 400 ధారావాహిక సంఖ్య : 8212

సాయి వార్తల వార్తాహరుడను నేను, నేను వార్తనుకాను
సాయి వర్తమానం, భవిష్యత్ సాయి, నేను భూతకాలం మాత్రం
సాయి స్వేచ్ఛాజీవి, స్వచ్ఛజీవి ఉచ్చస్థితికి చేరినవాడు సాయి ఏ స్థితి లేనివాడను నేను
సాయి విజ్ఞాని, నేను అజ్ఞానిని వారి ఆజ్ఞలను పాలించటం, పాటించటం, ప్రార్థించటం
నా వంతు.

క్రమ సంఖ్య : 401 ధారావాహిక సంఖ్య : 8213

ధనలక్ష్మి, ధాన్యలక్ష్మి ఆదిగాగల అష్టలక్ష్మిలు కలవందురు
కాని సాయికి ఆ అష్టలక్ష్మిలతోపాటు కావ్యలక్ష్మి, గానలక్ష్మి,
మమతల లక్ష్మి, మహిమల లక్ష్మి, ప్రేమలక్ష్మి, సాయముల లక్ష్మి,
విద్యా, వైద్య, జల గృహదానాల లక్ష్మి
అదనంగా ఆప్యాయతల లక్ష్మితోపాటు మరో అష్టలక్ష్మిలు కలవు.

క్రమ సంఖ్య : 402 ధారావాహిక సంఖ్య : 8214

నేటి ఈనాటి భారతానికి అలనాటి భారతానికి సాయి వారధి
అది అద్భుతంగా సాగించే ఆధ్యాత్మిక సారధి
ఆనాటి అవుసరాలు ఈనాటి అవుసరాలు ఆదుకొంటున్న ఆర్యుడు
అట్టి నా అభిమాన సూర్యుడై వెలుగులు విరజిమ్మే ఆప్యాయతల ఆరాధ్యుడు సాయి.

క్రమ సంఖ్య : 403 ధారావాహిక సంఖ్య : 8215

* అందరిని భక్తులందరిని అలరించటం అలవాటు సాయికి
అందలం ఆధ్యాత్మిక అందలం ఎక్కించి ఊరేగిస్తారు సాయి
అందంగ ఆనందంగ అభినందనలు అందచేస్తారు సాయి
అందమైన ఆనందమయపు సుందరమై ఆధ్యాత్మికాన్ని అందరితో
అభ్యసింపచేస్తారు సాయి.

క్రమ సంఖ్య : 404 ధారావాహిక సంఖ్య : 8216

* దర్జాగా అర్జీపెట్టుకొన్నాను సాయికి సాయీ నీ సాహిత్యంకు సాయము చేయమని
దర్పంలేదు నాకు సమర్పణే, అర్పణే కాని ఆర్పుట ఎరుగనివాణ్ణి
దగా ఎరుగను, ధనమక్కరలేదు సాయి ఆదరణే ఇంధనంగామార్చి వెలుగులు
విరజిమ్మేవాణ్ణి
దయ సాయిదయ ప్రతి ఉదయము నాకు అందించి ఆదుకొంటున్నారు సాయి.





క్రమ సంఖ్య : 405 ధారావాహిక సంఖ్య : 8217

* మన వేదభూమి వేదనలను, వాదనలతో గాక అభివాదనలతో తొలగించే తొలి
తొలకరిగా కురిపించే
మరపించే మరమనిషిగా మధురమైన భావాలను వారివారిని వారింపలేని విధంగా
మలుస్తున్న వేదశిల్పి సాయి
మధురమైన మాటలతో, చేతలతో చేతనత్వాన్ని కలిగించి వారిలోని అచేతనత్వాన్ని
అంతంచేసి అంతిమంగా విజయం సాధిస్తున్న సాయి
మనగలుగుతున్నారు మంచితనానికి మారుపేరుగా భగవాన్ శ్రీశ్రీశ్రీ సత్యసాయిబాబా
భారతదేశ ఆధ్యాత్మిక సార్వభౌమునిగా.

క్రమ సంఖ్య : 406 ధారావాహిక సంఖ్య : 8218

తెలతెల్లారకుండానే తలపులు తెప్పించి వాటిని మదిలో గుప్పించి
నాహృది తలుపులు తట్టిలేపి
సాయి నాచే లిఖింపచేస్తుంటారు తన 'సాయిసుధా మాధురి' పూర్తి
కావించటానికి సాయం
అవి ఇంతవరకు నిర్ణయించుకొన్న పరిధికి ఎనుబది శాతంపై మాటగా
మాటలు మూటగట్టి చేతనంగాచేసి చేతలవానిగ నిరూపించుకొంటున్నారు
భగవాన్ సత్యసాయి.

క్రమ సంఖ్య : 407 ధారావాహిక సంఖ్య : 8219

* వెల్లువగా వేణుగానం వేయివిధరాగాలుగా అనురాగాలుగా
వెలిసిపోని సొలసిపోని కలిసిపోయే విధంగా
వెలవెల పోకుండా వెలలేని విధంగా విలువలప్రాతిపదికగా
వెసులుబాటు చేసుకొని వెల్లువలా పదాలుజొప్పించి, నప్పించి
మెప్పించి సుధామాధురిని పూర్తిచేస్తున్నా!

క్రమ సంఖ్య : 408 ధారావాహిక సంఖ్య : 8220

దేవునిలాటి మనుష్యులుంటారు కాని మనిషిలాటి దేవుళ్లుండరు
మనం దేవుడు చేసిన మనుష్యులం, మనుష్యులు చేయలేదు దేవుళ్లను
అధవా చేస్తే గీస్తే పుత్తడి, ఇత్తడి, రజత, కాంస్య, రాతి, క్ర దేవుళ్లనే మనం చేయగలం
అందుకే అంటున్నా మనందరం కావాలి సాయిలా దేవుడిలాటి మనుష్యులం.
దేవుడిలాటి దెయ్యాలుండవు, దెయ్యాలలాటి దేవుళ్లుండరు
దేవుడిలాటి రాక్షసులుండరు, రాక్షసులలాటి దేవుళ్లుండరు
దేవుళ్ల దేవుళ్లే, మనుష్యులు మనుష్యులే, దెయ్యాలు దెయ్యాలే, రాక్షసులు రాక్షసులే
ఉన్న వ్యత్యాసం ఉత్తములు ఉత్తములుగా ఉంటారు, అధములు అధములే అన్ని గుణాల్లోను.

క్రమ సంఖ్య : 409 ధారావాహిక సంఖ్య : 8221

పూలు లేకుండాఉన్న పూలకుండీకి విలువ తక్కువ
పతిలేని పడతి, పడతిలేని పతికి వారివారి గతికి గతులుండవు
సంగతులులేని వార్తాపత్రికకు నెలవు ఉండదు అది నిలువ ఉండదు
భగవాన్ సాయి లేని పుట్టపర్తికి పుట్టగతులుండునా? సాయి గల పుట్టపర్తికి పట్టపగ్గాలుండవు.

క్రమ సంఖ్య : 410 ధారావాహిక సంఖ్య : 8222

ఎన్నో దానాలు మనం విన్నాం కన్నాం కాని గాత్రదానం, సూత్రదానం మిత్రదానం
ఇలా ఇలా ఎన్నెన్నో ఎన్నదగిన దానాలు ఎరుగుదుం కాని
సాయిలా ప్రేమ, మమతలదానం మహిమలదానం ప్రేమప్రేరణలదానం
అవి అగచాట్లను అడుగంటింపచేసే ఒరవడులకు నిదానం చేసేదే సాయిదానం.

క్రమ సంఖ్య : 411 ధారావాహిక సంఖ్య : 8223

గౌరవనీయ గురువర్యులైన ఆర్యులైన పర్తివర్యులకు ప్రణామాలతో
పాదదాసుడనైన నేను నిను నా నాణ్యమైన పదపుష్పాలతో బాష్పాలే జలాలుగా మారి
మీ పాదముల పన్నీరులాటి ఆ కన్నీరుతో పాద ప్రక్షాళనచేసి నాకై నేను ప్రక్షాళన చేసుకొంటా!
అపై ఆ పదాలు ఆపదలు అన్నీ అధిగమించి నా కావ్యం కాయలుకాని పండిన ఫలాలుగా మారబోతున్నాయి.





క్రమ సంఖ్య : 412 ధారావాహిక సంఖ్య : 8224

* ధన్యోస్మి ధన్యోస్మి ధన ధాన్య ధన్యోస్మి ధన్యోస్మి సరస్వతీపతీశా ధన్యోస్మి
ధన్యోస్మి, దవళగిరీశా! ధన్యోస్మి ధన్యోస్మి దర్శనమియ రావయా!
ధన్యోస్మి ధన్యోస్మి వైకుంతవాసా! వైమనస్కుడవదేలనయా!
ధన్యోస్మి ధన్యోస్మి పర్తీశా! పావన పవిత్ర చరిత్ర ఈశా! ఈ ప్రయోగాల పరమేశా!

క్రమ సంఖ్య : 413 ధారావాహిక సంఖ్య : 8225

* వాగ్గేయకారుడవు వాగ్దానాలు నెరవేర్చేవాడవు
వామనుడవు ఆధ్యాత్మికవరములిడే వామనుడవు
వార్షికాదాయంతో వర్షించే వరదుడవు నవరసాల సాధకుడవు
వాగ్దేవిని నీ ఇంట కట్టిపారేసిన సాహిత్య సంగీతాల దార్శనిక కర్షకుడవు.

క్రమ సంఖ్య : 414 ధారావాహిక సంఖ్య : 8226

మృత్యువు సత్యమైనది, నిత్యమైనది
నిరంతరంగా ప్రాణులుపాలిట జరిగే ప్రత్యేక ప్రక్రియ యది
జననం జరగవచ్చు జరగకపోవచ్చు అది మనచేతుల్లో లేని చేత
ఖననం ఖాయం పుట్టిన ప్రతిపూవు గిట్టుట అనగ రాలిపోవటం చూస్తాం
కాని పూవుపుట్టుకకు ఒక్క దైవం తప్ప మనం కాదు కారణం
ఆలానే సాయి పుట్టుక దైవలీలగా ఈ సృష్టిలో జరిగిన ఓ ప్రక్రియ.

క్రమ సంఖ్య : 415 ధారావాహిక సంఖ్య : 8227

నాకు కోరికలకు కొరతలేదు కొరతవేసుకొంటి వాటికి నాకై నేను
ఆ గురుతులు గురుతొస్తూనే ఉన్నాయ్ వాటిని తొలగించి తుడిచివేయి తడిపివేయి
అవుసరమనుకొంటే భస్మంచేయమని బాష్పధారలతో అర్థిస్తున్నా బాబా
భీష్మించవలదు వాటిని రూపుమాపటం మాపు, రేపు చెప్పకు వచ్చినవాటిని పితికివేయి బతికిపోతాను.

క్రమ సంఖ్య : 416 ధారావాహిక సంఖ్య : 8228

పర్తిలోని ప్రశాంతినిలయ ప్రాంగణంలో సాయి నడయాడే వసారాలోనికి
సాయిరాగానే ఆయన కనులతో నా కనులు కలసిన క్షణాలు కరుణను,
కవితలను కురిపిస్తాయి మురిపిస్తాయి మరపిస్తాయి అన్ని అవస్థలను
వారటు వెనుదిరగగానే నేను కలంతీసి కాగితాలపై ఆ కవితలు లిఖిస్తాను
ఇది నా సంప్రదాయం.

క్రమ సంఖ్య : 417 ధారావాహిక సంఖ్య : 8229

* భావి భారత పౌరులు బాలురని అంటాం ఆలా అని వింటాం
భావి భారత పౌరులు బాలురేకాదు బాబాసైతం ఆ బాలురకు చేదోడు పైదోడుగా
భారతావనికి ఈ అవనికి ఆధ్యాత్మిక అవనికి సత్యసాయిగా నిత్యసాయిగా
భారత సంప్రదాయాలగనియైన సాయిని కనిన వారికిది నిజంగా ఔతుంది నిజం.

క్రమ సంఖ్య : 418 ధారావాహిక సంఖ్య : 8230

సాయి దీప్తి, సందీప్తి, ప్రదీప్తి, ఉద్దీప్తి, సంప్రాప్తి సాయముల ప్రాప్తి
అన్ని నా ప్రాప్తి కావాలని కలలు కనుటలేదు కాని నా కావ్యావిష్కరణ సాయి
సాగించాలని
కంటున్నా కలలు అలలు అలలుగా అలవోకగా ఈ ఇలలోని ఇనుని వేడుకొంటున్నా
నా విన్నపాన్ని ఎన్నడూ సాయి కాదనలేదు ఇదిన్నీ నేడు కాదనరని కాంక్షిస్తున్నా!

క్రమ సంఖ్య : 419 ధారావాహిక సంఖ్య : 8231

వాణిజ్యం, వాజ్యం ఇవన్నీ నాకు పూజ్యం కొండొకచో అవి నాకున్నూ వీరభోజ్యం
సాయి సాయుజ్యంచేరు సాయమును సాధించుటకు
సాయిసాహిత్యమే ఆజ్యంగా అదే సారధ్యం సాగించగలదని
సాయి రామరాజ్యంలో నేనొక భటునిగా సాయిసామ్రాజ్యం విస్తరించుటకు
దోహదపడదలుచుకొన్నా!





క్రమ సంఖ్య : 420 ధారావాహిక సంఖ్య : 8232

పర్తిలో ఆర్థికవనరులు పరిమితమైనా ఆధ్యాత్మిక వనరులు అపరిమితం
ఆ వనరులు వనరైనవిగా పుష్కలంగా పుష్కరాల పర్యంతం పర్తిలో
పర్తితో పెనవేసుకొని పెనువిధాల భక్తులను అలరిస్తూ
ఆఆ ఆర్తి సర్వేసర్వత్రా అందరికి అందుబాటున బాబా ఉంచటం ఎంతో ముదావహం.

క్రమ సంఖ్య : 421 ధారావాహిక సంఖ్య : 8233

పిల్లి పరిమాణంలో తప్ప ఆకారం ఇంచుమించు పులి అని
పిల్లి పులికాగలదా! బాబాలా బాల బాబాలు మరో బాబాలు
కాషాయం, కేశములు ధరించినా మొలిపించుకొన్నా
భగవాన్ శ్రీశ్రీశ్రీ సత్యసాయి బాబాగా అవతరించగలరా!
వారి ప్రేమ మమత మహిమ మహిలో మరెవరికి రాగలవు?
పిల్లి పిల్లే , పులి పులే ఆకారాదిల్లో సాకారమున్నా సకారం కాలేదు పిల్లి
పిల్లి మొగ్గలెన్ని వేసినా పిల్లి పులి కావటం జరుగదు
మర్కటం వృక్షాగ్రభాగాన అధిరోహించి నేనందరికన్నా ఎత్తున ఉంటిని
అందుచేత గొప్ప అనుకొంటే అది పప్పులో కాలేసినట్టే
క్రింద కొలువుతీరియున్న కరి, కేసరిని పోలిస్తే పేలవమే కోతి
ఎవరి తాహతుల్లో వారుంటే పర్వాలేదు వేషభాషల్లో అనుకరణలు
అనుసరణీయాలు కాదు
అందుకే ఎలుక ఏనుగుకాదు, పిల్లి పులికాదు, వాలమున్నంత మాత్రాన
వానరము వ్యాఘ్రమూకాదు.

క్రమ సంఖ్య : 422 ధారావాహిక సంఖ్య : 8234

వెలుగు కలుగు నుండి రాదు కలుగును అది ఆకాశంనుండి అవనికి
వెలుగుతున్నారు సాయి ఆకాశవెలుగునుండి
ఆ దివ్య వెలుగే వారి వెలుగు వెలలేని ఆ వెలుగు
జిలుగులు లేనిది, జిగేలు మనేది కాదు
అది దివ్యకాంతులీనే దేదీప్యరూపంలేని వెలుగు
అది నిత్యము సత్యము సత్యసాయి బాబాను అంటి ఉండే తేజోఫలమది శుభమది.

క్రమ సంఖ్య : 423 ధారావాహిక సంఖ్య : 8235

మనిషి, మహిషి, మృగం, మాను వీటిని శారీరకంగా
ముక్కలు చేయవచ్చు మక్కెలిరుగదన్ననూవచ్చు
మనిషి మనసును శారీరకంగా ముక్కలు చేయలేవు
సాయి మనసు నా మనసు అవి అతుక్కుపోయినవి
వాటినెవ్వరూ విడదీయలేరు అవి విడివడని జంటమనసులు
శారీరకంగా వాటినెవరూ ముక్కలు చేయలేరు.

క్రమ సంఖ్య : 424 ధారావాహిక సంఖ్య : 8236

హరేరామ హరేరామ; రామ రామ హరేహరే
హరేకృష్ణ హరేకృష్ణ; కృష్ణ కృష్ణ హరేహరే
అనే ఆ విశిష్ఠ మంత్రం అక్షరాలు అక్షరాల ముప్పదిరెండు
అవి మప్పెను ముప్పులేని ముప్పది రెండుగ
ముప్పది రెండుకు రెండింతలు అరువది నాలుగు
అవి అరువదినాలుగు కళల సంఖ్యకు సరిసమానం
మరి ముప్పది రెండులో సగం పదునారు
అందు సగం అష్ట, అందు సగం నాలుగు
అందున సగం రెండు, రెండులో సగం ఒక్కటి
ఇందున మరొక్కటి కొసరితే అయ్యేది ముప్పది రెండు
ముప్పది రెండును సగం సగం చేసుకొంటూ పోతే శేషం వచ్చేది ఒక్కటి
మరేసంఖ్యకు ఈ కీర్తి లేదు, రాదు రాగలదన్న అది అసంబద్ధం
రామ రామ సాయిరామనుగూర్చి శివరామనుగూరిచి శివరాత్రిదినాన
నే నాలుగేళ్లనాటి "శివరాత్రి జాగరణం" ప్రశాంతినిలయంలో
అరువది నాలుగు పంక్తులు రచించి వచించితిని సాయి సమక్షంలో
అందు ప్రతి పంక్తి అంత్యపదపు అంత్యాక్షరాలు
రెండును ఒకే రకం ఒకే సంఖ్య రెండక్షరాలు మాత్రం లిఖించి
వినయంగా ఆ విన్యాసం చేసి తరించాను ఆ అవతరణంతో.





క్రమ సంఖ్య : 425 ధారావాహిక సంఖ్య : 8237

శ్రీరామ జయరామ జయజయరామ; శ్రీరామ జయరామ జయజయరామ
సాయిరామ జయరామ జయజయ సాయిరామ జయజయ సాయిరామ
అన్న మంత్రం మంత్రముగ్ధంగా అదే దుగ్ధంతో పలికే నాకు
సాయిరాముడు సాక్షాత్కరించి సాయిసాహిత్యాన్ని పూర్తికావిస్తారని ఆశిస్తున్నా!

క్రమ సంఖ్య : 426 ధారావాహిక సంఖ్య : 8238

* కరువుకు అరువులేదు అది అన్నివేళల బరువే
పరువు నిలవాలంటే కరువును కరుణించి ఆదుకోకున్న
బరువు హృదయాలు తేలికపడవు బదిర హృదయాలుగా మారిపోవాలి
కరువును దృష్టిలో ఉంచుకొని సాయి దరిద్రనారాయణులసేవ చేపట్టి వారి భుజం
తట్టి ఆదుకోవటం ఎంతో మేలైన విషయం.

క్రమ సంఖ్య : 427 ధారావాహిక సంఖ్య : 8239

నేనొక కోర్కెల కార్ఖానాను వాటినిపుడు బందిఖానాలో బెట్టి బంధించినవాణ్ణి
బందూకులతో ఆ కోర్కెలను తుదముట్టించాలని తలపోస్తున్నవాణ్ణి
ఆ కోర్కెలను మార్కొనాలని పేర్కొనటం మూర్ఖత్వము కాదనుకొంటా
కోర్కెల కార్ఖానాలో ఉత్పత్తి అయ్యే కోర్కెలనే వస్తువుల్లో తొంబది శాతం మంచికోర్కెలే
కాని తక్కిన పదిశాతం చెడుకోర్కెలూ ఉత్పన్నమౌతాయి వాటిని సమూలంగా నాశనం
చేయాలని
నా వల్ల అది కాక నే సాయిని అర్థించగ ఆయన అనుగ్రహించారు
ఇక వాటిని అమలు చేయుట సాయి నిర్వర్తిస్తున్నారు నిర్విరామంగా
సాయి సఫలమవ్వటం ఖాయం కోర్కెలకార్ఖానా మూసివేయబడింది
అరువదేడులనుండి పనిచేస్తున్న ఆ కార్ఖానాలోని కార్మికులకు ఉచిత వేతనమిచ్చి
సంతృప్తిపరుస్తున్నా!
వారి ఇన్నాళ్లసేవలకు ఆ ఋణం ఉంచుకోకుండా పంచుకోకుండా పంపిస్తున్నా
ఇక మంచి కోర్కెల కొత్త కార్ఖానాను తెరచి తరచి ఆలోచించి తెరచాను
తెరచాటుకు పోను మరమనిషిని కాను మనసున్న మంచి మనిషిగా మార్చమని సాయిని
వేడుకొంటున్నా.

క్రమ సంఖ్య : 428 ధారావాహిక సంఖ్య : 8240

సాయి సాయి సత్యసాయి పదాలే పెదవులనుండి గాక
మదిలో మంత్రమై తారకమంత్రమై మ్రోగుతోంది ఆ మంత్రం
ఉచ్ఛస్వరంతో ఉచ్చరించకున్న అది అంతర్గతంగా ఆగక సాగుతూనేఉంది
అదినాకు జీవితాంతం జీవితమంత్రమై శుభమంత్రమై మైమరపింపచేస్తోంది.

క్రమ సంఖ్య : 429 ధారావాహిక సంఖ్య : 8241

అలిమేలుమంగ ఆదరణలలో మునుగంగ మంగపతికి ఆ గంగాపతికి లక్ష్మీపతికి
స్వరాలవతి సరస్వతీపతికి నా మతిని ప్రతి కృతికి ఆకృతిగల సీతాపతికి వారి అధిపతి ఖగపతి
పర్తిపతి సాయిపతికి నా కావ్యకృతికి దివ్యకృతిగా స్థితిలయల భృతిగా
నీతిగా, రీతిగా జాగృతిగా, నవ్యరీతిగా స్తుతించే ఈ కావ్యాకృతికి ఆ ఆ పతుల, సతుల అండదండలు అర్థిస్తున్నా!

క్రమ సంఖ్య : 430 ధారావాహిక సంఖ్య : 8242

వారివారి వారింపరాని "వారి" వారి వారికి వరుసగా వర్షింపచేస్తున్నారు సాయి
వారికి "వారి" దానం నిదానంగా అనంతపురం పూర్తిగా, కొంత కొంత భాగం మహబూబ్‌నగర్, మెదక్ జిల్లాలకు
మరి నేడు చెన్నపట్టణవాసులకు "వారి"ని వరుణదేవునిలా అర్పిస్తున్నారు సాయి
ఇక రాబోవుదినాల్లో ఇంకెందరికి ఇంకా యేప్రాంతాలవారికి "వారి" ప్రసాదిస్తారో అది సాయికే ఎరుక.

(పై గేయంలో "వారి" అనగా నీరు అని అర్థం.)

క్రమ సంఖ్య : 431 ధారావాహిక సంఖ్య : 8243

రజతోత్సవంతో ఉజ్వలంగా ఉత్సాహంగా ఉరకలువేస్తూ మా వ్యాపారసంస్థ
తస్సారంచేయక తగినవిధంగా తగిన తరుణంలో వితరణలు
విరివిగా వినతగినవిగా విధాననిర్ణయాలు ప్రధానంగా చేసిచేసి
సాయి ఆశీర్వాదాలు పొందగవలెనని ఆఆ ఆశీర్వాదాలు నాకే చెందగవలెనని ఆశిస్తున్నా!





క్రమ సంఖ్య : 432 ధారావాహిక సంఖ్య : 8244

రామం సాయిరామంలే కాని అందున విరామంలేదు
ఆ అభిరాములు అంతగ నాలో అంతర్లీనమైపోయారు
అంతర్ధానమగుటకు వారికా అవకాశంలేదు వారిని విడచి నేను, నను విడచి వారు ఉండలేని
ఉత్తమ ఉత్కృష్ట ఉపరితల ఈ ఇలాతలస్థితి ఇది నామది అనే జైలులో బంధించివేశా
దీనికున్నది ఉచ్ఛస్థితేకాని ఉత్తస్థితి కాదు అది పరమోత్కృష్ట స్థితి
ఉభయకుశలోపరి పరిపరి పరిస్థితుల ప్రభావంతో అది ఆలా అతుక్కుపోయింది.

క్రమ సంఖ్య : 433 ధారావాహిక సంఖ్య : 8245

* ఆర్యావర్తాన అగ్రవర్ణాలవారు, అధమవర్ణాలవారు ఆఘ్రాణించవలసిన కుసుమాలే
ఆ వర్ణవ్యవస్థకు అవస్థలు లేవు ఆధ్యాత్మికంలో అది మిళితమైన వ్యవస్థ
ఆర్యులు ఆరంభశూరులు కారు ఆంధ్రులులా అది అద్వితీయ వ్యవస్థ
ఆ వ్యవస్థను సాయి సైతం అంగీకరించి అది ఉత్తమంగా వెలుగొందే వెలుగు అని అంగీకరించిన వ్యవస్థ మన వర్ణవ్యవస్థ.

క్రమ సంఖ్య : 434 ధారావాహిక సంఖ్య : 8246

సాయి కనులు తెరచి నా కనులలోనికి వీక్షించిన క్షణాలు
ముముక్షువు ములుకులై గ్రుచ్చుతాయి నామదిలో, హృదిలో
సాయి పెదాలువిప్పి పలుకువేళ పరవశ పావన పారిజాతాలౌతాయి
ఆయన ప్రశాంతినిలయం నాకు పవిత్ర పంచవటి నిలయాలుగా నిలుస్తాయి.

క్రమ సంఖ్య : 435 ధారావాహిక సంఖ్య : 8247

* అన్ని అన్ని ఇన్ని ఇన్ని విన్న విన్న విన్నవింపుల ఇంపుల మధ్య
అన్నిట ఆకళింపుచేసుకొని వాటి వాటిని పెకళించుకొని
అన్ని అవయవాలను పనిచేయిస్తూ సాయి సాటివారితో
అన్నీ ఆధ్యాత్మిక విషయాలను భక్తులకు బోధపరుస్తూ
అన్నివేళలా వారికి ప్రేమాభిమానాలు పంచుతూ వారిలో అవి పెంచుతూ
అన్ని క్షణాలు అవనీసుతులకు అత్యుత్తమ విధానాలు బోధించే బాబా బహుధన్యులు.

క్రమ సంఖ్య : 436 ధారావాహిక సంఖ్య : 8248

శ్రీమాన్ సత్యసాయి వారి దివ్య సముఖమునకు
ప్రముఖముగా వ్రాయునది ఏమనగా అలనాడు
భారతీయులు ఎంతో ఔన్నత్యంతో వెలిగి వెలిగి కలిగినవారిగ యున్నారు
మరినేడు దీనావస్థలో ఉండుటకు కారణంబెయ్యది?
తిరిగి అలనాటి అస్త్రములు దివ్యాస్త్రములు పొంది
అవనిని ఏలగల సత్తా సత్యసాయికి కలుగునా?
అట్టి సత్తా నీవే కలిగించి, కనికరించి ఒసగమని
నిను మనసా! వాచా! మరీమరీ వేడుకొంటున్నా సాయిశా!

క్రమ సంఖ్య : 437 ధారావాహిక సంఖ్య : 8249

పర్తినాధులు పరులకు పరువంగా గంగను సమకూర్చటం సమంజసం
గంగ అనగ నారి ఆ నారిని పిసనారిగ గాక పసగల నారిగ పంపుతున్నారు
పరిసరప్రాంత ప్రజకు కొండొకచో దూర సుదూర ప్రాంతములవారికి
ప్రాంతీయ భేదములు లేక సాగిస్తున్న సాయిని అభినందించటం మన కనీస కర్తవ్యం.

క్రమ పంఖ్య : 438 ధారావాహిక సంఖ్య : 8250

దద్దరిల్లుతోంది సాయి స్వయంసమృద్ధి ధ్వని
ఆ ధ్వని దినదినం పెరుగుతూ పరుగులుతీస్తూ ప్రతిధ్వనిస్తోంది
ద్విగుణీకృతంగా అదే ధ్వనిని ధ్వనింపచేస్తున్న
సాయికి సాహిత్యసంగీతాల్లోను సాయములలోను సాయపడుటకు సదా నేను
సంసిద్ధం.

క్రమ సంఖ్య : 439 ధారావాహిక సంఖ్య : 8251

*దళితులైనా, ధనవంతులైనా భక్తులైనా వారు
ధన్యాత్ములు సాయికి దండాలు పెడతారు మరోరకం వారు
దండేలు తీసి కండలు పెంచుకొంటారు కొండకచో కొండీలు పెడతారు
దయను సాయి దయను ఆశీర్వాదాన్ని ఆశిస్తారు అందరూ ఎందరో ఎందెందువారో.





క్రమ సంఖ్య : 440 ధారావాహిక సంఖ్య : 8252

ముందుగ మున్ముందుగ నేను మా గ్రామ పౌరుణ్ణి ఆపై ఆంధ్రదేశ పౌరుణ్ణి గతజన్మలో
రామపౌరుణ్ణి, ఈ జన్మలో సాయిరామ పౌరుణ్ణి
ఆపై భారతదేశ పౌరుణ్ణి, తదుపరి ప్రపంచ పౌరుణ్ణి అయ్యాను
కాని సత్యసాయిబాబా బాల్యంనుండియే ప్రసిద్ధ ప్రపంచ పౌరునిగా నమోదయ్యారు
ఆపై భూలోక భువర్లోక సర్వలోక సర్వేశ్వరులై సర్వే సర్వత్రా ప్రేమయాత్రా
యాత్రికులయ్యారు.

క్రమ సంఖ్య : 441 ధారావాహిక సంఖ్య : 8253

*గతం గతంగా గాక హృదయం నిత్య యవ్వనంగా రచిస్తోంది సాయిగీతిక
యాచించుటలేదు సాయి సరస్వతిని ఉచితంగానే ఆయమ అందిస్తోంది సువాసనల
ముళ్లరహిత యూతిక
సాయి నాకు అక్షరాలను చేసి పదాలుగా పదార్థాలుగా చేసి పెడతారు చెంత జంతిక
సాయిని అది అలాఅలా అనవరతం సాగించమని వేడుట నా వంతిక
అక్షరాలను అక్షరం అక్షరం అతికి జతచేసి దాన్ని చేస్తున్నారు అవనిలో అవంతిక
మార్గమధ్యంలో విడుచుట అలవాటు లేదు అది నాకు తెలుసు అయినా నాకు వారి
అనుగ్రహంలేకున్న నూరుశాతంచాలు శాతంపాతిక.

క్రమ సంఖ్య : 442 ధారావాహిక సంఖ్య : 8254

అలనాడు భారతాన నకులుడు చినుకు చినుకు మధ్య రథాన్ని నడిపేవాడని ప్రతీతి
నేడు సాయిసాహిత్యంలో అక్షరానికి అక్షరానికి మధ్య అర్థాన్ని అందిపుచ్చుకొని
ఈ కావ్యాన్ని కవ్వంతోగాక కలంతో చిలికి పుణికిపుచ్చుకొంటున్న పుణ్యప్రతిగా అన్న
ప్రతీతి ఉన్నది
అక్షరాలు అక్షరాలు అక్షయంగా కలిసి చినుకు చినుకు కలిస్తే కాసారం అయిన
చందంగా కావ్యంగా కాగలిగింది.
అక్షరాలు అక్షరాల మధ్య అర్థాన్ని అర్థించి మర్థించి సమర్థించి ప్రార్థించి ప్రార్థించి
ప్రాదుర్భావం ఆర్భాటంగా గాక ఆ ఆవిర్భావం సద్భావంగా సంభవింపచేస్తున్నారు
భగవాన్ సత్యసాయి.

క్రమ సంఖ్య : 443 ధారావాహిక సంఖ్య : 8255

చెంగు చెంగున ఎగురుతూ గెంతే తేనెటీగ చంగలువ నుండి
మకరందం గ్రోలిన చందంగ సాయినుండి
సాయములు గ్రోలి సాయిసాహిత్యవనంలోని తులసిమైన
సాయిసుధా మాధురిని సుమధురంగా సుందరంగా తీర్చిదిద్ద
నేనిపుడు అ, ఆలు దిద్దనవుసరంలేదు.

క్రమ సంఖ్య : 444 ధారావాహిక సంఖ్య : 8256

*పర్తి ప్రభువులకు ప్రేమేపెన్నిధి, ప్రేమేపాలకడలిసన్నిధి
పర్తినాధులకు ప్రేమే పారిజాతం ప్రేమే పరవశం అభిజాతం
పర్తినాధులకు ప్రేమే పారాయణం ప్రేమే అంతఃకరణం
పర్తినాధులకు ప్రేమే ప్రణవం ప్రేమే పరువుం ప్రేమే సర్వ పర్వం.

క్రమ సంఖ్య : 445 ధారావాహిక సంఖ్య : 8257

నేను ధ్యాన నిమగ్నుడనై ఉన్నవేళ ఆ ధ్యానంలో సైతం
నా కావ్య నాయకుడు నాకు హవ్యవాహనుడైన సాయి
కావ్యానికి కావలసిన ప్రతిపాదిత ప్రథమపంక్తి పల్లవిని ప్రసాదించి
ఆపై తక్కిన పంక్తులను పూర్తిచేస్తారు అది ఆయన ఆనవాయితి.

క్రమ సంఖ్య : 446 ధారావాహిక సంఖ్య : 8258

*సాయి నవ్వు వెన్నెలలు విరియించినట్టు
ఆధ్యాత్మిక వన్నెలలు కురిపించినట్టు
పావన పారిజాత వీచికలు వీచించినట్టు
సాయి నవ్వుల్లో నీకు నవ్వు పువ్వులు రువ్వించినట్టు
ఆ నవ్వుల్లో నువ్వు నీకు తెలీకుండా లీనమైపోతున్నట్టు
అంతటి మధురత ఆ మందహాసాల్లో మమేకమౌతున్నట్టుంటుందిది ఒట్టు.





క్రమ సంఖ్య : 447 ధారావాహిక సంఖ్య : 8259

*భావిభారతానికి బాబా సాయిబాబా యుగంకావాలి స్వర్ణయుగం
బాబా యుగం సర్వయుగాల్లోను స్వర్ణయుగం కావాలి
భారతదేశం ఏదోనాటికి ప్రపంచంలో ప్రథమ స్థానానికి రావాలంటే
బాబా దయ, దీవెన గల భారతప్రజకు అదికాదు గగనకుసుమం.

క్రమ సంఖ్య : 448 ధారావాహిక సంఖ్య : 8260

*నక్షత్రానికి నక్షత్రానికి ఉన్నమధ్య దూరం తెలీదు నాకు
నక్షత్రానికి భూమికి మధ్య దూరంకూడ తెలీదు నాకు కాని
అక్షరానికి అక్షరానికి ఉన్న వ్యత్యాసం అందలి సాహిత్య సాంగత్యం
అక్షరాల అది పసిగట్టి వసివాడని విధంగా వడబోసి కావ్యరసంగా మార్చగలవాడను.

క్రమ సంఖ్య : 449 ధారావాహిక సంఖ్య : 8261

*కొంత నడచిన తరువాత కలియుగం
కొందరు కనీసం కరువు కోరల్లో చిక్కుతారని
కొండంత కరువు అరువు లేకుండా మాపు రేపు అనక
కొండొకచో మందిని తల్లక్రిందులు చేస్తుందని
కొండొల్లో వున్న కోనేటిరాయుడు వేంకటేశుడు పర్తీశుడు భగవాన్ సత్యసాయి
కొంచెం కొంచెంగా కుచించి పోకుండా కాపాడగలరని ఆశిస్తున్నా!

క్రమ సంఖ్య : 450 ధారావాహిక సంఖ్య : 8262

*అన్యధా చరణం నాస్తి అన్యోన్యం అనన్యంగా అందించే సాయి
అన్యులని సామాన్యులని అసమాన్యులని మాన్యులని
అన్యధా భావించరు బాబా ధన్యతనే అందరికి పంచే క్రియకే
అనునయ నయనంగా నవ్యంగా సవ్యంగా భవ్యంగా కావ్యంగా కావిస్తుంటారు సాయి.

క్రమ సంఖ్య : 451   ధారావాహిక సంఖ్య : 8263

సాయి ప్రశాంతి నిలయప్రాంగణ సభాస్థలి
ఎన్నో మహిమలతో నిండిన యమసభ కాని కాదది మాయా సభ
అది మమతల సభ మనుష్యుల తీర్చిదిద్దే సభ
మరెక్కడాలేని నిశ్శబ్ద సభ నియమిత సభ ఆ సభా ప్రాంగణం.

క్రమ సంఖ్య : 452   ధారావాహిక సంఖ్య : 8264

ప్రాంగణాలు పరగణాలు పరదేశాలు పరవశాలు
అవి తావు తావుకు వ్యత్యాసాలు అగుపిస్తాయి
ఏ తావు పర్తిలోని తావుకు  ఆ తావిలా ఏ తావు ఉండవు
అవి వివిధ విధ విధానాల విశాల భావాల భాండం సాయిబాబా భజనల భవనభాండం.

క్రమ సంఖ్య : 453   ధారావాహిక సంఖ్య : 8265

*సాయి సాయములు సాగరమంత సమయపాలనలేదు
వాటికి అన్ని కాలాలు అవి సంసిద్ధం
సాయి సాయములకు సామంతం లేదు సీమంతమే కాని
సాయి సాయములకు సాపత్యం లేదు సాదృశ్యమూ లేదు
సాయి సాయములు సాపేక్షేగాని ఆపేక్షకాదు అది ఆక్షేపణకాదు
సాయి సాయముల సంగతులు దివంగతులకూ ఎరుకేఅన్నంత
సాయి సాయములకు సామదాన దండోపాయములు లేవు ప్రేమోపాయములే.

క్రమ సంఖ్య : 454   ధారావాహిక సంఖ్య : 8266

*యుక్తులకు యుక్తులులేవు సాయిఉక్తులలో ఉన్నవి సాయిశక్తులు
అవి సాక్షాత్ సాయితో ఐక్యమైన ముఖ్యమైన ముముక్షపు ఉక్తులు
ఎందరో ఎన్నెన్నో విధాల సాయిగూర్చి చేస్తున్నారు రచనలు వారి భక్తులు
అవి వారివారి అంతర్గత ఆత్మీయతా అనురక్తులు.





క్రమ సంఖ్య : 455   ధారావాహిక సంఖ్య : 8267

హారమైనా, పూలహారమైనా ఆహారమైనా, వ్యవహారమైనా, ప్రహారమైనా
పర్తినాధులు ఒక్కటిగానే భావిస్తారు, భాసిస్తారు, భూషిస్తారు
కొందరికి సుందరమైనది మరికొందరికి మందరగా గోచరిస్తుంది
కాని సాయికి అన్నీ అందరు అందంగా ఆనందంగా అనుభూతి చెందుతారు.

క్రమ సంఖ్య : 456   ధారావాహిక సంఖ్య : 8268

*కోటికి పడగలెత్తినవాడైనా కాటికి ఒడలు వెడలునాడు
కోటీశ్యరుడుకూడ శనీశ్వరుడు ఆవహించినవేళ
కోటివిద్యలు కూటికొరకే అన్నట్టు ఆ కోటీశ్యరుడు కటిక దరిద్రుడు కావలసినదే
కోటి సాయిరామకోటి పఠిస్తే పటుత్వం పెరిగి పదిలపడిపోతావు.

క్రమ సంఖ్య : 457   ధారావాహిక సంఖ్య : 8269

ఒట్టి దీపాల వరస అనే అర్థం మాత్రంకాదు దీపావళి
దేదీప్యంగా నీలోని అంధకారాన్ని అంతం చేసుకొనే ఆలోచనకు అంకురార్పణ
దివ్య ఆలోచనలు అనగ రామ, సాయిరామ, వేంకటేశ్వర
ఆదిగాగల దేవుళ్ల స్మరణతో పునీతం అగుటకు
పునాదులు వేసుకొమ్మని హెచ్చరించుకో నీకై నీవు
అపుడు జీవితాంతం నీలో వెలుగులునిండి నీవు నీజన్మను సార్థకం చేసుకోయత్నించు.

క్రమ సంఖ్య : 458   ధారావాహిక సంఖ్య : 8270

హిమాలయావళి, ఆరావళి, దీపావళి
మ్రోగాలి వాటి వాటి పదాల ప్రదేశాల పవిత్రత నా మదిలో హృదిలో
కాశ్మీరం నుండి కన్యాకుమారి, బెంగాల్ నుండి గుజరాత్ వరకు గల
ఉత్తర దక్షిణాలు, తూర్పు పడమరలు వింజామరలు వీచింపచేసే వీచికలతోగాని
పాచికలుపారవు భారతావనిని మనతో విడిపోయి ఇతర దేశాలుగా అవతరించిన
అఖండభారతాన్ని
అనతికాలంలోనే ఏకంచేయగల ఏకైక నాయకుడు భగవాన్ సత్యసాయి ఒక్కరే.

క్రమ సంఖ్య : 459 ధారావాహిక సంఖ్య : 8271

మాసిన బట్ట, చినిగిన బుట్ట బుట్టదాఖలా చేసిన కాగితం
విరిగిన మనసు, కరిగిన మంచు, ముదిరిపోయిన కాయ
తరిగిన వయస్సు, మాటతప్పిన మాట, చోటుమార్చిన చేట
కాయలు కాయని తరువు, పోయిన పరువు, ఎండిపోయిన నది
మహిమలు, మమతలు లేని బాబాలు సాయిబాబాలు బాబోయి
బాబాయిగానైనా ఉండతగరు బోయిగానైనా కనీసం పనికి రారురా!

క్రమ సంఖ్య : 460 ధారావాహిక సంఖ్య : 8272

*నేను గేయకారుడను, సాయి వాగ్గేయకారుడు
నేను వట్టి దూతను, సాయి ఆప్యాయతల అవధూత
నేను సామాన్యుడను, సాయి అసమాన్యుడు
నేను సాదాసీదా నరుడను, కాని సాయి నారాయణుడు
నేను అనగ నాకు భూతకాలమే తెలుసు సాయికి భూత, భవిష్యత్, వర్తమానాలు
తెలుసు
నేను సాయి కావ్య నావికుడను, సాయి ఆ కావ్య ఆధ్యాత్మిక కథానాయకుడు
నేను నా కావ్యానికి కాగితం కలం సిరా సాయి అక్షరాలు, పదాలు, వాక్యాలు అంతర్గత
వ్యాఖ్యానాలు
నేను నది గట్టును మాత్రమే, ఆ నదిలో జలం ప్రవాహం పరీవాహకం అన్నీ సాయియే
నేను ఉత్త ఉత్తరువును, సాయి ఆ ఉత్తరువుకు చిత్తరువు
నేను మేఘము, అందుండి కురిసే వర్షము సాయి
నేను నేల, సాయి నింగి ఆ నింగిలోని నక్షత్రాలు సూర్యచంద్రులు సాయి
నేను వాడిపోయే కుసుమం, సాయి వాడని నిత్యనూతన కనకపు కుసుమించే కుసుమం
కాదాయన ఆధ్యాత్మికానికి గగన కుసుమం.

క్రమ సంఖ్య : 461 ధారావాహిక సంఖ్య : 8273

*సాయి రంజనం నిరంజనం ప్రజారంజనం
సాయి మమతల రంజనం, మహిమల రంజనం ప్రేమల రంజనం
సాయి వైదిక రంజనం ఆధ్యాత్మిక రంజనం, వేదరంజనం
సాయి భారత రంజనం, హైందవ రంజనం, దైవప్రభంజన రంజనం.





క్రమ సంఖ్య : 462 ధారావాహిక సంఖ్య : 8274

సాయికి ముముక్షమే మూలధనం మూలాధారం అదే ఆయనకు ఇంధనం
సాయికి ఆత్మీయతే ఆత్మబలం ఆధ్యాత్మికమే అసలు బలం
సాయికి ప్రేమలే పెన్నిధి ప్రేమలు పేరాశకాదు పరవశం సాయికది సన్నిధి
సాయికి మహిమలు మమతలే మహాయజ్ఞం అదే ఆయనలో ఉన్న ప్రజ్ఞ.

క్రమ సంఖ్య : 463 ధారావాహిక సంఖ్య : 8275

సాయియన్న సాయి సాయములన్న సర్వేసర్వత్రా వెల్లివిరుస్తోంది హర్షం
సాయి సర్వక్రియలు క్రియాత్మకం అవి వివిధ విధ విక్రమార్కం సక్రమార్కం
అవి మూర్ఖమనేవాని మార్కొనటం, వారిదే మూర్ఖమని పేర్కొనటం
పేరోలగమున ప్రదర్శించనక్కరలేదు ఆ వక్రమార్కులను అవని అందరకు తెలుసు
వారు మూర్ఖులని.

క్రమ సంఖ్య : 464 ధారావాహిక సంఖ్య : 8276

నా పితృదేవులు, మాతృదేవులు పరమపదించి
ఈ నాటికి నలుబదేడు ఏడులు కావస్తోంది
ఇంతవరకు వారి శ్రాద్ధకర్మలు, సంవత్సరీకాలు
నిష్టతో హిందూశాస్త్ర ప్రకారం ఆ ఆధ్యాత్మిక ప్రాకారంలోనే
నిర్వహించటం జరుగుతూవస్తోంది ఆ దినం బ్రహ్మచర్య, బ్రాహ్మణచర్యం సాగిస్తూ
ఇది ఎందుకు వ్రాస్తున్నానంటే నాకు నా తల్లిదండ్రులకు
వారు జీవించియుండగా ఎంతసేవ చేసిన ఫలితంగా
ఈ సంతాన ఐశ్వర్యం సాయిసాహిత్య ఐశ్వర్యం అబ్బినట్టు భావిస్తా బాబా!

క్రమ సంఖ్య : 465 ధారావాహిక సంఖ్య : 8277

పర్తినాథునిపై రచించే పాటలకు పతనంలేదు పతకాలున్నా, లేకున్నా
పథకాలులేవు, వాటికి ప్రమాదాలులేవు రావు, అవి సహజ సరోజాలు
ప్రమిధలు లేకుండానే ప్రేమలతోనే వెలుగులు నింపగల నిష్ణాతులు సాయి
ఎండల్లో ఎండిపోతున్నా సాయి ఆగమనంతో అది వెన్నెలైపోతుంది.

క్రమ సంఖ్య : 466 ధారావాహిక సంఖ్య : 8278

* నరక చతుర్దశి అనగ నరకుడు నరకానికి వెళ్లిన దినం
నరక బాధితులకు నయనానందంగా సత్యభామాకృష్ణులు నరకుని వధించిన దినం
నరకుని యాతనలతో చేతనలతో నరకయాతనపడి చేదెక్కినవారికి తీపికబురుగా ఈ దినం
నరకాసురవధతో అలనాడు ఆనందం అర్ణవమై అవనిని అలరారిన దినం
నరకాసురుడు ఒక్కడే ఆనాడు కాని నేడు ఎందరో నరకాసురులను మంచిగ మార్చివేస్తున్న ఈ మాసం సాయిజన్మదినం
నరకాసురులను సురలుగ సుమధురపువారలుగ ప్రత్యామ్నాయంగ ప్రేమను పంచి పెంచి పోషిస్తున్న దినం ఈ నెల ఇరువది మూడవ దినం.

క్రమ సంఖ్య : 467 ధారావాహిక సంఖ్య : 8279

నేడు దీపావళి దీపావళికి ధీటైన పండగ లేదెక్కడ
ఎన్నో వెలుగులు జిలుగులతో జిగేలుమనిపించే పండగ
దీపావళిలాటి పండగ, సత్యసాయి బాబాలాంటి బాబాలు లేరెక్కడ
బాబా ఆధ్యాత్మిక చీకటులు పారద్రోలి వెలుగులు విరజిమ్ముతున్నారు
అందుకే పండుగల్లో దీపావళి, బాబాల్లో సత్యసాయి బాబాలాటివారు సాటివారు లేరు
బాబా భారతదేశ హైందవానికి ప్రతిరూపం దీపావళి చెడుపై మంచి గెలుపొందినదనటానికి ప్రతీక.

క్రమ సంఖ్య : 468 ధారావాహిక సంఖ్య : 8280

* ఆకాశానికి వెలుగు సూర్యుడు, అవనికి వెలుగు సాయి
ఆకాశానికి నిచ్చెనకాదు సాయి వేసేది, అవనిలో ఆధ్యాత్మిక పునాది
ఆకాశ హర్మ్యాలుకావు సాయి నిర్మించేవి అవనిలో అందరి అందుబాటుననుంటున్న అంతస్తులు
అకాశగంగకాదు సాయి కురిపించేది, పర్తిలో ప్రేమగంగ కురిపిస్తారు సాయి.





క్రమ సంఖ్య : 469 ధారావాహిక సంఖ్య : 8281

* అణువును అణువణువు ఆమూలాగ్రం ఛేదించిన శోధించినవాడు సాయి
అణువుకు అణువిచ్ఛేదం, అణుపరిచ్ఛేదం, అణుశిరచ్ఛేదం కూడ చేసినవాడు సాయి
అణువును అంతగా ఎరిగినా అణుకువగా ఉంటాడు సాయి
అణువులు కోటానుకోట్లు అణువు అవనిని ఆదుకొనగలదు నాశనముచేయగలదని ఎరిగినవాడు సాయి
అణువుకన్న అక్షరం మరింత శక్తివంతమైనదని నమ్మి నాచే అక్షరాలు వ్రాయించుకొంటున్నవాడు సాయి
అణువును నమ్మువారు అణుశాస్త్రజ్ఞులు కాని అక్షరాన్నే ఆయుధంగా చేసుకొని అణువును బ్రద్దలు కొడుతున్నారు బాబా!

క్రమ సంఖ్య : 470 ధారావాహిక సంఖ్య : 8282

రోజా పూచే రోజాపూవులా తాజా తాజాగా
రివాజుగా నా మదిలో మాటలు బాజాలుగా మ్రోగుతాయి
అవి మాజీలుకావు నాది నాజీ వ్యవస్థకాదు
అవి తారట్లాడవు మదికి రాగానే తారాజువ్వల్లా నింగికెగసి
అవి కాంతులు విరజిమ్మి కాగితాలపై వ్రాలిపోతాయి
అప్పై ఆ అక్షరాలు సాయిసుధా మాధురికి పంక్తులై గేయాలై కావ్యంగా మారిపోతాయి.

క్రమ సంఖ్య : 471 ధారావాహిక సంఖ్య : 8283

విధివిధాన నిర్ణయాలు సాయివి
ఆ విధులు నెరవేర్చటం నా వంతు
అది తంతుగా గాక హృదయపూర్వకంగా, అపూర్వంగా
మనసా! వాచా! కర్మణా! కావించటమే అది కావ్యం కావచ్చు భవన నిర్మాణం కావచ్చు
నిర్మాణాత్మకంగా నిశ్చలంగా నిబీడీకృతంగా
నిర్మలంగా నిర్మమతలగా న్యాయపంథా పరంధామ ధామంగా నెరవేరుస్తున్నా!

క్రమ సంఖ్య : 472 ధారావాహిక సంఖ్య : 8284

ధగధగా మెరిసే దద్దరిల్లే దట్టముగానున్న ధమ్మిల్లము సాయిది
నేత్రాలు ఆత్రాలుగా భక్తులకు ప్రేమలు పంచే గోత్రాలు
ఆ చూపులు నవనీతాలు, పునీతాలు
నాశిక ఆధ్యాత్మికాన్ని మాత్రం ఆఘ్రాణించే విషయసూచిక
కర్ణములు రామ సాయిరామ కర్ణామృత భజనలకు వేదిక
గళముగ గగనానికి గాయత్రి మంత్రోచ్ఛరణలకు శబ్దభేరి
మోము మోక్షానికి మూరెడు దూరంలోనున్నదా అనిపించే సాయి మోము
భవనంలోని భక్తుల భజనలకు భక్తి భుజబలం అందించేవి సాయి భుజములు
పెదవులు పరమపద పదవులకు పెన్నిధులు, సన్నిధులు
పన్నులు అపన్నులనాదుకొనే అవనీతలపు వజ్రాయుధములు
జిహ్వారుచులు కోరనిది అభిరుచులకు ఆలవాలపు వాలం
ఇక గుండె గోవిందునికి గండరగండ గుండము అది ప్రచండము
హృదయం సహృదయులకు సహకరించే సచ్ఛీల కాసారం
ఉదరము ఉదయము నుండి ఉదయము వరకూ ఉగాది నుండి ఉగాది వరకూ
గాదిగా భక్తులందరికి భుక్తి, ముక్తి, శక్తి, ప్రేమ, మమత, మహిమ నిలువఉండే గాది
సాయి ఉదరము
నాభి శోభలు శోభింపజేసే నతనాభి మతరహిత నాభి
అంకము భక్తులను సేదదీర్చే పర్యంకము బాధలు ఉపశమింపజేసే పర్యంతము
అది వారికి పర్యంకమే
కరముల మరియు కాళ్ల వేళ్లు ఎన్ని లక్షల సాయములు చేసినారనే లెక్క లెక్కించునవి
ఆ ద్విపదుల వేళ్లు ద్విపదులుగా ఎంచవచ్చు.

క్రమ సంఖ్య : 473 ధారావాహిక సంఖ్య : 8285

అందరి అభిప్రాయాలను అన్వయించి సమన్వయంచేస్తారు సాయి
అందరికి అండగా అగుపించి ఆర్తితో కార్తులన్నీ కాలహరణం లేకుండా
అధికులను, పదికులను, అధములను ,అన్నార్తులను, దాహార్తులను అది ఇదియననేల
వైద్యార్తుల, విద్యార్థులను, ఆధ్యాత్మికార్తులను ఆదరించుటే అయన విధి.





క్రమ సంఖ్య : 474 ధారావాహిక సంఖ్య : 8286

*ఉత్తముడు కాని ఉన్మత్తుడుకాడు సాయి ఉవ్వెత్తున హైందవాన్ని ఉపమానాలు
లేని విధంగా
ఊరేగిస్తున్నవాడు ఆధ్యాత్మికాన్ని ఊగిస్తున్నవాడు సాయి
ఉత్తమత్వం ఆయన తత్వం మమతలే ఆయన మనస్తత్వం
ఉర్వికి గర్వకారణంగాయున్నవాడు ఉర్వికి సర్వకిరణం సాయి
ఉత్తుత్తి ఉత్పత్తులుకావు, ఉన్నతమైన ఊహలవాడు సాయి ఉత్కృష్ట నిష్టలవాడు సాయి
ఉజ్వల భవిష్యత్ బాబా కోసం వేచియున్నది, ఉత్సవ విగ్రహంకాదు సాయి, నడయాడే
దేవళపు దేవుడు భగవాన్ సత్యసాయి.

క్రమ సంఖ్య : 475 ధారావాహిక సంఖ్య : 8287

శ్రీ సాయిసుధా మాధురిలో పదాల అర్థం ఆ పరమార్థం
అది పరిశీలనార్థం లిఖించే పంక్తులుకావు
పరవశంతో నా వశంకాని సాయి అంశగా, అంశంగా, అంకుశంగా
సాగుతున్న సాయి సుధామాధురి సారాంశం ఈ అంశం అది ప్రశంసం.

క్రమ సంఖ్య : 476 ధారావాహిక సంఖ్య : 8288

*ఆర్థికంగా ఏబదిశాతం, ఆధ్యాత్మికంగా డెబ్బదైదుశాతం
అక్షరశాతం తొంబదితో తొణికిసలాడుతూ తొణకని, బెణకని కావ్యంగా
అక్షయంగా అక్షర అక్షరం అతుకుతూ గెంతుతూ
అమరంగా అద్వితీయంగా సాయిసుధా మాధురి సాగుతోంది సవినయంగా
సందర్భానుసారంగా సాయి సారసహితంగా.

క్రమ సంఖ్య : 477 ధారావాహిక సంఖ్య : 8289

*మంత్రోపదేశము చేసిన గురువుకాదు నాకు సాయి
మంత్రార్థము విడమరచి వీనులను వినోదింపచేసినవాడు కాదు
మంత్రముగ్ధుని చేసినవాడు మమతల మహిమల మంత్రంతో
మంత్రోశ్చరణ సాయికి ప్రేమ ప్రేమ ప్రేమ సాయములు సాయములే సానబట్టిన
వజ్రములు.

క్రమ సంఖ్య : 478 ధారావాహిక సంఖ్య : 8290

*కలువలు కలువరేకులు కవలలైన కనుగొనగలవారెవరు?
కనులు కనుబొమలు కవలలే, కర్ణములు కవలలే
కరములు కవలలే కాళ్లు కాళ్లవేళ్లు కవలలే
కనికరముతో సాయిచేయు సాయములు కవలలే అవి కువలయాలే
కడు రమ్యం ఈ భావం కాదిది ముభావం ఇది ముఖ్య భావం
కథనము సాయి, కథ సాయియే, సాయములు సాయములే అందుకే
అంటున్నా అవి కవలలు కావా!

క్రమ సంఖ్య : 479 ధారావాహిక సంఖ్య : 8291

*బ్రహ్మముహూర్తము బాబాను గురించి లిఖించుటకు నాకు అనువైన ముహూర్తము
బ్రహ్మాండనాయకునికి అక్కరలేకపోవచ్చు ముహుర్తము
బ్రహ్మము ఒక్కటే అని అన్న అన్నమయ్య పాటలోని పాదములా
బ్రహ్మచెముడు నాకు తక్కినవేవి వినరావు, కనరావు, కనకమైనా, శునకమైనా
బ్రహ్మ సృజించేవాడు, మనసాయి బ్రహ్మోపవనమునసే కవనమైనా కనకమైనా
సృజిస్తున్నాడు
బ్రహ్మజెముడుకు ముళ్లుండును, సాయికి సాయములే ఉండును నిలువెల్లా.

క్రమ సంఖ్య : 480 ధారావాహిక సంఖ్య : 8292

తల్లి, తండ్రి, సతీసుతులు తక్కిన బంధువుల బాదరబందీలను బలిచేసి
బాబా బాంధవ్యం బహువిధాల పెంపుచేసుకొని సంపెంగ సువాసనగ
ఆవాహం చేసుకొని వివాహంగా దాన్నెంచి తక్కిన బంధాలు త్రుంచి
బాబా బాహుబాహ్యంలోగాక అంతర్గత బంధంలో బందీకావాలని
పోరాటంతోగాక ఆరాటపడుతున్న ఆ బాటనే నను కట్టేయమని
ఏ కట్టడి నన్ను చేయవద్దని ముట్టడిగా గాకున్నా ముముక్షం సాయిసమక్షంలో
సాధించాలని సాష్టాంగపడుతున్నా!





క్రమ సంఖ్య : 481 ధారావాహిక సంఖ్య : 8293

అర్థించటం నా వంతు, అనుగ్రహించటం సాయి వంతు
అనునయంగా, వినయంగా, విముక్తంగా, వినమ్రంగా, విశాలంగా
విన్నవించటం విన్నపాళన ఉన్నపాళాన విన్నవించిన విన్నపాన్ని
సన్నగా చిన్నగా గాక పెద్దగా పెద్దమనసుతో పెద్ద తరహాగా తరింపచేసారు నన్నుసాయి.

క్రమ సంఖ్య : 482 ధారావాహిక సంఖ్య : 8294

*సాయిమా మామా మానవతకు మారుపేరైన 'మా'
సాయిమా మామా మామాగా మేనమామగా మేళమాడే మామా
సాయిమా మామా చందమామా చందనాడుకోలేని మామా చందురినిలాటి చల్లని
మా మామా
సాయిమా మామా సంద్రమంతలోతైన 'మా' మమతల మామా సాయిమా!

క్రమ సంఖ్య : 483 ధారావాహిక సంఖ్య : 8295

అక్కరకు రాని చుట్టం మ్రొక్కిన వరమీయని వేలుపు అన్నాడు శతకారుడు
శతవిధాల నేనంటున్నా అక్కరకు రాని బాబాలు, వరమీయని సాయి బాబాలు
ఎందుకు ఎవరిక్కావాలి వారు? ఎక్కడున్నా వారొక్కటే
అందుకే సత్యసాయిబాబా బాబాయిగా బాబోయి అనని బోయిగా బోలెడంత కీర్తి
గడించినవాడు సాయి.

క్రమ సంఖ్య : 484 ధారావాహిక సంఖ్య : 8296

కలిమి, కొలిమి, బలిమి, మేలిమి, ,చెలిమి, కలము, హలము, జలము, పొలము,ఫలము
కులముతో రానివి కలిమిలేములు కావడి కుండలు
కొలిమి కొంతసేపటికి కాదన్న రేపటికైనా ఆరిపోయేదే
బలిమి వయస్సుడిగితే కరిగిపోయేది తిరిగిపోయేది
మరి మేలిమి మేలిమే మేమే మేమేమైనా మేకవన్నె పులికాదు ఎన్నెన్ని పుటాలు వేసినా
మేలిమి మారదు తనతరహా చెలిమి చెరిపేసినా చెరగనిది, మారిపోనిది
సాయి మేలిమి బంగారం మాలిమి చేసినా, చెలిమి చేసినా అది తగిన తావు
చెడగొట్టినా, తొడగొట్టినా, పడగొట్టినా పర్తినాథులు మేలిమిలో వన్నె తగ్గనిది సాయి
బంగారం.

క్రమ సంఖ్య : 485 ధారావాహిక సంఖ్య : 8297

* సాయికి నా కవితలే కనకాంబరాల మాలలు
సాయికి నా వినతులే హాయినిచ్చే హారతులు
సాయికి నా ఊసులు, ఊహలు ఉపాహారాలు, ఉత్తమ ద్వారపాలకులు
సాయికి నా సాహిత్యం సాన్నిహిత్యపు సాపత్యంలేని హిత స్నేహితాలు
సాయికి నా కావ్య భాగాలే తన శరీర భాగావయవాలు
సాయికి అందలి ఆదర్శం ఆప్యాయత అవి అంతర్ముఖ ప్రముఖాలు
సాయికి నా సేవలే సేనావాహినిలు ప్రేమ ప్రవాహినిలు
సాయికి తనుచేయు సాయములకన్నా నా సాహిత్యం సన్నజాజులమాలల
మాణిక్యాలు నా కావ్య వాక్యాలు.

క్రమ సంఖ్య : 486 ధారావాహిక సంఖ్య : 8298

అర్ణవం, ఆకాశం అరచేతిలో బంధించలేని విధంగా
సాయి ప్రేమను అంచనా వేయగలవారీ అవనిలో లేరు
సాయి ప్రేమను ఖరీదు కట్టలేడు ఏ వర్తకుడు
ఆ ప్రేమ ఆకాశంకన్నా గొప్పది, పెద్దది అర్ణవంకన్నా అగాధమైనది.

క్రమ సంఖ్య : 487 ధారావాహిక సంఖ్య : 8299

* సాయి సంగీత సాహిత్యాల స్థపతి
సాయి వైదిక వాయిద్యాలకు ఆలవాలపు నృపతి
సాయి భూరి విరాళాలకు భూగోళపు భూపతి
సాయి వరములిడుటలో అవి జరుపుటలో బిక్షపతి
సాయి కాంచన కార్యాల కార్యకర్తల ఖగపతి.
సాయి సృజించుటలో మేటి వాణీపతి
సాయి నాకు పాదదర్శక పదాల పదపతి
సాయి దగాపడ్డ వారిని దళితులనుద్ధరిస్తున్న దళపతి.





క్రమ సంఖ్య : 488 ధారావాహిక సంఖ్య : 8300

సాయి సుధామాధురిలోని ఉక్తులు ఉద్విగ్నంగా ఉర్విలో ఉవ్వెత్తుఎగసిపడుతున్నాయని
ఉటంకిస్తున్న వేళ
ఉరుముతూ ఉరుకుతూ ఉక్కిరి బిక్కిరి నను చేస్తున్నవేళ సాయి ఊసులు
సాయి ఊహలకు అనుగుణంగా గుణాత్మకంగా ఊదుతూ ఈదుతూ
ఉన్నవి ఉన్నపళంగా విన్నవి విన్నవింపుగా సొంపుగా గేయములై గాయకులకు ఆభరణాలై
అలరారుతుంటాయి.

క్రమ సంఖ్య : 489 ధారావాహిక సంఖ్య : 8301

* విశ్వంను విశ్వసించు విశ్వంకు ఉచ్ఛ్వాస, నిశ్వాసాలు నీ విశ్వాసంతో విశదీకరించు
విశ్వశ్రేయస్సుకోరి విశ్వంను వినాశం చేసే ఏ ఆలోచన చేసినా అది అపరాధమే
విశ్వంభరుడైన సాయి విశ్వశ్రేయస్సుకోసం విలవిలలాడుతుంటారు సతతం
విశ్వమే విశ్వేశ్వరుడే ఆ ఈశ్వరుడే సాయీశ్వరునికి సదా సాయిరామునికి శ్రీరామరక్ష.

క్రమ సంఖ్య : 490 ధారావాహిక సంఖ్య : 8302

* హిమనిలయాలు హిమలయాలు ఆ హిమనిలయాలే మన మునుల ఆలయాలు
సుమ నిలయాలు సుమధుర మందిరాలు సాయి నిలయాలు అవి సాయములు
సాగుతున్న ఆలయాలు
సమదృష్టితో సువృష్టిగా వరాలు వర్షింపచేసే నిలయాలు ప్రశాంతినిలయ ఆలయాలు
అమర అద్వితీయ ఆరాధ్య ఆధ్యాత్మిక అపురూప సౌందర్య వాద్యసేద్య వివాదరహిత
కాలాతీత కూలంకష నిలయాలు పర్తి ఆలయాలు.

క్రమ సంఖ్య : 491 ధారావాహిక సంఖ్య : 8303

* రామా! సాయిరామా! మేలుకో నన్నేలుకో వీలుచూచి కాదయా!
ఇపుడే ఇక్కడే ఏలుకో వీలుకాదన్న వీలు కాదయా!
ఆ వాలుకు వాలవయా! ఏలవయా! నన్నేలవయా!
అలకమాని అక్షరాలు అక్షయంగా అల్లికగా మల్లికగా అక్షింతలుగా అందిస్తున్నా
నన్నేలవయా! బేలనయా!

క్రమ సంఖ్య : 492 ధారావాహిక సంఖ్య : 8304

* పాండవులు లక్క ఇంట దహనం కాకుండా కాపాడినది సొరంగం
పర్తిప్రభువులు ఆంధ్రులు హైందవులు అందరు ఆధ్యాత్మికంతో అలరారాలనేదేవారి అంతరంగం
సాయి మహిమలు, మమతలు, ప్రేమలు, సాయములు చేస్తున్నారు వాటితో వీరంగం
ఉభయ కావేరీ మధ్య సప్త ప్రాకారాల నడుమ వేంచేసియున్న శ్రీరంగనాధుని నిలయం శ్రీరంగం
భగవాన్ సాయి కృష్ణా, గోదావరీ, చిత్రావతీ నదుల మధ్య ఆడుతున్నారు ఆధ్యాత్మిక చదరంగం
డెబ్బదేడేడుల నవయవ్వనుడు సత్యసాయి విద్యా, వైద్య, నైవేద్య, జల, వస్త్ర, గృహ, పాఠశాల భవనాలకు సిద్ధం చేశారు మరి చేస్తున్నారు మరెన్నటికో రంగం.

క్రమ సంఖ్య : 493 ధారావాహిక సంఖ్య : 8305

సాయికి అంగాంగాలు అంకితం సాష్టాంగాలు అంకితం నా సర్వస్వం అంకితం
అవి పునరేకీకరణతో పునీతంగా చేస్తున్నా పునః పునః పునరంకితం
ప్రేరణ పదాలు పల్లవులే గాక పరమపదసోపాన మార్గానికి సాయియే ప్రేరణ
నే పేదను, నిరుపేదను అన్నీ స్వామికి అర్పించి అయ్యాను కడుపేదను కడకంటే ఆలానే ఉండాలని కోరుకొంటున్నవాణ్ణి.

క్రమ సంఖ్య : 494 ధారావాహిక సంఖ్య : 8306

భూమి పొరల్లో జలం, చమురు, వజ్రాలు, బొగ్గు, బంగారం ఆదిగాగల ఖనిజాలు నిక్షిప్తమై ఉంటాయి
సాయి మది పొరల్లో పొరపొచ్చాలు ఏవీలేక అన్నీ వెచ్చాలే వెచ్చింపబడుతాయి
సాయి మెదడులోని ఒక్కొక్క పొరలో మహిమ, మమత, ప్రేమ, విజ్ఞానం, విద్య, వైద్య, జల, గృహ, వస్త్ర దానాలు సాయములు
విధానాలు, నిదానాలుగా, ప్రధానాలుగా, ప్రమిదలుగా, వెలలేని వెలుగులుగా వెలుగుతుంటాయి నలుగుతుంటాయి నిత్యం ఇది సత్యం.





క్రమ సంఖ్య : 495 ధారావాహిక సంఖ్య : 8307

ఒడలు ఒడలి వెడలి కడలిలో కలిసిపోవువేళ
తొడిమ తొడిగిన తొడలు తోడురావు
తొడగొట్టుటకు పడగొట్టుటకు పనికిరావు
ఒడిలో వయ్యారాలుపోయిన ప్రియురాలు దూరమైపోతుంది
అట్టివేళ గట్టివాడైన గుట్టు గలవాడు బెట్టు లేనివాడు
ఆధ్యాత్మికాన్ని ఔపోసన పట్టినవాడుయైన సాయి సమక్షంలో చేరిపో
అపుడు ఒడలు ఒడలినా సడలినా సాయి సాయముతో
వృద్ధాప్యంలో తాదాప్యం చెందాలంటే ప్రశాంతినిలయంకు పరుగులు తీయవయా!

క్రమ సంఖ్య : 496 ధారావాహిక సంఖ్య : 8308

ప్రతి శతగేయాలలోను అప్రతిహతంగా వెలిగిపోతున్నవి పది అవి పదిలం
పాతిక చాలా బాగున్నవని అంటారు, మరోపాతిక బాగున్నవంటారు బాగుబాగు ఎవరేమన్నా
మరి ఇరువై పరవాలేదు జాబితాలో చోటు లభిస్తుంది
మిగిలిన ఇరువది ఒకమాదిరిగా ఉన్నవన్న శాతంలో చేరిపోతాయి వెరశి శతశాతం.

క్రమ సంఖ్య : 497 ధారావాహిక సంఖ్య : 8309

* అంచనాలు పంచన పెట్టంగ అంచనాలకు మించి లిఖించాను
అంచలంచలుగా అవి ఎదిగి ఎగిరి ఎదనుండి మదిలోనికి వచ్చిచేరంగ
అంచనాలు తల్లక్రిందులు చేస్తూ అచంచలంగా అవి ఊటబావిలోని నీరుగా ఊరి
అంచనావేయలేని విధంగా వేయి వేయిగా పదివేలుగా అదే పదివేలుగా పూర్తికా వస్తున్నాయి సాయి గేయములు.

క్రమ సంఖ్య : 498 ధారావాహిక సంఖ్య : 8310

ఇటుకలు పేర్చి ఇళ్లు కడతాము ఆపై గుమ్మాలు, కిటికీలు పెడతాము
కాని కిటుకులు ఏమీపెట్టము, అటుకులు అందరికి అందిస్తాము
తదుపరి అక్షరాలు అతికి అతికి మంచి పదాలతో వెదికి వెదికి
సాయిసాహిత్యసారం అందున జొప్పించి ఒప్పించి, నప్పించి గుప్పిస్తాను గుబాళింపుగా.

క్రమ సంఖ్య : 499 ధారావాహిక సంఖ్య : 8311

నా ఎదకు చెదలు పట్టలేదు అది చదరంగము ఆడుటలేదు
నా మది ముదముగా ముముక్షం కోసం సాయి సమక్షం కోసం సాయి సాహిత్యపరంగా
సాయిని చేరాలని మది చిదిమిన దీపంగా చిగిర్చిన ఆకులా దివ్యంగా నవ్యంగా
సవ్యంగా భవ్యంగా
బాబా భాషనే అది నెమరువేస్తూ సోమరిలాగాక సోహంగా దాసోహంగా ఆ దాహంతోనే
నడయాడుతోంది.

క్రమ సంఖ్య : 500 ధారావాహిక సంఖ్య : 8312

పశువు ఆహారం నెమరువేస్తుంది సాయి సత్క్రియలు, సదాలోచనలు సదా
నెమరువేస్తారు
నెమరు వేసుకోనివాడు నా దృష్టిలో ఈ సృష్టిలో పశువుగా పరిగణింపబడాలి
వయస్సురాగానే సరికాదు ఏది సరి, ఏది కాదు అన్న విచక్షణ లేనివాడు
పశువు అని ఆశువుగా చెప్పవచ్చు అది నప్పినా నప్పకున్నా ఎవరు ఒప్పినా ఒప్పకున్నా.

క్రమ సంఖ్య : 501 ధారావాహిక సంఖ్య : 8313

సాయి శిరము శశిరము శిరీష కుసుమము హైందవానికి శిఖరము ఆధ్యాత్మికానికి
శ్రీకారము ఓంకారము
సత్యసాయి శిరము శీర్ణమేఖల ఆ మేఖలలోని మువ్వలు రవ్వలు రవ్వలుగా
రమ్య రసరమ్య గువ్వలుగా గుబాళించే పువ్వులు పురుషోత్తములు సాయి
ఆ మువ్వలు ముముక్షపు సమక్షానికి సంకేతాలుగా సందేశాలుగా సందడిచేయని
ఆదేశాలుగా
ఆనందంగా అభినందనంగా అందించే ఆధ్యాత్మికానికి ఆయువుపట్టు సాయి
ఆప్యాయతలు రూప్యములతోను గోప్యములతోను గాక దేదీప్య దివ్య తేజములుగా
అందిస్తారు సాయి.





క్రమ సంఖ్య : 502 ధారావాహిక సంఖ్య : 8314

అష్ట సహస్ర, అర్థసహస్ర ఈ అర్థరాత్రితో అర్థవంతంగా పూర్తికావించాను
ఆర్ద్రపు అర్థింపును ఆప్యాయతజోడించి జోలపాడించి
అతి తక్కువకాలం ఆరేళ్లలో పరిపూర్తి ఆర్తితో అన్నికార్తులు తనవి చేసుకొని తనివితీరా
లిఖింపచేశారు సాయి
అంతటి అదృష్టం నాకు కలిగించిన సాయికి అష్టాంగాలు వంచి సాష్టాంగం చేయుట
వినా మరేమి చేయలేనివాణ్ణి నేను.

క్రమ సంఖ్య : 503 ధారావాహిక సంఖ్య : 8315

నా మది, మనసు, గుండె, నేత్రములు పళ్లెంలోబెట్టి వెలిగించి వెలలేని వెలుగై హారతిగా
సాయికి సమర్పించ సమకట్టాను సంశయరహితంగా
అది ఆదర్శం అనను ఆత్మసంతృప్తి ఐక్యంకు ప్రతీక కాని కాదు ప్రగతి
నమ్మినవారిని పరిపూర్ణంగా నమ్ము; నమ్మి చెడినవారుండరన్న లోకోక్తికి తార్కాణంగా
తర్కంలేకుండా నమ్మటే నాధ్యేయం.

క్రమ సంఖ్య : 504 ధారావాహిక సంఖ్య : 8316

* గోరింత గోరంతకాదు కొండంత ఉన్న కాని కొదవుకాదు
మీరింతవారు కావటానికి సాయి కొండంత దయకు పాత్రులు కండు
నీరింతని లేదు ఎంతో ఎందరికో గొంతు తడుపుటకే కాదు మది మనసు క్షాళనచేస్తోంది
మరింత సాయి ప్రేమను చూరగొనాలంటే ఆయన ప్రేమకు నోచుకోవాలంటే నీవే
సాయి సాయే నీవుగా మారిపో.

క్రమ సంఖ్య : 505 ధారావాహిక సంఖ్య : 8317

ఏరోజు వార్తలు విన్నా చదివినా మృతుల సృతుల స్మృతులే కాని
అది ఏ ఒక్క దినానికి మినహాయింపు లేదు ఉన్నదల్లా ఎందరన్నదే ప్రశ్న
కాని జవాబులు లేవు ఉండవు ఉండేవల్లా నాయకుల వాగ్దానాల వెల్లువలే
అందుకే వాగ్దానాలను నిలబెట్టుకొనే సాయి సమక్షంలో చేరిపో.

క్రమ సంఖ్య : 506 ధారావాహిక సంఖ్య : 8318

* ప్రాసే పర్తిప్రభువై పేరు పేరున పేరుస్తున్నా నాపాటలకు పాయసం
ప్రాసేలేని నా కవితలు ప్రాయోపవేశానికైన సిద్దపడతాయి అందులో అవి సిద్ధహస్తులు
ప్రాసే ఆ గేయాలకు ఫామేదా ఆ గేయపద్యాలు గీత కన్నా నాకు ముఖ్యం
ప్రాసే పద్య పర్వతాలను ఢీకొట్టగల ప్రాణి వాణి ఆ అలివేణి
ప్రాసే నా మాటలకు పాటలకు ప్రణవం ప్రణయం పరిణయం
ప్రాసే నా పావన పాటలకు మకుటం అదే మిక్కిలి మేలిమి నాకు బహిఃప్రాణం
ప్రాసే నా పాటల్లో పరుగులు తీస్తుంది పరువం నిలుపుతుంది
ప్రాసే ఆది ప్రాసగా మధ్య ప్రాసగా అంత్యప్రాసగా అంతిమంగా ప్రాసే నా ఆరోప్రాణం.

క్రమ సంఖ్య : 507 ధారావాహిక సంఖ్య : 8319

నేడు పుట్టపుర్తిలో ధూమశకట నిలయాన్ని ప్రారంభించారన్నది వార్త
వర్తమానమున వర్తకానికి కాకున్న పర్తిప్రభువుల పరిచయానికి
ప్రయాణానికి అవస్థలు తొలగిన తొలి దినం ఈదినం
ఇక భాగ్యనగరంలో ఆ పొగబండి ఎక్క పగవారిక్కూడ ఉండకూడని కష్టాలు గట్టెక్కిన దినం ఈదినం
పర్తికి వచ్చిన సుదినాల్లో ఈదినం ఓసుదినం ఇది ప్రయాణ కష్టాలు కరిగిపోయినదినం
ప్రయాణ ఇక్కట్లు పలచబడ్డా ఈ వేళ పర్తినాధుని పై భక్తి చిక్కబడాలి చక్కబడాలి.

క్రమ సంఖ్య : 508 ధారావాహిక సంఖ్య : 8320

* వరుసగా వనరుగా వనరుహలోచనుని అండదండలతో
వచనగేయములే కావచ్చు పచనం పరువంగా ప్రాసల పాయసంగా
వక్షమే వృక్షముచేసుకొని పాటల ఫలాలను పండిస్తున్నా
వసుధలో ఎవరూ లిఖించనన్ని గేయపద్యాలను పర్తిప్రభువుల గుణగణాలను గుణించలేనన్ని.





క్రమ సంఖ్య : 509 ధారావాహిక సంఖ్య : 8321

సాయి ఓ తారకయని ఊరక అనుటలేదు
మారక కాదు మారక కాదు పరకసారులు అంటా
నేను మందమతిని కాదు పోలేదు నాకున్న మతి
నా శ్రీమతి మీద ఆన వినవా! విస్సన్న చెప్పనదే వేదం కాదనుకోకు
నే విస్సన్నను కాను, వినే అన్నను కాను, కనే అన్నను
ఆయన తారకే కాదు తారకేశ్వరుడు చంద్రుడుకూడ సత్యసాయి.

క్రమ సంఖ్య : 510 ధారావాహిక సంఖ్య : 8322

* దుర్మరణం దుమారం లేపుతుంది మామూలు మరణం మామూలుగానే జరిగిపోతుంది
దుర్ముహూర్తాలలోను పనులు జరుగుతున్నాయి అది తెలియక కొందరు వీలుగాక మరికొందరు
దురుసుతనం అనుకోకుంటే సాయిలాటి మహాత్ములను
దునుమాడలేరు ఎప్పుడైన, ఎన్నడైన, ఎక్కడైన సాయిని.

క్రమ సంఖ్య : 511 ధారావాహిక సంఖ్య : 8323

అర్థించటం, ప్రార్థించటం, అభ్యర్థించటం నా వంతు
అద్భుతాలు చేయటం సాయివంతు అవి బుద్బుదాలు కావు
సద్భావంతో చేసేవేవైనా సత్ఫలితాలనే ఇస్తాయి
అందుకే సాయి తలపోయుటే ఏ కార్యమైనా
కాగలకార్యం గంధర్వులే చేసినటుల అవి అవంతటవే పూర్తైపోతుంటాయి
కాని తలవంపులతో చేసే ఏ కార్యమైనా ఆఖరికి ఆవిరైపోవటం ఖాయం.

క్రమ సంఖ్య : 512 ధారావాహిక సంఖ్య : 8324

* సాయిసాహిత్యం నాకిది ఒక న్యూనతలేని నూతన నవ్య దివ్య నోము
కాదిది దిద్దిన అద్దిన అద్దెకివచ్చిన అర్థవంతంకాని వట్టివాము
అది ఆధారరహిత అక్షర అక్షర సాక్షతకు రక్షాకవచ కరవాలము
ఇది వ్యాపారంకాని అపార ఆప్యాయతల పుస్తకరూపము సాయి మోము.

క్రమ సంఖ్య : 513   ధారావాహిక సంఖ్య : 8325

*సత్కవీంద్రుడను కాకపోవచ్చు
సత్కీర్తి లేకపోవచ్చు కాని సాదృశ్యం లేని
సత్యమైన సత్యసాయి సాహిత్యాన్ని సద్బుద్ధితో
సవ్యమైన రీతిలో నీతికి నూతన వరవడిగా సాయి
వరములకు నిజరూపం ఏర్పరుస్తున్నా!

క్రమ సంఖ్య : 514   ధారావాహిక సంఖ్య : 8326

*పుట్టపర్తి నాకు ప్రత్యేక ప్రతిపత్తి గల ఆవాసం
పుట్టపర్తి ఆధ్యాత్మిక సిరులకు స్థిరనివాసం
పుట్టపర్తి కాదు ఎవరికి అక్కరలేని వనవాసం
పుట్టపర్తి భగవాన్ సత్యసాయికి శ్రీనివాసం
పుట్టపర్తి అందున్న ఆ నాధునితో చేయాలి అందరూ సావాసం
పుట్టపర్తి ప్రశాంతినిలయం పదుగురకు కావాలి సంతసం సమకూర్చే
అవినాభావ బాబా ప్రవాసం.

క్రమ సంఖ్య : 515   ధారావాహిక సంఖ్య : 8327

నీరజాక్షునికి నీరజాక్షులు విశాలాక్షులు విరివిగా వినమ్రంగా ఆ కాంతలు
అయస్కాంతాలుగా
ఆ సాయి ఫాలాక్షునకు ప్రమదలు ఉవిదలు మగువలు వనితలు వినతులుగా
వాయిద్యాలు నాదస్వరం స్వయంగాచేయటం ఆ నెలతలకు ముదితలకు ముచ్చటగా
ముదావహంగా
అతిరథులైన అతివలు ఆడపడుచులు ఆ చంద్రాస్యలు లాస్యంగానే కాని లాంచనంగా
గాక
ఆ అలివేణిలు, ఆ పడతులు, ఆ సుదతులు సుమధురంగా సుందరంగా అందరూ
అలంకరించుకొని
ఆ పొలతలు పొలిమేరలుదాటి ప్రశాంతినిలయంలో ప్రవేశించి కనువిందుచేసి వనిత
వనజాక్షులు వన్నెకెక్కారు
నేడు నారీమణులు పిసనారులుగా గాక భారీగా ఆ భామలు ఆ లలనలు ఆలవోకగా
ఆ ఇంతులు పూబంతులు చామంతులు
ఆ పుణ్యవతులు పుణ్యం పుణికిపుచ్చుకొన్న విధం నభూతో నభవిష్యతి.





క్రమ సంఖ్య : 516   ధారావాహిక సంఖ్య : 8328

*బాలికలు మృధుమధురంగా మృదంగంలాటి ధ్వనులు త్రినాధంగా నాదస్వరాలను
ఆలపించారు
బాలిక పసిబాలికలు నృత్యం చేసి కృతకృత్యం అయ్యారు అదో క్రతువుగా ఈ
ఋతువులో
బాలికలు నృత్యవిన్యాసం ఆహార్యం ఎవరో అందించగ అందుకు అనుగుణంగా నర్తించి
బాలికలు అదో తపస్సుగా అభినయించి అందరిచేత, భగవాన్ సాయి చేత శభాష్
అనిపించుకొన్నారు
బాలికలు నలుబదిమంది పెట్టున వాయులీనం వాయించగ సదస్యులందరు అందున
లీనమై వినీలమై పోయారు
బాలిక మరో బాలిక స్వేత వస్త్రధారణి ప్రథమంలో సంస్కృతంలో ఆపై ఆంగ్లంలో
అనర్గళంగా ప్రసంగించి ప్రశంస అందుకొన్న ఆ చిన్నారికి ఆశీస్సులందిస్తున్నా!
బాలికలు ఇరువది నాలుగు మంది శిరమున శ్వేత పింఛము ధరించి సీతాకోక
చిలుకలా వస్త్రధారణచేసి చక్కని అభినయంతో గానం అదిన్నీ హిందూస్తానీలో
చేయటం అభినందనీయం
బాలికలందరు వారివారికి నిర్ణయించిన విధులు బ్రహ్మాండగచేసి నేటి వనితావనికి
రక్తికట్టించారు.

క్రమ సంఖ్య : 517 ధారాహిక సంఖ్య: 8329

వందలాదిగ వనితలకు వస్త్ర సంతర్పణ కావించి వందనీయులైనారు సాయి
ఆపై ప్రౌఢలు ప్రౌఢంగా వీణలు ఆ అలివేణులు మీటిమీటి మాటిమాటికి ఆ బేటిలు
చేబూనిన వీణలను వినసొంపుగా ఇంపుగా తుంబురనారద గానంగా ఆ గాయత్రిలు
గానం చేస్తుండగా
సాయి చేయి కలుపుతూ విని ఆనందించిన తీరు తారుమారు కాలేదు కాబోదు
ఎన్నటికి.

క్రమ సంఖ్య: 518 ధారావాహిక సంఖ్య : 8330

*ప్రశాంతి నిలయంలో ప్రతి నవంబరు పందొమ్మిదవ తేదీన
ప్రమదలు ప్రత్యేక ఆకర్షణల ప్రకర్షణగా ప్రమిదల్లో వెలుగుగా వెలిగిపోతారు
ప్రమాదాలు ప్రమదలు పరిష్కరించుకొని అప్రమత్తం కావాలని
ప్రత్యేకంగా సాయి ఆ ఉవిదలను ఉత్సాహపరచే పవిత్రదినం ఈదినం.

క్రమ సంఖ్య : 519 ధారావాహిక సంఖ్య : 8331

సాయి యన్న నాకెంతో మక్కువ, మురిపెము, ముముక్షము అందున లేదు దిరిపెము
సాయి ముచ్చటలన్న నాకు ముచ్చట అవి ఎచ్చుటున్నా, విన్నా వినసొంపులే
ముదితలు ముదముగా ముద్దార నేర్పిన నేర్పగరాని విద్దియ కలదేయన్న
శతకకారుని ఉక్తిగా
శక్తిమీర భక్తితో బాబా సమక్షంలో సంశయాలను సహించక సంహరించి
సమయోచితంగా ఉచితంగా ఉవిదలు నేడు ప్రదర్శించిన ప్రదర్శనలు
ప్రమదలతో పాటు ప్రమిదలు వెలిగించిన కాంతిగా క్రాంతిగా కాంతలు కొలువుదీరి
సులువు చేసేశారు సర్వ సంగీత అభినయాలను.

క్రమ సంఖ్య : 520 ధారావాహిక సంఖ్య : 8332

సాయి నడచేది కాళ్లతో కాదు, సాయి నడిచేది నడవడితో
నడవడికకు నడవాలంటే కాళ్లు అక్కరలేదు సాయి తలంపులే కాళ్లుగా కళ్లుగా
ఎంతటి ముళ్లబాటైనా బాబా బాగా సాగిపోగలరని బీటలు తీసిన బాటలైనా
మనసున్న అవయవాలు రవ్వంతలు ఆ పనిని చేస్తాయి ఉపయుక్తంగా
ఉపయోగపడతాయి.

క్రమ సంఖ్య : 521 ధారావాహిక సంఖ్య : 8333

సావిత్రి, చంద్రమతి, సీత ముచ్చటగా ముప్పురు పతివ్రతలే
పతియే వ్రతముగా గల ఆ ముప్పురు సాధించినవి అనేకం అవి మమేకం మగలుతో
అట్టి పతివ్రతలు ముప్పురు భారత గడ్డపై జనించినవారేయని
మరెన్నో విషయములు వివరంగా నేటి ఉపన్యాసకురాలు ప్రవచించారు చక్కగా చిక్కగా
అది విని సాయిన్నీ ఎంతో ఆనందించారు అభినందిచారు ఆ అతివను అతులితంగా
దురదృష్టవశాత్తు నేటి మహిళలు మనమన మంచి గుణాలను మఱిపరసంప్రదాయాల
వ్యామోహంలో పడుట విచారకరమని వివరించారు.

క్రమ సంఖ్య : 522 ధారావాహిక సంఖ్య : 8334

అదృష్టం అనగ అనగనగ వినగవలసినది, కనగవలసినది, తినగవలసినది
అదృష్టంఅంటే దృష్టం కానిది కాన్పించకుండా నీకు సహాయపడేది అదే అదృష్టం
నీకున్న అందమైన రూపం, నీ విజ్ఞానం, నీ బలం, నీకున్న మంచిగుణాలు
ఇవన్నీ భగవాన్ సాయి ప్రసాదించిన అదృష్టాలే కాని అవి నీకు తెలీక అదంతా
మనగొప్ప అని విర్రవీగుతుంటాం.





క్రమ సంఖ్య : 523 ధారావాహిక సంఖ్య : 8335

సాయి సూర్యోదయంతో భక్తుల కలకలం సాయి సూర్యాస్తమయంతో భక్తుల నిశ్శబ్దం
సాయి చంద్రోదయంతో భక్తుల మనస్సుల్లో ఔతుంది ఆధ్యాత్మిక ఇంద్రోదయం
సాయి చంద్రాస్తమయంతో చల్లబడి చల్లగా జారుకొంటారు సాయి తలపులు
వలపులలోనికి
సాయిని సతతం సంతసింపచేయుట భక్తుల ప్రథమ ప్రప్రథమ కర్తవ్యం.

క్రమ సంఖ్య : 524 ధారావాహిక సంఖ్య : 8336

భానుడుదయించేది తూర్పుదిక్కున, అస్తమించేది పశ్చిమదిక్కున కాని
సాయిబాబా భానుడుదయిస్తాడు నాకు అన్ని దిక్కుల దక్కును ఏ దిక్కు తిలకించినా
సత్యసాయి బాబాకు అస్తమించే దిక్కులేదు దిక్కులేనినాకు ఆధ్యాత్మిక వెలుగులు
ప్రసరింపచేసి ప్రసాదిస్తారు
సాయిబాబా భానుడై నాకు ఆధ్యాత్మిక అందలాన్ని అందించి ఆనందింపచేస్తా
అనవరతం
సాయిభానుని ఏ మేఘాలు అడ్డుకోలేవు అడ్డినా ఆగమేఘాలుగా తొలగవలసినదే
సాయికి అష్టదిక్కులు, అష్టఐశ్వర్యాలు పుష్టి, పరిపుష్టి ప్రతిష్ఠగా ప్రకృతి
ప్రసాదిస్తుందనుకొంటా
సాయి అవన్నీ తను ఉంచుకోక భక్తులకు పంచుతారు ఆనందంగా అభివందనంగా
సాయి సాయముల వెనుక సృజించే వస్తువుల విబూదులను ఆయన భక్తి భజనలే
ఆధారభూతమా? అన్నది వారే శలవీయవలె.

క్రమ సంఖ్య : 525 ధారావాహిక సంఖ్య : 8337

సాయి సుధామాధురి రచనల వెనుక లేదు ఏ శల్య సారధ్యమూ ఉన్నది శైశవసారధ్యమే
ఆ సారధ్యం అనితరసాధ్యం అయినా అన్ని అవస్థలు అనుభవించియైనా ఓరిమితో
కూరిమిగా
ఆ అక్షరాలమాల ఆ సుమాలు సుమధుర సువాసనలమాల హే సాయి భగవాన్ అని
స్మరిస్తూ
విస్మరించక విషయాన్ని విషయ పరిజ్ఞానంతో విపులంగా విశదీకరిస్తుంటాను సాయికి
ఆనందంగా అనుబంధంగా భవబంధంగా.

క్రమ సంఖ్య : 526 ధారావాహిక సంఖ్య : 8338

పక్షి ఎగురుటకు రెక్కలు ఆధారం, రెక్కలు ముక్కలైన కుక్కినపేనే పక్షి
పర్తి ప్రభువుకు ఆధారం అభయం పవిత్రత ప్రణవం ప్రపంచ ప్రజను పరిరక్షించటం
సందర్శకులకు సందర్శనంకన్నా సాయి పలుకుల వీక్షణం ప్రతీక్షణం ప్రతీక్షించకుండా ఉండుటే
సాయి బోధనలు ప్రవర్తన పరిపూర్తి ఆచరించి అవి రక్షించటం పరిరక్షించటం.

క్రమ సంఖ్య : 527 ధారావాహిక సంఖ్య : 8339

ప్రతిరోజు రామ సాయిరామ స్మరించినకాని రాదు నిద్దుర అద్దరి ఇద్దరి ఏదరియైనా
సతి స్మరణకన్నా సాయిస్మరణే సాయముచేయు నాకు నిద్దురలోనికి జారుకొనుటకు
సాయినిస్మరించగానే ఆయన నను విస్మరించక అందిస్తారు వారి సహజగుణ సాయం సాహిత్య సాధనల సాయం సైతం
ఇక అది సద్వినియోగం చేసుకొని నే లిఖిస్తుంటాను సాయిచరిత్రను పునరావృతం కాకుండా.

క్రమ సంఖ్య : 528 ధారావాహిక సంఖ్య : 8340

* సాయి కనులు కుసుమాలు అవి సుమ సమ సుకుమారాలు
ఆ సమీరాలు కుమార సంభవ కుంభ సంభవాలు
అవి నేత్రములుకావు అవి భక్తులకాచే ఆత్రముల కువలయ నిలయాలు
వలయాలు విలయాలు విపరీతలయాలైనవి అవి కాపాడే ప్రేమ వినిమయాలు.

క్రమ సంఖ్య : 529 ధారావాహిక సంఖ్య : 8341

భగవాన్ సత్యసాయి వద్దకు ఉదయం వెళ్లి సాయంత్రానికి ఆయన అనుగ్రహం పొందాలనుకోవటం
ఈవేళ మొక్కపాతి మొక్కవోని ఉత్సాహం ఉరకలువేయ మరునాడే ఫలాలు కాయాలనుకోవటంలాటిది
ఆలానే సాయిని చేరి కనీసం ఆరేడేళ్లు లేక పదిపన్నెండేండ్లువారి శుశ్రూష సహాయములు చేసిన
అపుడు అనుగ్రహం ఆశీర్వాదాలు అడిగినా మాబాగే నీవు వారికి ఏమి చేశావో నీకైనీవు బేరీజు వేసుకొని ఆలోచించుకో.





క్రమ సంఖ్య : 530 ధారావాహిక సంఖ్య : 8342

ఎవరైనా జీవితంలో ముందడగు వేయాలంటే ముందుగా మున్ముందుగా
కోరికలు పెరిగిపోకుండా వాటి ముందరి కాళ్లకు ముందు బంధం వేసుకోవాలి
అన్న బ్రహ్మకుమారీల సూక్తిలా బ్రహ్మాండంగా బాబా అనుగ్రహం పొందాలంటే
పొందికగా నీ సర్వేంద్రియాలను మనసును, జిహ్వను ఆత్మకు తాకట్టుపెట్టు ఒట్టు అపుడు
నిను సాయి అక్కున గ్రక్కున మక్కువగా చేర్చుకొని మిక్కిలిగా ఆదరించి ఆప్యాయతలు కురిపిస్తారు
అందుకు ఎంతో ఓర్పు నేర్పు మార్పు తీర్పు కూర్పు అత్యంత అవసరం అభ్యాసం కూసువిద్య కదా! యత్నించు కష్టేఫలి అన్నారు.

క్రమ సంఖ్య : 531 ధారావాహిక సంఖ్య : 8343

ఒంటరిగా ఉంటే తుంటరి ఆలోచనలు వస్తాయి అవి తంటాలు తెస్తాయి తన్నులు తింటాయి
నీ ఆలోచనలకు చిన్న అడ్డుకట్టవేసి వాటిని భగవాన్ సాయివైపు మళ్లించు తుళ్లింపుగా
అపుడు తంటాలు, తన్నులు తప్పిపోతాయి ఎందుకు ప్రయత్నించవు?
తినగ తినగ వేము తియ్యగనుండు తిరిగి తిరిగి యత్నిస్తే ధరలో దఖలుపడనిది ఉండదు.

క్రమ సంఖ్య : 532 ధారావాహిక సంఖ్య : 8344

* దళిత వనితయైనా దవళగిరి వనితయైనా వనిత వనితే
దళితుడైనా, దవళగిరీశుడైనా ధర్మం ఒక్కటే మర్మము ఒక్కటే
ధవళవర్ణమైనా దరిద్రవర్ణమైనా వర్ణము వర్ణమే కర్ణములు కరములు, కనులు, కాళ్లు ఒక్కటే
ధగధగలు బుగబుగలు చూచి దగాపడకు దయామయుడైన సాయిని నమ్ముకో వమ్ముకాదు నీ జీవితం.

క్రమ సంఖ్య : 533 ధారావాహిక సంఖ్య : 8345

* సాయిసాహిత్యం సానబట్టిన ముత్యం ఇది సత్యం
సాయిసాహిత్యం సాధనలతోను సావధానాలతో అవధానాలతోను గాక
సాయిసాహిత్యం సహజంగా సన్నజాజుల గుబాళింపుగా సాగే సాహిత్యం
సాయిసాహిత్యం సౌమనస్తత్వం సౌశీల్యం సౌగంధపుష్ప సువాసనల సాహిత్యం.

క్రమ సంఖ్య : 534 ధారావాహిక సంఖ్య : 8346

* ముక్కంటిని వేడవచ్చు ముముక్షం కోసం ముష్టి
పుడమిని వేడవచ్చు పంటలు బాగా పండించి చేయుము మము పుష్టి
పగవారికైనా రాకూడనిది ఆ పెద్దరోగము కుష్టి
మిత్ర, బంధు, పడతులపై పడరాదు దురదృష్టపు దృష్టి
వత్సరంలో రామరాజ్యంలోలా మాసమునకు మూడు పరులు కనీసం కురవాలి సువృష్టి
వ్యాపారం అపారంగా, మెళుకువగా వత్సరంపొడవునా చేయువాడు శ్రేష్ఠి
సర్పము, నాగుపాము వాటికి ఇష్టమైనది సుబ్బారాయుడు షష్టి
సాయి సాగించేది విబూది, ఆభరణాలు, ప్రేమ, మమతల సృష్టి .

క్రమ సంఖ్య : 535 ధారావాహిక సంఖ్య : 8347

దిక్కులు అష్టదిక్కులని ఊర్ధ్వ అధోదిక్కులు కలిపితే దశ దిక్కులన్నది వాడుక
మరి మరో దిక్కు కలదు అదే అది సాయి దిక్కు దిక్కులేని బ్రతుక్కు సాయిదిక్కు
సర్వదిక్కుల సర్వేశ్వరుడు సాయిదిక్కు దక్కెను నాకు చక్కగా చిక్కగా
దిక్కు దిక్కున సాయిదిక్కు గోచరించును అదే నాకు పెద్దదిక్కు
అది పద్దతైన దిక్కు, ప్రార్థనల ప్రత్యేక దిక్కు, పరవశ దిక్కు, ప్రణవపు దిక్కు
సాయిదిక్కునాకు పరులకుదక్కని పదకొండవ దిక్కు
నేనెదురు చూస్తున్న నాకు పన్నెండవ దిక్కుగా దక్కాలని అదే నా అభిమతం సాయీ!

క్రమ సంఖ్య : 536 ధారావాహిక సంఖ్య : 8348

ఈశ్వరుడు, పరమేశ్వరుడు, వెంకటేశ్వరుడు, సాయీశ్వరుడు, శనీశ్వరుడు
పై పంచ ఈశ్వరులు కానుపించని ఈశ్వరులు ఒక్క సాయీశ్వరుడు వినా
ఈశ్వర, పరమేశ్వర వేంకటేశ్వరులు ముప్పురు ఊహలలో రూపుదాల్చిన ఈశ్వరులు
మరి శనీశ్వరులు అష్టనష్టాల అందలం అధిరోహింపచేసే ఈశ్వరుడు శనీశ్వరుడు
ఇక సాయీశ్వరుని నేడు నడయాడుతున్న దేవునిగా నిత్యం సత్యదేవునిగాను
తిలకించవచ్చు
అట్టి అపురూప దేవదేవునిగాను మనుచున్న మనుజునిగాను మనం మనకాలంలో
వీక్షించటం మబ్బు కన్నా వర్షం హర్షం కాదా!





క్రమ సంఖ్య : 537 ధారావాహిక సంఖ్య : 8349

అర్ధరాత్రి అపరాత్రియని లేదు వారం వర్జం దుర్ముహూర్తం లేదు
పక్షాలు, నెలలు అని పక్షపాతం లేదు ఋతువులు క్రతువులు అని లేదు
ఆరేడేళ్లనుండి ఏ ఆరడులు అలజడులు లేక ఒరవడులతో జలాలులేని
ఒయాసిస్సులాటి నా మస్తకంలో అక్షరాలు లేకున్నా
సాయి దయతో అక్షయంగా అక్షరాలు అక్షోహిణీల సవ్యంగా తరలివచ్చి తరింపచేయటం
అది నా పూర్వజన్మ సుకృతంగా సాయి సరస్వతి ఇడిన వరంగా భావిస్తా భాసిస్తా,
భూషిస్తా.

క్రమ సంఖ్య : 538 ధారావాహిక సంఖ్య : 8350

* ఎదతో ఎదురు చూడ్డంలో ఉన్న ఆనందం అది ఆత్మానందం
ఎదతో గాక సొదతో చూచే ఆనందం అది రిక్త ఆనందం
ఎద ఎదకు వచ్చినవేళ ఎదిగి పొదిగి పొదలోని కుందేలుగా గాక
ఎద ఎగిరి ఎగిరి గెంతేకుందేలై కుదేలు గాకుండా అన్ని వేళల సతతం సంతసంగా
ఎద ఎదురు చూపులయజ్ఞం ప్రజ్ఞంగా పరవశంగా పరువంగా పరుగులు తీయాలని
ఎదకు మది ముదముగా ఆమోదముగా సహకరించులాగున మలచుకో అపుడు ఆ
ఆనందం అంతానీదే.

క్రమ సంఖ్య : 539 ధారావాహిక సంఖ్య : 8351

సాయిని దర్శించు వారిలో వయస్సుమళ్లిన వారెందరోఉన్నా మనసు మళ్లలేదు
అది తుళ్లి తుళ్లే తురంగంలా పరుగులు తీస్తూనే ఉంది పరువంగా
ముళ్లబాటలను ముళ్లకిరీటాలను కాదని సేదదీర
సీత్కార సత్కారాలను సమంగా ఎంచుతూ సాయి సమక్షంకు సాగిపోతుంటారు.

క్రమ సంఖ్య : 540 ధారావాహిక సంఖ్య : 8352

కేవలం కైవల్యం కోసం కాదు మనం బ్రతుకవలసినది
వైవిద్య వైకుంఠం గ్రామకంఠంగా నాకు సాయి గంటంగా
కైలాసం శివుని విలాసం కైమోడ్పు సాయిశివునికి
ప్రేమసాయికి అక్షయపాత్ర కల్పవృక్షం కామదేనువుగా నా కావ్యం కావాలని
కోరుకొంటున్నా.

క్రమ సంఖ్య : 541 ధారావాహిక సంఖ్య : 8353

* చక్రధరుడు, చక్రవర్తి, చక్రవాకము, చక్రపరివాకము
సాయి చక్రధరుడే కాడు, చక్రమును అవనీ చక్రమును అవలీలగా త్రిప్పగలవాడు సాయి
సాయి చక్రవర్తి ఆధ్యాత్మిక చక్రవర్తి అదే ఆధ్యాత్మికం అరచేతిలో వర్తింప నర్తింప చేస్తున్నవాడు సాయి
సాయి చక్రవాక పక్షిలా ఆధ్యాత్మిక వైదికాలను వీక్షిస్తున్నవాడు సాయి
సాయి చక్రపరివాకము చక్రపరీవాహకముతో పరిచయం గలవాడు సాయి
సాయి చేయి సాయములుచేయు చేయి, సంప్రదాయ పరిరక్షణల చేయి
సందర్శకులకు నిశ్శబ్ద సందడి సంకటి ఇచ్చి ఆదుకొనే చేయి.

క్రమ సంఖ్య : 542 ధారావాహిక సంఖ్య : 8354

నేటి ఉదయం ఏడుగంటలకే మన ప్రియతమ ముఖ్యమంత్రి శ్రీమాన్ నారాచంద్రబాబునాయుడు గారు
స్వామి వద్దకువచ్చి వారి ఆశీర్వాదం గైకొని తిరిగి మన మాన్య రాష్ట్రపతి శ్రీ అబ్దుల్ కలాం గారికి
సాదరంగా ఆహ్వానం పలుక పర్తిలో విమానాశ్రయానికి వెడలి వారిని తోడుండి
తోడ్కొనివచ్చి సాయి సమక్షంలో వదలగ రాష్ట్రపతిని స్వామిలోనికి పిలచి ఇష్టాగోష్టి
ఆ పరమేష్ఠి గావించి ఆశీర్వదించారు.

క్రమ సంఖ్య : 543 ధారావాహిక సంఖ్య : 8355

ప్రశాంతికే కాదు ప్రశాంతినిలయం నిశ్శబ్ద నిలయం కూడ వేలాది, లక్షలాది భక్తులు
ఒక్కచోట చేరినా నిశ్శబ్దం నియమంగా వినిమయంగా నిలచియుంటుంది
నిర్జనప్రదేశాన్ని తోపింపచేసే ఆ నిశ్శబ్దం నిష్ఠాగరిష్టులకు ఇష్టం అదే అట ప్రతిష్ఠం
హిమాలయాలలాటి తావుల్లోని నిశ్శబ్దం అది సహజం, పర్తిలాటి జనారణ్యంలోని నిశ్శబ్దం
అది ఆ సాయి జనార్ధనుని లీల అది ఆ శీలము విశాలము.





క్రమ సంఖ్య : 544 ధారావాహిక సంఖ్య : 8356

పార్వతీనందనుడు పశుపతినందనుడ గణేశ్వరుడు
ఈశ్వరమ్మ నందనుడు పర్తికే నందనంద నందనుడు వందనీయుడు
కౌశల్యానందనుడు రాముడు, శ్రీరాముడు సీతారాముడు నేడాయెను సాయిరాముడు
శ్రీకారం షిరిడీలో చుట్టి పర్తిలో పసిబాలునిగ పసిడిబాలునిగ పసిగట్టి
ఆపై కర్నాటకలో కాలుమోపి తన కలలు పండించ పరవశంగా తనకుతాను వశమైపోతున్నాడు సాయి
ఈ అనంత పయనంలో అనంతలోని పుట్టపర్తి ద్వితీయ మజిలీయైనా అద్వితీయంగా అలరారుచున్నారు సత్యసాయి.

క్రమ సంఖ్య : 545 ధారావాహిక సంఖ్య : 8357

* మహిమల మనిషి మమతల మనిషి మనసును మంచిగా మలచిన మంచిమనిషి సత్యసాయి
మహిమలు మహత్తరంగా ఉత్తం-దక్షిణ భారతాలు, పశ్చిమ-తూర్పు దేశాలనే భేదం లేకుండా అభేదంగా
మహిలో మహిమలకు రూపం కల్పించిన కలికి భగవాన్ అవతరించిన సాయి
మహిమకు మమత అనే అత్తరును అద్ది మహిమకు సువాసన కల్పించారు సాయి.

క్రమ సంఖ్య : 546 ధారావాహిక సంఖ్య : 8358

మార్తాండుడు మహత్తర ప్రత్యక్షదైవం ప్రత్యేక దైవం
సాయిమార్తాండుడు వార్తాహరుడుకాడు వర్తమాన దేవుడు
మహిమలు, మమతలు, ప్రేమల పేరోలగమున కలవని పెరెన్నికగన్న మార్తాండుడు
సాయముల మార్తాండుడు సాహస ఆధ్యాత్మిక అధ్యాపక మార్తాండుడు సాయి.

క్రమ సంఖ్య : 547 ధారావాహిక సంఖ్య : 8359

* రాగబంధం, అనురాగ బంధం, అభిమాన బంధం
సరాగబంధం, సాయిరాగబంధం, సస్యశ్యామలబంధం
సౌగంధ సుమబంధం, సౌజన్య బంధం, సౌమనస్తత్వ బంధం
రామబంధం, శ్రీరామబంధ, సత్యసాయి రామబంధం నా బంధం.

క్రమ సంఖ్య : 548 ధారావాహిక సంఖ్య : 8360

నిన్నటి దినం అనగ భగవాన్ సత్యసాయి డెబ్బదేడవ జన్మదినం రోజున
సాయం సంధ్యా సమయంలో నాచే లిఖించబడిన సాయి సుధామాధురి
ఏడవ, ఎనిమిదవ, తొమ్మిదవ, పదవ, పదకొండవ, పన్నెండవ భాగాలను బాబాగారు
ఏ సంకోచంలేక వ్యాకోచం చెందిన, నా హృదయంనుండి ఆవిర్భవించిన ఉక్తుల పదహారపు పూలహారం
ఆరుభాగాలు ఏకబిగిన ఏకకాలంలో సాయి స్వహస్తాలతో నా మస్తకమూటలైన నాకు మూటలైన ఆ పుస్తకాలను
ఆవిష్కరించి నాలోని ఆతృతను పరిష్కరింపజేసిన పుణ్యపురుషుడైన సాయికి
నేను రుణపడి ఉంటానన్నివేళల ఆ ఆనందం అర్ణవమై కర్ణపేయంగా పేశలంగా
ఆత్మతృప్తిని ఆ పరమాత్మ ప్రసాదించిన ఆ సన్నివేశం మరువలేని సన్నివేశం నా జీవితంలో.

క్రమ సంఖ్య : 549 ధారావాహిక సంఖ్య : 8361

అరటి పొత్తు, జొన్నపొత్తు, మొగలి పొత్తు, కొబ్బరిపొత్తు
వీటికి కలదెంతో పొత్తు ఆ విత్తులను కాపాడే రక్షించే రేకులుగా ఆకులుగా
అవి ఎవరిప్రోద్బలం ఎవరి ఎవరి దయాదాక్షిణ్యాలులేక ఆ విత్తులకు తల్లిదండ్రితామై సాకటం
సాయి తన భక్తులను ఆ పొత్తుల రేకుల్లా రేడుగా ఈరేడేవరకూ కాపాడతారు.

క్రమ సంఖ్య : 550 ధారావాహిక సంఖ్య : 8362

హితులు, స్నేహితులు, పురోహితులు, పతులు, సతులు, సుతులు మతులుపోయే విధంగా
అందరు అన్ని వేళల మంచివారుగానే మసలుతూ వచ్చారు మనసిచ్చి మంచినే చేస్తున్నారు
మరి సాయి అన్నిటికి మించి అందరిని మించి అందని అందలం ఆ ఆధ్యాత్మిక అందలాన్ని అధిరోహింపజేశారు.
అందుకు వారికి సదా శ్రద్ధాసక్తులతో కృతజ్ఞతలు కృతకంగా గాక కృతకృత్యంగా అందజేయాలని ఆరాటపడుతున్నా!





క్రమ సంఖ్య : 551 ధారావాహిక సంఖ్య : 8363

*దృశ్యాలకు దృశ్యాలే ఆ దృశ్యాలు అదృశ్యాలు కావటం లేదు
దృశ్యం ఆ దృశ్యం సాదృశ్యంలేని సాయిదృశ్యాలు
దృశ్యం కావ్యానికి కావచ్చు కావ్య నాయకునికి సంబంధించిన దృశ్యాలుకావచ్చు
దృశ్యదృశ్యానికి వ్యత్యాసం వ్యక్తిగతంగాను వ్యవస్థాగతంగాను సాయి జన్మదినం ఎంతో ఉత్కృష్టంగా ఉన్నాయి.

క్రమ సంఖ్య : 552 ధారావాహిక సంఖ్య : 8364

అక్షయమైన అక్షరాల అక్షరాల అన్వయంతో అనన్యంగా అన్యోన్యంగా అన్యం ఎరుగక
సాయిసాహిత్య సమన్వయం సముపార్జించుకొన్నవాణ్ణి అది జీర్ణించుకొన్నవాణ్ణి
అది జీర్ణమై, ఆ జీర్ణమే అక్షర అర్ణవమై అది రుధిరంగా రూపాంతరంచెంది
సాయిసాహిత్యానికి సమాంతరరేఖలు లేవని అవి అంతగా అంతరంలోనే నిక్షిప్తమై పోయాయి.

క్రమ సంఖ్య : 553 ధారావాహిక సంఖ్య : 8365

సాయిని సాకుటను నేనెన్నడు వీడనని అందుకు వీడున్నాడని వాడినా నను
నా శపథాన్ని ఈ పథకాన్ని నేనెంచుకొన్న ఈ నిర్ణయాన్ని విడనాడనని
సాయిని సాకుటకు నేనెంతటివాణ్ణి అనుకోక అనుకొన్న తడవుగా తడబడక
ఈ నిర్దుష్ట నిర్ణయాన్ని వెనుకకునెట్టి వెనుకంజ వేయనని మనసా! వాచా! నిర్ణయించుకొన్నా నాకై నేను.

క్రమ సంఖ్య : 554 ధారావాహిక సంఖ్య : 8366

వ్యాఘ్రానికి శీఘ్రము, సాయికి సాయములు ఎక్కువ
సాయికి సాయములు, వ్యాఘ్రానికి శీఘ్రము ప్రతీక
వ్యాఘ్రం తన పొట్ట నింపుకోవటం కోసం ఇతరులకు హాని చేస్తుంది
సాయి తనపొట్ట కొట్టుకొని పరులకు సాయం చేస్తారు.

క్రమ సంఖ్య : 555 ధారావాహిక సంఖ్య : 8367

రవళి అది మురళి కావచ్చు వీణకావచ్చు నాదస్వరం కావచ్చు
వాటి వాటి స్వరాలు అవి అపస్వరాలు గాకుండా ఉపస్వరాలుగా
ఉపయోగ స్వరాలుగా సాయి సాగించే సాయములకు సహకారంగా
ఆ శబ్దాలు నిశ్శబ్దాలను చీలుస్తూ నిశ్చలంగా నిఖిల అవనికి
ప్రేమ, మమత, మహిమల మహానాయకుడు సత్యసాయి అందించే సేవలు
సేవకులకేగాక సేనలకు రైతులకు, రైతుకూలీలకు పసిబాలబాలురకు ఉపయోగపడ్డం
ఉర్వికే గర్వకారణం.

క్రమ సంఖ్య : 556 ధారావాహిక సంఖ్య : 8368

కామందులందరు కామాంధులుకారు వారిలోను కాంచన కార్యక్రమాలవారు ఉన్నారు
బాబాలందరు బేబీలను బాలురను బాలికలను బాధలు పెట్టరు
ముఖ్యంగా సత్యసాయిబాబా లాటివారు సత్యమైన బాబాలుగా వెలుగొందటం లేదా!
గత అరువదైదేడులు వరుసగా వనరైన వజ్ర సంకల్పంతో
సాయి సాగి సాగి సాగరమంత సాయములతో సాహసముతో
మున్ముందుకు మముక్షానికి మనల గొంపోవటం లేదా? కాదనగలరా ఎవరైనా ఇది.

క్రమ సంఖ్య : 557 ధారావాహిక సంఖ్య : 8369

*మూడు ముళ్లబంధం ముళ్లబాట కాదు అది ముముక్షపు బాట
మూడు లోకాల్లోను మానవునిగా మాధవునిగా మనుచున్న మనసైన మన సాయి
మూడు క్షణాల్లో ఏ వస్తువునైనా సృష్టించి ఈ సృష్టికి బహుకరించగల బాబా
మూడు ముఖ్య మతాలైన హిందూ, మహమ్మదీయ, క్రైస్తవ మతాలను సమంగా
చూడ్డం బాబా ఆదర్శం తక్కిన మతాలతో సహా.

క్రమ సంఖ్య : 558 ధారావాహిక సంఖ్య : 8370

అది ఒక పద్దెనిమిది అంతస్తుల ఆకాశహర్మ్యం కాదు అది అపురూప ఆధ్యాత్మిక హర్మ్యం
ఆ హర్మ్య రూపశిల్పి సత్యసాయి అది అనల్పమైన అత్యంత వైదిక వైభవ సౌధం
ఆ సౌధానికి ఆత్మబలమే పునాది, పదాలు ఇటుకలు, గుమ్మటంలాటి పదాలే
గుమ్మాలు, కిటికీలు కలవు కాని కిటుకులు లేవు





అది అద్భుతంగా నిర్మించిన ఓ మహత్తర కట్టడం దాని మెరుగులు ఇత్తడి కాదు
అది పుత్తడితో దిద్దబడిన స్వేతసౌధం
ఆ అన్ని అంతస్తులలోను సాయి సాక్షాత్కరిస్తారు రేయింబగళ్లు ఆ భవనం పగుళ్లు
తీయని గట్టి కట్టడం
అది అధునాతన, పురాతనల వాస్తుశిల్పమిళితం దానికి నేను ఒట్టి తాపీమేస్త్రిని మాత్రమే
అది సున్నితమైన నా మనసునే సున్నంగాచేసి పదములే ఇటుకలు, వాక్యములే
స్తంభాలుగా
ఆ గృహ సముదాయానికి నా అత్యంత సాయి ఎడ ఉన్న భక్తి విశ్వాసాలే మూలస్తంభం,
ఆ దేవళంలో సాయియే మూలవిరాట్
అది బాబా భావాల సముదాయంగా సముదాయించను అని సతాయించను కూడ,
నచ్చిన వారు వచ్చి తిలకించవచ్చు
ఆ సాయిసాహిత్య సంద్రములోని జలబిందువులే అక్షయ అక్షరాలు ఆకాశములోని
నక్షత్రాలు
ఆ భవనానికి నే లిఖించే పుస్తకపు కాగితాలే నట్టిల్లు పుట్టపర్తే పుట్టిల్లు
అవనికంతా అది సేదదీరే పొదరిల్లు సాయి యనగ హరి ఆ హరిభక్తులకిది హరివిల్లు
అన్నారు మన శ్రీకృష్ణదేవరాయలు సప్త సంతానములలో ప్రశస్తమైనది
ఖిలముగాకుండినది కృతియని
ఆకృతి ఆ కృతికి పర్తినాధుని ప్రకృతి ప్రభావంతో ఆరంభం ఆరేళ్లనాడాయెను నేటికిది
పదిహేను అంతస్తులు పూర్తిచేసుకొన్నా
అది సత్యసాయి డెబ్బదేడవ జన్మదినాన పన్నెండు గోదావరి పుష్కరాలనాటికి అది
పుష్కలంగా పన్నెండు భాగాల పుష్కరగృహప్రవేశం చేయ సంకల్పించారు
అది లోగడ జరిపిన ఆరుభాగాల గృహ గ్రహ ప్రవేశంతో సహా
ఆ ఆధ్యాత్మిక అంశం అంకుశంగానే కాని నిరంకుశంగా గాక నాకై నేను ఎన్నుకొన్న
ఇదివృత్తం ఇది
అది పద్దెనిమిది పర్వాలుగా చలించని పర్వతాలుగా ఈ హర్మ్యమును తీర్చిదిద్దుతున్న
సాయికి సాష్టాంగం.

O